సమావేశము - IV
వాల్యూము - II
నెం. 5

వెల : రూ. 46-00
22 మార్చి, 2016
మంగళవారము,
(శక సం. 1937,
చైత్రం - 2)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు	...	1
2.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - ద్రాతపూర్వక సమాధానములు (అనుబంధం - 1)	...	13
3.	సభా కార్యక్రమము:	...	24
	వాయిదా తీర్మానాల అనుమతి గురించి		
4.	సంతాన తీర్మానాలు:	...	24
	1. కరీంనగర్ జిల్లాలోని బుగ్గారం శాసనసభ నియోజకవర్గం	...	24
	మాజీ సభ్యులు శ్రీ జోగినిపల్లి దామోదర్ రావు గారి మృతి పట్ల		
	2. మెదక్ జిల్లాలోని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గం	...	24
	మాజీ సభ్యులు శ్రీ కె. సదాశివ రెడ్డి గారి మృతి పట్ల		
	3. ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట శాసనసభ నియోజకవర్గం	...	24
	మాజీ సభ్యులు శ్రీ వగ్గెల మిత్రసేన గారి మృతి పట్ల		
5.	సభా కార్యక్రమము	...	25
6.	2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)	...	25
	గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు	...	
7.	కోత తీర్మానాలు (అనుబంధం - 2)	...	25
8.	సభా కార్యక్రమము	...	32
9.	2016-2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు)	...	32
	గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై - చర్చ		

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శి	:	డా.వి. నరసింహాచార్యులు
సహాయ కార్యదర్శి	:	శ్రీ టి.బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

*****

తెలంగాణ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(నాల్గవ సమావేశము – పదకొండవ రోజు)

మంగళవారం, మార్చి 22, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR. SPEAKER: Please resume your seats. Question No. 61 (1755 .....

రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి

ప్రశ్న నెం. 61(1755)

సర్వశ్రీ ఎ. రవీందర్ రెడ్డి(ఎల్లారెడ్డి), రసమయి బాలకిషన్ (మానుకొండూర్), దాస్యం వినయ భాస్కర్(వరంగల్-వెస్ట్), రవీంద్ర కుమార్ రమావత్(దేవరకొండ) – గౌరవనీయులైన షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించి, అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇందులో భాగంగా హెలీ టూరిజంను ఇటీవలే ప్రారంభించిన విషయం వాస్తవమేనా; అయితే రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక వివరాలు ఏమిటి?

షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఎ. చందూలాల్):

అ. అవునండీ.

ఆ. అవునండీ, బ్రాండ్ తెలంగాణ పర్యాటక అభివృద్ధి కోసం హైదరాబాదును సందర్శించే వారి కోసం అదే విధంగా తెలంగాణ రాష్ట్ర స్థానిక ప్రజల కోసం హైదరాబాదు జాయ్ రైడ్స్/ కోపర్ రైడ్ ఈవెంట్ కోసం ప్రభుత్వం హైదరాబాదులోని మెస్సర్స్ ఇండ్‌మెల్ ఏవియేషన్ ప్రయివేటు లిమిటెడ్, హైదరాబాదులోని మెస్సర్స్ ఆటమ్ ఏవియేషన్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్‌కు అనుమతి వచ్చింది. డిమాండ్‌పై ఆధారపడి ఈ సర్వీసులను శాశ్వతం చేయడమవుతుంది.

శ్రీ ఎ. రవీందర్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో మాట్లాడుతూ హైదరాబాదును సుందర నగరంగా నిర్మించాలంటే పర్యాటక రంగాన్ని పెద్దయెత్తున అభివృద్ధి చేస్తేనే సాకారమవుతుందని చెప్పారు. మూసీనదిని ప్రక్షాళన చేసి వాటర్ బాడీని డెవలప్ చేస్తే , ఏ రకంగా పర్యాటకంగా అభివృద్ధి జరుగుతుందో గతంలో కూడా చాలా సందర్భాలలో ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లినప్పుడు చూపించడం జరిగింది. దానికి ఏమైనా పనులు చేపడుతున్నారా, అది మీరు చేస్తారా? లేక జిహెచ్ఎమ్‌సి వారు చేస్తారా? ప్రధానంగా టూరిజమ్ బాగా డెవలప్ అయితేనే విదేశాల నుండి వచ్చి మన చరిత్ర చూసే అవకాశం ఉంటుంది. కాబట్టి గతంలో బృందావన్ గార్డెన్ లెవెల్‌లో నిజాం సాగర్ ప్రాజెక్టును అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేస్తే బాగుంటుంది. మెదక్ చర్చి, పోచారం ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు , డిచ్‌పల్లి ఖిల్లా అన్నీ కలిపి అనుసంధానం చేసి టూరిజమ్ ప్యాకేజిగా చేస్తే పర్యాటకులు సందర్శించే అవకాశం ఉంటుంది. గౌరవ మంత్రిగారు దీని గురించి చెప్పాలి.

నిజాం సాగర్ వద్ద చాలా విశాలమైన స్థలం ఉంది. దానిని నిజాం రాజులు నిర్మించారు కాబట్టి ఒక ప్రతిష్టతో ఉంది. కాబట్టి దానిని ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారు. కుంటాల జలపాతం చాలా అందంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. దానిని టూరిజమ్ క్రింద చేస్తారా? ఫారెస్ట్‌కు అనుసంధానంగా ఉంది కాబట్టి ఎలా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి కెటిఆర్ గారు ఏవియేషన్ టూరిజమ్ అని ప్రారంభించారు. అది ఆగిపోయింది. అది పూర్తి స్థాయిలో

విస్తరిస్తున్నారా? హెలీప్యాడ్ నిర్మాణం ఎక్కడ నిర్మిస్తారు? ఎక్కడనుండి ప్రజలు వచ్చి వెళ్లాలో చెప్పాలి.

టూరిజమ్‌లో చాలా ఉద్యోగ అవకాశాలున్నాయి. నిజంగా ప్రభుత్వం ఇంత సీరియస్‌గా తీసుకుంటే చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. టూరిజమ్ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తామనే విషయం గతంలో పేపర్‌లో చూశాము. ఆ ఆలోచన ఏమైనా ఉందా? అందులో నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంటుంది. దాని గురించి ఏమైనా ఆలోచన చేస్తున్నారా, లేదా? రాష్ట్రం కొత్తగా వచ్చింది టూరిజమ్‌ను డెవలప్ చేస్తే బాగుంటుంది. హైదరాబాదులో గోల్కొండ, చార్మినార్ మొదలైనవి చాలా ఉన్నాయి. వాటికి ప్యాకేజి చేసి ఏమి చేస్తున్నారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్: ధన్యవాదాలు, ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే ప్రపంచంలో ఉన్నటువంటి మిగతా దేశాల యొక్క పెట్టుబడులను ఆకర్షించాలి, ప్రధానంగా పెట్టుబడులను ఆకర్షించేది పర్యాటకరంగం. అభివృద్ధి చెందిన అనేక దేశాలలో కూడా టూరిజమ్ యొక్క పాత్ర మనకు ప్రముఖంగా కనపడుతుంది. అలాగే సమైక్య ఆంధ్ర ప్రభుత్వంలో తెలంగాణ టూరిజమ్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనటువంటి సందర్భాన్ని మనం కళ్లారా చూశాము. వారికి గుహలంటే బొర్రాగుహలు, పర్యాటక ప్రాంతం అంటే అరకు మాత్రమే. కాని తెలంగాణ ప్రాంతం రెండు జీవనదుల మధ్య ఉన్నటువంటి దక్కన్ పీఠభూమి, కొండలు, కోనలు, జలపాతాలు అలరారే అనేకమైనటువంటి ప్రజలలో ఆకర్షించే విధంగా మానసిక ఉల్లాసం కలిగించే విధంగా ఇక్కడ అనేకమైన ప్రాంతాలున్నప్పటికీ కూడా ఆ ప్రాంతాలన్నీ కూడా గుర్తింపుకు నోచుకోనటువంటి సందర్భాన్ని మనం అనేక సందర్భాలలో ఉద్యమ కాలంలో ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడ నైజాం కాలం అంతకన్నా ముందు నుండి కూడా కాకతీయ రాజుల నుండి కూడా అనేకమైన చరిత్రాత్మకమైనటువంటి కట్టడాలు కూడా అనేక ప్రపంచ పర్యాటకులను ఆకర్షించిన సందర్భాన్ని మనం చూశాము.

గతంలో తెలియ చెప్పనప్పటికీ చరిత్రలు తెలుసుకొని ఇక్కడకు వచ్చి అనేక పరిశోధనలు చేసినటువంటి విదేశీ పర్యాటకులను మనం చూశాము. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత ముఖ్యంగా తెలంగాణ పర్యాటకరంగాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఇక్కడ ఎంతైనా ఉంది. అందులో భాగంగా ప్రభుత్వం కొంత చొరవ తీసుకొని హర్యానాలోని సూరజ్‌కుండ్ మేళాలో తెలంగాణ పర్యాటక రంగానికి ప్రపంచంలోని ఒక గొప్ప పేరు తీసుకు వచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, టూరిజమ్ శాఖకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. ఎందుకంటే అక్కడకు మా కళాకారులు వెళ్లినప్పుడు కూడా చాలా ప్రశంసించారు. తెలంగాణ అంటే అంత గొప్ప సంస్కృతి, సౌందర్యం ఉందా? తప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని మేము సందర్శించాలన్నటువంటి భావనను వారు వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న వారికి ప్రతి ఒక్కరికి తెలియ చెప్పే విధంగా మన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా మనం కొన్నిటిని గుర్తించి పర్యాటకుల కోసం కళా ప్రదర్శన, చిత్ర ప్రదర్శన ద్వారా తెలంగాణ యొక్క వైభవాన్ని తెలియ చేసే విధంగా ప్రతి నిత్యం టూరిజమ్ తరపు నుండి ఏదైనా ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తే అందరినీ ఎక్కువగా పర్యాటకులను ఆకర్షించడానికి అవకాశం ఉంటుంది. అటుమైపుగా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారా? కొంసగర్ నుండి నల్గొండ వరకు పది జిల్లాలలో ఉన్నటువంటి అనేకమైన జలపాతాలు ఉన్నాయి. కుంటాల జలపాతం ఆదిలాబాద్‌లో ఉంది. కొంసగర్ జిల్లాలో ఎల్‌ఎమ్‌డికి బోటు సౌకర్యం, కొంసగర్ పట్టణానికి అనుకుని ఉన్నది. మానకొండూర్ కూడా పక్కనే ఉంటుంది. అక్కడ కూడా ఒక చెరువు ఉంటుంది. అనేక మంది నగరంలో ఉన్న వారికి కనీసం రెండు గంటలు పిల్లాపాపలతో బయటకు వెళ్లి గడిపే విధంగా టూరిజమ్ మొత్తం జిల్లా కేంద్రాలలో ఉన్నటువంటి అనేకమైన ప్రాంతాలను గుర్తించి ఏ విధంగా పర్యాటకులను మనం ఆకర్షించగలమో, దాని ద్వారా రెవిన్యూ పరంగా కొంత లాభం జరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ చరిత్ర తెలిసే అవకాశం ఉంటుంది. ఆ విషయంలో అక్కడున్న జిల్లాను యూనిట్‌గా తీసుకొని పర్యాటకానికి అనుకూలమైన స్థలాలను గుర్తించి ప్రత్యేకమైన కార్యాచరణను రూపొందిస్తున్నారా అనే విషయాన్ని తెలియ చేయాలని కోరుతున్నాను.

10.10 ఉ. తెలంగాణలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాము. అన్ని రంగాలకు మూలం పర్యాటక రంగం కాబట్టి దానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, సమైక్య రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తరువాత పర్యాటక రంగాన్ని బాగా అభివృద్ధి చెయ్యాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ మధ్యకాలంలో మన హైదరాబాద్ నగరంలో హెలీ టూరిజంకి సంబంధించి గౌరవ పర్యాటక శాఖమంత్రి, పంచాయత్ రాజ్ శాఖా మంత్రి ప్రారంభోత్సవం చేశారు. మూడు రోజుల తరువాత దాన్ని ఆపేశారు. ఏవియేషన్ పర్మిషన్, ఫైర్ సేఫ్టీ పర్మిషన్, రూట్ సర్వే

పర్మిషన్‌లు ఏమీ లేకుండా, ప్రైవేట్ కంపెనీతో మాట్లాడి, దీనిని ప్రారంభించడం వల్ల పై అధికారులు స్పందించి ఆపేశారు, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. హుస్సేన్‌సాగర్‌లో భూమి మీద నడిచే బస్సుల లాగ, నీళ్లలో నడిచే బస్సులను ఏర్పాటు చేస్తామని ప్రకటనలు వచ్చాయి. దానికి సంబంధించి ఎంతవరకూ ఆలోచిస్తున్నారో, ఏమి జరుగుతుందో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. పర్యాటక శాఖకు సంబంధించి జూలై 15 నుండి ఇప్పటివరకూ ఎన్ని అడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చారు, ఎవరు ఇచ్చారు? ఈ విషయమై అడ్వర్టైజ్‌మెంట్స్‌తో బాగా ప్రచారం జరుగుతుంది తప్ప వాస్తవానికి మాత్రం విరుద్ధంగా ఉంది. దిల్లీలో జరిగిన సూరజ్‌కుండ్ మేళా పనులకు సంబంధించి తక్కువ టెండర్ కోట చేసిన వారికి ఇవ్వకుండా, ఎక్కువకు కోట్ చేసిన వారికి అప్పగించారు, దీని వెనుక ఏముందో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. మా దేవరకొండ ప్రాంతం, శ్రీశైలం, నాగార్జున సాగర్ మధ్యలో ఉంది. రేచర్ల వెలమరాజు దానిని పరిపాలించారు. రాజులు పరిపాలన చేసిన చరిత్ర ఉంది. రాష్ట్రప్రభుత్వం చిహ్నంగా తీసుకున్న పూర్ణకుంభాన్ని అక్కడ నుండి తీసుకొచ్చారు. దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా రూపొందించాలని మంత్రి గారికి చాలా సార్లు చెప్పాము. అక్కడ గుప్త నిధుల పేరుతో చాలా మంది ఖిల్లాను ధ్వంసం చేసే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వెంటనే గౌరవ మంత్రి గారు దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. నాగార్జున సాగర్, శ్రీశైలం మధ్య ఉండడం వల్ల మంచి పర్యాటకకేంద్రం అవుతుంది. దేవరకొండ హైదరాబాదు నుండి వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అది వెనుకబడిన ప్రాంతం కాబట్టి పర్యాటకకేంద్రంగా రూపుదిద్దితే ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి అవకాం ఉంటుంది. దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా రుపుదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ. చందూలాల్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం, భారతదేశం యొక్క 29వ రాష్ట్రంగా ఏర్పడింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రపర్యాటకప్రదేశాల అభివృద్ధి కోసం ఎల్ల వేళలా తీవ్రంగా శ్రమిస్తుంది మరియు హైదరాబాద్‌ను అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతోంది. హైదరాబాద్ తోపాటుగా ప్రాచుర్యం గల ఇతర పర్యాటకప్రదేశాల అభివృద్ధికోసం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రకృతి ఔత్సాహికులకు తెలంగాణ టూరిజం శాఖ శ్రీశైలం, నాగార్జున సాగర్ (అమ్రాబాద్ వైల్డ్‌లైఫ్ శాంక్చ్యురీ), కుంటాల (అదిలాబాద్ జిల్లా) మరియు కిన్నెరసాని (ఖమ్మం జిల్లా), కడెం జలాశయం (అదిలాబాద్ జిల్లా), ఆదిలాబాద్ అరణ్యంలోని వైల్డ్ లైఫ్ శాంక్చ్యురీలో ఎకో టూరిజం గమ్యస్థానాలను పెంపొందిస్తోంది.

అదే కాకుండా, ప్రభుత్వం వరంగల్ మరియు యాదగిరిగుట్ట (నల్గొండ జిల్లా)ను ఆధ్యాత్మికపర్యాటకప్రదేశాలుగా తీర్చిదిద్దుతోంది. తెలంగాణ గిరిజన ఆవాసప్రదేశాలు గొప్ప కళలు, కళాకృతులకు నిలయంగా ఉంది, తద్వారా ప్రభుత్వం స్థానిక, హస్తకళల గురించి ప్రచారం చేసి పర్యాటకులను ఆకర్షించడం ద్వారా గిరిజన గమ్యస్థానాల అభివృద్ధి కోసం ఒకవేదిక సృష్టించి తద్వారా వారికి స్థానికంగా ఉపాధి కల్పిస్తోంది. తెలంగాణలోని వారసత్వ కట్టడాలైన కాకతీయుల కోట, రామప్ప ఆలయం మరియు వరంగల్‌లో వేయిస్తంభాల ఆలయాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. వీటితోపాటుగా భద్రాచలంలోని శ్రీరామాలయం (ఖమ్మం జిల్లా), జోగులాంబ (మహబూబ్‌నగర్ జిల్లా), కొలనుపాక జైన దేవాలయం (నల్గొండ జిల్లా), మక్కా మసీదు (హైదరాబాద్), మెదక్ చర్చి (మెదక్ జిల్లా) కూడా పర్యాటక ప్రదేశాలుగా విరాజిల్లుతున్నాయి.

పర్యాటకశాఖ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తెలంగాణ పర్యాటకవిధానం 2016ను ఖరారు చేస్తోంది. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సృజనాత్మక, అనుకూలమైన వాతావరణం ఉంది. ప్రభుత్వం మాత్రమే ఫెసిలిటేటర్ మరియు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి. ఈ విధాన పత్రాన్ని, అన్ని అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని, ప్రైవేట్‌పర్యాటకభాగస్వాముల యొక్క సలహా తీసుకొని సిద్ధం చేసింది. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కోసం, పర్యాటక శాఖ వివిధ కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో ప్రధానమైనవి – సూరజ్‌కుండ్ మేళా 2016 - తెలంగాణ టూరిజం థీమ్ ఒకటి. అత్యధికసంఖ్యలో సందర్శకులను ఆకర్షించడం ద్వారా ఆ కార్యక్రమం విజయవంతమైనది. సంక్రాంతి పండుగా సందర్భంగా హైదరాబాద్‌లో మొదటి అంతర్జాతీయ పతంగుల పండుగను (కైట్ ఫెస్టివల్) ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించాము. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ ఫెస్టివల్ మరియు స్కై ఫెస్టివల్‌ను తెలంగాణ ప్రభుత్వం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఐపా పురస్కారాలు మరియు అంతర్జాతీయంగా ప్రాముఖ్యం కలిగినటువంటి సెన్సేషన్ అనే కార్యక్రమాన్ని గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో నిర్వహించినందుకు గర్వంగా ఉంది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, పైలట్ ప్రాతిపదికన హైదరాబాద్‌లో హెలీ టూరిజంను ప్రవేశపెట్టి పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షించి "హైదరాబాద్ జాయ్ రైడ్" అనే వినూత్న పద్ధతిని పరిచయం చేశాం. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ప్రోత్సాహంతో భవిష్యత్తులో

తెలంగాణలోని పర్యాటక రంగాన్ని భారతదేశంలో అత్యున్నతంగా తీర్చిదిద్దుతామని తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా హెలీటూరిజం ఎందుకు ఆగిపోయిందని అడిగారు అధ్యక్షా, వారం రోజులు హెలికాప్టర్ నడిచింది. అన్ని పర్మిషన్లు తీసుకోవడం జరిగింది. టెంపరరీ హెలీప్యాడ్ వల్ల ఏడు రోజులు మాత్రమే నడపగలిగాము. హెలీటూరిజం, శాశ్వత హెలిప్యాడ్ కోసం చర్యలు చేపట్టడం జరిగింది. ప్రస్తుత హెలిప్యాడ్ టెంపరరీ అయిసందున నెలలోకేవలం ఏడు రోజులు మాత్రమే వాడగలిగాము, శాశ్వత హెలిప్యాడ్ తయారైన తరువాత ప్రజల నుండి డిమాండ్ ఉంటే హెలికాప్టర్ సర్వీస్ పర్మినెంట్ చెయ్యడం జరుగుతుంది.

రవీందర్ రెడ్డి గారు చాలా విషయాలు మాట్లాడారు. నిజాం సాగర్ మరియు ఎల్ండి ప్రాజెక్టును నీతి ఆయోగ్ క్రింద చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ముందుగా రూ. 50 కోట్లతో చేపట్టాలని అనుకున్నాము. కాని కేంద్రం రూ.15 కోట్లు ఇవ్వడంతో త్వరలో 18 ఎకరాల్లో టూరిజం అభివృద్ధిని చేయనున్నాము. కుంతల జలపాతం అభివృద్ధి చేయాలనుకుంటున్నాము. నిధులు లభ్యం కాగానే చర్యలు తీసుకుంటాము. మెదక్ చర్చి మరియు హైదరాబాద్‌లో టూరిజం అభివృద్ధికి సంబంధించి ప్రాధాన్యత పరంగా చేర్యలు చేపటడం జరుగుతుంది. ప్రతి జిల్లాలోను ప్రతి ప్రాజెక్టును టూరిజం ప్రాజెక్టుగా నిర్మించాలనే విషయం పరిగణనలో ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన మిగతా విషయాలను కూడా పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఏ. రవీందర్ రెడ్డి : నేను స్టైయిట్‌గా క్వశ్చన్ అడిగాను. నిజాంసాగర్ దగ్గర ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును నిజాం కాలంలో నిర్మించారు. అక్కడ బృందావనంగా తీర్చిదిద్దుతామని గతంలో ముఖ్యమంత్రి గారు అన్నారు. ఆ ప్రతిపాదన ఏమైనా ఉందా లేదా? అదిలాబాద్ నుండి పోచారం, నిజాం సాగర్ ప్రాజెక్టును జనం ఎక్కువ సంఖ్యలో సందర్శిస్తుంటారు. అక్కడకి వెళ్లి పంటలు వొండుకొని సమయాన్ని గడుపుతుంటారు. మెదక్ చర్చి, పోచారం ప్రాజెక్టు, నిజాం సాగర్ ప్రాజెక్టు, జుక్కల్‌లోని కౌలాస్ ఖిల్లాలను డెవలప్ చేస్తే బాగుంటుంది. రాష్ట్రనిధులతో కాకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తే బాగుంటుంది. టూరిజం హాస్పిటాలిటీ ద్వారా మన తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆ విషయాల పై మంత్రి గారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

10.20 ఉ. ఇంకొకటి టెంపరరీ హెలిప్యాడ్ టూరిజం ఎక్కడ పెడుతున్నారో స్పష్టంగా చెప్పాలి. కుంటాల జలపాతం అమెరికాలో ఉన్న నయాగారా జలపాతం మాదిరిగా బ్రహ్మాండంగా ఉంటుంది కాబట్టి దానిని అభివృద్ధి చేస్తే టూరిస్టుల రద్దీ పెరిగే అవకాశముంటుంది. ఎందుకంటే ఎస్సారెస్పీ ప్రాజెక్టు తరువాత కుంటాల జలపాతం ఉంటుంది. కాబట్టి తప్పనిసరిగా అభివృద్ధి కావడమే కాకుండా ఎంతో మంది ఉద్యోగావకాశాలు వస్తాయి. కుంటాల జలపాతం అభివృద్ధి చేసే విషయం గురించి గౌరవ మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, నేను చెప్పే అంశానికి సంబంధించి గతంలో మంత్రి గారికి స్పష్టమైన రెప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. దేవరకొండ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతం. నాగార్జునసాగర్, శ్రీశైలం మధ్యలో ఉండే దేవరకొండను వెనుకటికి రేచర్ల వెలమరాజులు పరిపాలించిన ఒక చరిత్ర కలిగిన దేవరకొండ దుర్గం ఉన్నది. పూర్ణకుంభం కూడా అక్కడినుంచి తెచ్చిందే. అలాంటి ఖిల్లాను పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలు చేపట్టాలని అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే వెనుకబడిన ఆ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే మన తెలంగాణకు గుర్తింపు వస్తుంది. చరిత్ర కలిగిన ఆ ఖిల్లాకు మంచిపేరు తీసుకురావడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి సదరు విషయంలో మంత్రిగారు స్పందించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఏ. చందూలాల్: అధ్యక్షా, కౌలాస్ కోట అభివృద్ధికి XIIవ ఆర్థిక సంఘంలో నిధులను చేపట్టడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తప్పనిసరిగా వాటిని పరిగణనలోనికి తీసుకొని చర్యలు చేపట్టడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.1772 Minister for Commercial Taxes.

వాణిజ్య పన్నుల నుండి సమకూరిన ఆదాయం

ప్రశ్న నెం.62(1772)

శ్రీ గోవర్ధన్ బాజిరెడ్డి (నిజామాబాద్-రూరల్)- గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వ్యాపారస్తులు తమ వాస్తవ టర్నోవర్‌పై పన్నులు చెల్లించనందున వాణిజ్య పన్నుల నుండి ఆదాయం తీవ్రంగా ప్రభావితమైన విషయం వాస్తవమేనా;

ఆ) వాణిజ్య పన్నుల ద్వారా అంచనా వేసిన ఆదాయం పరిమాణం మరియు మొత్తం పరిమాణం, గత రెండు సంవత్సరాలలో బకాయి ఉన్న మొత్తం వివరాలేమిటి;

ఇ) పన్నులను సమర్థవంతంగా వసూలు చేయడం కోసం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్) :

ఎ) లేదండీ

ఆ) వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

సంవత్సరం	అంచనా వేసిన ఆదాయం	అందిన ఆదాయం	బకాయి ఉన్న మొత్తం రూ. కోట్లలో
2014-15	27777.92	2249.14	ఏమిలేదు ఆర్థిక
2015-16	33497.00	27868.68 (2016 ఫిబ్రవరి వరకు)	సంవత్సరం ఇంకా ముగియవలసి ఉంది.

ఇ) పన్నులను సమర్థవంతంగా వసూలు చేయడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

i) చెక్‌పోస్టులను నివీకరించడం

ii) వ్యాపారాల కొనుగోళ్లు, అమ్మకాల సమాచారం యొక్క ఇన్‌వాయిస్ ట్రాకింగ్.

iii) అమలు కార్యకలాపాలను పటిష్టపరచడం

iv) శాఖలో ఖాళీలను భర్తీ చేయడం.

బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డిగారు కమర్షియల్ ట్యాక్సెస్ సంబంధించి అడిగిన విషయాలను గురించి ఇప్పటికే చాలావరకు స్టెప్స్ తీసుకోవడం జరిగింది.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం దిగ్విజయంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రెండూ సక్సెస్‌ఫుల్‌గా నడవాలంటే ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్సెస్ చాలా ముఖ్యమైనవి. గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు కమర్షియల్ ట్యాక్స్ ఆదాయమెంత? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కమర్షియల్‌ట్యాక్స్ ఆదాయమెంత? ఎందుకంటే గతంలోని పాలకులు తెలంగాణ వస్తే ఎలాంటి ఆదాయం ఉండదని, కాబట్టి తెలంగాణలో అభివృద్ధి ఉండదు, సంక్షేమ పథకాలు అమలు కావని ప్రచారం చేసిన వ్యక్తులకు తెలియజేయడానికి స్పష్టంగా మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఇప్పటికీ ప్రజలలో కొంత అనుమానమున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆదాయం తగ్గిందనే అబద్ధ ప్రచారం చేస్తున్నారు.

కమర్షియల్, ఎక్సైజ్ శాఖలు రాష్ట్ర ప్రభుత్వానికి విపరీతంగా ఆదాయాన్ని సమకూరుస్తాయి. కాబట్టి ఈ శాఖలకు సంబంధించి జిల్లా కేంద్రాలలో, డివిజన్ కేంద్రాలలో, మండల కేంద్రాలలో సరైన కార్యాలయ భవనాలు ఉన్నాయా లేదా? ఎందుకంటే చెక్‌పోస్టుల దగ్గర టెంపరరీ షెడ్‌లను ఏర్పాటుచేసుకొని కమర్షియల్ ట్యాక్సెస్ వసూలు చేస్తున్నారు. ఎక్కువ ఆదాయాన్నిచ్చే శాఖలను నిర్లక్ష్యం చేయడం బాగుండదనేది నా అభిప్రాయం. ఇప్పటివరకు ఎన్ని పక్కా భవనాలు నిర్మించారు, ఇంకా ఎన్ని నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నదో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడు మన తెలంగాణకు కమర్షియల్ ట్యాక్సెస్ ద్వారా వచ్చే రెవెన్యూ సుమారు రూ.18 వేల కోట్లు. గడచిన ఒకటిన్నర సంవత్సర కాలంలో చాలా మార్పులు తీసుకొచ్చి కమీషనర్ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు, మిగతా అధికారులు కూడా ఎప్పటికప్పుడు సమావేశమై తీసుకున్న చర్యల వల్ల గత సంవత్సరం రూ. 22,949 కోట్లు గత సంవత్సరం కలెక్ట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు రూ.30 వేల కోట్ల వరకు చేయాలనే ఉద్ధేశంతో ముందుకు వెళ్లడం జరిగింది. బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రచారాలు ఏం ఉన్నప్పటికీ తప్పనిసరిగా సంబంధిత శాఖను ముందుకు తీసుకెళ్లడానికి వివిధ కార్యక్రమాలు చేయడం మూలంగా ఇప్పటికే రూ.30వేల కోట్ల వరకు చేరింది. గత ప్రభుత్వాలు కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ మీద పెద్దగా దృష్టి పెట్టకుండా రొటీన్‌గా వచ్చిన వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్లేవారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకసార్లు సమావేశమై శాఖ అభివృద్ధి గురించి వారు కూడా కొన్ని సూచనలనివ్వడంతోబాటు వ్యాపారస్థులు ప్రాపర్‌గా వ్యాపారం చేసుకొని, ప్రాపర్‌గా ట్యాక్స్ చెల్లించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అనేకసార్లు వ్యాపారస్థులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా చెక్‌పోస్టుల విషయానికిసంబంధించి మనకు రెండు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులున్నాయి, అవి ఒకటి ఆదిలాబాద్ జిల్లాలో ఉంటే ఇంకొకటి నిజామాబాద్ జిల్లాలో ఉన్నది. ఓవరాల్‌గా రాష్ట్రం విడిపోయిన తరువాత గతంలో మనకు 7 చెక్‌పోస్టులుంటే ఇప్పుడు 14 చెక్‌పోస్టులున్నాయి. రెండు ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ ఉన్నాయి. ఈ మధ్యనే చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశారు. కేవలం కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంటే కాకుండా ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు, సివిల్‌సప్లైస్ డిపార్ట్‌మెంటు, యానిమల్ హజ్‌బెండరీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లను కలిపి ఒక కమిటీ వేయడం జరిగింది. మా సబ్ కమిటీలో గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు, ఇరిగేషన్ శాఖ మంత్రిగారు సమావేశమై కొన్ని కీలకమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ఓవరాల్‌గా మన తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్

చెక్‌పోస్టులను అతి త్వరలో చేపట్టాలని కేబినెట్ సబ్‌కమిటీ నిర్ణయించింది. జీరో వ్యాపారం కూడా చాలా పెద్దఎత్తున జరుగుతుది. చెక్‌పోస్టుల దగ్గర ప్రాపర్‌గా సిబ్బంది ఉండకపోవడం వల్ల గానీ కనెక్టింగ్ శాఖలతో ప్రాపర్ కో ఆర్డినేషన్ ఉండకపోవడం వల్ల కూడా చాలా ఇబ్బందులు వస్తున్న విషయం మనందరికీ తెలిసిందే. అందుకే ఆర్థిక శాఖ మంత్రి గారు, నేను మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను పరిశీలించడం జరిగింది. ఇప్పుడు కొత్త టెక్నాలజీ అమలులోకి వచ్చినందున ఇవన్నీ పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భవిష్యత్తులో మన రాష్ట్రంలోని చెక్‌పోస్టులను మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకోవడం జరుగుతుంది. ఎన్‌ఫోర్స్‌మెంటును కూడా స్ట్రెంథెన్ చేయడం జరిగింది. ఇన్‌ఫార్మర్స్‌కు కూడా బడ్జెట్‌లో రూ.2 కోట్లు కేటాయించుకొని ఎక్కడైనా జీరో వ్యాపారం జరిగినా, ఇల్లీగల్ వ్యాపారం జరిగినా ప్రభుత్వానికి సమాచారమిస్తే వారికి కూడా క్యాష్ రూపకంగా రివార్డ్స్ ఇచ్చేందుకు ఒక టోల్‌ఫ్రీ నంబరును ఏర్పాటుచేయడం జరిగింది. తప్పకుండా కమర్షియల్ డిపార్ట్‌మెంటు మాత్రమే కాకుండా కనెక్టింగ్ డిపార్ట్‌మెంట్లన్నీ పకడ్బందీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రెవెన్యూను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఎందుకంటే సంక్షేమం, అభివృద్ధి చాలా పెద్దఎత్తున జరుగుతున్నది. తప్పకుండా మా డిపార్ట్‌మెంట్ ద్వారా ఆ రకంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.1 472 Minister for Irrigation & Marketing.

వ్యవసాయ ఉత్పత్తుల కొరకు గిడ్డంగులు

ప్రశ్న నెం.63(1472)

సర్వశ్రీ / శ్రీమతి ఆరూరి రమేష్ (వర్ధన్నపేట), మర్రి జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూల్), పుట్టా మధుకర్ (మంథని), కోవ లక్ష్మి (ఆసిఫాబాద్) – గౌరవనీయులైన సాగునీరు – మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడానికి వ్యవసాయ మార్కెటింగు శాఖ ద్వారా చేపట్టిన గోదాముల ప్రస్తుత స్థితి ఏమిటి;

ఆ) జిల్లా వారీగా నిర్మించాలని ప్రతిపాదించిన గోదాముల సంఖ్య, వాటి నిల్వ సామర్థ్య వివరాలు ఏమిటి;

ఇ) గోదాముల నిర్మాణం కోసం ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత? దానిలో కేంద్ర వాటా ఎంత;

ఈ) గోదాములన్నింటి నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది?

సాగునీరు మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ టి. హరీశ్‌రావు):

అ) నాబార్డు సహాయంతో 17,075 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 330 గోదాములను రెండు దశలలో మంజూరు చేయడమైంది. మొదటి దశలో 6.85 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 128 గోదాములను, 2వ దశలో 10.225 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 202 గోదాములను మంజూరు చేయడమైంది.

ఆ) మొదటి దశ గోదాములు వివిధ దశలలో ఉన్నాయి. అంటే లెంటల్ స్థాయి, సైకప్పు స్థాయి, చిట్టచివరి దశ. ఇవి 2016 ఏప్రిల్ నెల నాటికి పూర్తవుతాయని ఆశించడమయింది.

వరుస సంఖ్య	జిల్లా పేరు	మంజూరైన గోదాములు	
1.	మహమూబ్‌నగర్	54	307500
2.	మెదక్	43	230000
3.	రంగారెడ్డి	19	82500
4.	నల్గొండ	31	155000
5.	ఖమ్మం	25	117500
6.	నిజామాబాదు	32	165000
7.	వరంగల్	45	217500
8.	కరీంనగర్	36	182500
9.	అదిలాబాదు	45	250000
	మొత్తం	330	1707500

ఇ) ఇప్పటివరకు గోదాముల నిర్మాణం నిమిత్తం రూ. 47.61 కోట్ల మిత్తాన్ని ఖర్చు చేయడమైంది. దీనిలో కేంద్ర వాటా ఏమి లేదు;

ఈ) మొదటి దశలోని 128 గోదాములు 2016, ఏప్రిల్ నాటికి, రెండవ దశలోని 202 గోదాములు 2016 జూలై నాటికి పూర్తవుతాయని ఆశించడమైంది.

10.30 ఉ. శ్రీ ఆరూరి రమేష్: అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన ఈ తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగాన్ని, ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి చక్కటి కార్యక్రమం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, గౌరవ మంత్రి గారికి ధన్యవాదములు. తమరి ద్వారా మంత్రి గారిని మూడు ప్రశ్నలు అడగాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవడానికి రూ.1000 కోట్లతో 330 గోదాముల నిర్మాణం

చేపడుదామని అనుకున్నారు. గతంలో ఉన్న గోదాముల సామర్థ్యం ఎంత? మీరు ప్రతి మండల కేంద్రంలో, అవసరమున్న చోట ఈ గోదాములను నిర్మాణం చేపడుతున్నారనే అంశాన్ని వార్తపత్రికలో చదవడం జరిగింది. దీని వల్ల రైతాంగానికి ఉపయోగంతోబాటు, దళారులు అడిగే రేటుకు కాకుండా గిట్టుబాటు ధర వచ్చే వరకు వేచి ఉండే విధంగా పండించిన పంటను దాచుకునే విధంగా అవకాశం ఇస్తారని వార్తపత్రికలో చదవడం జరిగింది. ఈగోదాములను ఎప్పటివరకు పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. గోదాముల పై భాగంలో సోలార్ విద్యుత్‌ని ఉత్పత్తి చేసి రైతులను, ప్రజలను ఆదుకుంటామని చెప్పిన విషయాన్ని వార్తపత్రికలో చూశాను. ఈ సోలార్ విద్యుత్‌కి సంబంధించిన పనులు చేపడుతున్నారా, మీరు చేపట్టిన టెండర్‌లు ఏమైనా ఎక్సెస్‌కు పోయాయా? జరిగిన టెండర్లల్లో పని నాణ్యత, వేగం విషయంలో ఏ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తీసుకొని మార్కెట్‌కు వెళ్తే గతంలో దళారుల చేతిలో మోసపోయి, ఏదో ఒకరేటుకి అమ్ముకొని వచ్చిన పరిస్థితి ఉన్నది. గోదాములతోబాటుగా రైతులకు క్యాంటీన్‌లను, విశ్రాంతి గదులను నిర్మిస్తున్నట్లుగా గౌరవ మంత్రి గారు అనౌన్స్ చేయడాన్ని వార్తపత్రికల్లో చూశాము. ఈ రైతాంగ విశ్రాంత గదులను, క్యాంటీన్‌లను, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేపడుతున్న మీరు టెండర్లలో ఏవిధమైన పారదర్శకతను పాటిస్తున్నారు. మీరు చేపట్టిన టెండర్ల ప్రక్రియలో ప్రభుత్వానికి ఏమైనా లాభం చేకురిందా? ఈ వెయ్యి కోట్ల రూపాయల్లో కేంద్ర సహాయం ఏమైనా ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పుట్ట మధూకర్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఏ పథకం గురించి మాట్లాడాలన్నా, చాలా సంతోషంగా ఉంది. ఈ పథకాల ద్వారా ప్రజల కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్న శాసనసభ్యులుగా, ఇక్కడ మాట్లాడం కన్నా దేనిని అదృష్టంగా భావించడం లేదు. రైతుల గురించి మార్కెట్‌యార్డుల్లో వారితోబాటుగా మేము గతంలో అక్కడ ఉండి వారికి మనోధైర్యాన్ని కలిగించాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, రైతులు పండించిన పంటకు సరైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుంది. గతంలో పంటను మార్కెట్ యార్డుకి తరలించిన తరువాత వర్షం వస్తే పంట తడిసి, రంగు మారి, శ్రమ వృధాగా పోయి, తీవ్ర నష్టం వాటిల్లేది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిచి నష్టపోకూడదనే ఉద్ధేశంతో మనసున్న ఈ ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో అనువైన భూమి గల ప్రదేశంలో గిడ్డంగులు నిర్మిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆరోజు ప్రతి మండలానికి గిడ్డంగులు కావాలనే విషయాన్ని మేము స్వయంగా అధ్యయనం చేశాము. ఈ విధంగా మంచి పనులు చేస్తున్న దానిని ప్రతిపక్షాలు జీర్గించుకోలేక .....

మిస్టర్ స్పీకర్: సూటిగా ప్రశ్న అడగండి. మంత్రి గారు జవాబు చెబుతారు.

శ్రీ పుట్ట మధూకర్: అధ్యక్షా, కోడిగుడ్డుపై ఈకలు లెక్కించి, పదవి పోయినా తరువాత, ఇప్పటికి ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిందిస్తున్నాయి. ప్రభుత్వం మంచి ఉద్ధేశంతో.....

మిస్టర్ స్పీకర్: సూటిగా ప్రశ్న అడగండి. ప్రశ్న అడిగితే మీకు అవకాశం ఉంటుంది

శ్రీ పుట్ట మధూకర్: అధ్యక్షా, మంచి మనసుతో గిడ్డంగులను నిర్మించాలని సంకల్పించిన ప్రభుత్వానికి ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు వచ్చాయా? వాటిని పరిష్కరించి సకాలంలో నిర్మాణాలను ఏవిధంగా పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. మంత్రి గారికి, ప్రభుత్వానికి ధన్యవాదములు.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, భాస్కర్‌రావు గారు "మీరు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గారితో గోదాముల నిర్మాణాలను మేము బాగా చేస్తున్నామని" చెబుతున్న విషయాన్నే మైక్‌లో చెప్పండి.

(అంతరాయం)

మీ పార్టీ(కాంగ్రెస్) మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారు గోడౌన్‌ల నిర్మాణాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని గౌరవ మంత్రి ఇంద్రకరణ్ గారితో చెప్పే విషయాన్నే మైక్ ద్వారా చెప్పమని చెబుతున్నాను. నేను తప్పు చెబితే వారినే చెప్పమనండి. వారన్నది నాకు వినబడిందని చెప్పాను. వారలా చెప్పారా, లేదా అని వారినే అడగండి, వారికి మైక్ ఇవ్వడంలో నాకేమీ అభ్యంతరం లేదు, మైక్ ఇస్తే బాగుందా లేదా అనే విషయాన్ని వారే చెబుతారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ గారు రెండు విషయాలను ప్రస్తావించారు. మన రాష్ట్రముఖ్యమంత్రి గారు స్వయానా ఒకరైతు బిడ్డ, వారు రాష్ట్రానికి ముఖ్యమంత్రైనప్పటికి వ్యవసాయం చేస్తున్న రైతుగా, వ్యవసాయం చేస్తున్న వారి కష్టాలు తెలిసిన వారిగా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. దానిలోభాగమే ఈ గోదాముల నిర్మాణం.

వ్యవసాయ శాఖ బడ్జెట్ పెడితే ఆ బడ్జెట్ ఒక్కటే రైతుల సంక్షేమం కోసం కాదు. రైతుల సంక్షేమం కోసం నాణ్యమైన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్స్‌లు, 9 గంటల కరెంటు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇది కూడా రైతుల కోసమే. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు తదితర పనులను వ్యవసాయ శాఖ చేయడం కూడా రైతుల కోసమే. మిషన్ కాకతీయ, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు భారీ బడ్జెట్ ఇవ్వడమనేది కూడా రైతుల కోసమే. ఉమ్మడి రాష్ట్రంలో.....

(అంతరాయం)

ఈ రోజు మా సోదరి అరుణ గారు రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. వారు మంత్రిగా ఉన్నప్పుడు, వారి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, గడిచిన 60 సంవత్సరాల్లో తెలంగాణలో కట్టిన గోదాముల నిలువ సామర్థ్యం 4.14 లక్షల మెట్రిక్ టన్నులు. ఈ ఒక సంవత్సరమే తెలంగాణ ప్రభుత్వం 17.07 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను 1024 కోట్ల రూపాయలతో ఖర్చు పెడుతోందన్న విషయాన్ని జీర్ణించుకోలేకమాట్లాడితే ఏమంటాం అధ్యక్షా. ఈ రోజు ప్రభుత్వం రైతుల యొక్క శ్రేయస్సు కోసం గోదాములను నిర్మిస్తుంది. ఈ గోదాములను మూడు రకాలుగా ఉపయోగించుకోవాలనేది ప్రభుత్వ ఆలోచన. 330 మండలాల్లో ఈ గోదాములను కడుతున్నాము. ఈ నియోజకవర్గం, ఆ నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేనా, తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేనా అని లేకుండా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతు తెలంగాణ బిడ్డనే. ప్రతి రైతుకు మేలు జరగాలని ప్రతి మండలంలో గోదాములు కడుతున్నాము. దీని ద్వారా "రైతుబంధు" పథకాన్ని అమలు చేయబోతున్నాము. రైతు పంటకు గిట్టుబాటు ధర రాని సమయంలో ఆ పంటను ఈ గోదాముల్లో నిల్వ ఉంచుకొని, పంట విలువలో 75 శాతం మొత్తాన్ని రుణంగా పొంది, ఆరునెలల వరకు ఒక రూపాయి కూడా వడ్డీ కట్టవల్సిన అవసరం లేకుండా, ఎప్పుడు గిట్టుబాటు ధర వస్తే అప్పుడు వాటిని అమ్ముకొనే వెసులుబాటుని ఈ గోదాముల్లో అందించబోతున్నాము. చాలా సందర్భాల్లో ఎరువులు అందక ఇబ్బందిపడ్డాము. ప్రతి మండలానికి అవసరమైన ఎరువులను ముందుగానే నిల్వ చేసి రైతులకు సకాలంలో ఎరువులను, విత్తనాలను అందించడం కోసం ఈ గోదాములు ఉద్దేశించబడినవి. సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ ద్వారా పేద ప్రజలకు వెళ్లాల్సిన బియ్యాన్ని మండలం యొక్క అవసరాలకు అనుగుణంగా వాటిని ముందుగానే ప్రొక్యూర్ చేసి ఆ మండల కేంద్రంలోనే ఉంచి, ఆ మండల ప్రజలకు ఆరు కేజీల బియ్యాన్ని అందించడానికి ఈ గోదాములను వినియోగించుకోబోతున్నాము.

10.40 ఉ. గోదాముల టెండరు ప్రక్రియ ఏ విధంగా నిర్వహించారని గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ అడిగారు. మొత్తం రూ. 1024 కోట్లకు టెండర్లను పిలిస్తే 12 నుండి 16 శాతానికి తక్కువగా ప్రతి టెండరు పోయిందంటే ఈ ప్రభుత్వం ఎంత పారదర్శకంగా టెండరు ప్రక్రియ నిర్వహించిందో తెలుస్తుంది. ఈ విధంగా తక్కువకు పోవడం వలన 120 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ ధనం ఈ ప్రక్రియ ద్వారా ఆదా అయిందని తమరి ద్వారా సభ్యులు రమేష్ గారికి తెలియజేస్తున్నాను. వారు సౌర విద్యుత్తు గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా, గోదాములకు సౌర విద్యుత్తును ఇచ్చే ప్రతిపాదన ఉందా అని ఇంకొక ప్రశ్న అడిగారు. దాని కోసం రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్‌తో మాట్లాడాము. కేంద్ర ప్రభుత్వ సంస్థ NFC వారు కూడా ఒక ప్రతిపాదన ఇవ్వడం జరిగింది. ప్రాథమికంగా మేము చేసిన అంచనా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గాని, మార్కెటింగ్ శాఖ గాని ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా మనం ఉపయోగించే గోదాముల పై కప్పును వారికి ఇవ్వడం ద్వారా 250ఎకరాల స్థలంలో ఒకకోటి ఆరు లక్షల చదరపు అడుగుల దూరంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. తద్వారా 50 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. మన గోదాములకు అవసరమయ్యే విద్యుత్తును ఉచితంగా వినియోగించుకునే ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు పుట్టా మధుకర్ గారు ఏమైనా సమస్యలు వచ్చాయా అని అడిగారు. పెద్దగా సమస్యలు రాలేదు కాని 330 గోదాములకుగాను ఒక 12చోట్ల స్థల వివాదాలు వచ్చి పనులు పూర్తి కాని విషయం గౌరవ సభ్యులందరికీ లేఖ ద్వారా తెలియజేశాము. వెంటనే పరిష్కారం చేసి ఆ స్థలాన్ని ప్రభుత్వానికి ఇప్పించినట్లైతే ఆయా ప్రాంతాల్లో కూడా పనులు ప్రారంభించే అవకాశం ఉంది.

తెలంగాణ సాంస్కృతిక సారథి

ప్రశ్న నెం. 64 (1676)

శ్రీ రవీంద్రకుమార్ రూపత్ - గౌరవనీయులైన పెద్దాయ్లు తెగల సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ సాంస్కృతిక సారథి పేరిట ఇప్పటివరకు నియమించిన కళాకారుల సంఖ్య ఎంత;

ఆ) వారికి చెల్లిస్తున్న జీతం ఎంత;

ఇ) సదరు కళాకారుల నియామకం విషయంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ)అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ చందులాల్ అజ్మీరా):

అ) 550మంది కళాకారులను నియమించడమయింది.

ఆ) వారికి నెలకు రూ.24,514/-ల మొత్తాన్ని చెల్లిండమువుతుంది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమోఘమైన పాత్ర పోషించిన కళాకారుల గురించిన ప్రశ్న. ఉద్యమ సమయంలోగాని, రాష్ట్రం ఏర్పడిన తర్వాతగాని రాష్ట్రంలో మొట్టమొదటి నియామకాలు కళాకారులతోనే మొదలవుతాయని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా 550మందిని ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించామని మంత్రి గారు సమాధానం ఇవ్వడం జరిగింది. వీరిని నియమించే సందర్భంలో నోటిఫికేషన్లు వేశారా, రూల్ఆఫ్ రిజర్వేషన్లను పాటించారా, 550మంది కళాకారులను గుర్తించడంలో అనుసరించే విధివిధానాలు ఏమిటో గౌరవ మంత్రి గారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా వీరి నియామకాల్లో కళాకారుల ప్రావీణ్యం, విద్య, వయస్సు వంటి నిబంధనలను పాటించారా అనేది చెప్పాలి. మాకు తెలిసిన సమాచారం ప్రకారం కళాకారులందరినీ ఆయా ప్రాంతాల్లో ఉండే నాయకులు సిఫారసులు చేసిన వారిని నియమించి నిజమైన కళాకారులకు నిరుత్సాహం కలిగించిన విషయం గౌరవ మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా తెలియజేయాలి. ఉదాహరణకు రంగా రెడ్డి జిల్లాలో హైశాలి అనే కళాకారిణి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకుంది. కరీంనగర్ జిల్లాలో సాగర్ అనే కళాకారుడు సుసైడ్ నోట్ రాసి ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది.

కొన్ని అపాయింట్‌మెంట్ల విషయంలో రూ.24,514/- జీతం ఇస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం సీనియర్ అసిస్టెంట్‌తో సమానంగా జీతభత్యాలు ఇస్తామని గతంలో చెప్పింది. కానీ, ఇప్పటి వరకూ అమలు కాలేదు. కళాకారులంటే చాలా పేద వాళ్లు. వీరికి కనీసం నెల నెల జీతం ఇవ్వకుండా 3 లేక 4 నెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారు. అంతే కాకుండా డిసెంబరు 2015 సంవత్సరానికి సంబంధించిన జీతం ఈ నెల చెల్లించినట్లుగా మాకు సమాచారం ఉంది. కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా లేవు. అంతే కాకుండా కళాకారులు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయాలా లేక వీరు చేయాల్సిన పని ఏమిటో కూడా వారికి తెలియడం లేదు. మొన్న వరంగల్, ఖమ్మం జిల్లాల్లో జరిగిన జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ప్రభుత్వం నుండి జీతం తీసుకుని అధికార పార్టీకి పని చేయడం అనేది మా దృష్టికి వచ్చింది. ఈ విషయమై కూడా గౌరవ మంత్రి గారు సమాధానం ఇవ్వాలి. ప్రభుత్వం నియమించిన 550 కళాకారులు ఎవరో, వారి నియామకాలు ఏమిటో పేర్లతో సహా మాకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఉద్యమంలో పని చేసిన, సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న ప్రజా నాట్య మండలి నల్గొండకు చెందిన కళాకారులు ఢిల్లీకి వెళ్లి మంచి ప్రశంసలు పొందినా, వారిలో ఒక్కరిని కూడా ఉద్యోగాల్లో నియమించకుండా, తమకు నచ్చిన వారిని పార్టీ కార్యకర్తల్ని, జీపు మరియు కారు డ్రైవర్లను కళాకారులుగా నియామకం చేసి . . .

(మైక్ కట్ చేయబడింది.)

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్న. గౌరవసభ్యులు చెప్పినట్లుగా తెలంగాణ ఉద్యమంలో రాత్రుక, పగలుక వేలాది మంది కళాకారులు తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొని వారి పాత్రను పోషించారు. కానీ, ఈరోజు చాలా మంది కళాకారులు ఆ గుర్తింపుకు నోచుకోకుండా పోతున్నారు. ఏ ప్రాతిపదిక మీద ఈ నియామకాలు జరిగాయో మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. నియామకాలు చేసిన వారికి ఏమైనా నియామక పత్రాలు ఇచ్చారా, వారి ఉద్యోగ భద్రతకు సంబంధించి ప్రభుత్వం ఏ విధమైన భరోసా ఇస్తోంది? ఇటీవల యాదగిరి గుట్టలో విస్మరింపబడిన మరియు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన వారికి, ఉద్యమంలో ఉన్న వారికి, సిఫారసులు లేవనే నెపంతో సాంస్కృతిక సారధి తిరస్కరించిన విషయం వాస్తవమా, కాదా? కేవలం అధికార పార్టీకి అనుబంధంగా ఉండే కళాకారులకే గుర్తింపు ఇచ్చిన మాట వాస్తవమా. ఈ మధ్య కాలంలో ఎన్నికల ప్రచారంలో కళా బృందాలను వాడుకోవడం మేము స్వయంగా చూశాము. ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ ప్రచారం కోసం వాడుకుంటే ఫరవాలేదు. కానీ, ఎన్నికల ప్రచారం కోసం కళాకారులను వాడుకోవడం ఎంత వరకు సబబు? తెలంగాణ ఉద్యమంలో పాల్గొని గాయాల పాలై విస్మరింపబడిన వారు అనేక మంది ఉన్నారు. వారిని ఇప్పటికైనా గుర్తించి సరిదిద్దే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తుందా అనే విషయం మంత్రి గారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

10.50 ఉ. శ్రీ ఎ. చందూలాల్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన హైశాలి అనే అమ్మాయికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ కలహాల వల్ల ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. ఉద్యమంలో పనిచేసిన కళాకారులందర్నీ గుర్తించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా నియామకాలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎవరూ కళాకారులను గుర్తించని

పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రానికి దోహదపడిన 550 మందిని గుర్తించి వారిని కమిటీ ద్వారా ఎన్నికచేశాము. సాంస్కృతికసారథ్యాల్లో, ధూం ధాం కార్యక్రమాలను జరిపించే సాంస్కృతిక సారథిని పూర్తి అవగాహనతో ఎంపిక చేయడం జరిగింది. సాంస్కృతిక సారథి గవర్నింగ్ బాడీ తీర్మానంలో ఒక్కొక్క సాంస్కృతిక సారథికి రూ. 24,514 జీతాన్ని చెల్లించడం జరుగుతోంది. కొన్నిచోట్ల దరఖాస్తులు కూడా రాని పరిస్థితి. దరఖాస్తులు వస్తే వాటిని తప్పకుండా పరీక్షించడం జరుగుతుంది. ఏ జిల్లా వారిని ఆ జిల్లాకు అప్పగించడం జరిగింది. అక్కడ కలెక్టర్లు, డి.పి.ఆర్‌లు ప్రభుత్వ పథకాల్లో, ఇతర కార్యక్రమాల్లో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందనే విషయాన్ని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టపడి అగ్రభాగాన నిలబడి కార్యక్రమాలు చేసిన కళాకారులు ఉన్నారు కానీ, మంత్రి గారి సమాధానంలో కొంతమంది దరఖాస్తులు పెట్టుకోలేదని. దానికి ఒక కమిటీ వేశామని చెప్పడం జరిగింది. దాని విధివిధానాలు ఏమిటి, దానిని ఏ విధంగా పరిగణనలోకి తీసుకున్నారు. మేము దరఖాస్తులు పెట్టించాము. ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని కలిశాము. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా నివేదిక ఇచ్చాము. నిజమైన కళాకారులకు అన్యాయం జరుగుతోంది, వారిని తీసుకోలేదు. కారు, జీపు డ్రైవర్లుగా నాయకుల కనుసన్నల్లో మెలిగేవారిని తీసుకున్నారు. ఇందులో అన్యాయం జరిగిందని పదే పదే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాము. వారికి న్యాయం జరగడం లేదు. మద్రాసు, ఢిల్లీ, ముంబైల్లో, కార్యక్రమాలు చేస్తున్న కళాకారులు, పాల్గొన్న వారు ఎంతో కష్టపడ్డారు. వారందరూ కూడా విస్మరించబడ్డారు. టి.ఆర్.ఎస్ పార్టీకి సంబంధించిన వారిని తీసుకున్నారని నేను తెలియచేస్తున్నాను. ఇది చాలా దారుణం.

శ్రీ ఎ. చందూలాల్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అన్ని పార్టీలు, అన్ని కులాలు, అన్ని సంఘాలు, ఉద్యమాలు చేసిన కళాకారులందర్నీ కమిటీ ద్వారా నియామకాలు జరపడం జరిగింది. ఏవైనా ఒకటి, అర జరిగి ఉంటే, వాటిని పరిగణనలోకి తీసుకుంటాము. రవీంద్ర కుమార్ గారు అన్నట్టు వైశాలిని ఎంపిక చేయడం జరిగింది. ఆమె ఒక సంవత్సరంపాటు ఉద్యోగం చేయడం జరిగింది. తరువాత కుటుంబ కలహాల వల్ల ఆమె చనిపోవడం జరిగింది. కళాకారులను గుర్తించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి 550 మందిని నియమించింది. అందులో 319 మంది ఎస్.సిలు, 38మంది ఎస్.టిలు, 17 మంది ఓ.సి.లు, 176 మంది బి.సిలున్నారు. ఎవరినీ విస్మరించకుండా అన్ని వర్గాల వారిని తీసుకోవడం జరిగింది.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థికశాఖామంత్రి): అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో పల్లె పల్లెకు తిరిగి పాటలు పాడి, ప్రజలను చైతన్యపరచిన కళాకారులను గుర్తించి వారిని గౌరవించాలనే సంకల్పంతో మంచి ఆలోచన చేసి అంత మంది కళాకారులకు మనం ఉపాధి కల్పించి ఇన్ని రోజులు పాడుకున్న ఆ పాటలకు విరుద్ధంగా, తెలంగాణ అభివృద్ధి పరమైన యాక్టివిటీస్‌లో వీటిని ఇన్‌వాల్వ్ చేసుకోవాలి.

హరితహారం కావచ్చు, మిగిలిన కార్యక్రమాల్లో గొప్పగా ప్రజలను చైతన్యవంతం చేసుకోవాలని, తెలంగాణ ప్రజా జీవితంలో పాట మమేకమై ఉంది, కనుక మాట కంటే కూడా పాట పదునైన ఆయుధం, కనుక తెలంగాణలో ప్రపంచంలో ఎక్కడా లేని పద్ధతుల్లో ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో పాటతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది, కనుక దాన్ని గుర్తుంచుకోవాలని, కాపాడుకోవాలని, గొప్ప ఆలోచనతో కార్యక్రమం చేస్తే, సంకుచితంగా మాట్లాడడం తగదని నేను మనవి చేస్తున్నాను. దీనిలో 90 శాతం మంది అణగారిన వర్గాల వారే ఉన్నారన్న విషయం మర్చిపోకండి. ఎస్.సి,ఎస్.టి, బి.సి. బీదవారే ఉన్నారు. ఉన్న వారు ఎవరూ లేరని విజ్ఞప్తి చేస్తున్నాను. రవీంద్ర కుమార్ గారు దీనిని మీ పార్టీ కోసం పెట్టుకున్నారనే ఆరోపణ చేస్తున్నారు. దీనిని ఏ పార్టీ కోసం ఉపయోగించడం లేదు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వాన్ని నడుపుతోంది. ప్రభుత్వ పరమైన కార్యక్రమాల్ని గొప్పగా ప్రజల్లోకి తీసుకు వెళ్లే కర్తవ్యాన్ని చేస్తున్నాము తప్పా, ఎక్కడా కూడా మా పార్టీ కోసమే అనే భావన తప్పని విన్నవిస్తున్నాను. 550 మందికే ఇచ్చారు ఇంకా కళాకారులు ఉన్నారని మరో 5నుండి 10 మందికి ఇవ్వమని మీరు కోరండి. కానీ, మొత్తము తప్పని, అన్యాయం జరిగిందని, సెలెక్ట్ అయిన వారిని అవమానించే ప్రయత్నం చేయవద్దని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

సి.సి.టి.వి. కెమెరాల ఏర్పాటు

ప్రశ్న నెం. 66 (1764)

సర్వశ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్), గూడెం మైపాల్ రెడ్డి(పటాన్‌చెరువు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) భద్రతా చర్యలలో భాగంగా హైదరాబాదు నగరంలో ఒక లక్ష క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిజన్ (సిసిటివి) కెమెరాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) సదరు ఉద్దేశం కోసం కేటాయించిన బడ్జెట్టు ఎంత; ఎప్పటిలోగా సదరు పని పూర్తి చేయడమవుతుంది?

హోంశాఖా మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):

అ) అవునండీ, ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఆ) వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

నగరంలో సిసిటీవి విధానంలో భాగంగా, ప్రభుత్వం 10,000 సిసిటీవి కెమెరాలను సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలన్నింటిలోను, ఇన్‌పుట్ జంక్షన్లన్నింటిలోను ఏర్పాటు చేస్తుంది. పౌర భద్రతా చర్యల అమలు చట్టంలోని నిబంధనల ప్రకారం దాదాపు 90,000 కెమెరాలను కమ్యూనిటీ సిసిటీవి ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేయాలని ఆశించడమయింది. ఈ ఒక లక్ష సిసిటీవి కెమెరాలను పోలీసు స్టేషన్ స్థాయి కమాండ్ అండ్ కంట్రోలు కేంద్రాలకు, జోనల్ డిసిపి కార్యాలయానికి, బంజారాహిల్స్‌లోని కేంద్రీకృత ప్రధాన కమాండ్ కేంద్రానికి అనుసంధానించడమవుతుంది. సమాచారాన్ని 30 రోజుల పాటు అట్టిపెట్టి కమాండు కంట్రోలు కేంద్రంలో విశ్లేషించడమవుతుంది. ఎవరేని నేరస్తుడు హైదరాబాదు నగరంలోకి అడుగుపెట్టినపుడు, సిసిటీవి నిఘా వ్యవస్థ సహాయంతో వెంటనే గుర్తించడమవుతుంది. దీని నిమిత్తం సాంకేతిక సమ్మేళన కేంద్రంగా వ్యవహరించడానికి ఒక 24 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోలు కేంద్రాన్ని హైదరాబాదులోని బంజారాహిల్స్ రోడ్ నెం.12లో నిర్మించాలని యోచించడమయింది. ఇది పోలీసులతోపాటు ప్రభుత్వ శాఖలన్నింటికీ సహాయకారిగా వుంటుంది.

ఇ) నగరవ్యాప్త సిసిటీవి వ్యవస్థ ప్రాజెక్టు వ్యయం రూ.657కోట్లు, కమాండ్‌కంట్రోలు కేంద్రం ప్రాజెక్టు వ్యయం రూ.302 కోట్లు (మొత్తం రూ. 959 కోట్లు) ఈ ప్రాజెక్టును 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేయడమవుతుంది.

అదనపు సమాచారం చెపుతాను. హైదరాబాదును విశ్వ కేంద్రంగా తీర్చిదిద్దాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పంలో భాగంగా సిసిటీవి ఏర్పాటుకు పోలీసు శాఖకు ఇన్ని వందల కోట్ల రూపాయలు కేటాయించినందుకు నా శాఖకు, ముఖ్య మంత్రి గారికి నా ధన్యవాదములు తెలియచేస్తున్నాను. ఒక సిసిటీవి కెమెరా వందమంది సిబ్బందితో సమానంగా పని చేస్తుందని మనవి చేస్తున్నాను. ప్రాథమికంగా నేరాలు తగ్గడానికి, నేరం జరిగిన తరువాత నేర పరిశోధనలో సిసిటీవి కెమెరాలు ప్రముఖంగా ఉపయోగించబడుతాయి.

11.00 ఉ. వీటి వలన ప్రజల్లో భద్రతాభావం ఉంటుంది. ముఖ్యంగా మహిళా భద్రతకు వారిపై జరుగుతున్న లైంగికవేధింపులను అరికట్టడానికి ఆస్కారం ఉంటుంది. అదే విధంగా నేరస్తులు తప్పు చేయడానికి భయపడుతారు. వివిధ సంఘటనల్లో ప్రజలకు అన్ని అపోహలు తొలగిపోవచ్చును. పోలీసులు వివిధ కేసులలో దర్యాప్తుల నిమిత్తం అనుమానితులుగా అమాయకులను వేధిస్తున్నారనే అభియోగం, అపోహ ఉంది. సి.సి.టివి వలన ఇలాంటి అపోహలు కూడా నిర్మూలించి పారదర్శకంగా పని చేయడానికి ఆస్కారం ఉంటుంది. పాత నేరస్తుడు సి.సి.టివి కెమెరాలో కనబడినప్పుడు వెంటనే ఫోటోతో సహా అలర్ట్ మెసేజ్ కమాండ్ కంట్రోల్‌కు చేరుతుంది. యాక్సిడెంట్ కేసుల పరిష్కారం సులభం అవుతుంది. రోడ్డు ప్రమాదాలు ఎలా జరిగినా తప్పు ఎవరిదో తెలుస్తుంది. గుర్తు తెలియని వాహనాలు ఢీ కొట్టినా అలాంటి కేసులకు కూడా పరిష్కారం లభిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లు అయిన సందర్భాలల్లో తగు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు వారితోపాటు జిహెచ్ఎంసి, ఫైర్ సిబ్బంది, ఆర్ అండ్ బి మొదలగు శాఖల వారికికూడా స్థానం కల్పించడమవుతుంది. తద్వారా ఆ శాఖల వారు అవసరమైన చోట సత్వర చర్యలు అందించేటట్లు చేయడానికి ఆస్కారం ఉంటుంది. రాబోయో కాలంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన పట్టణాలల్లో సి.సి. టివి వ్యవస్థను ఏర్పాటు చేసి జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల నుండి కేంద్ర కమాండ్ అండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయబడుతుంది. కాలనీలల్లో, అపార్ట్‌మెంట్‌ల్లో, సిసిటివి వ్యవస్థ ఏర్పాటు కొరకు కాలనీ వాసులకు, అసోషియేషన్లను పోలీసు శాఖ ద్వారా చైతన్యపరచడం జరిగింది. సి.సి.టివి కెమెరాలు ఏర్పాటు చేయుటకు చాలా మంది కాలనీ వాసులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఇంతకు ముందు నియోజక వర్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు వెసులుబాటు లేదు. అయితే ఇది ప్రజాప్రయోజనాల కార్యక్రమం కాబట్టి అభివృద్ధిలో భాగమే కావున, అవసరమైన చోట వీటిని ఏర్పాటు చేసుకొనుటకు నిధులు ఖర్చు చేసుకొనుటకు వెసలుబాటు కల్పిస్తున్నాము. అందుకు ఉత్తర్వులు కూడా ఇచ్చాము. ఈ విధంగా చాలా చోట్ల మా ఎమ్ఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్‌సిలందరూ కూడా చాలా వరకు సిసికెమెరాలకు డబ్బులు కేటాయించారు. వాటిని ప్రజలకు ఉపయోపడే విధంగా వాడుకోవచ్చును.

మొన్న జరిగిన అభయ్ కిడ్నాప్ కేసులో కూడా సిసి కెమెరాల ఆధారంగా కేసును ఛేదించడం జరిగింది. కిడ్నాప్ అయిన ప్రాంతం నుంచి సికింద్రాబాద్ స్టేషన్ వరకు దాదాపు 100 సిసి కెమెరాల్లో రికార్డు చేయబడింది. కేసును పోలీసులు రికార్డు ద్వారా ఛేదించారు. అంతకు ముందు కెబిఆర్ పార్క్‌లో ఒకసంఘటన జరిగితే అసెంబ్లీలో

ప్రశ్నలు వేశారు. ఒకవ్యక్తి అక్కడ ఒక బ్యాగ్ పడిలి పెట్టి వెళితే అందులో ఒక స్లిప్ దొరికింది, ఆ స్లిప్ ద్వారా ఒక షాపులో ఆయన ఒక ప్యాంట్ కొనుకున్నాడు అని తెలిసింది. ఆ షాపులో సిసి కెమెరా ఉండడం వలన ఆ వ్యక్తి కర్నూల్‌లో ఉంటే 24 గంటలలోనే పట్టుకొని వచ్చి ఇక్కడ హాజరుపరడం జరిగింది. సిసి కెమెరాల వలన చాలా లాభాలు ఉంటాయి. గూండాయిజం, రౌడీయిజం, నక్సలిజం, టెర్రరిజం, వీటన్నింటిని కంట్రోల్ చేయడానికి ఈ సిసి కెమెరాలు ఉపయోగపడుతాయి. కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా మొత్తం పది జిల్లాలకు అనుసంధానం చేయబడుతుంది కాబట్టి దీని వలన చాలా లాభాలు ఉన్నాయని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నారు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షా, అభివృద్ధి చెందుతున్న నగరాల్లో శాంతి భద్రతల విషయంలో ప్రజలకు కానీ వ్యాపారస్తులకు కానీ ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కానీ రక్షణ ఉందనే భావన కలిగినప్పుడు పెట్టుబడులు పెట్టడానికి, ఇంకా అనేక రకాలుగా అభివృద్ధి చెందడానికి ఆ నగరం చాలా దోహదపడుతుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హోం మినిష్టర్ గారి ఆదేశాల మేరకు మన పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లు పట్టిష్టంగా శాంతి భద్రతలను పూర్తి స్థాయిలో నిర్వహించడానికి ఈ సిసి కెమెరాలు చాలా ఉపయోగపడుతున్నాయి. ఒక్క సిసి కెమెరా 12పోలీస్ కానిస్టేబుళ్లతో సమానమని పోలీస్ కమీషనర్ మహేంద్ర రెడ్డిగారు చెప్పారు. ఇది ఒకనగరానికి పరిమితం కాకుండా, జిల్లాల్లో కూడా సిసి కెమెరాలను పెట్టవలసిన అవసరం ఉన్నది. మా మహబూబ్ నగర్ పట్టణంలో ఈమధ్యనే అర్ధరాత్రి ఒకసంఘటన జరిగింది. నేను స్వయంగా ఆ సిసి కెమెరాలను పరిశీలించడానికి వెళితే ఆ కెమెరాలు పనిచేయడం లేదని అక్కడి సిబ్బంది చెప్పారు. కావున ఈ సిసి కెమెరాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి జిల్లాలో ప్రధాన నగరాల్లో కూడా ప్రతిష్టాత్మకంగా అమలయ్యేట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. గతంలో గోకుల్‌చాట్, లుంబిని పార్క్, దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబ గుడికి వెళ్లడానికి ప్రజలు భయపడేవారు. కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే కూడా బయపడేవారు, పార్కుకి వెళ్లి హాయిగా ఉందామనుకుంటే లుంబిని పార్క్‌లో జరిగిన సంఘటనలు గుర్తు వస్తున్నాయి. హైటెక్ సిటీలో అర్ధరాత్రి మహిళలు వస్తున్నప్పుడు అనేక సంఘటనలు జరిగాయి. ఇప్పుడు నగరంలో ఎక్కువగా సిసికెమెరాలు పెట్టడం ద్వారా ప్రజలకు కొంత విశ్వాసం కలిగింది. అదే విధంగా మన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చాలా మంది కమలనాథన్ కమిటీ ద్వారా ఆర్‌బిఐఆర్ లేదా స్పెషల్ పోలీస్‌లో అన్యాయంగా అక్రమంగా దాదాపు 40,50 మంది డిఎస్పీలను ఇక్కడకు కేటాయిస్తున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో అనేక రకాలైన అసమానతలతో ఈ డిపార్ట్‌మెంట్ ఆ రోజు వ్యవహరించేది. ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇతర ప్రాంతాల వారు ఇక్కడ పని చేసినట్లయితే ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుంది కనుక అలాంటి విషయాలను పునఃపరిశీలించి తెలంగాణలో తెలంగాణ అధికారులు న్యాయపరంగా ఉండే వారిని నియమించే ప్రయత్నం చేయాలి. ఈ సిసికెమెరాలను 10 జిల్లాలల్లో పెట్టేందుకు అనుమతులు ఇస్తూ, కొత్తగా కాంప్లెక్స్, మాల్స్‌కు పర్మిషన్ ఇచ్చేటప్పుడు తప్పని సరిగా ఈ సిసికెమెరాలు పెట్టుకోవాలని నిబంధనలు పెట్టాలి. దీనిని ఒక డిపార్ట్‌మెంటే చేయాలని కాకుండా ప్రైవేటు వారిని ఏర్పాటు చేసినట్లయితే వీటి నిర్వహణ పూర్తి పట్టిష్టంగా ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీనాయిని నర్సింహారెడ్డిః నేను ఇది వరకే ప్రజా ప్రయోజనాల ప్రకారంగా అన్ని షాపుల్లో సిసి కెమెరాలు తప్పకుండా పెట్టాలని చెప్పాను. 50 మీటర్ల రోడ్డును కవర్ చేస్తూ సిసి కెమెరాలను పెట్టాలని చెప్పి చట్టం ఉంది. దాని ప్రకారం మేము అమలు పరుస్తున్నాము. ఈ మధ్యనే కెబిఆర్ పార్కులో దొరికిన వ్యక్తి షాపులో ఏర్పాటు చేసి సిసి కెమెరా ద్వారానే దొరకడం జరిగింది. ఈ విధంగానే అభయ్ కేసులో నిందితులు కూడా 100 సిసి కెమెరాలల్లో దొరికారు. దాని వలన అతి త్వరగా వాళ్లను పోలీస్ డిపార్ట్‌మెంట్ పట్టుకోవడం జరిగింది. మన అదృష్టానికి హైదరాబాద్ పోలీస్ కమీషనర్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్లుగా మంచి వారు ఉన్నారు. చాలా ధృఢమైన సంకల్పంతో లా అండ్ ఆర్డర్‌ను నిర్వహిస్తున్నారు. ప్రతి జిల్లాకి ఈ సిసి కెమెరాను అనుసంధానం చేసే విధంగా కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయబోతున్నారు.

11.10 ఉ. అక్కడ ఏమి జరిగినా ఒక్క నిమిషంలో హైదారాబాద్‌కు సమాచారం ఇచ్చే విధంగా ఈ కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ట్రాన్స్‌ఫర్‌లు ఆంధ్రకు పంపామన్నారు లేదా D.C.Pలు అన్నారు. కుల్‌నాథన్ కమిటీ పూర్తయిన తరువాత ఏవిధంగా చేయాలని ఆలోచిస్తాము. ఆంధ్ర చీఫ్ సెక్రటరీ, మన తెలంగాణ చీఫ్ సెక్రటరీ అలాగే ఇద్దరు D.G.P లు అందరూ కూర్చొని మాట్లాడుకుంటారు. దానికో పరిష్కార మార్గం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ కమిషనర్‌లు ఇద్దరూ బాగానే ఉన్నారు అందుకు తగ్గట్టు క్రింది స్థాయి సిబ్బంది సరైనవారిని నియమించాల్సిన అవసరం కూడా ఉంది. సిబ్బంది కొరత చాలా ఉంది. రిక్రూట్‌మెంట్ కూడా త్వరగా చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో

వ్రాతపూర్వక సమాధానములు

సి.సి. కెమెరాల నిర్వహణలో గాని గ్రేహౌండ్‌లో గాని ట్రాఫిక్‌లో గాని ప్రతి చోట హోంగార్డులు పని చేస్తున్నారు. 24 వేల మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. కానిస్టేబుల్స్‌కు ఇతర S.I. లకు C.I. లకు వారు నిర్వహించే విధులకు గాను స్పెషల్ అలవెన్స్ 30 శాతం ఇవ్వడం జరుగుతోంది. మరి హోంగార్డులు కూడా సేమ్ విధులు నిర్వహిస్తున్నారు. అంతకంటే ఎక్కువ పనులు చేస్తున్నారు. వాళ్లు ఏం పాపం చేశారు, వారికి కూడా ఈ 30 శాతం అలవెన్స్ అందే విధంగా చూడండి. అన్ని డిపార్ట్‌మెంట్‌లతో సమానంగా వారు పని చేస్తున్నారు, వారికి ఉద్యోగ భద్రత కూడా లేదు. దయచేసి ఈ అలవెన్సులు వారికి కూడా వర్తింప చేయాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: అధ్యక్ష, ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్న వారి ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. శాస్త్రవేత్తలతో మెడికల్‌కు సంబంధించిన వారితో అధ్యయనం చేయించాము. చాలా మంది దుమ్ము, ధూళి వల్ల రోగాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ పడిమప్పుడు మోకాల్స్ ఆన్‌లోనే ఉంటాయి. దీనివల్ల పొగ అంతా బయటకు వచ్చి వీళ్ల ముక్కుల్లోకి పోయి ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. అందుకే ముఖ్యమంత్రి గారు రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడే ఒక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అందరికీ వారి బేసిక్‌లో 40 శాతం పేజ్ ఇంక్రీజ్ చేస్తామని చెప్పి అన్నారు. Intelligence వారికి స్పెషల్ డ్యూటీ చేసే వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది, అందరికీ కాదు. ఇది వాళ్ల hazardous job గురించి ఇవ్వడం జరుగుతోంది. తప్పకుండా మిగతా వారి గురించి కూడా మేము ఆలోచిస్తాం.

MR. SPEAKER: The remaining questions are postponed.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధం-1)

CONSTRUCTION OF SECRETARIAT

1--

1403-Q.- Sarvasri Arekapudi Gandhi, Maganti Gopinath and K.P. Vivekanand:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether the Government has taken any decision regarding construction of Osmania Hospital, Secretariat, N.T.R. Stadium etc., in city;

(b) if so, the details thereof; and

(c) whether opposition parties will be consulted in this matter?

1--

1403-A.- (a) Construction of Osmania Hospital and NTR Stadium etc., in city do not fall under the purview of R&B Department. Regarding construction of Secretariat, site is yet to be finalized.

(b) For construction of Secretariat, site is yet to be identified.

(c) Government will consult at appropriate time, if necessary.

WORKS UNDER WATER GRID PROGRAMME

2--

1569-Q.- Sarvasri Bhatti Vikramarka Mallu and S.A. Sampathkumar:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that tenders have been called for by increasing estimates abnormally in works of intake wells, pipe lines and filter beds under water grid programme;

(b) if so, whether the estimates of the said new schemes will be got reviewed by the institutions like R.E.C., or I.I.T.?

2--

1569-A.- (a) No Sir. Estimates have been prepared as per standard Schedule of Rates approved by Board of Chief Engineers and tenders are invited as per departmental procedure.

(b) The estimates are reviewed and vetting done by W.A.P.C.O.S. which is a Government of India Undertaking.

FINANCIAL ASSISTANCE TO B.C. STUDENTS

3--

99-(C)-Q.- Sarvasri Ryaga Krishnaiah, Sandra Venkata Veeraiah and Anumula Revanth Reddy:- Will the Minister for Forests and Backward Classes Welfare be pleased to state:

(a) whether the Government is sanctioning scholarships and financial assistance to poor Backward Classes students for their overseas education;

(b) if so, the details thereof?

3--

99-(C)-A.- (a) No Sir.

(b) Does not arise.

ROAD WIDENING IN WANAPARTHY TOWN

4--

1647-Q.- Dr. G. Chinna Reddy:- Will the Minister for Pachayat Raj & Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether there is any proposal to widen the roads in Wanaparthy Town of Mahabubnagar District;

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, పెద్దలు ఇప్పుడు ప్రశ్న వేస్తున్నారు. ఇప్పటికిప్పుడు సమాధానం చెప్పడం చాలా కష్టం. మీరు టైం ఇవ్వండి తప్పకుండా దీని మీద ప్రకటన చేస్తాను. తరువాత అసెంబ్లీ ఎప్పుడు ఉంటే అప్పుడు తప్పకుండా ఈ విషయమై బాధ్యతాయుతంగా స్టేట్‌మెంట్ ఇస్తాము. వీణవంకలో ముగ్గురిని అరెస్ట్ చేశాము. ఇద్దరు మైనర్లు, ఒకరు మేజర్ అని సభ్యులు అన్నారు. ఒక ఎస్‌ఐని సస్పెండ్ చేశాము. నాకు కొంచెం టైం ఇస్తే నెక్స్ట్ అసెంబ్లీ ఎప్పుడు ఉంటే అప్పుడు, నేను రిపోర్ట్ తీసుకొని స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : గౌరవ మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. మైనర్ అని వారు పేర్కొన్నారు. అది వాస్తవం కాదు, ఆమె కూడా మేజర్. ఆ విధంగా మార్పు చేశారు. సభలో ...

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : నాకు సమాచారం వచ్చింది. ఈ సమాచారంపై అక్కడ ఎస్‌పీకి అందరికీ చెప్పాను. డీటెయిల్డ్‌గా ఎంక్వైరీ చేసి రిపోర్ట్ కావాలని అన్నాను. నెక్స్ట్ సిటింగ్ ఎప్పుడు ఉంటే అప్పుడు నేను స్టేట్‌మెంట్ ఇస్తాను.

2016 -2017 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై - చర్చ

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, గ్రామీణాభివృద్ధి, పంచాయత్‌రాజ్ శాఖ, రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రాభివృద్ధి అనేది ప్రధానంగా గ్రామీణ ప్రాంతం పై ఆధారపడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలకు సంబంధించి కేవలం ఎన్నికలు నిర్వహిస్తే సరిపోదని, ఎన్నికల నిర్వహణతోబాటు వారికి కావలసిన నిధులు కల్పించబడినప్పుడు మాత్రమే స్థానిక సంస్థలు పనిచేయగలుగుతాయి, వాళ్లు ఆశించిన మేరకు అభివృద్ధి చేయగలుగుతారనే భావనతో ఆనాడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, స్థానిక సంస్థలకు నిధులు, విధులు కల్పించే విధంగా చట్టాన్ని రూపొందించడం జరిగింది. అది మనకు తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో, గ్రామీణ ప్రాంతం అభివృద్ధికి, స్థానిక సంస్థలను బలోపేతం చెయ్యడానికి పెద్ద పీట వేస్తారని భావించాము. రైతాంగం, రైతు కూలీలు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారని కాబట్టి గ్రామీణ ప్రాంతాల బలోపేతానికి కావలసిన నిధులు సమకూరతాయని ఆలోచించాము. గ్రామీణప్రాంతాలలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ స్థాయిలో మనం ఒక ప్రణాళికను రూపొందించుకోవాలనే భావనతో "మన ఊరు మన ప్రణాళిక" అనే కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగింది. దానిని రూపొందించుకొని 18 మాసాలు అయ్యింది. ఈ మధ్యనే మళ్లీ గ్రామ జ్యోతిని మనం నిర్వహించుకున్నాము. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు రాబోతున్నాయి, మన గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అందరూ ఆలోచించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామీణ ప్రాంత అభివృద్ధి కొరకు స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా నిధులను సమకూర్చకపోవడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం కూడా బీఆర్‌జీఎఫ్ ద్వారా నిధులను సమకూర్చేది. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి నిర్వహణకు సంబంధించిన వ్యయం గతంలో రాష్ట్ర ప్రభుత్వం భరించడం జరిగేది. ఈ మధ్య రాష్ట్రప్రభుత్వం ఆ నిర్వహణ వ్యయం భరించకుండా ఆ నిర్వహణా భారాన్ని గ్రామ పంచాయతీలపై వేయడం జరుగుతోంది. కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్‌కి సంబంధించి ఒక గ్రామానికి కేవలం నాలుగు మాసాల

నీటి సరఫరా చేస్తే ఇరవై ఏడు లక్షల రూపాయలను నిర్వహణ భారం క్రింద, గ్రామ పంచాయతీకి, 14వ ఫైనాన్స్ కమీషన్ ఆ నిధులను చెల్లించాల్సిందిగా వారికి, జిల్లా కలెక్టర్ గారు, సంబంధిత గ్రామీణాభివృద్ధి శాఖల అధికారుల ద్వారా లెటర్లు పంపించడం జరిగింది. వాటిని నేను మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. ఒక్క గ్రామానికి ఇరవై ఏడు లక్షల రుపాయలను, నాలుగు మాసాల నీటి సరఫరా కోసం వెచ్చించగలిగితే పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించండి. గ్రామ పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం నిధుల కేటాయింపులు చేయకపోవడంతో గ్రామ పంచాయతీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గతంలో 13వ ఫైనాన్స్‌కి సంబంధించి బీ.ఆర్.జీ.ఎఫ్. నిధులు. యాభై శాతం గ్రామ పంచాయతీలకు, మండల ప్రజా పరిషత్‌లకు ముప్పై శాతం, జిల్లా ప్రజా పరిషత్‌లకు ఇరవై శాతం శాతం కేటాయింపు చేయడం జరిగేది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పెద్దపీట వెయ్యాలని 14ఫైనాన్స్ కమీషన్ ద్వారా విడుదల చేయబడ్డ నిధులు పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీలకు విడుదల చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం హర్షదాయకం. అయినప్పటికీ మండల ప్రజాపరిషత్, జిల్లా పరిషత్‌లకు కావలసిన నిధుల కేటాయింపు గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. కేంద్రప్రభుత్వం నుండి నిధులు పొందలేకపోతున్న పరిస్థితుల్లో, మండల ప్రజాపరిషత్, జిల్లా పరిషత్ వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం, గతంలో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ద్వారా నిధులను కేటాయించేది. భారీ నీటిపారుదల శాఖామాత్యులు మాట్లాడుతూ దాదాపు రూ. 200 కోట్లు మినరల్ సెస్ కింద నిధులను అధికంగా సమకూర్చడం జరుగుతుందని చెప్పారు. మినరల్ సెస్‌లో అధిక భాగం స్థానిక సంస్థలకు కల్పించవలసిన ఆవశ్యకత ఉంటుంది. మినరల్ సెస్ ద్వారా కల్పిస్తారో లేక ఏవిధంగా కల్పిస్తారో కాని నిధులను మాత్రం స్థానిక సంస్థలకు కల్పించవలసిన ఆవశ్యకత ఉంది. లేని పక్షంలో స్థానికసంస్థల పూర్తిగా నిర్వీర్యం అవుతాయి. ఆ విధంగా అయితే గ్రామీణ ప్రాంతాలలో ఏవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకుండా పోతుంది. సీసీ రోడ్లు, మరియు ఇతర కార్యక్రమాలు కూడా చేయలేకపోతున్నాము.

12.00 మ. దానికితోడు ఇవ్వాళ మీరు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు సంబంధించి NREGS ద్వారా నిధులు కేటాయిస్తున్నట్లుగా సీర్కొన్నారు. చాలా సంతోషం. It is a good programme. NREGS నిధులను ఏ విధంగా వాడుకుంటే గ్రామపంచాయతీలను బలోపేతం చేయడం జరుగుతుందని భావిస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య వ్యవస్థను పూర్తిగా నిర్వహించేసేది పారిశుధ్య కార్మికులు. వీరికి కేవలం రూ. 1500/, రూ. 2,000/- మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ పారిశుధ్య కార్మికులు ఆరు మాసాలు సమ్మెబాట పట్టినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో భవిష్యత్తులోనైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతుందా అని వారికి వారుగా విధుల్లో చేరిపోయారు. అటువంటి పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి. రాష్ట్రప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు ఏమైనా గ్రాంటు ఇవ్వగలిగితే సంతోషం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంటు ఇవ్వలేని పరిస్థితులలో గ్రామపంచాయతీ పెద్దలు నిర్వహించే పనులు, విధులు NREGS పరిధిలోకి వస్తాయి. వీధులు ఊడ్చడం, మురికి కాలువలు శుభ్రం చేయడం వంటివి NREGS పరిధిలోకి వస్తాయి. పారిశుధ్య కార్మికులు జాబ్‌కార్డ్స్ కలిగి ఉన్నారు కాబట్టి వారిని NREGS లో చేర్చగలిగితే వారికి నెలకు రూ. 4వేల నుంచి రూ. 5000 వరకు జీతం వచ్చే అవకాశముంటుంది.

పంచాయతీ సెక్రటరీలకు సంబంధించి ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామాలలో ఖాళీగా ఉన్న పంచాయతీ సెక్రటరీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని ఒక స్టేట్‌మెంటునిచ్చారు. ఆశ్చర్యమేమిటంటే ఏడెనిమిది గ్రామపంచాయతీలకు కలిపి కూడా ఒక పంచాయతీ సెక్రటరీ లేడు. పంచాయతీ సెక్రటరీ ఎక్కడ పనిచేస్తున్నాడో కూడా ఎవ్వరికీ తెలియడం లేదు, అతను అందుబాటులో కూడా ఉండటం లేదు. వాస్తవానికి పంచాయతీ సెక్రటరీ గ్రామానికొకరు ఉంటే బాగుంటుంది. గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ క్లస్టర్ విధానాన్ని రూపొందించుకున్నాం. కనీసం ఆ విధంగానైనా ఖాళీలను భర్తీ చేసుకోగలిగితే గ్రామ పంచాయతీల విధి నిర్వహణలను మెరుగుపర్చుకోగల్గుతాం. కాబట్టి సాధ్యమైనంత తొందరగా ఖాళీగా ఉన్న పంచాయతీ సెక్రటరీల పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

అట్లాగే గ్రామ పంచాయతీలలో పనిచేసే పార్ట్‌టైం క్లర్కులను మేం కారోబార్‌గా పిలుస్తాము. వీరు సర్పంచుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి వస్తున్నది. సర్పంచులు మారినప్పుడల్లా పార్ట్‌టైం క్లర్కుల కొనసాగింపు కొత్తగా వచ్చే వారిపై ఆధారపడాల్సి వస్తున్నది. అందువల్ల పార్ట్‌టైం క్లర్కులను కొనసాగించేందుకు వారిని ఏ విధంగా రెగ్యులరైజ్ చేస్తారో ఆలోచించి చర్యలు చేపట్టాలి. గత ప్రభుత్వం ఒకసారి వీరిలో కొంత మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది.

పార్ట్‌టైం స్వీపర్లగురించి ఆర్థికశాఖామాత్యులకు బాగా తెలుసు. ఎందుకంటే వారు గతంలో పలు పర్యాయాలు వారి పక్షాన పోరాడారు. పార్ట్‌టైం స్వీపర్లకు ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం

జరుగుతున్నందున వీరందరిని రెగ్యులరైజ్ చేస్తారనే విశ్వాసాన్ని కల్పించారు. పార్ట్‌టైం స్వీపర్లు పాఠశాలల్లో పనిచేస్తారు. పంచాయతీరాజ్ శాఖకు చెందిన పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం స్వీపర్లు నేను సమితి అధ్యక్షునిగా ఉన్నప్పుడు 1981లో నియామకమైన ఒక పార్ట్‌టైం స్వీపరు ఇప్పటికీ కూడా పార్ట్‌టైం స్వీపరుగా కేవలం రూ.1500 జీతంతో కొనసాగుతున్నాడు. ఈ ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగ వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పింది. పెద్దలు జానారెడ్డిగారు కూడా సమితి అధ్యక్షునిగా గతంలో పనిచేశారు. వారు కూడా నియామకం చేసి ఉంటారు. వారు పంచాయతీరాజ్ శాఖామాత్యులుగా చేసినప్పుడు పూర్తి న్యాయం చేయలేకపోవచ్చు. కనీసం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనైనా వారికి న్యాయం చేస్తుందని ఆశించాం.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ వివక్షకు గురైందన్న భావనతో మనందరం ఐక్యంగా ఉద్యమం చేయడంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగాం. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా రూపుదిద్దుకోగల్గుతామనే ఆలోచనతోనే ముందుకెళ్లాలి తప్ప తెలంగాణ రాష్ట్రం మేమే సాధించాం, దీనియొక్క కర్త, కర్మ క్రియ అన్ని నేనే అనుకోవడం సరైంది కాదు.

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం కేవలం రూ.7 లక్షలే ప్రకటించింది. మా ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వబోతున్నదని గౌరవ మంత్రిగారు ఇదే సభలో చెప్పారు. కానీ మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. సదరు నిధులు గ్రామాలలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు త్రాగునీటి సమస్య, రోడ్ల నిర్వహణ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయి. కాబట్టి ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ప్రకటించే పారితోషికాన్ని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఎన్నికల నిర్వహణ భారాన్ని ప్రభుత్వం తప్పించుకున్నది. కాబట్టి గౌరవ మంత్రిగారు వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను.

స్వచ్ఛ భారత్ ఒక గొప్ప పారిశుద్ధ్య కార్యక్రమం. వ్యక్తిగత మరుగుదొడ్లు. స్వాతంత్ర్యం వచ్చిన 63 సంవత్సరాల తదుపరి కూడా ఇంకా ఏ చెట్టు చాటుకో పుట్ట చాటుకో, వెళ్లే పరిస్థితి ఏర్పడటం మన సమాజాన్ని కించపర్చుకున్నట్లు అవుతుంది. అందరికీ మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలనే బృహత్తర కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్రప్రభుత్వం గానీ చేపట్టడం శుభపరిణామం. గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాన్నే ఈ ప్రభుత్వం కొనసాగించడంతోబాటు గత ప్రభుత్వం రూ.9వేలు ఇస్తే ఈ ప్రభుత్వం రూ.12వేలు ఇస్తున్నందుకు చాలా సంతోషం. గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు వారి నియోజకవర్గాన్ని వంద శాతం తీర్చిదిద్దానని పేపర్లో ప్రకటించుకున్నారు. చాలా సంతోషం. ఐఎస్ఎల్ బిల్స్ మూడు మాసాలుగా చెల్లించడం లేదు. నేను కొంసగర్ జిల్లాకు సంబంధించి చెబుతున్నాను. నేను మొన్న ఒక సమావేశంలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లాను. గౌరవ మంత్రిగారు పేమెంట్ల విధానాన్ని మార్చి ఆన్‌లైన్ సిస్టంలో పేమెంట్లు చేస్తున్నామని చెప్పారు. కానీ ఏ సిస్టంలో పేమెంట్లు చేయడం లేదు. ఒక్క సిరిసిల్ల నియోజకవర్గానికి తప్ప మాలాంటి నియోజకవర్గాలకు మాత్రం బిల్స్ చాలా పెండింగు ఉన్నాయి.

12.10 మ. ఈ విధంగా విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేయకుండా ఆశించిన ఫలితాలను మీరు ఏవిధంగా పొందగల్గుతారు. ISL వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో ప్రత్యేక దృష్టిని సారించి నిధుల కొరత లేకుండా చూడాలని, నిర్మాణం చేసుకున్న 24 గంటల లోపలనే బిల్లులను చెల్లించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు జరపాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం, నిధులకు కొరత లేదు. కానీ, ప్రతి నెల గ్రామ పంచాయితీలకు ఫ్రీజింగ్ పెడుతున్నారు. ప్రతి నెల ప్రతి డిపార్ట్‌మెంట్‌కి ఫ్రీజింగ్ పెడుతారు. ఆ ఫ్రీజింగ్ ఎప్పుడు వస్తుందో, ఎత్తి వేసేదో తెలియదు. గ్రామ పంచాయతికి 'నీరా' నిధులు ఇవ్వడం లేదు. వారికి ఉండే నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తాయి లేదా వారే పన్నుల రూపంలో సమకూర్చుకుంటారు. ఆ గ్రామ పంచాయతీల మీద ఫ్రీజింగ్ పెట్టి వాళ్ల నిధులను వాడుకోకుండా వారిపై ఆంక్షలు పెట్టడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. ఫ్రీజింగ్ లేకుండా చూడాలని కోరుతున్నాను. ఫ్రీజింగ్ అనేది సమంజసం కాదు. పింఛన్లకి సంబంధించిన విషయంలో గత ప్రభుత్వం నెలకు రూ.200 పింఛన్ ఇవ్వగా, మేము 1000 రూపాయల పింఛన్‌ని ఇస్తున్నామని చెబుతున్నారు. అది సంతోషకరం. అంతకు ముందు ఉన్న ప్రభుత్వం పింఛనుగా నెలకు కేవలం రూ.75 మాత్రమే చెల్లించగా మారిన పరిస్థితులకు అనుగుణంగా దానిని రూ.200 కు పెంచాము. ప్రస్తుతం మారిన పరిస్థితులకు అనుగుణంగా దానిని మీరు 1000 రూపాయలకు పెంచడం సంతోషకరం. గత మా ప్రభుత్వం హయంలో ప్రతి నెల 5వ తారీఖున లబ్ధిదారునికి పింఛన్ లభించింది. కానీ ప్రస్తుతం పింఛన్ బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ఎప్పుడు వచ్చేది తెలియదు.

ఎప్పుడు చెల్లించేది కూడా తెలియదు. గత నెల పింఛన్‌ని ఈ రోజు వరకు చెల్లించలేదు. ఈ విధంగా చేసినట్లైతే పింఛన్‌దారుల్లో విశ్వాసాన్ని నింపుతామా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. మారిన పరిస్థితులు, పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్‌ని రూ.వెయ్యికి పెంచారు. దానిని ఖచ్చితంగా ప్రతి నెల 5వ తారీఖు లోపున చెల్లించే విధంగా చర్యలు చేయండి. అప్పుడే లబ్ధిదారుల్ని విశ్వసించేలా చేయగల్గుతాము. అర్హతల ఆధారంగా అర్హులందరికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ పొందడానికి కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలుగా ఉండాలని జి.ఓ.ఎమ్.ఎస్.నెం.23ని తేది 25.11.2014 న విడుదల చేశారు. అంగన్ వాడి సహాయకురాళ్లకు నెలకు గౌరవ వేతనం దాదాపుగా రూ.4,000 మాత్రమే. గౌరవేతనంగా సంవత్సరానికి రూ.48,000 రాగా, నీవు ప్రభుత్వ శాఖలో పని చేస్తున్నందున, నీకు ప్రభుత్వ పథకం లబ్ధి వర్తించదు, నీవు పింఛన్‌ని పొందడానికి అర్హుడివి కావని అంటున్నారు. ఇదీ ఎంత మేరకు న్యాయం. అంగన్‌వాడి వర్కర్స్ కానీ, హెల్పర్స్‌కు కానీ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈ రోజు ఉద్యోగ భద్రత లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసే ఎవరికి కూడా నెలకు రూ. 5,000-6,000 మించి జీతం లేదు. (ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను మీరే కదా తెచ్చిందని శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారు అన్నారు.) మేమే పెట్టాము. దాన్ని మీరు తీర్చి దిద్దండి. నేను పింఛన్లు గురించి మాట్లాడుతున్నాను. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి మాట్లాడం లేదు. క్రమబద్ధీకరణ వేరే అంశం . I am talking only about the sanctioning of the pensions. As far as the Out-sourcing employees and Anganwadi Workers are concerned, they are not getting pensions. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పింఛన్ వర్తించదనే నిబంధన సరికాదు. ఈ రోజు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉన్నారు. దళితుల్లో సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసిలు ఉన్నారు. వారి కుటుంబానికి ఏవిధంగానూ ఆర్థిక ఆదాయం ఉండదు. వారికి గౌరవేతనం రూ.రెండు, మూడు వేలు ప్రభుత్వం నుంచి ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్నందున పింఛన్ పొందడానికి అర్హత లేదని దళిత సర్పంచ్, ఎమ్‌పిటిసిలు అంటున్నారు. ఈ విషయం మంత్రి గారి దృష్టికి వచ్చిందో రాలేదో తెలియదు. As requested by the Project Director, DRDA, Warangal, it is clarified that the public representatives, such as Sarpanches, MPTCs., MPPs and those, who are getting honororium from the Government are not eligible for sanction of Aasara Pensions. కనీసం దళిత, బలహీన వర్గాలవారికి, అల్పసంఖ్యాక వర్గాల వారికి పింఛన్ ఇవ్వాలని కోరుతున్నాను. సమాజంలో నెగ్లెక్టెడ్ ఉమెన్, భర్తలు వదిలేసిన భార్యలు ఉన్నారు. భర్త చనిపోయిన ఒక మహిళ నా అదృష్టం భాగాలేనందున నేను భర్తను కోల్పోయాననే ఒక నిర్ణయానికి వస్తుంది. కానీ, భర్త వదిలేసి ఇంట్లో ఉండే వారిని సమాజం చిన్న చూపు చూస్తోంది. ఇలా భర్తలు వదిలేసి ఇంట్లో ఉండే వారికి గత ప్రభుత్వం రూ.200 పింఛన్ ఇచ్చింది. కానీ, భర్త వదిలేసాడే కానీ, భర్త చనిపోలేదూ కదా అని ఈ రోజు మీరంటున్నారు. భర్త ఎప్పుడు వదిలేశాడో తెలియదు, ఇంటి మీద పడి 20-30 సంవత్సరాలౌతుంటుంది. సమాజం చేచిన్న చూపు చూడబడుతుంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: జీవన్‌రెడ్డి గారు ఒక నిమిషం గౌరవ మంత్రి గారు మాట్లాడుతారు.

శ్రీ కె. తారక రామారావు (పంచాయితీరాజ్ శాఖమంత్రి): అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు పెద్దలు, గౌరవనీయులు. మా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. ప్రభుత్వానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నందుకు వారికి ధన్యవాదములు. ఈ సందర్భంలో వారికి రెండు విషయాలను తెలియజేయాలను కుంటున్నాను. గతంలో వారి ప్రభుత్వం రెండొందల రూపాయల పింఛన్‌ని ఇచ్చేదని వారే చెప్పారు. అది వాస్తవం. తెలంగాణలోని 10 జిల్లాలో కలిపి మొత్తంగా 29,10,000 మందికి మాత్రమే పింఛన్ ఇచ్చారు. తెలంగాణ వచ్చిన తరువాత రూ.200, రూ.500గా ఇచ్చిన పింఛన్‌లను రూ.1000, రూ.1500గా చేయడంతోబాటు, వారిచ్చిన 29 లక్షల మంది కంటే అదనంగా 9లక్షల మందికి పింఛన్‌లను ఇస్తున్నామని గౌరవనీయులైన జీవన్‌రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. గతంలో వారు సంవత్సరానికి రూ.800 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుతం ప్రతి సంవత్సరం 4,693 కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో కేటాయించామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. వారు మీరు ఇవ్వన్ని చేయడం లేదన్నారు, మేము చేస్తున్న మంచి పనులను కూడా వారు హర్షించి ఉంటే బాగుండేది. వారి నుంచి మేము దానిని ఆశిస్తాం. గతంలో వారు చేయని పనులను మేము చేస్తున్నందుకు వారు హర్షిస్తారనుకున్నాము. వారి సొంత నియోజకవర్గమైన జగిత్యాల నియోజకవర్గంలో పెద్దఎత్తున బీడి కార్మిక మహిళలు ఉంటారు. గతంలో వారు మంత్రిగా ఉన్నప్పుడు అన్నా మాకు పింఛన్ ఇవ్వండని వందల సార్లు ఆ మహిళలు ధరఖాస్తులు పెట్టుకున్నప్పటికి కనికరించలేదు. కానీ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉన్న బీడి కార్మికులైన మహిళలకు, కొవ్వొత్తిలా కరిగిపోతూ ఆ

కుటుంబానికి వెలుగునిచ్చే ఆ నాలుగు లక్షల పైచిలుకు మందికి నెలకు రూ.1000 చొప్పున పింఛన్‌ని తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. ఈరోజు మీరు పెరిగిన ధరలకు అనుగుణంగా ఈ రకంగా పెంచారని వారు చెబుతున్నారు. వారిని ఒక అంశాన్ని గుర్తించమని అడుగుతున్నాను. ఈ దేశంలో 29 రాష్ట్రాలుంటే అత్యధిక పింఛన్‌లను చెల్లిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని వారికి గుర్తు చేస్తున్నాను. మీరు సూచనలివ్వండి, వాటిని పరిగణనలోకి తీసుకొంటాము. అదే రకంగా మంచి విలువైన సూచనలిచ్చారు వాటికి సమాధానం కూడా చెబుతాము. మాకు సూచనలు ఇచ్చే సమయంలో, మంచి పనులు చేస్తున్నప్పుడు పల్లించి ఉంటే వారి హోదాకు తగినట్లుగా ఉండేదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, వారు చేసిన కార్యక్రమాలన్నింటిని చెబుతున్నాను. వారు చేసిన వాటిని చేయడం లేదని చెప్పడం లేదు. ఈ రోజు గౌరవ మంత్రి గారు లేచినప్పుడు, భర్తలు వదిలేసిన వారి గురించి మంచి మాటను చెబుతారని నేను ఈల్డ్ అయ్యాను. భర్తలు వదిలేసిన మహిళలపై ప్రభుత్వానికి జాలి ఎందుకు కలగడంలేదో మాకు అర్థం కావడం లేదు. సంవత్సరాల తరబడి ఇంటి మీద ఉంటున్నారు. సమాజంచే చిన్నచూపు చూడబడుతున్నారు. అటువంటి వారి గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. మీరు ఇస్తున్నారని చెబుతున్నారు, అది సంతోషం. మన పక్కన గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో లోటు బడ్జెట్ ఉన్నా వారు కూడా ఇస్తున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలు ఇస్తున్నాయి. గతంలో ఇస్తున్న పింఛన్‌ని పెంపుదల చేశారు. మీరు కూడా పెంచారు. దానికి సంతోషం. మేము వచ్చినా కూడా చేస్తామని ప్రకటించాం. మేము అధికారంలోకి వచ్చినా చేసే వాళ్లం. మేము అధికారంలోకి వస్తే ఏవిధంగా చేస్తామో అప్పుడు చూడమని చెబుతున్నాను. దీనికే అలా అయితే ఎట్లా?

మేడమ్ డిప్యూటిస్పీకర్: సబ్జెక్ట్‌లోకి రండి ఇప్పటికే 25 నిమిషాలు మాట్లాడారు. కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఈ పింఛన్‌లతోబాటుగా బీడి కార్మికుల పింఛన్ గురించి మాట్లాడుతున్నాను. నేను మంచిగా మాట్లాడుతున్నాను. ఆసరా పింఛన్లు పొందుతున్న వారికి బీడి కార్మిక పింఛన్‌కు అర్హత లేకుండా చేశారు. ఆసరాకు, బీడి కార్మికుల పింఛన్‌కి సంబంధం ఏమున్నది. Aasara Pensions are meant only for Old Aged, Widow and Disabled persons. బీడి కార్మికులది జీవన భృతి. ఈ జీవన భృతి అనేది బీడీలు చేస్తున్న కార్మికులకి, పి.ఎఫ్ చెల్లిస్తున్న ప్రతి ఒక్కరికి చెల్లింపు చేయాలి.

12.20 మ. అత్తకు కోడలికి పంచాయతీ పెట్టకుండా ఎవరి పెన్షన్ వారికి ఇచ్చే విధంగా చూడండి. అదే విధంగా బీడి కార్మికులకు 50 సంవత్సరాలు నిండినప్పటికీ ఇపిఎఫ్ అర్హత ఉంటుంది. కాబట్టి వారిని పెన్షన్ నుండి తొలిగిస్తున్నారు. ఇపిఎఫ్ అనేది రిటైర్ అయిన తరువాత మాత్రమే వస్తుంది. కానీ, 50సంవత్సరాలు నిండిన బీడి కార్మికురాలికి పెన్షన్ లేదని చెప్పడం ఎంత వరకు సమంజసం? నిరుపేదరైతాంగానికి వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ట్రాక్టర్లు కొనుక్కుని కిరాయికి నడిపించుకుంటూ బ్రతుకుతున్నారు. ఆ ట్రాక్టరు నడవాలంటే రూ.5000 ఖర్చు పెడితే అందులో రూ.500 కూడా మిగలడం లేదు. ట్రాక్టరు ఉన్నవానికి కూడా పెన్షన్ ఇవ్వడం లేదు ఇది ఎంత వరకు సమంజసం? గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి DRDA, DWA, IKP లో పని చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన వ్యవస్థ క్రింద వారిని 6వారాల్లో క్రమబద్ధీకరిస్తామని చెప్పి 6మాసాలు గడుస్తున్నా క్రమబద్ధీకరించక పోవడం చాలా బాధాకరం. వారందరూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే కంప్యూటర్ ఆపరేటర్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, ఏరియా కో-ఆర్డినేటర్లు, డ్రైవర్లు వీరంతా కలిపి 3వేల మంది ఉంటారు. సాంస్కృతిక కళాకారులను ఎన్నికల సమయంలో ప్రచార కార్యకర్తలుగా వాడుకుని వారికి ఏ విధమైన బ్రతుకు తెరువు లేకుండా చేశారు. NR EGS, DWNAలో పని చేసిన కార్యకర్తలను వాడుకుని వారి ఉద్యోగ క్రమబద్ధీకరణకు సంబంధించి అమలు చేయడం లేదు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీఓలు అందరినీ క్రమబద్ధీకరణ చేసే బాధ్యత మీకు ఉందా లేదా అని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వివిధ శాఖలకు సంబంధించిన వారిని క్రమబద్ధీకరిస్తామని ఇప్పటి వరకు చర్యలు చేపట్టకపోవడం విచారకరం. NREGS కార్మికులు 3మాసాలుగా కూలికి వెళ్లినా వారికి జీతాలు రావడంలేదు. జీతాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి నిధులు వస్తున్నప్పటికీ, కార్మికులకు పంపిణీ చేయకుండా ఉండడం వలన వారికి 2కోట్ల పని దినాలకు వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉంది. కూలీల జీతాలకు సంబంధించి ఫినో అనే కంపెనీని గత ప్రభుత్వమే నియమించింది. ఫినో కంపెనీ ఉచితంగా పంపిణీ చేయడం లేదు. 2శాతం కమీషన్ తీసుకుని పంపిణీ చేయకుండా డబ్బు అంతా కాజేస్తుంటే ఇంత వరకు ఎందుకు ఓపికపడుతున్నట్టు? ఆ కంపెనీ మీద కరీం నగర్‌లో క్రిమినల్ కేసులు బుక్ అయ్యాయి. అటువంటి వ్యవస్థను మీరు ఎందుకు కొనసాగిస్తున్నారు. ఆ కంపెనీని రద్దు చేస్తేనే గ్రామీణ వ్యవసాయ కూలీలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నాను. తాత్కాలిక ఉద్యోగవ్యవస్థ రాష్ట్రంలో ఉండదని అన్నారు.

వారు కాంట్రాక్ట్, ఒప్పంద సేవలు మరియు హోమ్‌గార్డులకు సంబంధించి ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరుకు వారిని క్రమబద్ధీకరణ చేయండి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన NREGSనిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ వాటిని మనం వినియోగించుకోలేక పోతున్నాము. కేవలం కరవు మండలాలుగా ప్రకటింపబడ్డ వాటినే కాకుండా మిగిలిన ప్రాంతాలను కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది. వాస్తవంగా కొన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. కానీ, యావత్ తెలంగాణ రాష్ట్రమంతా కరవు విలయ తాండవం చేస్తుంది. కాబట్టి, కరవు పని దినాలు కల్పించాల్సిన బాధ్యత మీపై ఉందని తెలియజేస్తున్నాను. రూ.40వేల కోట్ల కార్యక్రమమైనటువంటి వాటర్ గ్రిడ్ ఎప్పుడు అమలులోకి వస్తుందనే విషయం ప్రక్కన పెడితే, ఈరోజు ఉన్న పరిస్థితి ఏమిటి? రూ.40వేల కోట్ల రూపాయల్లో కనీసం 1000కోట్ల రూపాయలు తీసి జిల్లాకు 100కోట్ల రూపాయల చొప్పున ఇచ్చి తాత్కాలికంగా మంచినీటి ఎద్దడిని పరిష్కరించే విధంగా నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

మంత్రి గారు CRF, NON-CRFక్రింద రూ.3వేల కోట్లు విడుదల చేశామని అంటున్నారు. హైదరాబాదు నగర ప్రజల దాహార్తికి సంబంధించి ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కృష్ణా 1,2,3వ ఫేజ్‌లకు తోడు గోదావరి నదీ జలాలను హైదరాబాదుకు తరలించి నగర ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చే విధంగా అబ్దుల్ కలాం ప్రాజెక్టును రూపొందించి నీళ్లను తీసుకువస్తుంటే మేము గజ్వెల్, సిద్ధపేటలో నీళ్లు ఇచ్చాము అంటున్నారు. ఈ నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయి? ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదు ప్రజల దాహార్తిని తీర్చడానికి తీసుకువచ్చిన ప్రాజెక్టే అబ్దుల్ కలాం ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టును ఎన్నికలు అయిపోయాయి. కాబట్టి, వారితో పని లేదు కాబట్టి, వాటర్ టాంపరింగ్ చేసినా నియోజకవర్గం మాత్రం బాగా ఉండాలని అనుకుంటున్నారు. అది మంచిది కాదు. వేసవిలో హైదరాబాదు ప్రజల దాహార్తిని కాపాడుతూ, వర్షాకాలం వచ్చిన తరువాత అదనంగా నీళ్లు వస్తే అప్పుడు మీ మీ నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చే ఆలోచన చేయండి. అంతేగాని అదనంగా పైప్‌లైన్ వేయకుండా గజ్వెల్‌కు నీళ్లు ఇస్తున్నారంటే, ఈ నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయని అందరూ సంబర పడుతున్నారు. మేము కూడా ఆశ్చర్యపోతున్నాము. మీరు ఇదే విధానం అవలంభించినట్లైతే హైదరాబాదుకు నీళ్లు ఎక్కడ నుండి వస్తాయి. ఈ అష్యూర్డ్ వాటర్ సోర్సును ఏ విధమైన టాంపరింగ్ చేయకుండా హైదరాబాదు నగరానికి మాత్రమే ఉపయోగించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

12.30 మ. అధ్యక్షా, నగరాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్మార్ట్ సిటీ కార్యక్రమాలను రూపొందించారు. ఆ స్మార్ట్‌సిటీల స్థానంలో హైదరాబాదు నగరం ప్రథమ లిస్ట్‌లో రావాలని, హైదరాబాదుతోపాటు వరంగల్, కరీంనగర్‌లు కూడా మాకు కావాలి. ఉన్న హైదరాబాదును ఊడగొట్టారు వరంగల్, కరీంనగర్‌కు దిక్కు లేదు. ప్రాజెక్టులు ఎవరు రూపొందిస్తున్నారు. ప్రాజెక్టులు రూపొందించుటలో మీ పర్యవేక్షణ ఉందా, లేదా? ప్రాజెక్టులు రూపొందించుటలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విధివిధానాలకు అనుగుణంగా ప్రాజెక్టుల డి.పి.ఆర్ తయారు చేయబడుతుందా లేదా, వరంగల్, కరీంనగర్‌లను చేర్చకపోవడమే కాకుండా, హైదరాబాదును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టుకునే నిధులు రాబట్టుకోగలిగినప్పుడు ఇది సాధ్యమవుతుంది. కానీ నిధులను రాబట్టుకొనుటలో వైఫల్యము చెందుతూ, దీన్ని విశ్వ నగరంగా రూపొందింప చేస్తామంటున్నారు. విశ్వనగరంగా రూపొందితే అందరూ సంతోషపడతారు....

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇచ్చిన సమయంలో సబ్జెక్టును పూర్తి చేసుకోవాలి. మీరు అడగవలసినది సూటిగా, అడగండి

శ్రీ టి. జీవన్ రెడ్డి : హుస్సేన్ సాగర్‌ను ప్రక్షాళన చేసి మురుగునీరు తీసి మంచినీరు తెస్తామన్నారు మంచిది. గత సంవత్సరం జూన్‌లో వర్షాలు పడ్డాయి, "మే" నెలలో ప్రక్షాళనన్నారు. మార్చి ముగింపునకు వచ్చింది. హుస్సేన్ సాగర్ ప్రక్షాళన దృష్టి సారించారా. ఆరు మాసాల్లో, నాలుగు మాసాలు ప్రక్షాళన ప్రధాన అంశంగా ఏదైతే భావించారో, ఆ అంశాన్ని మీరు ఏ విధంగా నిర్వర్తిస్తున్నారు. మేము మాట్లాడినా, మొత్తుకున్నా, డిమాండ్స్‌ని పాస్ చేసుకుంటారు, వీటిని పాస్ చేసుకోవడం కాదు. కనీసం మీ బాధ్యత, కర్తవ్యాన్ని గుర్తుంచుకోండి. మీరు ఎక్కడ పొరపాటు చేస్తున్నారో తెలుసుకోండి. బాధ్యతగా ప్రవర్తించి మీ తప్పులను సరిచేసుకోండి. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): యావత్ ప్రపంచలో శక్తి ఉంటేనే మనం ఏమైనా చేయగలం. కుక ఎన్డీఏ అంశంతో మొదలు పెడతాను. గౌరవ ప్రధాని అయిన శ్రీ నరేంద్ర మోడి గారు గుజరాత్

ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు యావత్ రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలకు 365రోజులు, 24గంటలు, త్రీ ఫేస్ కరెంటు ఇచ్చారు. కుటీర పరిశ్రమల్ని గ్రామ స్థాయిలో అభివృద్ధి చేసినప్పుడే నగరాల్లో ఒత్తిడి ఉండదని ఆనాడే గుర్తెరిగి, గ్రామ గ్రామానికి త్రీ ఫేస్ కరెంటును ఇచ్చిన విషయాన్ని గుర్తుపెట్టుకుని, ఆ దిశగా ఈనాడు తెలంగాణ ప్రభుత్వం పయనించినట్లైతే మనం కూడా నగరాల్లోని ప్రజలపై ఒత్తిడి తగ్గి కుటీరపరిశ్రములు స్థాపించుకునే అవకాశం ఉంటుందనే భావనతో నేను గౌరవ మంత్రి గారికి ఈ సూచన చేస్తున్నాను. బడ్జెట్‌లో ఎనర్జీకి నాన్ ప్లాన్‌లో పెట్టింది రూ.5వేల,151కోటి,45లక్షల,87వేలు మంత్రిగారు ప్రతిపాదించారు. దీనిలో డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్‌కి సబ్సిడీపై రూ.4,470కోట్లు అలాట్‌చేయడం జరిగింది. కాని డిస్కమ్ ఎక్స్‌పెండీచర్ 2016-17 రూ.30,207కోట్లు, చూపించడం జరిగింది ..డిస్కమ్‌కి వచ్చే ఇన్‌కమ్ రూ.21,418కోట్లు, దీనిలో రెవెన్యూ గ్యాప్ రూ.8,789కోట్లు ఉన్నది. ఒకవేళ టారీఫ్ ఇన్‌క్రీజ్ చేసుకున్నట్లైతే రూ.1,958 కోట్లు రావడం జరుగుతుంది. రూ.8,789కోట్ల నుంచి దీనిని తీసివేస్తే, రూ.6,831కోట్లు డెఫిసిట్‌గా ఉంది. ప్రభుత్వం సబ్సిడీ రూ.4,477కోట్లు ఇచ్చింది. దీనిని రూ.6,831 నుంచి తీసివేస్తే, రూ.2,361కోట్ల డెఫిసిట్‌ను డిస్కమ్‌లకు ఎవరు ఇస్తారు. ముఖ్యమంత్రి గారు, మంత్రులు రైతులకు 6-9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని చెప్పడం జరిగింది. పై విషయాలన్నీ 6 గంటల కరెంటుకు లెక్కలు వేసినవే. 9 గంటలు కరెంటు ఇచ్చినట్లైతే మిగిలిన మూడు గంటలకు అయ్యేఖర్చు దీనిలో చూపించలేదు. 9 గంటలకు అయ్యే ఖర్చు లెక్కకడితే రోజుకి ప్రస్తుత వినియోగం 12,089 మిలియన్ యూనిట్స్ మనం వాడుతున్నాము. 9 గంటలకైతే 17,493 మిలియన్ యూనిట్స్ పవర్ మనకి అవసరమవుతుంది. అంటే అదనంగా 5,404 మిలియన్ యూనిట్స్ అవసరం ఉంటుంది. కాని మిగతా వారు బోర్లలో నీరు లేదు కనుక బోర్లు వాడటం లేదని, కరెంటు వాడటం లేదని కాకమ్మ కథలు చెబుతున్నారు. 6 గంటలు లెక్కపెట్టి, తొమ్మిది గంటలు లెక్కపెట్టనట్లైతే రెండు నెలల తరువాత మీ అందరి దయ వల్ల ముఖ్యమంత్రి గారిని దేవుడు కరుణించి వర్షాలు పడితే ఈ 5,404 మిలియన్ యూనిట్స్ పవర్‌ను డిస్కమ్‌ల ద్వారా ఇవ్వవలసి ఉంటుంది. 5,404 మిలియన్ యూనిట్స్‌కు ఖర్చు లెక్కవేస్తే, రూ.6-46పైసలు రూ. 3,880కోట్లు అదనంగా ఈ మూడు గంటలకు కావలసి వస్తుందని నేను లెక్కవేసి సభ ముందు ఉంచుతున్నాను. గౌరవ మంత్రి గారు దీనికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. .డెఫిసిట్ ఉన్న రూ.6831కోట్లు, రూ.3480కోట్లు, ఈ రెండింటినీ కలిపితే 10,311 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుంది. దీనిలో రూ.4,470 కోట్లు సబ్సిడీ రూపేణ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మిగిలిన రూ.5,841కోట్లు, ఏ రకంగా దీనిని మీరు భర్తీ చేస్తారో బడ్జెట్‌లో చూపించలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.4-25పైసలకే యూనిట్ కరెంటు వస్తుందని 25 సంవత్సరాలు అగ్రిమెంటు చేసుకోవలసిన తరుణంలో ప్రైవేటు వారితో రూ.5.50 నుండి 5.75పైసలతో ఒప్పందం చేసుకున్నది వాస్తవమా, కాదా, సభ ముందు ఉంచాలని నేను మంత్రి గారిని ప్రార్థిస్తున్నాను. ఈ రకంగా చేస్తే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి 12 సంవత్సరాలకు 1,000 మెగావాట్ల కరెంటు అగ్రిమెంటు చేసుకున్నాము. రేటు ఏమిటని మనకు తెలియదు డిస్కమ్ వారు చేస్తారు, వారు రేటు చెప్తారు, అది సరిపోతుందా, ఈనాడు మార్కెట్‌లో 4 రూపాయలకే కరెంటు దొరుకుతోందని మనకు తెలుసు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి రూ.5 నుండి 5.30పైసలకు కరెంటు కొంటే, రేటు ఫిక్స్ చేస్తే రోజుకు వాడే 24వేల మెగావాట్ల యూనిట్స్‌కు రూపాయిన్నర అదనంగా ఇచ్చినట్లైతే రోజుకు ..

12.40 మ. 3కోట్లు రూపాయలు 365 రోజులకు గాను, 12 సంవత్సరాలకు రూ.13140 కోట్లు అదనంగా ఈ చత్తీస్‌ఘడ్ ప్రభుత్వానికి మనం చెల్లించవలసి వస్తుందా అనే విషయాన్ని స్పష్టం చేయవలసినదిగా కోరుతున్నాను. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో 12 సంవత్సరాలు అగ్రిమెంట్‌చేసుకుంటే తప్పకుండా దాన్ని ఫాలో కావాలి. కేంద్రప్రభుత్వం ఒకవేళ ఎన్‌టిపిసి నుంచి పవర్ ఇస్తామని అగ్రిమెంట్ చేసుకుంటే, మనం 12 సంవత్సరాలల్లో ఎప్పుడు కావలసి వస్తే అప్పుడు బయటకు రావచ్చును. రేటు కూడా వాళ్లే డిసైడ్ చేస్తారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 14 సంవత్సరాలు మనం ఉద్యమం చేశాము. తెలంగాణలోని నిధులు, విధులన్నింటిని కూడా ఆంధ్రవాళ్లు దోచుకొని పోయారని అంటున్నారు. దోచుకొని పోయినటువంటి వాళ్లకు ఈనాడు మిషన్ భగీరథ పేరున కాంట్రాక్ట్ ఇచ్చినటువంటి వాళ్లు ఎవ్వరో మనం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. తెలంగాణలో ఉన్నటువంటి కాంట్రాక్టర్లుకు సిడిఆర్ పేరు పై రూ.60వేల కోట్లు ఇచ్చింది. మిషన్‌భగీరథకు కాంట్రాక్టుని మేగా, కోయా కంపెనీలకు మాత్రమే ఇచ్చింది. ఈ మెగా కూడా పార్ట్ ఆఫ్ కోయా. ఈ మోగా వాళ్లకి కోయా కంపెనీలో 51శాతం షేర్స్ ఉన్నాయని ఆర్ఓసి నుంచి స్పష్టంగా రిపోర్టు తీసుకొని రావడం జరిగింది. ఈ రెండు కంపెనీలకు రూ.12879కోట్లు ఒక మోగా వాళ్లకే ఇచ్చారంటే దీంట్లో ఉన్నటువంటి మతలబు ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.తారకరామారావుః మేడమ్, గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డిగారు నాకు తెలిసినంతవరకు మొదటిసారి శాసనసభకు వచ్చారు. వారిని నేను ఎప్పుడు కలిసినా కూడా యాంగ్రీ యంగ్‌మెన్ అని అంటుంటాను. ఆయన పెద్దాయన అయినప్పటికి కూడా ఆవేశం పాళ్లు కాస్త ఎక్కువ. కాబట్టి ఆ ఆవేశంలో ప్రీపేర్ అయినట్టు ఉన్నారు తప్ప ఆలోచనతో ప్రీపేర్ అయినట్టు లేరు. వాటర్‌గ్రిడ్‌కు కానీ మిగతా వాటికి కానీ ఇప్పటి దాకపిలిచిన టెండర్లు రూ. 36900 కోట్లు. ఆయన రూ. 60 వేల కోట్లు అని నోటికివచ్చినట్లు చెబుతున్నారు. రెండవది వారు సిడిఆర్ గురించి చెప్పారు. ప్రధానమంత్రి గారి స్వంత రాష్ట్రం గుజరాత్. గుజరాత్‌లో ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు అక్కడ కూడా వాటర్ గ్రిడ్ చేశారు. వారే మాకు ఉత్తరం రాసారు. అది కూడా చెబుతున్నాను. మేము గుజరాత్‌లో గొప్ప కార్యక్రమం చేశాము. మిగతా రాష్ట్రాలు కూడా చేస్తే బాగుంటుందని అందులో రాశారు. ఆ ఉత్తరం కాపీని కూడా వారికి పంపుతాను. వారు ఏ రకమైన నిబంధనలు పెట్టారో అది కూడా రాశారు. వారు చెప్పిన కార్పోరేట్ డెట్ రీస్ట్రక్చర్ అనేది గుజరాత్‌లో కూడా అమలులో ఉన్నది. రెండవది మేము చాలా స్పష్టంగా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ చాలా స్పష్టమైనటువంటి నిబంధనలు రూపొందించడమే కాకుండా వారి కేంద్రప్రభుత్వం సంస్థలోనే వ్యాప్‌కో వారికే తర్డ్ పార్టీ క్వాలిటీ మానిటరింగ్ అధ్యయనం చేసి మేము ఏమైనా తప్పులు చేస్తే చూపించమని వారికి అప్పజెప్పాము. ఆదరాబాదరాగా టెండర్లను పిలిచారని ఆయన అన్నారు. ఆలా ఏమి చేయలేదు. టెండర్ల ప్రక్రియ గురించి వారికి అవగాహన లేదు. ప్రభుత్వం వెళ్లి టెండర్లను పుట్నాలు, బఠానీలు పంచినట్లు పంచదు. గ్లోబల్, నేషనల్ టెండర్లను పిలిచి అందులో కొన్ని ప్రాతిపదికలను నిర్ణయించి ఆ ప్రాతిపదికల ఆధారంగా ఈ- ప్రొక్యూర్‌మెంట్‌ద్వారా జరుగుతుంది. ఇంకొకవిషయం కూడా వారికి చెప్పదలచుకున్నాను. పిలచిన టెండర్లు ఏవైతే ఉన్నాయో, పారదర్శకంగా జరగడమే కాకుండా మేము డిపార్ట్‌మెంట్ల ద్వారా ఎస్టిమేట్స్ తయారు చేశామో దానికంటే తక్కువ మొత్తంలోనే ప్రజాధనం దాదాపుగా రూ.129కోట్లు ఆదా చేస్తూ టెండర్లు సైనలైజ్ అయిన విషయాన్ని వారు తెలుసుకోవాలి. వారు చెప్పిన మొత్తం కూడా రూ. 60 వేల కోట్లు కానీ, ఈ కంపెనీకి ఇచ్చారు, ఆ కంపెనీకి ఇచ్చారని చెబుతున్నారు. ప్రభుత్వాలు టెండర్లు ఇవ్వవు. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ టెండర్లను పిలుస్తుంది. ఆన్‌లైన్‌లో టెండర్లు ఖరారు అవుతాయి. ఎవరికి బడితే వాళ్లకు టెండర్లు ఇవ్వాలని ప్రభుత్వం అనుకోదు. ఒక పద్ధతి ప్రకారం ఎవరికి తక్కువగా కోట్ చేస్తే ఎవరికి అర్హతలు ఉంటే వారు వస్తారు. పాల్గొంటారు. అంతే కానీ, మనకు మైక్ దొరికిందని ఏదీ బడితే అది మాట్లాడితే ప్రజలు వింటున్నారు కదా అంటే అది కరెక్ట్ కాదు. మీరు మాట్లాడే ముందు ఒకటి రెండు సార్లు ఆలోచించాలి. ఎందుకంటే మీరు శాసన సభ్యులు ఏమి మాట్లాడినా దానికి ఒక బరువు ఉంటుంది. ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. టెండర్ల విషయంలో ప్రాజెక్టు నిర్ణయం విషయంలో గుజరాత్‌లో ఏమి జరిగింది. ఇంకోచోట ఏమి జరిగింది అన్నీ అధ్యయనం చేసుకొని అవగాహన చేసుకొని మాట్లాడితే మీకు వంచిది, మాకూ వంచిది లేకపోతే ప్రజలను మీరు తప్పుదోవపట్టించిన వాళ్లు అవుతారు. ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు.

శ్రీచింతల రామచంద్రా రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడిన విషయానికి నేను కూడా రిప్లై ఇవ్వవలసి వస్తుంది. గౌరవ మంత్రి గారు ఏమన్నారు. నేను కొత్తగా శాసనసభకు ఎన్నికైనాను. వాస్తమే. నా గురించి ఎగతాళిగా మాట్లాడితే మంచిది కాదు. నేను రాజకీయాల్లో ఉన్నప్పుడు మంత్రిగారు ఇంకా పుట్టలేదు. నేను సభకు రాకపోయినా నాకు రాజకీయాలు తెలుసు.

మిషన్ భగీరథ స్కీమ్ మంచిది కాదని నేను ఎక్కడా చెప్పలేదు. మిషన్ భగీరథలో జరుగుతున్నటువంటి కాంట్రాక్ట్ టెండర్ల అవినీతిపైన జరిగిన విషయాలను సభ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నాను. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు ఎందుకు ఎగరేసుకోవాలి. నేను చెప్పకముందే మంత్రి గారు దానికి సమాధానం చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ఃరామచంద్రా రెడ్డిగారు మీరు సబ్జెక్ట్ మాట్లాడండి. మంత్రిగారు మీ అనుమానాలను నివృత్తి చేశారు.

శ్రీచింతల రామచంద్రా రెడ్డిఃఏమీ చేయలేదు. మంత్రి గారు చెప్పిన వాటర్ గ్రిడ్ లాంటి ఇరిగేషన్ సిస్టమే ప్రక్కన ఉన్నటువంటి ఒడిస్సా రాష్ట్రంలో ఇదే మోగా, ఎల్.ఎన్.టి. కంపెనీలు 40 శాతం తక్కువకి టెండర్లు తీసుకోవడం జరిగింది. కానీ మన దగ్గర ఏదైతే రూ. 129 కోట్లు ఆదా చేశామని మంత్రి గారు చెబుతున్నారో ఆ ఆర శాతం ఒక శాతంతోనే ఈ టెండర్లను ఖాయం చేశారని తెలుస్తోంది.

12.50 మ. అర శాతం ఒక శాతంతోనే ఈ టెండర్లు ఖాయం చేసినటువంటి విషయం, అవునా కాదా అని ఈ సభ ముందు ఉంచాలని చెప్పి నేను ప్రార్థిస్తున్నాను. ఇదే నేషనల్ హైవే యాదాద్రి నుంచి వరంగల్ వెళ్లేటువంటి 4 లైన్ రోడ్‌లో సిడిఆర్‌లో లేనటువంటి ఎల్ అండ్ టి కంపెని 21 శాతం తక్కువలో వర్క్స్

తీసుకున్నారా లేదా అని సభ ముందు ఉంచాలని నేను అడుగుతున్నాను. ఇలా ప్రతి చోట 20 నుంచి 30 ఇదేకాదు నార్త్ ఈస్ట్ స్టేట్స్‌లో కూడా రకరకాలైన వర్క్స్ పైన 20 నుంచి 25 శాతం వరకు, ఎందుకంటే అక్కడ అన్నీ టెర్రర్స్ ఉంటాయి, కొండలు గుట్టలు వాగులు ఉంటాయి, అలాంటి చోట కూడా 20 నుంచి 25 శాతం తక్కువలో టెండర్లు వేశారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: స్లీజ్ ముగించండి. 20 నిమిషాలు మాట్లాడారు మీరు. స్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్ష 9 సబ్జెక్ట్‌లు ఉన్నాయి. 9లో రెండే కాలేదు. మంత్రి గారు లేచి మధ్యలో 5 నిమిషాలు మాట్లాడారు. నాకు అనుభవం లేదని చెప్పారు. అనుభవం ఉన్న మంత్రి గారు ఏం చెప్పారో సభ అంతా విన్నది. ఈ టెండర్స్‌లో గాని, మిషన్ భగీరథ విషయంలో గాని, ఇరిగేషన్‌లో గాని ఆదిలాబాద్‌లో ఉన్నటువంటి 5 ప్యాకేజీలలో ఒక ప్యాకేజీని రద్దు చేసి మహారాష్ట్ర నుంచి ఒప్పందం చేసుకోవాలని అనుకున్నాము. అది ఇంకా ఒప్పందం కాలేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒక ప్యాకేజీ అందులో క్యాన్సిల్ అవుతుంది. క్యాన్సిల్ అయిన కాంట్రాక్టరుకు ఆ కంపెనీకి అది మేడిగడ్డ కావచ్చు, మేడిగడ్డ బ్యారేజి రిజర్వాయర్ కావచ్చు, అన్నారం బ్యారేజి రిజర్వాయర్ కాని సింధులా బ్యారేజి కాని రూ. 13,500 కోట్ల రూపాయలుటెండర్ పిలవకుండా ఇవ్వాలనే ఆలోచన ఉందా? ఒకసారి సభ దృష్టికి తీసుకురావాలని నేను ప్రార్థిస్తున్నాను. ఈ టెండర్ విషయంలో చాలా చోట్ల అవకతవకలు జరిగాయి కాబట్టి, వేరే చోట జరిగే C.D.R. సిస్టమ్‌ను దయచేసి దీంట్లో కూడా పెట్టండి. పైపులు వేసే వారు తెలంగాణలో లేరా? తెలంగాణ బిడ్డలు లేరా? గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు ఎవరైతే పొట్ట చేతపట్టుకొని వచ్చి ఇక్కడ బతుకుతున్నారో వారి గురించి మాకేమి అభ్యంతరం లేదని. ఈ రోజు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్స్ అన్నీ కూడా నాగార్జున కన్‌స్ట్రక్షన్స్, ఎల్ అండ్ టి మొదలైన వాటికి ఇచ్చారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: రాంచంద్రారెడ్డి గారు మీకు రెండు నిమిషాలు ఇచ్చాము. రెండు నిమిషాలలో స్లీజ్ కన్‌క్లూడ్. మీకు ఒక టైమ్ కేటాయిస్తాము. చెప్పాలనుకుంటే డేమొత్తం చెబుతారు. అలా కాదు కదా, మనకు ఒక టైమ్ ఉంటుంది. ఆ టైమ్ బోన్‌లో మాట్లాడాలి. పూర్తి చేయండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: టైమ్ బోన్‌లోనే మాట్లాడుతున్నాను అధ్యక్ష. విషయాలు చెబుతున్నాను. రూ. 39,000 కోట్లు, ప్రజల యొక్క ధనం ఇది. ప్రజలు కట్టే టాక్స్ వల్ల వచ్చే సొమ్మును ఈ రకంగా మనం తప్పు దారి పట్టిస్తున్నాం.

మేడమ్ డిప్యూటి స్పీకర్: రేవంత్ రెడ్డి గారు మీరు మాట్లాడండి. రాంచంద్రారెడ్డి గారు కన్‌క్లూడ్ చెయ్యండి ప్లీజ్. కన్‌క్లూడ్ చేస్తే మైకు ఇస్తాము. మీరు ఎలా మాట్లాడుతున్నారంటే 7 సబ్జెక్ట్‌లు ఉన్నాయి. ఈ సబ్జెక్ట్ కు ఇంత టైమ్ ఆ సబ్జెక్ట్ కు అంత టైమ్ అంటే సారి ఇవ్వలేము మేము. రెండు నిమిషాలలో కన్‌క్లూడ్ చెయ్యండి చేయకపోతే మైకు వేరే వాళ్లకు ఇవ్వబడుతుంది.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: ఈ కాంట్రాక్టర్లే ఇప్పుడు జరుగుతున్న ఫిరాయింపులన్నింటికి మూల కారణం అనే విషయం స్పష్టంగా తెలుస్తోంది అధ్యక్ష. ఈనాడు తెలంగాణ రహదారులేవైతే ఉన్నాయో, తెలంగాణ నేషనల్ హైవేలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 43,000 కోట్లు సాధించి, ఏటూరు నాగారం, తుపాకుల గూడెం, కాళేశ్వరం, చెన్నూరు కోటలో 330 కిలోమీటర్లు. హైదరాబాద్, నర్సాపూర్, మెదక్, ఎల్లారెడ్డి, బాన్సువాడా, బోధన్, బాసర, భైంసా 230 కిలోమీటర్లు. సూర్యాపేట, ఖమ్మం, అశ్వరావుపేట, 177 కిలోమీటర్లు. హైదారాబాద్, మొయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడెం, కొడంగల్, కర్నాటక సరిహద్దులకు 133 కిలోమీటర్లు. N.H. 161 జంక్షన్ నిజాంపేట్ నుంచి నారాయణ్‌ఖేడ్, బీదర్, N.H. 50 జంక్షన్ వరకు 50 కిలోమీటర్లు. నిర్మల్, జగిత్యాల, వయా ఖానాపూర్, మల్లాపూర్, రాయ్‌ఖల్‌కు 87 కిలోమీటర్లు. మగ్నూర్, నిజామాబాద్, బోధన్, 75 కిలోమీటర్లు. కోదాడ, దేవరకొండ, మిర్యాలగూడ, కల్వకుర్తి, జడ్చర్లకు 220 కిలోమీటర్లు. కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, ఎల్లారెడ్డి, 149 కిలోమీటర్లు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు ఏదైతే చెప్పాలనుకుంటున్నారో దానికి సంబంధించింది ఏమైనా ఉంటే పంపించండి, మంత్రి గారికి ఇస్తాను. స్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్ష ఈనాడు గ్రేటర్ హైదరాబాద్ ద్వారా ఈ రాష్ట్రానికి కావాల్సినటువంటి 70, 80 శాతం నిధులన్నీ కూడా సమకూర్చుకుంటున్నామనే విషయం ఎవరూ కూడా మరువ కూడదు. అలాంటి గ్రేటర్ హైదరాబాద్‌కు కావాల్సినటువంటి మంచి నీళ్లు, సివరేజి విషయంలో గాని లేదా స్మార్టర్ సిటిగా ఉన్న దీన్ని కరీంనగర్‌కు పంపాలని ఏదైతో అనుకుంటున్నారో దాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. గ్రేటర్ హైదరాబాద్ కోసం ఏమిచ్చారు అధ్యక్ష ఈ బడ్జెట్‌లో. డబుల్ బెడ్ రూమ్‌లు లక్ష అన్నారు, ఈ లక్ష డబుల్ బెడ్ రూమ్‌ల గురించి బడ్జెట్‌లో ఎక్కడున్నా నిధులు మంజూరు చేశారా? గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టాలా, లేదా రాష్ట్ర ప్రభుత్వం కట్టిస్తుందా అనే దాని మీద స్పష్టత లేదు. లక్ష కాదు

మాకు దగ్గర దగ్గర దాదాపుగా 1,470 నోటిఫైడ్ స్లమ్స్ ఉన్నాయి హైదరాబాద్‌లో.

గౌరవ శాసనసభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పారు, గోదావరి ఫస్ట్ ఫేజ్‌వచ్చే వాటర్‌లో హైదరాబాద్‌కు రావల్సినటువంటి నీళ్లను ఏ రకంగా మళ్లిస్తున్నారో ఈనాడు స్పష్టంగా మనకు కనిపిస్తోంది. సింగూరు మంజీరా వాటర్ ఈ రోజు ఆ నీళ్ల ఎండిపోయి కొండెక్కి వుండొచ్చు. హైదరాబాద్‌కు రావాల్సినటువంటి సింగూరు మంజీరా వాటర్ హైదరాబాద్ దాహార్తి తీర్చడానికి ఉన్నటువంటి దాన్ని కూడా దారి మళ్లించిన విషయం మరువకూడదు. హైదరాబాద్ డ్రైనేజ్‌విషయంలో కావాల్సినటువంటి సదుపాయాలు ఏ రకంగా వున్నాయని గౌరవ మంత్రి గారికి కూడా తెలుసు. మనం యువరాజుగా పిలిచేటువంటి మంత్రి గారు కొత్తగా బాధ్యతలు స్వీకరించారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ రాంచంద్రారెడ్డి గారు ప్లీజ్ కన్‌క్లూడ్. నేను రెండు సార్లు మీకు చెప్పాను కన్‌క్లూడ్ చేయమని. గౌరవ సభ్యులు గంగుల కమలాకర్ గారు మాట్లాడండి.

శ్రీ గంగుల కమలాకర్: పురపాలన మరియు పట్టణాభివృద్ధి ఈ అంశంపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మీకు, గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారికి, ఈ శాఖా మంత్రి గౌరవనీయులు KTR గారికి మనఃస్ఫూర్తిగా కృతఘ్నతలు తెలియజేసుకుంటున్నాను. బల్దియా అంటేనే ఖాయా, పీయా, చల్దియా అనే భావం సమైక్య రాష్ట్రంలో నడిచింది. గత 10 సంవత్సరాల నుండి చూస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు ఎక్కువై పట్టణాలలో జనాభా గణనీయంగా పెరిగింది. దానికి అనుగుణంగా పట్టణీకరణ గాని పట్టణ ఆధునికీకరణ గాని సమగ్రంగా జరగకపోవడం వల్ల నగరపాలికలు అన్నీ కూడా నరక పాలనగా మారిన పరిస్థితులు ఉన్నాయి.

గౌరవ జీవన్ రెడ్డి గారు ఏమన్నారంటే స్మార్ట్ సిటీలో ఏముందని. స్మార్ట్ సిటీగా కరీంనగర్‌ను ఎందుకు ఎంచుకోలేదని మేమంతా కేంద్రమంత్రి దగ్గరకు వెళ్లినప్పుడు వారు ఒక మాట చెప్పారు. మీ కరీంనగర్ జిల్లా స్మార్ట్ సిటీగా ఎందుకు కాలేదంటే గత పది సంవత్సరాల నుంచి కరీంనగర్ జిల్లాలో జనాభా పెరిగింది కాని దానికి తగ్గట్టు ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారు, కాబట్టి స్మార్ట్ సిటి ఎంపికలో మీకు జాప్యం జరుగుతోంది. దీనికి కారణం ఆ రోజు ఉన్నటువంటి ప్రభుత్వాలు. కేవలం ఒక్క రూపాయి కూడా కేటాయించక నగర పాలనను నరక పాలన చేశాయి. కరీంనగర్ జిల్లా స్మార్ట్ సిటీగా రాకపోవడానికి కారణం ఎవరు, పది సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కారణం కాదా? ఏమి చెయ్యాలని కేంద్ర మంత్రి గారిని అడిగితే వారు ఒక్కటే చెప్పారు మీరు కొన్ని మార్పులు చేయండి. ఈ మార్పులు చేస్తే కరీంనగర్ జిల్లా తప్పక స్మార్ట్ సిటీ అవుతుంది అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఈ 22 నెలల కాలంలో వారు కేటాయించిన నిధులతో ఈ రోజు మా కరీంనగర్ జిల్లా స్మార్ట్‌సిటీగా మారుతోంది కాబట్టి వారికి నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

నేను శాసనసభ్యుణ్ణి కాకముందు 10 సంవత్సరాలు మున్సిపల్ కార్పొరేటర్‌గా ఉన్నాను. నాకున్న అనుభవాల దృష్ట్యా ఈ సమస్యల్ని సూచనల్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లే విధంగా ప్రయత్నాలు చేస్తాము. నేను ఇన్ని సంవత్సరాలు మున్సిపల్ కార్పొరేటర్ ఉన్నాను. అయినప్పటికీ బడ్జెట్‌లో రూ. 4,815 కోట్లు పట్టణాలలోని మున్సిపాలిటీలకు ఇవ్వడం అనేది చరిత్రలో ఎక్కడ కూడా జరగలేదు.

1.00 మ. ఒక నగరానికి రూ.100 కోట్ల చొప్పున కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం మరియు వరంగల్‌కు రూ.300కోట్లు కేటాయించడమనేది చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. మనస్ఫూర్తిగా మా ముఖ్యమంత్రిగారికి, మా మంత్రిగారికి మా జిల్లా పక్షాన, మా నగర ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. పట్టణాలు ధ్వంసం అయ్యాయి. పట్టణ ఆధునికీకరణ జరగకపోతే భావి తరాలు మనలను క్షమించవు. చైనాలో 59 శాతం ప్రజలు పట్టణాలలో నివసిస్తారు. మన తెలంగాణలో 39 శాతం ప్రజలు పట్టణాలలో నివసిస్తారు. పట్టణాల ఆధునికీకరణ చైనాలో ఎప్పుడో జరిగింది. తద్వారా ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ అవుతుంది. దానికనుగుణంగా మనం కూడా పట్టణీకరణ చేస్తే కొత్త కొత్త కంపెనీలు పట్టణాలకు వస్తాయి. ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ అవుతుంది. పట్టణ ఆధునికీకరణ జరగాలని సభ దృష్టికి తెస్తున్నాను. గతంలో ఎప్పుడైనా మున్సిపాలిటీకి ఎన్నికలు వచ్చిన మిక్స్‌డ్ ఫలితాలు వచ్చాయి. ఏ ప్రభుత్వం మీద, ఏ పార్టీ మీద నమ్మకం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి మీద, గౌరవ మంత్రిగారి మీద నమ్మకం వల్ల ఈ రోజు ఏకపక్షంగా ప్రభుత్వానికి ఓట్లు వేయడం జరిగింది. ప్రభుత్వం పట్టణీకరణ చేస్తుందని ప్రజలందరూ ఒక పార్టీకే పట్టం కట్టడం జరిగింది. ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో ఆ విధంగా ప్రజలు తీర్పు ఇస్తున్నారు.

ముఖ్యంగా నేను గతంలో కూడా కరీంనగర్ శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పటి ముఖ్యమంత్రిగారు కిరణ్ కుమార్ రెడ్డిగారు, మున్సిపల్ శాఖమంత్రిగా మహీధర్ రెడ్డిగారు ఉన్నారు. కరీంనగర్

నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి చేపట్టి మొత్తం వ్యవస్థ అంతా ఛిన్నాభిన్నం అయింది. ముఖ్యమంత్రి హోదాలో మా కరీంనగర్‌కు వచ్చి కొన్ని డబ్బులు ఇస్తే కొన్ని రోడ్లు అయినా బాగు చేసుకుంటామని ముఖ్యమంత్రిగారిని అడిగితే, ఐదు సంవత్సరాలలో కరీంనగర్ జిల్లాకు కాని నగరానికి గాని వారు వచ్చిన దాఖలాలు లేవు. మున్సిపల్ శాఖమంత్రిగారు మీరైన వచ్చి చూస్తే, మాకు నిధులు వస్తాయంటే ఆయన కూడా రాలేదు. సరే మీరిద్దరూ రాకున్నా ఫరవాలేదు, పోనీ ఒక కోటి రూపాయలైనా ఇవ్వండి, ప్రజలు డెంగ్యు వ్యాధి వచ్చి ఇబ్బంది పడుతున్నారంటే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అందువల్ల ప్రజలు డెంగ్యూతో బాధ పడ్డారు. కాని ముఖ్యమంత్రిగా కెసిఆర్‌గారు పదవి చేపట్టిన తరువాత ఇదే అంశంతో మరల వెళ్లాము. మా పరిస్థితి ఇలా ఉందని అనగానే, వెనువెంటనే ముఖ్యమంత్రిగారు కరీంనగర్‌కు వచ్చి చూసి, రూ.70 కోట్లు ఇచ్చారు. కరీంనగర్ రూపు రేఖలు ఆ విధంగా మార్చడం జరిగింది. అది ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనమని తెలియ చేస్తున్నాను.

మంత్రిగారు ఈ సభలో ఉన్నారు కాబట్టి టౌన్ ప్లానింగ్ వ్యవస్థ గతంలో గత ప్రభుత్వాలు అన్నీ ధ్వంసం చేశాయి. కాబట్టి వాటిని సరిచేయాలని నా సూచనలు సలహాలు తీసుకోవాలని కోరుతున్నాను . టౌన్‌ప్లానింగ్‌లో మాస్టర్ ప్లాన్‌ను 20 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇంత వరకు ఎప్పుడన్నా 20, 30 సంవత్సరాలైనా రివైజ్ చేసిన పరిస్థితి లేదు. అందువల్ల రోడ్లు అస్తవ్యస్థంగా ఉండి, పరిపాలన సజావుగా సాగడం లేదు. పది సంవత్సరాలకు ఒకసారైన మాస్టర్ ప్లాన్ రివైజ్‌చేసుకుంటే బాగుంటుంది. మాస్టర్‌ప్లాన్‌ను రిజిస్ట్రేషన్ చేసుకుంటే రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని తెలియ చేస్తున్నాను. అది కూడా పది సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేసి ఆరు నెలలో కంప్లీట్ చేస్తే బాగుంటుంది.

అన్నీ అనధికార లే అవుట్స్ వల్ల మున్సిపల్ స్థలాలు లేక పార్కులకు స్థలం లేకుండా పోయింది. ఎందుకంటే ఆ రూల్సు కఠినంగా ఉన్నాయి. ఐదు ఎకరాల లోపల ఉన్న వాటిని గవర్నమెంట్‌కు సంపడం వల్ల లేటు అవుతుందని అక్రమ లేఔట్లు ఎక్కువ అవుతున్నాయి. ఐదు ఎకరాలు అయితే మున్సిపల్ కమీషనర్‌కు, 5 ఎకరాలు దాటి 20 ఎకరాలుంటే జిల్లా కలెక్టరుకు, 20 ఎకరాలు దాటిపోతే అది గవర్నమెంట్ దృష్టికి తీసుకువస్తే లేఅవుట్ పర్మిషన్ త్వరగా వచ్చేలా రూల్సు మారిస్తే అనాథరైజ్డ్ లేఅవుట్సు తగ్గుతాయని మంత్రిగారికి సూచన చేస్తున్నాను.

అన్ని కులాలు, అన్ని మతాల వారు , అన్ని పార్టీల వారు సభలో ఉన్నారు. చాలా ప్రాంతాలలో రోడ్డు మీద ప్రార్ధనా మందిరాలున్నాయి. ఎవరైనా ఆ మందిరాన్ని తీయమంటే వాళ్లు తీస్తే మేము తీస్తాము, లేకపోతే మేము తీయమని అంటున్నారు. అక్కడ తిరిగేది కూడా మన బిడ్డలే. దీనికి సంబంధించి అఖిల పక్షాన్ని పిలిచి ఈ రోడ్డు మీద అన్ని ప్రార్ధనా మందిరాల గురించి ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఒక అంబులెన్సు పోవాలంటే స్పీడుగా వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఫైర్ ఇంజన్ పోవాలన్నా స్పీడ్‌గా వెళ్లే పరిస్థితి లేదు. మనందరి బిడ్డలు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల మీద ప్రార్ధనా మందిరాల గురించి అఖిల పక్షాన్ని పిలిచి , ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శానిటేషన్ విషయంలో గౌరవ మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తాను. గతంలో శానిటేషన్ వల్ల చాలా నగరాలలో ఆరోగ్య పరిస్థితులు బాగా లేవు. గౌరవ మంత్రిగారు ఆ శాఖను చేపట్టిన తరువాత పెనుమార్పులు జరిగాయి. డంపింగ్ యార్డ్స్ రోడ్ల మీద ఉన్నచోట కాలుస్తూ ఉంటారు. దాని వల్ల పొల్యూషన్ ప్రాబ్లమ్ వస్తుంది. డంపింగ్ యార్డ్స్‌ను మోడ్రన్ కంపోస్ట్‌గా చేయాలని చెబుతున్నాము. తద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసుకుంటే ఎరువులకు, ఎలక్ట్రిసిటికి ఉపయోగపడుతుందని, దాని మీద మోడ్రన్ కంపోస్ట్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సీవరేజ్ డ్రెయినేజ్‌లో పోతుంది. డ్రెయినేజ్‌వాటర్ అంతా బయట ఉన్న గ్రామీణ ప్రాంతాలలోకి వెళ్లడం వల్ల త్రాగునీరు, సాగునీరుకు ఇబ్బంది అవుతుంది. ఆ సీవరేజ్ పోలాలకు వెళ్లడం వల్ల ఆ బావులలో నీళ్లు త్రాగవద్దని అధికారులు చెప్పడం వల్ల చాలా ఇబ్బంది అవుతుంది. ఇజ్రాయిల్ లాంటి దేశాలలో సీవరేజ్‌ను ఎస్‌టిపిపెట్టి అగ్రికల్చర్‌కు యూజ్ చేస్తున్నారు. అన్ని ప్రాంతాలలో సీవరేజ్‌ను ఎస్‌టిపి ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రెక్వెస్ట్ చేస్తున్నానను.

1.10 మ. అధ్యక్షా, డ్రింకింగ్‌వాటర్ గురించి చెప్పాలి. నేను నాగ్‌పూర్‌లో చదువుకున్నాను. 1986 వ సంవత్సరంలో నాగ్‌పూర్‌లో 24X7 వాటర్ వచ్చేది. రాంపూర్ అనే చిన్న గ్రామంలో కూడా 24X7 వాటర్ వచ్చేవి. అక్కడ బోర్‌వెల్స్, బావులు కనపడవు. అందువల్ల వేస్టేజ్ ఆఫ్ వాటర్ తక్కువ అవుతుంది. ఇక్కడ రెండు, మూడు రోజులకు నీళ్లు వచ్చే చోట, నీళ్లు మళ్లీ ఎప్పుడు వస్తాయో అని వాటర్ డ్రమ్స్‌లో పట్టి స్టోర్ చేసుకునేవారు. మూడవ రోజు నీళ్లు రాగానే, పాత నీళ్లను పారబోసి, కొత్త నీళ్లు పట్టుకుంటున్నారు. ఆ విధంగా వేస్టేజ్

ఆఫ్ వాటర్ ఎక్కువ అవుతుంది కాబట్టి 24X7 మంచినీళ్లు సరఫరా చేసే విధంగా మంత్రి గారు చర్య తీసుకోవాలి. ఆ విధంగా నిత్యం నీటి సరఫరా చెయ్యడం వల్ల పవర్ బిల్, వాటర్ బిల్ తక్కువ వచ్చే అవకాశం ఉంది. మీటర్ సిస్టమ్‌ను పెట్టడం వల్ల ఇప్పుడు వస్తున్న వంద రూపాయల వాటర్ బిల్ ఇంకా తక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఆ విషయమై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. సోర్స్ ఆఫ్ వాటర్‌కి సంబంధించి, చెరువుల నుండి, రిజర్వాయర్స్ నుండి మనం నీళ్లు తీసుకుంటున్నాము. ఆ ప్రాంతాలలో ఉన్న ధోబీలు అక్కడ చెరువులు, రిజర్వాయర్స్ దగ్గర బట్టలు ఉతకడం వల్ల అక్కడి నీళ్లు కలుషితమవుతున్నాయి. దాని వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఆ నీటిని ప్రొటెక్ట్ చెయ్యాలి అందుకు టౌన్స్‌లో కొత్త ధోబీ ఘాట్స్‌ను ఏర్పాటు చేస్తే, ధోబీలందరూ అక్కడ బట్టలు ఉతుక్కుంటారు కాబట్టి చెరువులు, రిజర్వాయర్స్‌లోని నీళ్లు ప్రొటెక్ట్ చేయబడతాయని సూచిస్తున్నాను. స్ట్రీట్ వెండింగ్ పాలసీకి సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దానిని ఇంప్లిమెంట్ చెయ్యాలి. అధికారులు దానిని ఇంప్లిమెంట్ చెయ్యడానికి వెళ్తే, హ్యాకర్స్ యాక్ట్ ఉంది, ప్రాసిక్యూట్ చేస్తామని బెదిరింపులు వస్తున్నాయి. మెయిన్ రోడ్డు మీద హ్యాకర్స్ పెట్టమని ఎవరూ చెప్పలేదు. దీనికి సంబంధించి రెడ్ జోన్, అంబర్ జోన్, గ్రీన్ జోన్ అని మూడు జోన్లు ఉన్నాయి. ఈ విషయమై గౌరవ మంత్రి గారు వెంటనే చర్య తీసుకొని రెడ్ జోన్‌ను డీమార్కేట్ చేసుకొని, ఆ రెడ్ జోన్‌లో ఎలాంటి హ్యాకర్స్ వెండింగ్ లేకుండా, అంబర్ లేక గ్రీన్ జోన్‌లో వెండింగ్ ఉండే విధంగా డైరెక్షన్స్ ఇస్తే తద్వారా ట్రాఫిక్‌కి ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి గారికి సూచిస్తున్నాను. రెవెన్యూకి సంబంధించి మన డిమాండ్‌కి అనుకూలంగా రెవెన్యూ రావడం లేదు. జీఐఎస్ సిస్టమ్‌ను ఇంప్లిమెంట్ చెయ్యాలని, ఆఫీసులో కూర్చొని, ఇంటి యొక్క ప్లింత్ ఏరియాను కొలిచే విధంగా చర్యలు తీసుకుంటే, రెవెన్యూ పెరుగుతుంది. దాని గురించి ఆలోచించాలి. ఎన్నో సిటీలలో పార్కులుంటున్నాయి. ఏ సిటీకి వెళ్లినా పార్క్ స్థలాలకు సంబంధించి కోర్టు కేసులుంటున్నాయి. పరిస్థితి ఎందుకు ఆ విధంగా ఉంటుందో అర్థం కాదు. అటువంటి వాటికి సంబంధించి ప్రభుత్వం అడ్వొకేట్ జనరల్‌ను నియమించి సమస్యను పరిష్కరించేసి, పార్కు స్థలాలను హ్యాండోవర్ చేసుకోవలసిన అవసరం ఉందని మంత్రి గారిని కోరుతున్నాను. ఆ ల్యాండ్స్ అన్నీ మనవి. ఆ ల్యాండ్స్‌కి సంబంధించి 25 సంవత్సరాల నుండి కోర్టు కేసులు ఉండడం వల్ల అవి అలాగే ఉండిపోతున్నాయి. ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీస్, పురపాలకశాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. అందువల కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీకి అధికారాలిస్తే, ఏ విధమైన సమస్యలైనా పరిష్కారమవుతాయని మనవి చేస్తున్నాను. కరీంనగర్‌లో రోడ్ల పనులు జరుగుతుంటే నేను వెళ్లి చూశాను. నలభై సంవత్సరాల నుండి కరీంనగర్ జిల్లాలో రోడ్డు వెడల్పు ఎక్కడా జరగలేదు. ప్యూపా దశలోనే ఉండేవాళ్లం, సీతాకోక చిలుక దశలోకి ఎప్పుడు వస్తామా అని చూసేవాళ్లం. తెలంగాణ వచ్చిన తరువాత ప్యూపా దశ నుండి సీతాకోక చిలుక దశకు ఇప్పుడు వచ్చింది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆ ప్రభుత్వం యొక్క చేతులను బలోపేతం చేసి రాబోయే కాలంలో పట్టణాల ఆధునికీకరణ జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI JAFFER HUSSAIN (Nampally): Hon'ble Madam Deputy Speaker, thank you so much for giving me this opportunity for our Party.

Today, the discussion is on the demands of Municipal Administration & Urban Development, Panchayathi Raj & Rural Development, Roads, Buildings and Ports, Major, Medium and Minor Irrigation and Energy.

Madam, I would like to first speak on the Municipal Administration and Urban Development Demand. Out of the allocation of Rs. 4,815 crores for the Municipal Administration in the budget of 2016-17 an amount of Rs. 2,669 crores is ear-marked for civic bodies and the public utilities connected with Hyderabad. A close look at the budgetary allocations shows that the HMDA (Hyderabad Metro Politan Development Authority) and the HMWSSB (Hyderabad Metro Water Works & Sewerage Board) have been allocated funds for

their on-going projects. Further the Greater Hyderabad Municipal Corporation does not get single rupee towards the plan grants. The HMWSSB faces financial crunch. The Board does not have funds towards road maintenance and pollution control works. An allocation of Rs. 1,000 crores towards Non-Plan including Rs. 570 crores debt servicing of Rs. 180 crores for the balance works under Krishna Phase III and Godavari Phase I works. Rs. 150 crores have been provided for improvement of water supply and sewerage in the core area and Rs. 100 crores in the peripheral area. The Government has recently extended the jurisdiction of Water Board up to Outer Ring Road. The Board now serves an area of 1488 K.M as against 688 K.M earlier. Though the Government has drawn up plans for construction of major reservoirs in the North and South of the GHMC and for provision of water supply and sewerage net-work and for peripheral area also no budgetary support has been provided. The Board will have to tap funds from HUDCO and externally funding agencies.

The Twin Cities of Hyderabad and Secunderabad are currently facing severe summer with the mercury mark touching 40 to 41 Degree Celsius almost daily. Previously we were getting water from Singoor and Manjeera reservoirs. Unfortunately, both the reservoirs are dried up in this hot season. There is no water in the Himayath Sagar and Osman Sagar even. These two reservoirs have no water left now to quench the thirst of the people living in the Twin Cities. There is no supply of 160 MGD due to these two reservoirs getting dried up.

1.20
మ.

ఉపాధి హామీ పథకం కింద కూడా కూలీలకు వారానికొకసారి వేతనాలు వారి వారి అకౌంట్లలో జమచేయాలని చట్టం చెబుతోంది. కానీ గత 40, 50 రోజులుగా ఉపాధి పనులు చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వని పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద చెల్లించిన రూ.550కోట్ల నిధులను ఉపాధి హామీ పథకంలో కూలీలకు చెల్లించకుండా ఇతర కార్యక్రమాలకు మళ్లించారని తెలుస్తున్నది. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు చెల్లించాల్సిన వేతనం దాదాపు రూ.150కోట్ల బకాయిలు ఉన్నాయి. ఆ బకాయిలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రస్తుతం మార్చి నెలలోనే ఎండా కాలం ప్రారంభమైనది. ఎండ తీవ్రంగా ఉండడంతో గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటి పోతున్నాయి. చేతిపంపులలో, బావులలో నీరు అందుబాటులో లేక తీవ్రమైన నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి గతంలో సీఆర్ఎఫ్, నాన్-సీఆర్ఎఫ్ కింద మండలానికి రూ.2లక్షలు కేటాయించినట్లుగా ప్రస్తుతం కూడా రూ.217 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినా ఆ మొత్తం ఏమాత్రం సరిపోదు కాబట్టి ఆ మొత్తాన్ని పెంచి మండలానికి అదనపు నిధులు కేటాయించి వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. గ్రామీణ నీటిసరఫరా విభాగంలో చాలా ఖాళీలు ఉన్నందున వాటిని వెంటనే భర్తీ చేసి నీటి ఎద్దడి నివారణ చర్యలు వెంటనే తీసుకోవాలస్సిందిగా కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా రిజర్వాయర్లలో నీరు అడుగంటిన పరిస్థితి ఉంది. పాలేరు రిజర్వాయర్‌లోని నీటిని ఖమ్మం పట్టణ అవసరాల కోసం లాకారం చెరువుకు మళ్లించారు. లాకారం చెరువులో నీరుండాలని, మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని నీటిని వైరా, పాలేరు రిజర్వాయర్లనుంచి తరలించడంతో ఆయా రిజర్వాయర్లు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో ఖమ్మం జిల్లాతోబాటు రాష్ట్రవ్యాప్తంగా కరువు ఏర్పడి తాగునీరు దొరకనందున ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్‌నుంచి నీటిని విడుదలచేసి నల్గొండ, ఖమ్మం జిల్లాలకు నీరు విడుదల చేస్తే పాలేరు రిజర్వాయరు కూడా నిండుతుంది. తద్వారా భూగర్భజలమట్టం పెరిగి నీటి సమస్య కొంతవరకు తీరుతుంది కాబట్టి ఆ రకమైన చర్యలు తీసుకోవాలి.

గ్రామ పంచాయతీలలో దాదాపు 3వేల మంది కంప్యూటర్ ఆపరేటర్లుగా గత ఒకటిన్నర సంవత్సరం నుంచి పొరుగుసేవల విధానంలో పనిచేస్తున్నారు. కానీ ప్రభుత్వం తొలగిస్తుందనే భయంతో వారిలో ఆందోళన నెలకొన్నది కాబట్టి వారిని యథావిధిగా కొనసాగించాలని కోరుతున్నాను. లేదంటే వారు ఉపాధిలేక రోడ్డునపడే పరిస్థితి వస్తుంది కాబట్టి వారికి న్యాయం చేయాలి. పంచాయతీరాజ్ శాఖలో ఆరు విభాగాలకు సంబంధించి ఒకే ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఇన్‌ఛార్జిగా పర్యవేక్షిస్తున్నారు. తద్వారా ఆయా విభాగాలలో పరిపాలన కుంటుపడే పరిస్థితి కానవస్తున్నది. అందువలన సరైన పర్యవేక్షణ లేక పలు పథకాల ద్వారా లబ్ధి సక్రమంగా సమకూరడంలేదు. పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు ఈ విషయంలో ఆలోచించి ఆ ఆరు విభాగాలకు అవసరమైన అధికారులను నియమించి వారి ద్వారా సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అందరికీ అందేలా చూడాలి.

గ్రామీణ ఉపాధి హామీ పథకం చాలా మంచి కార్యక్రమం. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా నిధులు కేటాయిస్తున్నది. ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడంద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు, కూలీలకు లబ్ధి చేకూరేలా చేయాలి. సాధారణంగా ఉపాధి హామీ పనుల కింద సంవత్సరానికి 100 రోజుల ఉపాధి కల్పిస్తున్నారు. కానీ ప్రస్తుతం కరువు నెలకొన్నందును ఆ పథకం కింద ఉపాధిని 150రోజులకు పెంచాలి. ఈ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేసి రైతాంగానికి భరోసా కల్పించాలని కోరుతున్నాను. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చాలా గ్రామాలలో మట్టి రోడ్లు నిర్మించినా, అవసరమైన చోట్ల కల్వర్టులు నిర్మించలేదు. ఆ పథకం కింద వేసిన మట్టి రోడ్లను మెటల్ రోడ్లు, బీటీ రోడ్లుగా వేయాలని కోరుతున్నాను. అందుకోసం అవసరమైన నిధులను కేటాయించాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ పథకంలో జిల్లా యూనిట్‌గా తీసుకొని 40శాతం మాత్రమే మెటీరియల్‌కాంపొనెంట్‌గా ఇస్తున్నారు. కానీ మండలాన్ని యూనిట్‌గా తీసుకొని మెటీరియల్‌కాంపొనెంట్‌ను 60శాతానికి పెంచి పక్కా రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

కరెంటుకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 2700 మె.వా. విద్యుత్ కొరత మనకు ఉంది. కొరతను అధిగమించడానికి చర్యలు తీసుకొంటూ గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకెళుతున్నారు. ఖమ్మం జిల్లాలో నా నియోజకవర్గంలో నిర్మిస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు సంబంధించి పబ్లిక్ హియరింగ్ ఈ నెల 17వ తేదీన జరిగింది. నాతోబాటు నా నియోజకవర్గ ప్రజలందరూ కూడా మా ప్రాంతంలో ప్రాజెక్టులు రావాలని, ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు. కానీ పబ్లిక్ హియరింగ్‌లో సబ్-క్రిటికల్, సూపర్ క్రిటికల్‌కు సంబంధించి ప్రజలు సందేహాలు లేవనెత్తారు. పర్యావరణం కలుషితం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: వెంకటేశ్వర్లు గారూ, తొందరగా ముగించండి. ఇప్పటికే 5 నిమిషాలైనది. ఒకటి రెండు నిమిషాలలో ముగించండి.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఇపుడే ప్రారంభించాను. ఈఎసీపీ సామర్థ్యాన్ని పెంచి, కొత్త టెక్నాలజీ వినియోగించి కాలుష్యకారకాలు తగ్గించే విధంగా, పర్యావరణానికి హాని కలుగకుండా చర్యలు తీసుకోవాలి. ప్లాంటులో వెలువడే బూడిదను నిల్వచేయడానికి ఏర్పాటు చేసే యాష్ పాండ్ చుట్టూ, ప్లాంట్‌లో, చుట్టుపక్క గ్రామాలలో కూడా గ్రీనరీ పెంచేందుకు ఏర్పాటుచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో చాలామందికి పరిహారం ఇచ్చినా ఇంకా చాలమంది అనగా సుమారు 200 మంది మిగిలిపోయారు. వారికి కూడా ప్యాకేజి ఇచ్చి న్యాయం చేయమని, ఉద్యోగాలు కోరినవారిని ఉద్యోగాలు కల్పించమని ఈ సందర్భంగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నిర్వాసితులకు, భూములు కోల్పోయిన వారికి, ఆ భూములలో కూలీ పనులు కోల్పోయిన కూలీలకు ఆ ప్రాజెక్టులో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

మా జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు రోడ్లు భవనాల శాఖమంత్రిగా ఉన్నారు. ఖమ్మం జిల్లా గురించి వారికి పూర్తి అవగాహన ఉంది. నా నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. చాలా గ్రామాలకు లింక్ రోడ్లు లేవు. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్లు వేస్తామని చెబుతున్నా కానీ దానికి సంబంధించిన ఆలోచన గ్రామీణ ప్రాంతంలో పూర్తిగా లేదు. గుండాల, పినపాక మండలాలు వరంగల్లు జిల్లా సరిహద్దుకు దగ్గరలో ఉన్నాయి. అక్కడ సరైన రోడ్లు లేవనే విషయం గౌరవ మంత్రిగారి దృష్టిలో కూడా ఉంది కాబట్టి గుండాల, పినపాక మండలాకు రోడ్లనిర్మాణానికి సంబంధించి నిధులు కేటాయించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. కరెంటు విషయానికి వస్తే పినపాక, గుండాల మండలాలలో, అనంతవరంలో సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టాలి. పురపాలికలకు సంబంధించి ప్రభుత్వం పూర్తిగా జీహెచ్‌ఎంసిపైన మాత్రమే ప్రత్యేకమైన దృష్టి పెట్టింది.

2.50 ము. నగర పంచాయితీలపై కూడా దృష్టి పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జిల్లా అభివృద్ధికి జిల్లా కలెక్టరు ఎంత ముఖ్యమో, మునిసిపాలిటి అభివృద్ధికి మునిసిపల్ కమిషనర్ అంతే ముఖ్యము. మునిసిపాలిటీల్లో మునిసిపల్ కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అభివృద్ధి పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం చాలా గందరగోళ పరిస్థితిలో ఉంది. మునిసిపాలిటిల్లో, ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ విభాగాల్లో పోస్టులన్ని ఖాళీగా ఉన్నాయి. నగర పంచాయితీలకు ఒకరిద్దరే ఉద్యోగులు ఉన్నారు. ఈ విధంగా ఉన్నట్లైతే ప్రజల సమస్యలు ఏవిధంగా పరిష్కారమౌతాయి? ఏవిధంగా మనం అభివృద్ధిలో ముందుకు పోతామనే విషయాన్ని ఆలోచించాల్సి ఉంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను కేటగిరీల వారిగా సభ ముందు పెట్టే ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ పోస్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే నిర్ధేశిత

సమయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఆదిలాబాద్ జిల్లా మందమర్రి, ఖమ్మం జిల్లా మణుగూరు, పాల్వంచ మునిసిపాలిటీలకు అవిర్భవించిన నాటినుండి ఈ రోజు వరకు ఎన్నికలు జరగకుండా ఉన్నాయి.

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది.)

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, రెండు నిమిషాల్లో పూర్తి చేస్తాను.

మిస్టర్ స్పీకర్: పాయం వెంకటేశ్వర్లు గారు ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, రెండు నిమిషాల్లో పూర్తి చేస్తాను. ఇవి గిరిజన ప్రభావిత ప్రాంతాలు కావడంతో షెడ్యూల్డ్ ఏరియాలో మునిసిపాలిటీలుగా గుర్తిస్తూ, పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయబడితేనే ఎన్నికలు సాధ్యం కానున్నాయి. కావున, ఈ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా, ఎన్నికల ద్వారా ఈ పట్టణాలను పాలించుకునే అధికారాలను స్థానిక గిరిజనులకు అప్పగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. 2018వ సంవత్సరం నాటికి "మిషన్ భగీరథ పథకం" ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తామనే మంచి లక్ష్యంతో ముందుకు పోతున్నారు. కానీ, ప్రస్తుతం మంచి నీటి సమస్య ఉన్నందున ఆ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. మిషన్ కాకతీయ అనేది మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా చెరువులు, కుంటల్లో పూడిక తీసి వాటిని బాగుచేస్తున్నారు. పూడిక తీసే సమయంలో, చెరువు కట్ట అభివృద్ధి చేసే సమయంలో పూడిక తీయడం వల్ల మట్టి నాణ్యత తగ్గి నీరు ఇంకిపోయే ప్రమాదం ఉంది. చెరువుల్లో రెండు, మూడు అడుగులు పూడిక తీసి దానిలో నల్లరేగడి మట్టి ఉంచి నీరు నిల్వ ఉండేదానికి గతంలో ప్రయత్నాలు చేశారు. కావున, చెరువుల విషయంలో ఈ విధంగా చేయాలని కోరుకుంటున్నాను. మిషన్ కాకతీయలో కవర్ కానటువంటి చెరువుల, కుంటలను టేకప్ చేయాలి. ఈ పథకంలో భాగంగా కొత్త చెరువుల నిర్మాణాలను చేపట్టాలి. ఏజెన్సీ ప్రాంతంలో మా ఖమ్మం జిల్లాలోని పులుసుపంక ప్రాజెక్టు, వట్టివాగు, పిల్లి వాగు ప్రాజెక్టులు, దానికింద ఉన్న భూములు, వర్షంపై ఆధారపడిన మెట్ట భూములు ఉన్నందున ఆ విషయంలో కూడా కొత్త చెరువులు.....

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, మునిసిపల్, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్ మెంట్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. ఈ మునిసిపల్ పద్దుకు ఈ బడ్జెట్‌లో రూ.2,169.23 కోట్లు కేటాయించారు." మన వార్డు- మన పట్టణం - మన ప్రణాళిక" తెలంగాణ హరిత హారం, స్వచ్ఛ తెలంగాణ నినాదాలతో ప్రభుత్వం కార్యక్రమాలను రూపొందిస్తోంది. దీనికి ఈ బడ్జెట్‌లో రూ.8095 లక్షలు మాత్రమే కేటాయించడం చాలా తక్కువని నేను భావిస్తున్నాను. పది జిల్లాలో ఉన్న మునిసిపాలిటీల పథకాల రూపకల్పనలో, నిధులను పెంచే విషయంలో కృషిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హైదరాబాద్ పట్టణంలోనే కోటికి పైగా జనాభ ఉన్నది. ఆ జనాభ ప్రాతిపదికన మునిసిపల్ శాఖకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయని మేము భావిస్తున్నాము. ప్రధానంగా పట్టణాల్లో కార్పొరేషన్స్‌ల్లో, మునిసిపాలిటీల్లో, నగర పంచాయితీల్లో, మౌలిక వసుతులు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్స్, మురికి కాలువల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వీటికి సంబంధించి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పట్టణ జనాభలో 30 శాతానికి పైగా ప్రజలు మురికి వాడల్లో ఉంటున్నారు. పట్టణాల్లో మురికివాడల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. హైదరాబాద్ నగరంలోనే దాదాపు 1452 మురికి వాడలను జిహెచ్ఎంసి నోటిఫై చేసింది. ఇవిగాక, జిల్లాల్లో మురికి వాడలు చాలా ఉన్నాయి. వర్షాభావ పరిస్థితి, వ్యవసాయ సంక్షోభం, పట్టణ ప్రాంతాలకు వలసలు, శివారు ప్రాంతాలైన మురికివాడలని, కేంద్రీకరించబడ్డ అభివృద్ధి ప్రాంతాలను గుర్తించి మునిసిపాలిటీల్లో ఉండే ప్రజానికాన్ని ఆదుకోవాడానికి నిధులను కేటాయించాల్సిన అవసరం ఉన్నది. మునిసిపల్ శాఖల్లో ఉద్యోగుల కొరత చాలా తీవ్రంగా ఉంది. మునిసిపల్ కార్యాలయాల్లో, మునిసిపల్ కమిషనర్ నుంచి మొదలుకొని జూనియర్ అసిస్టెంట్స్ వరకు 1882 మంది ఉద్యోగస్థులకు గాను 661 మంది ఉద్యోగస్థులు మాత్రమే ఉన్నారు. నగర పంచాయితీల్లో మేనేజర్ నుంచి మొదలుకొని శ్యానిటరి అసిస్టెంట్ వరకు మొత్తం 1554 మంది ఉద్యోగులకు గాను, 809 ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఖాళీలు చాలా తీవ్రంగా కొట్టొచినట్లుగా కనబడుతున్నాయి. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో ఉండే ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయడంలో ప్రభుత్వం, గౌరు మంత్రి గారు ఆలోచన చేయాల్సి ఉంది. మూడెకరాల భూమి కొనుగోలు పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తామని చెబుతున్నట్లుగానే పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి కూడా ఆ పద్ధతిలోనే ఆలోచన చేసి ఆదుకునే ప్రయత్నం చేయాలి. 73,74 రాజ్యంగసవరణల ద్వారా దాదాపుగా 18 అంశాలను మునిసిపాలిటీలకు అప్పజెప్పాల్సి ఉంది. ఈ

విషయమై కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. స్థానిక సంస్థలకు ప్రతి ఐదు సంవత్సరాలకి కచ్చితంగా ఎన్నికలు జరపాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రభుత్వం స్పెషల్ అధికారుల పాలనలో వారి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, ప్రజాప్రతినిధుల పరిపాలన లేకుండా పోవడం చాలా దారుణంగా ఉంటోంది. కావున, ఈ విషయాలపై కూడా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మునిసిపల్ కార్మికులు చాలా పెద్ద ఎత్తున సమ్మె చేశారు. హైదరాబాద్ మునిసిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచారు. కానీ, గ్రామీణ, మిగతా మునిసిపల్ కార్మికుల జీతభత్యాలు పెంచలేదు. కావున, ఈ విషయమై ఆలోచన చేయాలని కోరుతున్నాను. పంచాయతీరాజ్‌శాఖకు ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెరిగినా, ఈ 74 వ రాజ్యంగ సవరణ ప్రకారం జరగాల్సిన 29 అంశాలను ప్రభుత్వం వెంటనే బదలాయింపు చేయాలి. తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల మేరకు నిధులను కేటాయిస్తున్నాయి. కావున, మనం కూడా ఆ పద్ధతిలో పంచాయితీ రాజ్ నిధులను కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 12 వ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిన పద్ధతుల్లో ఈ పద్ధతులని అమలు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా "మన ఊరు- మన ప్రణాళిక", వ్యవసాయం, ఉపాధి, విద్యా, పౌష్టికాహారం, తదితర అంశాలను చేర్చాలని చెప్పినప్పటికి ఇంతవరకు చేర్చలేదు. కావున, వీనిపై ఆలోచన చేయాలి. గ్రామాల్లో 50-55 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నందున వారి గురించి కూడా ఆలోచన చేయాలి. పంచాయితీ రాజ్ విషయంలో గ్రామీణాభివృద్ధి శాఖ అత్యంత కీలకమైనది. 2011 జనాభ లెక్కల ప్రకారం ఇప్పటి వరకు 1761 గ్రామాలున్నాయి. 2,000,1600 మంది జనాభ గ్రామాల్లో ఉన్నారు. వీటికి సంబంధించిన ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్, ఉపాధి హామి ఇతర కార్యక్రమాలకు సంబంధించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. కావున, ప్రభుత్వం వీటిపై ఆలోచన చేయాలి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: "జాతీయ ఉపాధి హామీ పథకం" పనులను వ్యవసాయానికి అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని తమరి ద్వార ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. "రోడ్లు మరియు భవనాల శాఖ" కు రూ.3333 కోట్ల బడ్జెట్‌ని కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే చాలా ఆర్ అండ్ బి రోడ్లని రిపేర్ చేస్తున్నారు. అదే విధంగా.....

3.00 మ. కాబట్టి, రోడ్లు భవనాలకు సంబంధించి ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇరిగేషన్ శాఖకు సంబంధించి భారీ బడ్జెట్ ఈ సంవత్సరం ప్రభుత్వం కేటాయించింది. కృష్ణా నదిపై ఉండే కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నిధులు పెంచి పూర్తి చేయాలి. కరవు ప్రాంతాల్లో ప్రాధాన్య క్రమంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణాలు చేయాలి. ముఖ్యంగా నల్లమల ఫ్లోరోసిస్ జిల్లా అయినటువంటి మా దిండి ఎత్తిపోతల పథకానికి రూ.3690కోట్ల నిధులు కేటాయించినట్లుగా చూపిస్తున్నారు. కానీ, దానికి సంబంధించిన టెండర్లను పిలవడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా శంకుస్థాపన చేసి 9మాసాలు పూర్తి అయిపోయింది. ఇంత వరకు దానికి సంబంధించిన డిజైన్ అప్రూవ్ చేయలేదు, టెండర్లు పిలవలేదు. కాబట్టి, దేవర కొండ, మునుగోడు నల్గొండ జిల్లా ప్రజలను ఫ్లోరోసిస్ వ్యాధి నుండి బయట పడేసే ఈ ప్రాజెక్టుల గురించి వెంటనే ఆలోచించి టెండర్లను పిలవాలని కోరుకుంటున్నాను.

విద్యుత్తుకు సంబంధించి మనమందరం భయపడ్డట్టుగా తెలంగాణ రాష్ట్రం వస్తే అంధకారంలోకి పోతామని అనుకున్నాము. కానీ, గౌరవ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చొరవతో అనేక ప్రాజెక్టులను కొత్తగా తీసుకురావడంలో, విద్యుత్తును కొనుగోలు చేసే ఆలోచన చేస్తున్నారు. కానీ, చాలా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏవి స్విచ్చులు లేవు. వాటి చుట్టూ గడ్డి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా కెపాసిటర్లు లేవు, లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, విద్యుత్తు సిబ్బంది కొరత వలన చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ముఖ్యంగా ఇరిగేషన్ మరియు పవర్ సెక్టార్లకు సంబంధించి కొన్ని విషయాలు తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. నూతనంగా మనం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన రెండు జీవ నదుల మధ్య ఉన్నటువంటి డక్కన్ పీఠ భూమి. ప్రపంచంలో ఎక్కడైనా నదీ పరీవాహక ప్రాంతాల్లోనే నాగరికతలు విలసిల్లాయి. అది సింధూ, నైల్ నాగరికతలు కావచ్చు. కృష్ణా, గోదావరి నదులు మరియు ఇతరత్రా ఉప నదులు, అనేక వాగులు, వంకలు మన రాష్ట్రానికి అందిన వరాలు. అటువంటి రాష్ట్రం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఈ నదీ పరీవాహక ప్రాంతంలో

ఉన్న ప్రాంతాలకు సాగు నీరు ఇవ్వాలని, అవసరమైతే త్రాగునీటికి, విద్యుచ్ఛక్తికి వాడుకోవాలని ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలోచించింది. దూరదృష్టికలిగిన నాయకులు, ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా భావించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు ముందు చూపుతో ఆలోచించి రాష్ట్రానికి పనికివచ్చే విధంగా నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టుల పనులకు పునాదులు వేసి ప్రారంభించి రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఉపయోగ పడే విధంగా చేశారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. గత ప్రభుత్వానికి సంబంధించిన పాలకులు చాలా ప్రాజెక్టులను చేపట్టారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన నాయకులు, ముఖ్యమంత్రి గారు పదే పదే గత పాలకులు ఏమీ చేయలేదని, రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించలేదని చెప్తున్నప్పుడు తప్పనిసరిగా బాధ అనిపించింది. ఈ రాష్ట్రానికి సంబంధించిన సహజ వనరులను గతంలో ఉన్న నాయకులు కూడా ఆనాటి కాలమాన పరిస్థితులను బట్టి, అందుబాటులో ఉన్న వనరులను పెద్ద ఎత్తున ఉపయోగంలోకి తీసుకువచ్చారు తప్ప వారు కాలయాపన, నిర్లక్ష్యం చేయడం జరగలేదని చెప్పడం కోసమే కొన్ని ప్రాజెక్టులను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, శ్రీశైలం, జూరాల, కడియం, ఆర్‌డిఎస్ లాంటి అనేకమేజర్ ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన మాట వాస్తవమని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి అనేకమేజర్ ప్రాజెక్టులతోబాటు అనేక ప్రాజెక్టులను 2004సం తరువాత కూడా అప్పటికే అందుబాటులోకివచ్చిన ప్రాజెక్టులతోబాటు ఆ తరువాత ఉన్నటువంటి చిన్న, మధ్య తరగతి, లిఫ్ట్ ఇరిగేషన్‌తో అప్పటికే ప్రపంచంలో అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని వాడుకుని ఉపయోగించాలనే ఆలోచనతో అనేక ప్రాజెక్టులను కృష్ణా నదిపైన ఈ ప్రాంతం కోసం తీసుకురావడం జరిగింది. అప్పర్డ్ వాటర్‌తో తీసుకున్న ప్రాజెక్టులతోబాటు ఫ్లడ్‌వాటర్‌ను కూడా ఉపయోగించే విధంగా అనేక ప్రాజెక్టులను కృష్ణా నది పైన ఏర్పాటు చేసి నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతానికి ఉపయోగ పడే విధంగా చేశారు. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో దాదాపు 132 టిఎమ్‌సీల నీళ్లలో 99 టిఎమ్‌సీల నీళ్లని నల్గొండ జిల్లాకు, ఖమ్మం జిల్లాకు వాడుకునే విధంగా డిజైన్ చేయడం వలన అక్కడ లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చిన విషయం కూడా తెలియజేస్తున్నాను. నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 22టిఎమ్‌సీల నీళ్లను రెండు లక్షల ఎకరాలు ఆయకట్టుకు వచ్చే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టడం జరిగింది. దాదాపు ఇప్పటికే రూ.1750 కోట్లు రూపాయి దీనిపైన ఖర్చు పెట్టడం జరిగింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా దాదాపు 25టిఎమ్‌సీల నీళ్లను 3లక్షల ఎకరాలకు పైగా మహబూబ్ నగర్ జిల్లాలో ఉపయోగ పడే విధంగా రూ.2,750 కోట్లతో డిజైన్ చేయడం జరిగింది. కోయల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 5టిఎమ్‌సీల నీళ్లను 50వేల ఎకరాలకు రూ.390కోట్ల రూపాయలతో మహబూబ్‌నగర్ జిల్లాకు పెద్ద ఎత్తున ఉపయోగ పడే విధంగా ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2లక్షల ఆయకట్టుకు ఉపయోగ పడే విధంగా రూ.2,100కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఎఎమ్ఆర్ ప్రాజెక్టును దాదాపు 27 టి.ఎమ్.సి.లతో 3.లక్షల ఎకరాలకు 45కిలో మీటర్ల అతి పెద్ద టన్నెల్‌ను త్రవ్వి జిల్లాకు నీళ్లు ఇవ్వడం కోసం జల యజ్ఞంలోనే ఈ ప్రాజెక్టును చేపట్టారని తెలియజేస్తున్నాను. దాదాపు రూ. 4 వేల కోట్ల ఖర్చుతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకు మరొకవెయ్యి కోట్లు ఖర్చు పెట్టి మిగిలిన పనులనుకూడా పూర్తి చేస్తే ఆ ప్రాజెక్టు ద్వారా ఆ యా జిల్లాను సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ఇత్యాది అనేక ప్రాజెక్టులను కృష్ణా నది పైన చేపట్టడం జరిగింది. గతంలో కట్టిన అనేక ప్రాజెక్టులతోబాటు ఇటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా ఈ ప్రాంత అభివృద్ధి కోసం, రైతుల అభివృద్ధి కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టాయి. ఈ ప్రాజెక్టులన్నీ 70 శాతం, 80 శాతం, కొన్ని ప్రాజెక్టులు 90 శాతం పనులు పూర్తి అయి ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల పైన అరకొరగా నిధులను కేటాయించకుండా 15 నుండి 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించుకుంటే సంవత్సరం నుండి రెండు సంవత్సరాల కాలంలోనే నీళ్లు అందించే అవకాశం ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం అటువంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రక్కన పెట్టారు. ఆ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తే గత ప్రభుత్వాలకు ఎక్కడ పేరు వస్తుందో, ఆ ప్రాజెక్టులను మొదలు పెట్టిన వ్యక్తులకు ఎక్కడ పేరు వస్తుందో లేక ఆ ప్రాజెక్టుల ద్వారా మాకు ఉపయోగం ఉండదేమో అనే ఆలోచనతో ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనులను పక్కన పెట్టారు.

3.10 ప.ము. అధ్యక్షా, ఆ ప్రాజెక్టుల పనులన్నింటిని పక్కన పెట్టి, కొత్త ప్రాజెక్టులను రీ డిజైనింగ్ పేరుతో తీసుకుని ముందుకు పోతున్నారు. తద్వారా ఈ రాష్ట్రానికి అందివచ్చిన సహజ వనరుల్ని, సంపదని మనమే నష్టం చేసుకుంటున్న వారము అవుతామని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గోదావరి నది అత్యంత కిలోమీటర్లమేర తెలంగాణ ప్రాంతములో ప్రవహిస్తున్నప్పటికీ, అతి లోతులో ఉండడం వల్ల ఆ రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ టెక్నాలజీ

అందుబాటులో లేనందున, అప్పుడు ఉన్న టెక్నాలజీతో కావలసిన ప్రాజెక్టులను అప్పటికే చేపట్టడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీలో వచ్చిన మార్పులను చూసిన తరువాత, 2004వ సంవత్సరం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం పేరుపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను గోదావరి పరీవాహక ప్రాంతంపై పెద్ద ఎత్తున చేపట్టాలనే ఆలోచనతో తీసుకున్న ప్రాజెక్టుల వివరాలు కూడా తప్పనిసరిగా మీ ద్వారా ఈ సభకి, రాష్ట్రానికి తెలియవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. గోదావరి నదిపై ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టుకి 64వ సంవత్సరంలో నెహ్రూ గారు ఫౌండేషన్ వేసి, దాదాపు నాలుగు జిల్లాలకు ఉపయోగపడేట్లు, ఈ ప్రాంతానికి వరంగా ఇచ్చిన విషయాన్ని మీ ద్వారా రాష్ట్రప్రజానీకానికి, సభకు తెలియచేస్తున్నాను.

ఉదాహరణకి ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు 135 టి.ఎమ్.సిల కెపాసిటీతో నిజామాబాదు జిల్లాలో 25వేల ఎకరాలకు, ఆదిలాబాదు జిల్లాలో 25వేల ఎకరాలకు, కరీంనగర్ జిల్లాలో 5.5 లక్షల ఎకరాలకు, వరంగల్ జిల్లాలో 3.5లక్షల ఎకరాలకి, దాదాపు 9-9.50 లక్షల ఎకరాలకి, ఉపయోగపడే విధంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పునాదులు వేసి ఆ పనులను ఈ ప్రాంతానికి అందించిన విషయాన్ని మనం తప్పని సరిగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం, ఆవిధంగా చేసిన మహానుభావులకు కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం కూడా ఉందని నేను భావిస్తున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి.2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు దాదాపు 4.4 లక్షల ఎకరాలకి, వరంగల్‌కి 2.5 లక్షల ఎకరాలు, ఖమ్మం 40వేల ఎకరాలు, నల్గొండ 1.5లక్షల ఎకరాల కోసం ఒక ప్లాన్ తయారు చేసి దాని కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టిందని మీ ద్వారా సభకు దృష్టికి తెస్తున్నాను.

గోదావరి పరీవాహక ప్రాజెక్టు నుంచి తీసుకవస్తున్న నీటితో జంక్షన్‌లా వాడుకోవడం కోసం ఆలోచన చేస్తున్న మిడ్‌మానేరు ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే మొదలు పెట్టింది. ఎస్.ఆర్.ఎస్.పి డ్యామ్‌లో ఉన్న ఫ్లడ్ వాటర్ నుంచి దాదాపు 20టి.ఎమ్.సిలు పంద కిలోమీటర్లు ప్రయాణం చేయించి, కాలువ ద్వారా ఈ మిడ్‌మానేరు రిజర్వాయరుని సిరిసిల్ల దగ్గర ఈ ప్రాజెక్టును సృష్టించి అనేక ప్రాంతాలకి నీళ్లు ఇవ్వడం కోసం కాంగ్రెస్ పార్టీయే డిజైన్ చేసి, నిధులు ఖర్చు పెట్టిన సంగతి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దాదాపు కెనాల్ పనులు మొత్తం పూర్తైపోయి, రిజర్వాయర్ పనులు పార్షియల్‌గా చాలా వరకు తీసుకుని వచ్చారు. ఇంకా ముందుకు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 20 టి.ఎమ్.సిలతో కరీంనగర్‌లో రెండు లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టింది. ఇప్పటికే రూ.3,850కోట్లు రూపాయి ఖర్చు పెట్టి, ఇంకా రూ.500కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 2లక్షల ఎకరాలకి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉందనే సంగతి మీకు తెలియచేస్తున్నాను.

మనం పెద్దుత్తున చర్చించుకుని మాట్లాడే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ విషయం. ఇది వరంగల్ జిల్లాలో దాదాపు 6.4లక్షల ఎకరాలకు తీసుకున్న ఈ ప్రాజెక్టు ఒక పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. దాదాపు ఇప్పటికే రూ. 7,200 కోట్లు వెచ్చించి, రూ.1500-2000 కోట్లు ఖర్చు పెడితే దాదాపు 5-50 లక్షల ఎకరాలకి సాగునీరు ఇవ్వడానికి అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టుని గోదావరి నదిపై తీసుకున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మా జిల్లాకు సంబంధించిన దుమ్ముగూడెం రాజీవ్ సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులు. ఈ దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ దాదాపు 16 టి.ఎమ్.సిల అప్పర్డ్ వాటర్‌తో రెండు లక్షల ఎకరాలకి నీళ్లు ఇవ్వడం కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.822కోట్లు ఖర్చు పెట్టి, 2 లక్షల ఎకరాలకి నీళ్లు ఇవ్వడం కోసం, 55-65శాతం పనులు పూర్తి చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇందిరా సాగర్ రుద్రమకోట దగ్గర దాదాపు 16టి.ఎమ్.సిలతో 2 లక్షల ఎకరాలకి, రూ. 1240 కోట్లలో రూ. 642కోట్లు ఖర్చు పెట్టి, 60-70 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది.

కంతనపల్లి ప్రాజెక్టును ఏటూరినాగారం దగ్గర పెద్ద ఎత్తున గోదావరి నీళ్లతో ఆ పరిసర ప్రాంతాలు, ఎస్.ఆర్.ఎస్.పి., ఫేజ్-2 టేల్ లాండ్ భూముల స్థిరీకరణ కోసం ఈ ప్రాజెక్టుని దాదాపు 50టి.ఎమ్.సిలతో 22 కెపాసిటీతో మనం డిజైన్ చేసుకున్నాము. దానికి సంబంధించి టెండర్లు పిలిచారు. పనులు కావలసిన సమయంలో దాని పనులను ఆపివేసి మారుద్దానే ఆలోచనతో ఉన్నట్టుగా తెలుస్తోంది. లిఫ్ట్ ఇరిగేషన్ కాకుండా, మేజర్ ప్రాజెక్టులతోపాటు, మీడియమ్ ఇరిగేషన్, అనేక ప్రాజెక్టులు గత ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా తీసుకున్న సంగతులు కూడా మనం అర్థం చేసుకోవలసి అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, ఎస్.ఆర్.ఎస్.పి., బ్యాక్ వాటర్ నుంచి ఫోర్‌షోర్ వాటర్ లోంచి లిఫ్ట్ చేసి 54 వేల ఎకరాలకి ఈ ప్రాజెక్టును టేక్ అప్ చేశాము. దాదాపు పూర్తి చేసుకున్నట్టుగా లెక్కలు చెబుతున్నాయి. మరొక గుప్తా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని 39

వేల ఎకరాల కోసం తీసుకొని 2007-2008లో పూర్తి చేసుకున్నాము. నిజాంసాగర్ ప్రాజెక్టుకి సంబంధించి కెనాళ్ల మోడ్రనైజేషన్ కోసం రూ. 500 కోట్లు వెచ్చించి, దానిని కూడా పూర్తి చేసుకున్నాము.

కిన్నెరసాని ఒక టి.ఎమ్.సి వాటర్‌ని రిజర్వాయర్ నుంచి కెనాల్‌ద్వారా తీసుకుని దానిని వ్యవసాయం కోసం వాడుకున్నాము. ఖమ్మం జిల్లాలోని పాలవాగు 99శాతం అయిపోయింది. మొండిమంట వాగుకు కావలసిన అన్నిక్లియరెన్స్‌లు కూడా వచ్చాయి. గొల్ల వాగు, రాలివాగు, నేరువాయివాగు, కొమరం భీం పార్షియల్లీ పూర్తి చేసుకుని నీళ్లు ఇచ్చాము. జనగాన్‌పూర్, మతొడివాగు, సిద్ధవాగు, గడ్డెన్నవాగు, పార్షియల్లీ పూర్తి చేసుకున్నాము. వీటితోపాటు మరో అతి పెద్ద ప్రాజెక్టును గోదావరి నదిపై ప్రణాళికా బద్ధంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేసింది. ప్రాణహిత -చేవెళ్లతో దాదాపు ఏడు జిల్లాలకు ఉపయోగపడేటట్లుగా 160 టి.ఎమ్.సిలతో తమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తుతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేసుకున్నాము. దాదాపు రూ.36వేల కోట్లతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టులో, రూ.8వేలకోట్లకు పైబడి ఖర్చు పెట్టామని అక్కడక్కడ ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీటన్నిటినీ మీ దృష్టికి ఎందుకు తెస్తున్నానంటే, ఈ తీసుకువచ్చిన ప్రాజెక్టులన్నీ అటు గోదావరి నదిపై, క్రిష్ణా నదిపై, వాటితోపాటు అక్కడక్కడ రిజర్వాయర్ నిర్మాణాలు కావచ్చు, వాగులు వంకలపై కట్టుకున్న ఆనకట్టలు ఇవన్నీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న పది జిల్లాలకు పెద్ద ఎత్తున వ్యవసాయానికి, త్రాగునీటికి, ఉపయోగపడే విధంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు ఇన్ని ఉంటే, అసలు ఏమి చేయలేదు తెలంగాణకు, అనాటి ప్రభుత్వాలు ఆలోచనే చేయలేదు.

3.20 మ. ఆనాటి ప్రభుత్వాలు ఆలోచన చేయలేదు. ఒక్క చుక్క నీళ్లు ఇవ్వలేదని, బీడుపాలు చేసిందని మాట్లాడటం సరైనది కాదేమో అని నేను భావిస్తున్నాను. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఈ తెలంగాణ ప్రాంతాలకు సంబంధించి ఈ రెండు నదులతోబాటు మిగతా వాగులు, వంకల మీద మొదలుపెట్టినటువంటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేశారు. పూర్తి కానివి 70 శాతం, 80 శాతం 90శాతం ఉన్నాయి. మనకు ఇదంతా ఆనాటి ప్రభుత్వాలు సృష్టించి అందించినటువంటి సంపద. ఈ నిర్మాణాలకు మనకున్నటువంటి వనరులను యాడ్ చేసి వాటిని పూర్తి చేసుకొని కొన్ని లక్షల ఎకరాలకు త్వరితగతిన నీళ్లు ఇచ్చి ఈ తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించుకోవడం కోసం ప్రయత్నం చేయాలి. ఈ ప్రాజెక్టులను మొదలు పెడితే ఆ ప్రభుత్వాలకు ఎక్కడ పేరు వస్తుందో వాటిని పూర్తి చేస్తే ఆనాడు ప్రారంభించినటువంటి నాయకులకు ముఖ్యమంత్రులకు ఎక్కడ పేరు వస్తుందో, నూతనంగా వచ్చినటువంటి తెలంగాణ ప్రాంతంలో నా పేరు నా ప్రభుత్వం నా పార్టీలపై ఏదీ కుప్పడకూడదని అంది వచ్చిన సంపదను నిర్మాణాలను మనం కాలరాసుకుంటే నష్టపోయేదీ ఈ రాష్ట్రప్రజానికమే తప్ప మిగతా వాళ్లు ఎవ్వరూ కాదని స్పష్టంగా చెబుతున్నాను. ఉదాహరణకు ప్రాణహిత-చేవెళ్లు, ఆనాడు ఈ రాష్ట్రం విభజన జరుగుతున్న సందర్భంలో పార్లమెంట్‌లో ఆంధ్రా రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్టుగా పోలవరాన్ని అడిగారు. తెలంగాణ ప్రాంతానికి 7జిల్లాలకు పనికి వచ్చేటువంటి దాదాపు పదహారు లక్షల నలభై ఎకరాలకు ఉపయోగపడేట్లుగా రూ.36కోట్లతో చేపట్టినటువంటి ఈ ప్రాజెక్టును మీరు నేషనల్ ప్రాజెక్టుగా తెలంగాణకు ఇస్తే ఆంధ్రతోబాటు మాకు కూడా పెద్దఎత్తున వరప్రదాయనిగా ఉంటుందని అన్ని పార్టీల వారు ఆనాడు పార్లమెంట్‌లో అడిగితే తప్పనిసరిగా పరిశీలన చేస్తామని చెప్పారు. మన రాష్ట్రం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతోంది దీనిని నేషనల్ ప్రాజెక్ట్‌గా చేసుకొని ఢిల్లీకి పోయి పార్లమెంట్‌లోనో లేకపోతే అక్కడున్నటువంటి నాయకులతోనో మాట్లాడి దీనిని నేషనల్ ప్రాజెక్టుగా చేసుకొని వచ్చినట్లయితే, నేషనల్ ప్రాజెక్టులో దాదాపు 90శాతం కేంద్రప్రభుత్వం ఖర్చుపెడితే మనం 10శాతం ఖర్చుపెట్టవచ్చు. ఇదివరకే రూ.8,000కోట్లు మనం ఖర్చుపెట్టాము. కాబట్టి రాష్ట్రప్రభుత్వ ఖజానా పైన ఒక్క రూపాయి భారం కాకుండా రూ.36వేలకోట్లుతో తీసుకోబడినటువంటి ఈ ప్రాణహిత-చేవెళ్ల, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరు మీద మొదలుపెట్టినటువంటి ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉండేది. ఈ విధంగా పూర్తయి ఉంటే సాగునీటితోపాటు త్రాగునీటిని కలిగి ఉండటానికి అవకాశం ఉండేది. దాన్ని మొదలు పెట్టి పూర్తి చేయాలనుకుంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టారు, దీన్ని పూర్తి చేస్తే ఆ ప్రభుత్వానికి, ఆపార్టీలకు, ఆ నాయకులకు ఎక్కడ పేరు వస్తుందో అని దాన్ని సమూలంగా అసలు ఆ ప్రాజెక్టే పనికి రాదు అన్నట్టుగా దాన్ని పూర్తిగా కిల్ చేశారు. కిల్ చేయడమే కాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లారు. 152మీటర్ల ఎత్తు నుంచి 148మీటర్ల ఎత్తుకు తగ్గించుకొని వచ్చారు.

SRI T. HARISH RAO: Mr. Speaker, Sir, one thing.

SRI MALLU BHATTI VIKRAMARKA: I am sorry. I am not yielding. Let me complete.

శ్రీ టి. హరీష్‌రావు: విక్రమార్క గారు నేను సబ్జెక్‌లోకి వెళ్లను. Just I want to correct the record. 152 మీటర్లు ఉన్నదాన్ని

148మీటర్లకి తగ్గించుకొని వచ్చారని చెబుతున్నారు. మీరు ఏమన్నా 152 మీటర్లు చేసుకొని వచ్చారా, మహారాష్ట్రలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, ఢిల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి 8సంవత్సరాలు మూడు చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటే 152 మీటర్లుకు మీరు ఎందుకు ఒప్పించలేదు. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. మీరు అడిగిన ప్రతి విషయానికి నేను సమాధానం చెబుతాను. మీరు ఏదో 152 మీటర్లుకు ఒప్పించుకొని అగ్రిమెంట్ చేసుకొని వస్తే మేము ఏదో తగ్గించుకొచ్చామనే విధంగా మీరు మాట్లాడుతూ రికార్డును తప్పుదోవపట్టిస్తున్నారు కనుకనే నేను రికార్డును సరి చేశాను.

(At this stage, the Hon'ble Deputy Speaker took the Chair.)

శ్రీమల్లు భట్టి విక్రమార్కఃఅధ్యక్షా,152 మీటర్లుకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మడిహట్టి ప్రాజెక్టును కట్టి ఈ ప్రాంత ప్రజానికానికిమేలు చేయాలనే ఆలోచనతో ప్రయత్నం చేసింది. కొత్త రాష్ట్రం ఏర్పడింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి భాగస్వామ్యపార్టీలన్నీ ఆనాడు ఢిల్లికివెళ్లి డిమాండ్‌చేసి ఉండింటే వంద శాతం 152 మీటర్లు ఎత్తుతో ఈ ప్రాజెక్టును కట్టే వాళ్లము. 80కిలోమీటర్లు గ్రావిటీతో పారేటువంటి ప్రాజెక్టును మనం ఈ రోజు కోల్పోతున్నాము. ప్రక్కనున్నటువంటి మహారాష్ట్రలో మీ పార్టీకి ఉన్నటువంటి అవసరాల కోసం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టివచ్చారని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా చెబుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: Please address the Chair.

శ్రీ టి.హరీష్‌రావుఃఅధ్యక్షా, పచ్చకళ్లవాడికి లోకమంతా పచ్చగ కనపడ్డట్టూ ఈ తాకట్టు పెట్టుకోవడం, కమీషన్లు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు కానీ, తెలంగాణకోసం తన ప్రాణాన్ని సైతం లెక్క పెట్టకుండా తన ప్రాణాన్ని పణంగా పెట్టడానికి సిద్ధపడి ఈ నాలుగుకోట్లు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను 55ఏళ్లకలనుసాకారం చేసిన మానాయకుడికీ, మా పార్టీకీ ఆ అవసరం లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మైకు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడటం కాదు. ఒకసారి చరిత్ర తీసుకొని మాట్లాడండి. 8సంవత్సరాలు వాళ్లే రాష్ట్రాన్ని పరిపాలించారు. మరి ఆరోజు ఎందుకు మాట్లాడలేదు. ఈ రోజు మాట్లాడుతున్నటువంటి విక్రమార్క గారు ఆ రోజే కిరణ్‌కుమార్‌రెడ్డిగారిని, మేడమ్ సోనియా గాంధీ గారిని ప్రశ్నించి జాతీయ ప్రాజెక్టు చేయమని, 152 మీటర్లు ఎత్తు గురించి మాట్లాడమని ఉండేది. మహారాష్ట్రముఖ్యమంత్రిగారు పృథ్వీరాజ్ చౌహాన్‌గారు ఆనాటి మన రాష్ట్రముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి 05 అక్టోబర్, 2013 నాడు ఒక లేఖ రాశారు. మీరు ఎటువంటి అనుమతి లేకుండా మీకు మీరే 152 మీటర్లు ఎత్తు ఊహించుకొని ఏకపక్షంగా పని చేస్తున్నారు. మీరు పెట్టే ఖర్చంతా వృధా అయిపోతుంది. నిరుపయోగం అవుతుంది. నాకు తీవ్రమైన అబ్‌జక్షన్స్ ఉన్నాయని ఆరోజే మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు లేక రాశారు. దానికి కిరణ్‌కుమార్‌రెడ్డిగారు రిప్లై ఏమి ఇచ్చారంటే ఆరోజు ఎక్కడా 152 మీటర్లు ఎత్తు కట్టమని కానీ, 152 మీటర్లు ఎత్తు అడుగుతున్నామనకుండా I am writing this letter to assure you that my Government is fully conscious about the consensus of the Government of Maharastra regarding the project and it is committed to address that consensus in the most positive and constructive manner. అంటే వీళ్లు ఆ రోజు అధికారంలో ఉన్న, 7సంవత్సరాలు కాలయాపన చేశారు. ఎన్నికల్లో పంచరంగుల ప్రచారం, రంగురంగుల పుస్తకాలు ప్రింట్‌చేసి పత్రికల్లో ఫుల్ పేజీల యాడ్‌లు ఇచ్చుకొని 2012కి నీళ్లు వస్తాయని ఎన్నికల్లో గెలిచారు. మేము మీ లాగ మోసం చేయదలచుకోలేదు. ప్రజలకు మీలాగా అవాస్తవాలు చెప్పదలచుకోలేదు. ఖచ్చితంగా నీళ్లు ఇస్తామని చెప్పాము. జరిగేదే చెప్పదలచుకున్నాము. చెప్పిందే చేసి చూపిస్తాము తప్ప మీలాగా అవాస్తవాలు ప్రచారం చేసే అవసరం మాకు లేదు. నా దగ్గర వివరాలన్నీ ఉన్నాయి. వారు మాట్లాడేది అయిపోయిన తర్వాత చెబుతాను. వారు పదేపదే ఈ సభను మీద్వారా మొత్తం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు అలాంటి ప్రయత్నం చేయవద్దు, వాస్తవాలు చెప్పండి. మీరు మంచి సూచనలు ఇవ్వండి. తప్పకుండా మేము తీసుకుంటాము. ఈరోజు తెలంగాణ ప్రభుత్వానికి, మాకు మంచి పేరు వస్తుందని, మేము మీకేదో మంచి పేరు రావద్దని సంకుచిత మనస్తత్వంతో అటువంటి స్వభావంకానీ, మా నాయకుడికి మా పార్టీకి లేదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రప్రయోజనాలు మాకు ముఖ్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాకు ముఖ్యం. మీరు మంచి సూచనలు ఇస్తే తీసుకుంటాము. మీరు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదోవ పట్టించవద్దని తమరి ద్వారా మరొక్కసారి మనవి చేస్తున్నాను.

శ్రీమల్లు భట్టివిక్రమార్కఃమేడమ్ స్పీకర్, నేను చెప్పింది ఏదీ అవాస్తవం కాదు. నేను చెప్పినటువంటిది నాగార్జున సాగర్ దగ్గర నుంచి మొదలు పెడితే ప్రాణహిత, చేవెళ్ల వరకు ప్రతిది వాస్తవమే.

3.30 మ. శ్రీ టి. హరీష్ రావుః ఈ రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాకు ముఖ్యం. ప్రతిదానికి మేము నిలబడతాం, కట్టుబడి ఉంటాము. మీరు మంచి సూచనలు ఇస్తే తీసుకుంటాము. మీరు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదోవ పట్టించొద్దని మీ ద్వారా మరొక్కసారి మనవి చేస్తున్నాను అధ్యక్ష.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః మేడమ్ స్పీకర్, నేను చెప్పింది ఏది అవాస్తవం కాదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః భట్టిగారు సబ్జెక్ట్ లోకి రండి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయకండి. సమయం వృధా అవుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః నాగార్జున సాగర్ నుంచి మొదలు పెడితే ప్రాణహిత చేవెళ్ల వరకు చెప్పిన ప్రతిది వాస్తవమే. ఏ ఒక్కటి అబద్ధం చెప్పలేదు. They are all on record.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయకండి. ప్రభుత్వం ముందుకు వచ్చి ఆన్సర్‌లు ఇస్తోంది. సమయం వృధా అవుతుంది. ప్లీజ్ మీరు సబ్జెక్ట్ లోకి రండి.

SRI MALLU BHATTI VIKRAMARKA: Madam Deputy Speaker, you are an empire. I respect you and I respect the Chair. I request the Chair to come to my rescue but not to the rescue of the Government. హరీష్‌రావు గారు ఉటంకించినటువంటి ఆ లెటర్ సాక్ష్యం. ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల కోసం 152 మీటర్ల ఎత్తుతో పనులు మొదలు పెట్టి ఉండకపోవచ్చు. అది చేరాలనే లక్ష్యంతో ముందుకు పోవాలనే ఆలోచనతో లేకపోతే ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి లేఖే వ్రాసేవాడు కాదు. ఇంతకంటే సాక్ష్యం ఏమీ లేదు, ప్రభుత్వ ప్రయోజనాల కోసం మేము పనులు మొదలు పెట్టాము. అవి పూర్తి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నాం. నేను వాస్తవాలు చెబుతున్నాను.

రూ. 36,000 కోట్లతో 152 మీటర్ల ఎత్తుతో డాక్టర్ బాబా సాహెబ్ ప్రాణాహిత చేవెళ్ల ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా చేసుకొని, 7 జిల్లాలకు ఉపయోగపడాల్సినటువంటి ప్రాజెక్టును చంపేసి, మీ సొంత ప్రయోజనాల కోసం మహారాష్ట్ర వెళ్లి అక్కడ ఏమి మాట్లాడుకున్నారో ఏమి చేసుకున్నారో నాకు తెలీదు గాని వాస్తవాలను నిండు సభలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. 152 లేదా 154 అడుగులు అన్నానా అని. వారి మీద గౌరవంతో మేము ఆ రోజు అడగలేదు, నిజం అనుకొని. నేనిప్పుడు కూడా చెబుతున్నాను, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేసింది. ఇప్పుడు మీరు దీన్ని రీడిజైన్ పేరుతో రూ. 53,000 కోట్లను ఉన్నదాన్ని రూ. 83,000 కోట్లకు పెంచి ఈ రాష్ట్రసొమ్ముని, సంపదను నాలుగు కోట్ల మంది ప్రజానికానికి పంచబడాల్సినటువంటి నిధుల్ని దుర్వినియోగం చేసే ఆలోచనలో ఉన్నారు. ఇది మంచిది కాదని ఈ సందర్భంగా నేను మీకు చెబుతున్నాను.

మరొక ప్రాజెక్టు అధ్యక్ష, గోదావరి పైన రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం, ఇందిరా సాగర్ దుమ్ముగూడెం. ఈ దేశానికి ప్రధానమంత్రులుగా పని చేసినటువంటి భారతరత్నలు, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధి ఏం పాపం చేశారు అధ్యక్ష. సమైక్యతా, సమగ్రత కోసం వాళ్ల ప్రాణాలు అర్పించినటువంటి గొప్ప మహానుభావులు. వాళ్ల పేర్లు ఉన్నాయి కాబట్టి ఆ ప్రాజెక్టుల పేరు మార్చేశారు. దాదాపు ఇంకొక రూ. 1,000 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయి 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేటువంటి ఆ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా పేరు మార్చి రూ. 8,000 కోట్లకు ఖర్చు పెంచారు. ఎవరి కోసం చేద్దామనుకుంటున్నారు అధ్యక్ష ఇదంతా.

(Interruptions)

Madam Deputy Speaker, I am not yielding.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః ఒక్క నిమిషం భట్టి గారు, మంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు(రోడ్లు మరియు భవనముల శాఖామంత్రి)ః రాజీవ్‌గాంధి, ఇందిరా గాంధి పాపాలు చేశారని మేము చెప్పడం లేదు. ఆ నాయకుల్ని గాని వాళ్లను గాని అవమానపరచడానికి ప్రాజెక్టు పేరు మార్చలేదు. వాళ్ల పేరు మీద మీరు పాపాలు చేశారు. ఆ ప్రాజెక్టులు డిజైన్ చేసినప్పుడే మేము చెప్పాము, దుమ్ముగూడెం నుంచే నేరుగా తీసుకోవాలి. కింద ఏలేరుపాడు, రుద్రకోట దగ్గరకు వెళితే ఇబ్బంది అవుతుందని. అటు పక్క రాజీవ్‌సాగర్ మొదలు పెట్టిన దగ్గర వైల్డ్ లైఫ్ ఉంది. అభయారణ్యాలు ఉన్నాయి. దాంట్లో నుంచి ప్లాన్ చేశారు. అది కరెక్ట్ కాదని చెప్పినా కూడా వాళ్ల స్వార్థం కోసం, స్వలాభం కోసం, వాళ్ల సొంతం కోసం ఆ నాయకుల పేర్లు పెట్టి వాళ్లపేర్లమీద దోచుకున్నది వీళ్లు. వీళ్లు బ్రతికుండగా జరగనటువంటి ప్రాజెక్టులను, రీ డిజైన్ చేసి అభయారణ్యం నుంచి తప్పించి, గ్రావిటీ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలకు నీరు వచ్చే విధంగా ఈనాడు ప్రాజెక్టులు రీ డిజైన్ జరిగాయి. వాళ్ల కోసం వాళ్ల స్వార్థం కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టుల ద్వారా ఇంకా తెలంగాణ ప్రజల్ని బలి చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదని చెప్పి గౌరవ నాయకులకు చెబుతున్నాను.

ప్రాణహితకు సంబంధించి కూడా తుమ్మిడిహట్టి దగ్గర ఉన్నటువంటి లభ్యత ఏమిటో చూసుకోకుండా కేవలం ఆ నాడు 152 అని చెప్పి వీళ్లే ఊహించుకొని, వీళ్లే కలలు కని ప్రక్క ప్రభుత్వంతో మాట్లాడకుండా, ముఖ్యమంత్రులు ఒప్పుకోకుండా, ఆ ప్రాజెక్టుల కోసం మొబిలైజేషన్ ఇస్తుంటే మాట్లాడలేనటువంటి ఈ నాయకులు, అప్పటి శాసనసభలో నిలదీస్తే అప్పటి ముఖ్యమంత్రి గాని ప్రభుత్వం గాని పట్టించుకోకుండా కొన్ని వేల కోట్లు దుర్వినియోగం చేసిన వీళ్లు మళ్లీ ఈ రోజున శ్రీ రంగ నీతులు చెబుతుంటే తెలంగాణ ప్రజలు సిగ్గుతో తల దించుకుంటున్నారు. ఇకనైనా మీ బూటకపు మాటలు ఆపండి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కఃగౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి మీద చాలా గౌరవం ఉండేది నాకు. వారు చాలా సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. వారు మాట్లాడుతూ ఆ నాయకుల పేరు మీద ఈ నాయకులు దోచుకున్నారని అన్నారు. వారు దాదాపు పది సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. చాలా ప్రాజెక్టులు చేశారు. ఎన్ని వేల కోట్లు దోచుకున్నారో నాకు తెలీదు కాని నేనింత వరకు అలాంటి మాట అనలేదు. మీరు చేసే పాపాలు, తప్పులు, మీరు దోచుకోవడం కోసం రీ డిజైన్‌చేసి గతనాయకుల గురించి మాట్లాడడం చాలా పొరపాటు. అది సభ్యత కాదు. రుద్రమ కోట పనికి రాదా? ఎందుకు పనికి రాదు. రుద్రమకోట దగ్గర పెట్టినటువంటి హెడ్‌కు పోలవరం బ్యాక్‌వాటర్ వస్తాయి. ఇటు నుంచి వచ్చే 400 టి.ఎమ్.సి.ల నీళ్లను వాడుకోవచ్చు. ఇటు గోదావరి నుంచి వచ్చే నీళ్లు వాడుకోవచ్చు. కింద కట్టేటువంటి పోలవరం బ్యాక్ వాటర్‌ను కూడా వాడుకోవచ్చు. తెలంగాణ జిల్లాలోని ఖమ్మం జిల్లాకు ఈ నీళ్లు వాడుకోవచ్చు. ఇది వాస్తవం.

మీరు అక్కడ హెడ్ తీసేస్తే, ఇందిరా సాగర్ అనేది తీసేస్తే ఇటులో పోలేటు వంటి 400 టి.ఎమ్.సి.ల నీళ్లలో ఒక చుక్క కూడా తెలంగాణ ప్రాంతానికి వాడుకునే అవకాశం ఉండదు. మీకు ఎక్కడా లేదు అవకాశం, ఇది వాస్తవం. 2వ పాయింట్ వారు చెప్పారు, అభయారణ్యం ఉందని, వైల్డ్ లైఫ్ సాంక్షన్ ఉంది కాబట్టి పర్మిషన్స్ రావు అందుకే మేము వాటిని మారుస్తున్నాం అని. కొత్త రాష్ట్రం ఏర్పడింది. పాత రాష్ట్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డిగారి టన్నల్‌కోసం దాదాపు 40 కిలోమీటర్లు ఉన్నటువంటి ఆ టన్నల్ కూడా అభయారణ్యంలో ఉంది. అక్కడపర్మిషన్స్ తీసుకొని వచ్చి కావాలంటే పని చేస్తామని చెప్పారు.

ఢిల్లీ వెళ్లి క్లియరెన్స్ తెచ్చుకోలేక పాత ప్రాజెక్టులనే రీ డిజైనింగ్ చేస్తాము, ఖర్చు రూ. 8,000 కోట్లు చేస్తాము, వాటన్నిటిని తినేస్తామని రీ డిజైన్ చేసి మీరు ముందుకు వెళితే అది చాలా పొరపాటు. ఇది తెలంగాణ ప్రజల సొమ్ము, ప్రజల నిధులు. ఇవి ప్రజలకు పంచబడాలి, ప్రజలకు పంచబడకుండా రీ డిజైనింగ్ పేరు మీద ఖర్చు అవుతున్నాయి.

మేడమ్ డిప్యూటి స్పీకర్ఃప్లీజ్ కన్‌క్లూడ్. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కఃనా టైమ్ అంతా వాళ్లు తీసుకున్నారు.

మేడమ్ డిప్యూటిస్పీకర్ఃప్లీజ్‌కన్‌క్లూడ్, ఇప్పటికే 40 నిమిషాలు అయింది. 5 నిమిషాలు వాళ్లు తీసుకున్నా 35 నిమిషాలు మీరు మాట్లాడారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కఃరీడిజైనింగ్ పేరు మీద ప్రాణహిత చేవెళ్ల పేరును ప్రాణహిత కాళేశ్వరంగా మార్చి ఖర్చు రూ.83,000 కోట్లు చూపించారు. పోలవరం రంగారెడ్డి కొత్తగా మీరు చేపడతామన్న ప్రాజెక్టులు, దానికంటే ముందు ఇంకో ప్రాజెక్టు చేపడతామన్నారు. అదే జూరాల పాకాల. మహబూబ్‌నగర్‌ను అడ్డంగా చీలుస్తూ నల్గొండ జిల్లాలో సౌత్ నుంచి ప్రవేశించి వరంగల్ జిల్లాలో ఈస్ట్ నుంచి సౌత్ వరకు రాలుస్తూ 400 కిలోమీటర్లు దీన్ని ప్రవహింప చేస్తాను. ఎవరు అడ్డొచ్చినా కడతానని ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ డిజైన్ ఏమైందో తెలీదు, ఇప్పుడు కొత్త డిజైన్ చేపట్టారు. పాలమూరు రంగారెడ్డి ఇదొక 35 వేల కోట్ల రూపాయలకు సంబంధించి, ఇంకొకటి భక్తరామదాసు 8 వేల కోట్లు.....

3.40 ప.మ. సీతారామ ప్రాజెక్టుకి రూ. 8 వేల కోట్లు, దిండి ప్రాజెక్టు కొత్తగా డిజైన్ చేయడానికి మరో రూ. 10 వేల కోట్లు, మిషన్ కాకతీయ రూ. 25 వేల కోట్లు మొదలైనవన్నీ కలిపి ఇంకొక రూ. 1.50 లక్షల కోట్లకు కొత్త డిజైన్లు తయారు చేసుకొని ముందుకు పోతున్నారు. ఇప్పటికే ఆల్‌రెడీ మొదలు పెట్టిన ప్రాజెక్టులు కొన్ని 80 శాతం, కొన్ని ప్రాజెక్టులు 90 శాతం పూర్తి అయ్యాయి. వాటిని ముందు పూర్తి చేయండి. వాటి కోసం రు. 10 వేల కోట్లు నుండి రూ. 15 వేల కోట్లు ఖర్చు పెడితే కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. రీడిజైనింగ్ చేసేది ఏదీ కూడా కరెక్టు కాదని మీరే నిర్ణయం చేసుకుంటారు. ఉదాహరణకు మీరు అసెంబ్లీ ముందు నుండి మళ్లీ మెట్రో ట్రెయిన్ విషయం. రెండు సంవత్సరాల క్రితం అసెంబ్లీ ముందు నుండి మెట్రో ట్రెయిన్ ప్రయాణం చేస్తుందా? అని అన్నారు . మేము ఆనాడే చెప్పాము. ఈ డిజైనే కరెక్ట్, మీరు

మార్చకండి, లేదంటే ఆలస్యమవుతుంది, రాష్ట్రప్రజలపై పెనుభారం పడుతుంది. దాని వల్ల ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టవలసి వస్తుంది. వద్దని చెబితే ఆ రోజు మమ్ములను బెదిరించారు, ఎకసెక్కం చేశారు, అడ్డగోలుగా మాట్లాడారు. అసెంబ్లీ ముందు మెట్రో ట్రెయిన్ ప్రయాణం చేస్తుందా? అన్నారు. రెండు సంవత్సరాల తరువాత మరల దానినే మొదలు పెట్టి పనులు చేస్తున్నారు.

అలాగే జూరాల, పాకాల పరిస్థితీ అంతే. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే గతంలో మీరు తీసుకున్న ఫాస్ట్ పథకం ఫీజు రీఇంబర్స్‌మెంట్. ఈ రకంగా మీరు కావాలని రీడిజైన్ పేరు మీద ప్రతి ప్రాజెక్టుకు కొంత సమయం తరువాత కొర్ట్ కాదని, పనికి రాదని మీకై మీరే వెనుకకు పోయిన సంఘటనలున్నాయి. కాబట్టి మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఖజానాను దుబారా చేయకండి, అన్యాయం చేయకండి, కాంట్రాక్టర్ల కోసం, మీ కోసం రీడిజైనింగ్ అని వేలవేల కోట్లు పెంచి, పంచుకోకండని, రాష్ట్రప్రజల సంక్షేమం కోసం మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, పవర్ ప్రాజెక్టు విషయనికి వస్తే ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగపడే నదీ జలాలు, సంపద సృష్టించే రంగానికి అతి ముఖ్యమైనటువంటివి. నదీజలాలు, పవర్ ప్రాజెక్టును గురించి మాట్లాడుకుంటున్నాము. పవర్ గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రం కోసం ఏమి చేయలేదని చెప్పారు. కొన్ని విషయాలు మీ ద్వారా చెప్పదలచుకున్నాను. ఈ రాష్ట్రం ఏర్పడేనాటికి చాలా మంది ఆనాటి కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలన చేసినవారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, తెలంగాణలో కరంటు కోత వస్తుందని, చీకటిగా ఉంటుందని, ఇబ్బంది పడతారని పదే పదే గుర్తు చేశారు. అదే విషయాన్ని సభలో అప్పటి ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పారు. అది నిజమే. వాళ్లు గుర్తు చేశారు కాబట్టే ఈ తెలంగాణ ప్రజలు నష్టపోకూడదని, చీకట్లో ఉండకూడదని, తెలంగాణ ప్రజలకు మేలు చేయాలని బైఫర్‌కేషన్ యాక్ట్ చేసేటప్పుడు, పార్లమెంట్‌లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు 53.16 శాతం, ఆంధ్రకు 47.84 శాతం అంటే జిల్లా సంఖ్యలో మనం తక్కువ ఉన్నప్పటికీ మిగతా రకంగా తక్కువ ఉన్నప్పటికీ వాడకం కన్‌జంప్షన్ ఎక్కువ ఉంది కాబట్టి వీళ్లు చీకటిలో ఉండకూడదని, ఆ యాక్ట్‌లో ఆనాడు సోనియాగాంధీగారు ఆలోచన చేసి 53 శాతం ఇందులో పెట్టారు కాబట్టే ఈ రోజు ఇబ్బందులు పడకుండా మనం ముందుకు పోతున్నాము. అప్పటికే మన కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన కాకతీయ ధర్మల్ పవర్ ప్రాజెక్టు, భూపాలపల్లి వరంగల్ జిల్లాలో 1x500 మెగావాట్ల స్టేజ్-1, కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు, పాల్వంచ, కొత్తగూడెంలో 4x 60 + 4x120 మెగావాట్ల 720 మెగావాట్లు, కొత్తగూడెం, పాల్వంచలలో 2x250 +1x500 Mw., Unit 9 to 11, 1000 MW., RTPS 1x62.5, 62.5 MW, NTPCలో 3x200 MW, 4x500 MW Stage1, Stage 2, Stage 3 కంప్లీట్ చేసి దానిలో 26 శాతం మాత్రమే కలుపుకొని 2958 మెగావాట్లు పవర్‌ను ధర్మల్ ద్వారా ఈ తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అందించాయి. అలాగే హైడల్ పవర్‌తో 2082 మెగావాట్ల పవర్‌ను తెలంగాణ ప్రాంతానికి అందించాయి. అలాగే హైడల్, సోలార్, ధర్మల్ కలుపుకొని దాదాపు 5041.26 మెగావాట్ల పవర్‌ను ఈ తెలంగాణ ప్రాంతానికి వాటా ద్వారా ఇవ్వడమే కాకుండా ఇంకా భవిష్యత్తులో ఇబ్బంది రాకుండా ఉండడం కోసం, ఆల్‌రెడీ కొన్ని పవర్ ప్రాజెక్టులను ఇక్కడ పెట్టి ఈ ప్రాంతానికి అందించే కార్యక్రమంలో ముందుకు పోయారు కాబట్టి త్వరితగతిన ఆ ప్రాజెక్టులు ఈ రోజు అందుబాటులోకి వస్తున్నాయి. ఉదాహరణకు కాకతీయ ధర్మల్ పవర్ ప్రాజెక్టు, భూపాలపల్లి 1X600 mw STAGE 2, Now it is in already in Production, కమర్షియల్ ప్రొడక్షన్ ట్రయల్ కోసం ముందుకు పోతుంది. అలాగే పాల్వంచ కెటిపిఎస్, కొత్తగూడెం యూనిట్ -12, 1x800 MW, Kothagudemలో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చి బైఫర్‌కేషన్ నాటికి అందించాయి. ఈ మధ్యకాలంలో బి.హెచ్.ఇ.ఎల్‌తో ఎమ్ఒయు చేసుకొని 2018నాటికి కంప్లీట్ చేయాలని ఆలోచనతో సూపర్ క్రిటికల్ టర్బైన్స్‌తో ముందుకు పోతున్నట్లుగా వింటున్నాము. ఎన్‌టిపిసి రామగుండం సెకండ్ యూనిట్ 2019 నాటికి అందుబాటులోకి వచ్చేట్లుగా అప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి అక్కడున్నటువంటి వాటితో కలిపి 4000 మెగావాట్ల పవర్‌ను తెలంగాణకు వచ్చే విధంగా బైఫర్‌కేషన్ యాక్ట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అందించి మనకు మేలు చేసింది. సింగరేణి, చెన్నూరు, ఆదిలాబాద్‌లో ఫస్టు యూనిట్ ట్రయల్ రన్ అయిపోయింది, సెకండ్ యూనిట్ ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉంది. 7200 మెగావాట్ల పవర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడున్న ప్రాజెక్టులతోపాటు కొత్త ప్రాజెక్టు.....

మేడమ్ డిప్యూటీ స్పీకర్: త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అప్పటికే ఉన్నటువంటి ఎగ్జిస్టింగ్ 5041 mw, మేము ఇచ్చిన on going 7200 మెగావాట్లు అన్నీ కలిపితే 12241 మెగావాట్లు పవర్‌ను మేము అందించాము. మీకున్న రిక్వైర్‌మెంట్ భవిష్యత్తులో వచ్చే రిక్వైర్‌మెంట్, ఎక్స్‌పెక్టెడ్ ఐటిఐఆర్, హైదరాబాద్ రిక్వైర్‌మెంట్, 9 గంటలు అగ్రికల్చర్‌కు ఇస్తామన్న 1000

మెగావాట్సు, మిషన్ భగీరథకు ఇరిగేషన్‌కు కావలసిన 6 వేల మెగావాట్సును గతంలో ఉన్న వాటిని దృష్టిలో పెట్టుకొని పవర్ ప్రాజెక్ట్సు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు రూపకల్పన చేసి తెలంగాణకు అందించాయి. మీరు అదనంగా కొత్తగా ఈ రాష్ట్రంలో చేపట్టినవి ఏమీ లేవు. మీరు కొత్తగా మొదలు పెట్టిన భద్రాద్రి, యాదాద్రి . భద్రాద్రిలో అప్పటికే సూపర్ క్రిటికల్ టర్బైన్స్ అందుబాటులోకి వచ్చినప్పటికీ కూడా 270 కెపాసిటి గల టర్బైన్స్‌ను నాలుగు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై పెనుభారం వేయబోతున్నారు. దాదాపు 30 సంవత్సరాలు రాష్ట్ర ప్రజానీకం మోయవలసి వస్తుంది. పది నుండి పదిహేను వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానా మీద భారం వేయబోతున్నారు.

శ్రీ రసమయి బాలకిషన్ : ధన్యవాదాలు, ఎందుకంటే ఒక మహత్తరమైన సంకల్పంతో ఒక సుదీర్ఘమైన పోరాటంలో నీళ్ల గురించి మాట్లాడుతుంటే నిజంగా తెలంగాణకు కోటి ఎకరాలకు నీళ్లు వచ్చినంత ఆనందం కలిగింది నాకు. ఎందుకంటే నీళ్ల కోసం కన్నీళ్ల మీద కైగట్టి పాట పాడుకున్నాము.

3.50 ప.ము. అధ్యక్ష, ప్రపంచమంతా ఆశ్చర్యపోయే విధంగా వ్యవసాయ రంగానికి, నీటిపారుదలకి భారీ బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రి గారికి, బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఈటల రాజేందర్ గారికి, ఆ ప్రణాళిక రూపొందించిన హరీష్‌రావ్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. " నీళ్లు లేక నోళ్లు తెరిచె బీళ్లను చూడు, నీళ్లు లేక నోళ్లు తెరిచె బీళ్లను చూడు, మా పల్లెలన్ని బోసిపోయి తల్లడిల్లుతున్న వేళ, చూడు తెలంగాణ చుక్క నీళ్లు లేని దాన, మా పాడు తెలంగాణ బతుకు పాడైన వీణ" ఇలా కన్నీళ్లతో ఎన్నో పాటలు పాడుకున్న సందర్భాన్ని చూశాము. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే మేము కూర్చోవాలి, మేము వాస్తవాలు మాట్లాడుతుంటే వారు జీర్ణించుకోలేరు. నేను తోటి శాసనసభ్యుడినే కదా. సంపత్ గారూ, ఒక్క నిమిషం. నేను కొత్తగా వచ్చిన సభ్యుడిని, నాకు కూడా కొంచెం తెలుసుకోవాలని ఉంటుంది కదా, నా దగ్గర రాసిన పేపర్లు లేవు, నాకు ఎత్తులు, పైఎత్తులు తెలియవు, చిక్కులు తెలియవు. నాకు నీళ్ల గురించి మాత్రమే తెలుసు. మొన్న నీళ్ల గురించి చర్చ జరిగినప్పుడు, నీళ్ల గురించి ముఖ్యమంత్రి గారు అనేకవేదికలలో చెప్పిన విషయాన్ని మరొకసారి తెలుసుకుందామనే ఉద్దేశ్యంతో నేను కూడా సార్ ఇంటికి వెళ్లాను. క్యాంప్ ఆఫీసులో సార్ ఇంటి ముందు ఎల్ఈడి ఉంది. అక్కడ పెద్దలు హరీష్‌రావు గారు, విద్యాసాగర్‌రావు గారు, ఇంజనీరింగ్ నిపుణులు అందరూ ఉన్నారు. సార్ దాని గురించి చెబుతున్నారు, నేను అప్పుడే వెళ్లాను. ఆ ఎల్ఈడీకి గుండుసూదులు గుచ్చి ఉన్నాయి, కింద ప్రాజెక్టులు కనబడుతున్నాయి. సార్ చెబుతున్నప్పుడు, ఇక్కడ ప్రాజెక్టులున్నాయి, ఇక్కడ సూదులున్నాయి, ఏంటి సార్ అని అడిగాను. అప్పుడు సార్ ఏమన్నారంటే, రుమయి, అవి గుండుసూదులు కావు, మన గుండెల్లో గుచ్చిన గునపాలు అన్నారు. మనకు తెలియకుండా గోదావరి, కృష్ణా నదులపై వేలాది ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్స్ నిర్మించుకున్నారు. మనం ఒక సంకల్పానికి శ్రీకారం చుట్టుకున్నాము అని అన్నారు. ఒకరు కిందికి అంటున్నారు, ఒకరు పైకి అంటున్నారు, ఎత్తులు, పైఎత్తులు కాదు అధ్యక్షా. నీళ్ల కోసం ఎళ్ల నుండి తెలంగాణ రైతులు ఎదురుచూస్తున్నారు. పనికెర మల్లయ్య ఏమన్నారో మనకి తెలియదా? వ్యవసాయం దండుగ అన్న చంద్రబాబు నాయుడు, పనికెర మల్లయ్య దగ్గరకు వెళ్లి, ఏం మల్లయ్య వ్యవసాయం ఎట్లా ఉందని అడిగితే, ఎట్లా ఉంటది, వ్యవసాయం బాగుపడాలంటే, తెలంగాణ రాష్ట్రం రావాలి అన్నారు.

(ఈ సందర్భంగా టీడీపీకి చెందిన శ్రీ ఏ. రేవంత్ రెడ్డి చే అంతరాయం)

పనికెర మల్లయ్య అశయాలను, బోర్లు వేసి బోర్ల రాంరెడ్డిగా మారిన వారి దు:ఖాలకు మూలాన్ని మనం తెచ్చుకున్నాము. చాలా మంది మాట్లాడారు. నేను గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేశాను. ఇంద్రగూడెంలోని అయిదవ తరగతి వరకూ ఉన్న స్కూల్‌కి నేను వెళ్లాను. అక్కడ ప్రార్థనా గీతం పుస్తకంలో రాసి ఉంది. మా తెలుగు తల్లికి మల్లెపూ దండ, మా కన్న తల్లికి మంగళారతులు ..... ఇంతవరకూ బాగానే ఉంది. ఆపై ఏముందంటే, గల గలా గోదారి కుదిపోతుంటేను, బిరబిరా కృష్ణమ్మ పరుగులెడుతుంటేను, బంగారు పంటలే పండుతాయి అని ప్రార్థనా గీతంలో ఉంది. నేను ఈ పాట పాడేసరికి పిల్లలు ఎవరూ మాట్లాడలేదు, ఏంరా మాట్లాడడం లేదు అంటే, అబద్ధాలు మంచిగా చెబుతున్నావ్ సార్ అని అన్నాడు. నేను అబద్ధాలు చెప్పడం లేదురా, పుస్తకంలో రాసి ఉంది అని చెప్పాను. పుస్తకంలో రాసి ఉంటుంది సార్, కాని గల గలా గోదారి అదిలాబాద్ నుండి, నిజామాబాద్ నుండి వెళ్లిపోతుంది, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఒక పంట కోసం అల్లాడిపోతుంటే, మూడవ పంట కోసం పోలవరం పోతున్న గోదావరి సంగతి మాకు తెలియదా సార్ అన్నాడు. బిర బిరా కృష్ణమ్మకి సంబంధించి, నాగార్జునసాగర్ అలిగెల్తుంటే, నల్గొండ వారి నడుములు వంకరగట్టి, ఎడము కాలువను ఎండగట్టిన సంగతి మాకు తెలియదా సార్, ఎక్కడ బంగారు పంట పండుతుందో

చూపించమని మూడవ తరగతి విద్యార్థి ప్రశ్నించడం జరిగింది. అధికారంలో ఉన్న వాళ్లు అడుగుతున్నట్లుగా, వారు ఆరోజు అడిగి ఉంటే చర్చ ఉండేది కాదు. నాకు విచిత్రం అనిపిస్తోంది. పెళ్లడానికి ఎడ్లు లేవు, మల్లడానికి బండ్లు లేవంట గాని, బండి కట్టుకొని ఏ మార్కెట్‌కెళ్దాము రా అని, ఎన్ని బస్తాలు నింపుకుందాము రా అని, మార్కెట్‌లో ధర తక్కువ అయితే ఎట్లా రా అని అనుకున్నారంట, అలా ఒక కథ ఉంది. ఆలు లేదు, చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అంట అట్లా ఉంది వీళ్ల కథ. ప్రాణహిత చేవెళ్లకు సంబంధించి కాలువలు తవ్వి కాంట్రాక్టర్ల జేబులు నింపారు. చేవెళ్ల చెల్లెమ్మ కు కానుక అన్నారు. వాళ్లు వేసిన శిలాఫలకాలకు ప్రజలు తద్దినాలు జరుపుకున్న విషయం మనం మరచిపోయామా? ఇవ్వాళ ఎగిరెగిరి దుంకుతున్నారు. మా నాయకుడికి అబద్ధాలు రావు, అబద్దాలు చెప్పి వాళ్ల లెక్క బొక్కించడం రాదు. కేంద్ర జల వనరుల శాఖకు సంబంధించి వారికి నీళ్ల విషయం చెప్పారు. మంచిగా దర్యాప్తు జరుపుకొని ఎక్కడ నుండి ఎక్కడకి వస్తే పకడ్బందీగా నీళ్లు వస్తాయని ప్రణాళిక ప్రకారం ప్రపంచానికి చెప్పారు. ఇక్కడ నుండి ఇక్కడకి నీళ్లు వస్తాయని అన్నారు. అక్కడకి వెళ్లి ఎన్నో అష్టకష్టాలు పడి, నీటి గురించి ఒప్పించుకొని ఇక్కడికి వచ్చారు. తెలంగాణ ప్రజలు సంతోషపడ్డారు. మా కోసం పని సాధించావు, తెలంగాణ రాష్ట్రం సాధించావు అని ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి చెప్పారు. మా నాయకుడు తెలంగాణ తీసుకురాకపోతే రాళ్లతో కొట్టి చంపు అని ఆయన చెప్పారు. తెలంగాణ తీసుకొచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేస్తాను, కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పిన మహాసంకల్పానికి ప్రజలందరూ మంగళహారతులు పాడుతుంటే ఒకరు బ్లాక్ డే అంటారు. నిజంగానే బ్లాక్ డే అధ్యక్షా. ఆ నీళ్లు తెలంగాణ పల్లెలకు వచ్చి, తెలంగాణ ప్రజలు సంతోషపడిన రోజున కాంగ్రెస్‌కు బ్లాక్ డేనే అధ్యక్షా. అది చివరి రోజు కూడా అవుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా చెబుతున్నాను. కృతజ్ఞత ఉండాలి కదా. ఎవరు ఏమి చేస్తున్నారో తెలియడం లేదా? ఆయన పాలమూరు గురించి బాగా చెబుతున్నాడు. పాలమూరు గురించి మా సార్, పుస్తకాలలో చదివి ప్రాజెక్టులు రూపొందించలేదు. మా సార్ అలంపూర్ నుండి గద్వాల వెళ్తున్నప్పుడు, సాయంత్రం 5.00 గంటల సమయంలో ఒక ముసలమ్మ అరుగు మీద కూర్చొంది. అక్కడొక గుడ్డి దీపం, ఇక్కడొక గుడ్డి దీపం వెలుగుతుంటే, ఆ ముసలమ్మ దగ్గరకు వెళ్లి సార్ అడిగారు. ఏంటమ్మా, ఒక్క దానివే ఉన్నావు, ఎవరు లేరా అని సార్ అడిగారు. ఎవరూ ఎందుకు ఉంటారు, ఆ వెలుగుతున్న గుడ్డిదీపం లాగే, మా జీవితాలు గుడ్డిగా ఉన్నాయి అని చెప్పింది. ఎందుకమ్మా దూరంగా నీళ్లు కనబడుతున్నాయి కదా అని అంటే, దూరంగా నీళ్లు కనపడుతున్నాయి, నీళ్లు నిండితే పాములు, తేళ్లు కరచి చచ్చిపోతాము, ఎండితే ఏమో గొంతులెండి చచ్చిపోతామని ఆ ముసలమ్మ చెప్పింది. మీ పిల్లలు ఎప్పుడు వస్తారు, మిమ్మల్ని ఎప్పుడు చూస్తారు అని అడిగితే, ఎందుకు వస్తారు, చస్తే చావు కొరకు, బతికితే బొంద కొరకు , వలస పోయిన జనము వచ్చి పోతుంటారు, చావుపుట్టుకల మధ్య తప్పని పెళ్లికి, ఇళ్లు సున్నాలు వేసి ఇగురంగ చేశారు అన్నది. ఆ ముసలమ్మ కళ్లలో ఆనందం నింపాలి, మా పల్లెలకు నీళ్లు రావాలని మనం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాము. నల్గొండ వారిని చూస్తే బాధ వేస్తుంది. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలు పర్యాటకకేంద్రాలుగా మారిన సంగతి మనకు తెలియదా? 610 మంది పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన విషయం వాళ్లకి తెలియదా?

4.00 సా.

(ఈ దశలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుడితోబాటు ఇతర కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు సభలోకి ప్రవేశించారు)

శ్రీమతి డి.కె. అరుణ (మైకు లేకుండా): సంస్కారం లేనివారు సభను నడుపుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నేను చాలాసార్లు విజ్ఞప్తి చేశాను. ఎవరైనా సభ్యులు ప్రభుత్వానికి ఏం విజ్ఞప్తి చేస్తున్నారు, ప్రభుత్వానికి ఏం సూచిస్తున్నారు, లేదంటే ప్రభుత్వాన్ని ఏం విమర్శిస్తున్నారు అనే మూడు అంశాలపైనే మాట్లాడాలి. సభ్యులు తమ ప్రసంగాన్ని కొనసాగించేటప్పుడు ఒకటి, రెండు సందర్భాలలో డీవియేట్ అవుతుంటారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: జానారెడ్డి గారూ మీరు మాట్లాడే ముందు ఒక్క మాట. సంస్కారం లేనివాళ్లు సభను నడుపుతున్నారని శ్రీమతి డి.కె. అరుణ గారు అన్నారు. సంస్కారం ఎవరికి లేదో చెప్పాలి. దాని మీద మీ అభిప్రాయాన్ని తెలుపాల్సిందిగా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారంటే మాకు చాలా గౌరవం. సంస్కారం లేనివారు సభ నడుపుతున్నారనే భాష వాడటం మంచిదా? మీ సభ్యురాలు సంస్కారం గురించి మాట్లాడటం పద్ధతా? ఒక మాజీ మంత్రివర్యులు, ఒక సీనియర్ శాసన సభ్యురాలు మాట్లాడే భాష ఇదేనా? దయచేసి ఆ సభ్యురాలు వెంటనే క్షమాపణ చెప్పాలి లేదంటే గౌరవ సభాపతి గారి ద్వారా చర్యలు తీసుకోక తప్పదు. ఇది మంచి సంప్రదాయం కాదు. దయచేసి జానారెడ్డి గారు వెంటనే

ఆ శాసనసభ్యురాలితో క్షమాపణ చెప్పించి వారు మాట్లాడిన విధానం తప్పిదమని ఒప్పుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. మా సభ్యులు తప్పు చేస్తే తప్పు చేశామని చెప్పారు. ఇదేం వద్ధతి? మీ సభ్యులు తప్పు మాట్లాడినా కూడా అంతే హుందాగా క్షమాపణ చెప్పించాలి.

శ్రీ కె. జానారెడ్డి అధ్యక్షా, నేను సభ మొదలు పెట్టినప్పటినుంచి సభ మొత్తానికి పదేపదే విజ్ఞప్తి చేశాను ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. ఎవరు వ్యవహరించినా సభకు హుందాగా ఉండే విధంగా సంస్కారయుతంగా ఉండాలన్నదే నా అభిలాష, అభిమతం. ఇది అందరికీ వర్తిస్తుంది. అందుచేత ఎవరివైపు నుంచి ఆ విధంగా ఉన్నా వారు విచారం వ్యక్తం చేసుకోవలసిన అవసరమున్నదని నేను గుర్తుచేస్తున్నాను. ఇది అన్ని చోట్ల నుంచి జరిగిందా లేదా అనే దాని గురించి వాదోపవాదనలు అవసరం లేదు. ప్రతిపక్ష పార్టీ నుంచి మాట్లాడినా అధికార పార్టీ నుంచి మాట్లాడినా ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తినంత మాత్రాన అది తప్పు కాదు. ప్రభుత్వ మంచితనాన్ని అభినందించినా, అభినందించకపోయినా పరవాలేదు. ఒకవేళ అభినందించినా కూడా మంచిదే. ఇదే క్రమంలో ఏ సభ్యులు మాట్లాడినా ప్రభుత్వం నుంచి ఏం కోరుతున్నారు అన్నది ముఖ్యం. కానీ ప్రతిపక్షాన్ని చూసిస్తూ విమర్శ చేస్తూ బడ్జెట్‌పైన గానీ డిమాండ్లపైన గానీ మాట్లాడటం సరికాదు.

మా ప్రభుత్వం మంచి చేస్తున్నది, ప్రజల ఆకాంక్షల మేరకు ముందుకు పోతున్నదని చెప్పడం తప్పు లేదు. ప్రజలు ఆశించిన విధంగా ఇంకా చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరడంలో తప్పు లేదు. కానీ మీరు ఏం చేశారు, వారు ఏం మాట్లాడుతున్నారు, ఏ సభ్యుడు ఎలా మాట్లాడాడు అనే విషయాల మీద ఒకరికొకరికి ఆవేశం వస్తుంది. ఇది సభకు సాంప్రదాయం కూడా కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అందుకని ప్రభుత్వం యొక్క మంచిని కొనియాడండి. ప్రభుత్వం ఇంకా ఏం పనులు చేయాలనుకుంటున్నదో చేయమనండి. కానీ గత ప్రభుత్వ వైఫల్యం ఏమైనా ఉంటే వాటి గురించి మంత్రులు చెబుతున్నారు. వాటికి వివరణ చెబుతున్నారు. గత ప్రభుత్వం ఏమైనా తప్పిదాలు చేస్తే ఒకటి, రెండు గుర్తు చేస్తున్నారు. కానీ రెండు వైపుల నుంచి అది కూడా ఎలాబరేట్‌గా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయాలన్నింటిని గమనించి ముందుకు సాగాల్సిన అవసరమున్నది.

ఇందాక సభ్యులు రవీందర్ రెడ్డిగారు లెక్కలు చెప్పారు. మాకు అభ్యంతరం లేదు. మేం కాసేపు ఓపికగా విన్నాము. వారు చెప్పిన దాంట్లోనే రూ.600 కోట్లకు బదులు రూ.500 కోట్లు అన్నారు, రూ.500 కోట్లకు రూ.400 కోట్లు అన్నారు. సభ్యుడి ఆలోచనమేరకు మాట్లాడారు. ఆ విషయాలన్నింటిని మేం సాగదీస్తే ఉపయోగమా? లేదంటే వాటన్నింటికి సమాధానం చెప్పమంటే వారి దగ్గర సమాధానం ఉన్నదా? ఒకమేళ సమాధానం చెప్పమని మేం అడగాలంటే ప్రభుత్వాన్ని అడగాలి. అది కూడా మంత్రిగారే కరెక్ట్ చేయాలి లేదంటే ఛైర్ కరెక్ట్ చేయాలి. మేం పదేపదే విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే సభను బ్యాలెన్స్ చేయమని మీకు గుర్తు చేస్తున్నాను. ఇప్పటిదాకు సభను హుందాగా నడిపించుకున్నాం, ఇక ముందు కూడా హుందాగా నడిపించుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఇందాక సభ్యుడు మాట్లాడుతున్న ప్రసంగం మధ్యలో ఆగిపోయినందున వారికి ఆవేదన మిగిల్చాల్సిన అవసరం లేదు. కాబట్టి వారి ప్రసంగం పూర్తి చేసినంటనే క్లారిఫికేషన్‌లను తీసుకోవడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

శ్రీ టి. హరీశ్‌రావు అధ్యక్షా, జానారెడ్డిగారంటే మాకు చాలా గౌరవం. సభలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎవరు తప్పు చేసినా అందరిపట్ల కూడా ఒకే రకమైన పద్ధతిని పాటించాల్సిన అవసరమున్నది. ఈరోజు గౌరవ శాసన సభ్యురాలు మాట్లాడుతూ సంస్కారం లేనివారు సభ నడిపితే ఇలాగే ఉంటుందనే భాష మాట్లాడారు. సంస్కారం లేనిది ఆ రకంగా మాట్లాడినవారికా, లేదంటే సభ నడుపుతున్న మాకా? దయచేసి ఈ సభ గౌరవం మనం కాపాడాలి. అందరికంటే సీనియర్, అందరికంటే అనుభవజ్ఞులైన మీరు భేషరతుగా మీ సభ్యురాలిచేత క్షమాపణ చెప్పించిన తరువాతనే ఏ అంశానికైనా సమాధానం చెప్పడానికిమేం సిద్ధంగా ఉన్నాం. ఈ సభలో ఇటువంటి పదజాలాన్ని వాడటాన్ని మీరు అనుమతిస్తారనో, ఒప్పుకుంటారనో నేను భావించడం లేదు. దయచేసి వెంటనే మీ సభ్యురాలు బహిరంగ క్షమాపణ చెప్పించాల్సిందే. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలు చూస్తున్నారు. సంస్కారం లేనిది ఆ రకంగా మాట్లాడిన ఆ సభ్యురాలికి లేదా? కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది శాసనసభ్యులుంటే మీకు సభాపతి గారు ఎంత సమయం ఇచ్చారు, 80 మంది ఉన్న మా పార్టీకి ఎంత సమయం ఇచ్చారనేది ఒకసారి రికార్డులను పరిశీలించండి. ఏ సబ్జెక్టు మీదనైనా మీ పార్టీకి ఎంత సమయమిచ్చారు, మా పార్టీకి ఎంత సమయమిచ్చారు?

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షాలను కూడా కలుపుకుపోవాలనే ఉద్దేశంతో వారు ఎంతసేపు మాట్లాడినా అధికార పార్టీగా మేం ఓపికగా విని మొత్తం మాట్లాడిన తరువాతనే మేం సమాధానాలు చెప్పాం. ఇంత హుందాగా సభను నడుపుకుంటుంటే ఆ రకంగా గౌరవ సభ్యురాలు మాట్లాడొచ్చా? గౌరవ సభ్యురాలు క్షమాపణ చెప్పకపోతే తప్పనిసరిగా చర్యలకు ప్రతిపాదించాల్సి వస్తుంది.

గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు వెంటనే స్పందించి వెంటనే గౌరవ సభ్యురాలిచేత క్షమాపణ చెప్పించాలని కోరుతున్నాను. ఒక ఉప సభాపతి గారిపట్ల, ముఖ్యంగా ఒక మహిళపట్ల ఈ విధంగా మాట్లాడటం మంచిదా?

గత సమావేశాలలో ఇదే సభ్యురాలు మైక్ విసిరేసి ఇదే రకంగా మిస్‌బిహేవ్ చేశారు. మొన్న సభా నాయకుడు మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రీ చేశారు. మేం మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. ప్రతిరోజూ రన్నింగ్ కామెంట్రీ చేయడం జరుగుతున్నది. ప్రతిరోజూ సభాపతి గారిపట్ల ఈ రకమైన భాష ఉపయోగిస్తున్నారు. ఇది మంచిది కాదు. కాబట్టి వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందే. ఈ సభలో ఉండే ప్రతి సభ్యుడి గౌరవం కాపాడాలి. ఈ సభలో సభాపతిగారితోబాటు అందరినీ గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

4.10 సా. ఈ రకంగా బిహేవ్ చేస్తే మన గౌరవాన్ని మనమే దించుకున్నట్లు అవుతుంది. కావున, వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలి, బేషరతుగా క్షమాపణ చెప్పాలి, మరల ఇలాంటివి పునరావృత్తం కాకుండా, రన్నింగ్ కామెంట్రీ చేయవద్దని మీ సభ్యులకు చెప్పాలని పెద్దలు జానారెడ్డి గారిని కోరుతున్నాను. ఇదేమి పద్ధతి అధ్యక్షా. భట్టి విక్రమార్క గారికి ఇప్పటి వరకు 40 నిమిషాల సమయం ఇచ్చారు, జీవన్ రెడ్డి గారు 38 నిమిషాల పాటు మాట్లాడారు. మేము మధ్యలో మాట్లాడింది కాకుండానే భట్టివిక్రమార్క గారు మీరు. 40 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పటికే ఒక గంట 18 నిమిషాలపాటు కాంగ్రెస్ పార్టీ మాట్లడగా, టిఆర్ఎస్ పార్టి మాట్లాడింది 48 నిమిషాలే. మీ పట్ల మేమేంత హుందాగా, గౌరవంగా ఉన్నాము. 18 మంది సభ్యులున్న మీరు ఒక గంట 18 నిమిషాలు మాట్లాడగా, మీకు ఐదంతలు ఉన్న మేము తీసుకున్నది 48 నిమిషాలే. మేము సభను ఇంత హుందాగా నడుపుతుండటాన్ని మీరు గమనించకుండా, మేము చెప్పిందే నడవాలని, మేము చెప్పింది వినకపోతే బయటకు పోతామని, ఈ డిక్టేట్ చేసే విధానం మంచి పద్ధతి కాదు. దయచేసి మీరు కూడా సహకరించండి. ప్రతి పద్దుపై మీరు మాట్లాడాలని, మీరు మంచి సూచనలు ఇవ్వాలని, తప్పులు సరిదిద్దుకుందామనే, మంచి సంప్రదాయంతో ముందుకు పోతుంటే, మీరు ఛైర్‌ని డిక్టేట్‌చేయడం, ఛైర్ పట్ల ఈ రకమైన బిహేవియర్, ఈరకమైన వ్యాఖ్యలు సరైనవి కావు. వెంటనే క్షమాపణ చెప్పాలని మరల డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఎవరికివారు ఆత్మవిమర్శ చేసుకొని, అందరూ కూడా సంస్కారవంతంగా ఉండాలనే భావించి, సభను వెంటనే నడపనికి ప్రారంభం చేయండి. ఆ విధంగా కంక్లూడ్ చేసేందుకు ఆ సభ్యులకు 5 నిమిషాల సమయం ఇవ్వండి. కానీ, ఒకవేళ ఆవిధంగా అంటే ఎవరేమి మాట్లాడారని అందరు మాట్లాడుకుంటారు. దాంట్లో ఉపయోగం లేదు. దాంతో సభకు గౌరవంగా ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి.హరీశ్ రావు: అధ్యక్షా, జానా రెడ్డి గారు, మా వైపు నుండి ఏమైనా తప్పుంటే విత్‌డ్రా చేసుకోవడానికి మేము రెడీగా ఉన్నాము. ఆ ఇష్యూనే లేదు. మీ సభ్యులు మొత్తంగా 1.18గంటలు మాట్లాడిన తరువాత ఇంకా సమయం కావాలని అడిగితే, స్పీకర్ గారు సభ నడపాలి. సా.5.00 నుండి 5.30 గంటలకు ముగించాలని మీరే చెప్పారు. ఇంకా నలుగురు మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉంది. అయినా, స్పీకర్ గారు పదే పదే అప్పీల్ చేస్తూ, స్పీకర్ గారు సభ నడపడంలో వారి బాధ్యతను నిర్వర్తించారు. మీకు మీరే బయటకు పోయారు. మీకు మీరే లోపలికి వచ్చారు. లోపలకి వచ్చినందుకు సంతోషం. We welcome. కానీ, ఆ రకమైన భాష, సంస్కారం లేనివారు సభనడిపే పద్ధతి ఇదేనా అనడాన్ని మీరు సమర్థిస్తున్నారా? మా వైపున ఏమైనా పొరపాటు ఉంటే చెప్పండి we are ready to withdraw. సంస్కారం లేనిది ఆ విధంగా మాట్లాడిన వారికా, మాకా? మేమే ఏమైనా తప్పు చేస్తే చెప్పండి. We are ready to withdraw. మాకు భేషజాలు లేవు, పట్టింపులు అంతకన్నా లేవు.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీకు, ఇటు మేడమ్ ఛైర్‌కి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఎవరైనా సభ్యులు అన్ని చోట్ల నుంచి అప్పడప్పుడు ఆవేశంగా మాట్లాడేటటువంటి దానిపై, మాట్లాడే సమయంలో .....

(ట్రెజరీ బెంచీల సభ్యుల నుంచి అభ్యంతరం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: జానారెడ్డిగారు ప్లీజ్‌రెజ్యూమ్ యువర్ సీట్.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఉద్ధేశాలు ఏవిధంగా తీసుకుంటే ఆ విధంగా ఉంటాయి. సభసంస్కారహితంగా ఉండాలని అనొచ్చు.....

మేడమ్ డిప్యూటి స్పీకర్: జానారెడ్డిగారు ప్లీజ్‌రెజ్యూమ్ యువర్ సీట్. ఇది సభ్యుల విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, జానారెడ్డి గారూ, మిమ్ముల్ని ఒకటే కోరుతున్నాము. పక్క సభలో ఏమి జరిగింది? ఆఫ్ ది రికార్డ్‌లో ఒక సభ్యురాలు మాట్లాడితే ఒక సంవత్సరం పాటు ఆ సభ్యురాలుని

సస్పెండ్ చేశారు. మేము ఆ రకంగా చేయాలని భావించడం లేదు. అది మంచిది కాదు. కానీ, సక్క సభలో ఏమి జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మా పద్ధతిని మీరొక సారి చూడండి. పోయిన సారి మా మంత్రులు మాట్లాడితే, సభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశిస్తే మంత్రులుగా మేము క్షమాపణ చెప్పాము. మేము భేషజాలకు పోలేదు. మేము ఒక పదం జారితే, మా సభా నాయకుడు చెబితే, మేము లేచి క్షమాపణ చెప్పాము. అది మా సంస్కారం. మీ సంస్కారాన్ని ప్రజలు చూస్తున్నారు. అది మీ విజ్ఞత.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీరు గమనించాలి. అదే సభలో మీ సభా నాయకుడు ఏ విధంగా మీ సభ్యులకు విత్ డ్రా చేసుకోవాల్సిందని, క్షమాపణ చెప్పాల్సిందని చెప్పారో, అదే విధంగా నాయకుడిగా నేను చెప్పే ఆ రోజున క్షమాపణ చెప్పించాను, విత్ డ్రా చేయించిన విషయం కూడా మీ అందరికి తెలుసు. సంపత్‌కుమార్, అరుణ గారితో కూడా చెప్పించిన విషయం సభ అందరికి తెలుసు. ఈవిధంగా చెప్పించిన విషయం మీకు కూడా తెలుసు. అప్పుడప్పుడు ఆ ఆవేశకావేశాల్ని కట్టడి చేయడానికి, సభా నాయకుడిగా, ప్రతిపక్షనాయకుడిగా మా పంతు పాత్ర నిర్వహిస్తున్న తీరుని కూడా మీరు గమనించండి. ఇదే పద్ధతిలో ఎవరికి వారు సంస్కారహితంగానే ఉంటూ.....

(ట్రెజరీ బెంచీల సభ్యుల నుంచి అభ్యంతరం)

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, ఇప్పుడు సభ్యుల గురించి కాదు. It is the Chair. మనం ఛైర్‌ని డిస్టేట్ చేయడం కరెక్ట్ కాదు. ఇక్కడ వ్యక్తులము మేము, మీరని కాదు. ఛైర్ పట్ల ఉండాల్సిన గౌరవం, మర్యాద, సభలో ఉండాల్సిన సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాము. కానీ, వ్యక్తుల మధ్య సంభాషణ కాదు. దయచేసి మేమే ఏమైనా తప్పు చేస్తే చెప్పండి. మానుండి ఏమైనా పదజాలం, మేము ఏమైనా నెగిటివ్ గా మాట్లాడమనేది మీరు చెప్పండి. మీ సభ్యురాలు క్లియర్‌గా మాట్లాడారు. మీరు కాపాడే ప్రయత్నం చేస్తే ఎలా సార్, మమ్ముల్ని నాలుగు మాటలు అన్న పడటానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, ఛైర్ పట్ల ఆరకమైన భాష మంచిది కాదు. ఛైర్‌లో ఎవరు కూర్చున్నారనేది కాకుండా, ఛైర్‌కు ఉండాల్సిన గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మీ మీద, సభలో ఉన్న మనందరిపై ఉన్నది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, సభా నాయకులు చెప్పినది మేము ఏవిధంగా విన్నామో, అక్కడ ప్రతిపక్ష నాయకులు చెప్పిన దానిని వినిపించాల్సిన బాధ్యత ఆ నాయకత్వానికి ఉంది. వారు మమ్ములేమైనా అన్నప్పటికి మాకు ఇబ్బందేమి లేదు. మేము తలవంచుకొని వెళ్లగల్గుతాము. కానీ, ఛైర్‌ని ఉద్దేశించి అన్నందున, ఇది అందరికి సంబంధించిన సభ కావున, భేషజాలకు పోకుండా క్షమాపణ చెబితే అందరికి గౌరవం. అందరికంటే సభా నాయకులు, ప్రతిపక్షనాయకులుకు ఎక్కువ గౌరవం, ఎందుకనగా, వారు సభను నడపడానికీ, గౌరంగా ఉండటానికి, సంస్కారయుతంగా ఉండటానికి ప్రయత్నం చేస్తున్నందున వారికే అధిక గౌరవంగా ఉంటుంది. ఈ సంస్కారాన్ని వారు మన్నిస్తే కుసంస్కారం అవుతుంది. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాము.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఛైర్ మీద ప్రతిపక్షానికి గౌరవం ఉన్నది. నడుస్తున్న పరిస్థితుల్లో అప్పుడప్పుడు ఎవరైనా సభ్యులు ఆవేశానికి లోనైనప్పుడు మేము వెంటనే దానిని సర్ధుబాటు చేస్తున్నామనే దానిని గమనించాలి. అదేవిధంగా ఛైర్‌పర్సన్‌ని అనాలనే ఉద్దేశం ఏ సభ్యులకు లేదు. కానీ, నడుస్తున్న తీరు మీద మాట్లాడిన ఏదైన విషయం మీకు కానీ, వారికి కానీ, వేరే విధంగా ఉంటే, అది కూడా మాకు అనేక సార్లు అదే విధంగా ఎబ్బెట్టుగా అయిన విషయాన్ని, అందుకని సభను హుందాగా నడిపించడానికి మేము తయారుగా ఉన్నాము. ఇప్పడు మీరు ఈ విషయాలన్నింటిని వాదోపవాదాలతో కాకుండా ఎవరి విజ్ఞతకు, ఎవరి ఆత్మవిమర్శకు వాళ్లకు వదిలేసి సభను నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల సభ్యుల నుంచి అభ్యంతరం)

4.20 సా. శ్రీమతి గొంగడి సునీత (ఆలేరు): అధ్యక్షా, పలు మార్లు ప్రతిపక్ష నాయకులు పెద్దలు జానారెడ్డి గారు ఈ సభను హుందాగా నడిపించుకుందాము. ఒకర్ని ఒకరు విమర్శించుకోకుండా, దూషించుకోకుండా ముందుకు పోదామని వారు అనేక సార్లు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంలో ఉన్న నాయకులంతా సహకరిస్తూ వచ్చాము. ఒకసారి ఛైర్‌కు అవమానం జరిగిన తరువాత ఈ సభకు మర్యాద లేనట్లే, రాష్ట్ర ప్రజలందరికీ కూడా అవమానం జరిగినట్టే లెక్క. సీనియర్ సభ్యులుగా ఉండి మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి గత సమావేశాల్లో మైక్ పారేసి అవతలకు విసిరేసి, ఈ సమావేశాల్లో ఛైర్‌పర్సన్‌ను ఒకమాట అనడం సభ్యత కాదు. ఈరోజు మమ్మల్ని అగౌరవ పరచినట్లు భావించడం లేదు. ఈ సభను అగౌరవ పరచినట్లు మేము భావిస్తున్నాము. ఈ విధంగా పునరావృతం కాకుండా ఉండాలంటే సభ్యురాలిని సస్పెండ్ చేయాల్సిందేనని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, వారు క్షమాపణ కోరేందుకు ముందుకు రాకపోతే సస్పెన్షన్‌ను ప్రతిపాధించక తప్పడంలేదు. పదే

పదే ఛైర్ పట్ల అసభ్య పదజాలాన్ని ఉపయోగించి ఇన్ని సార్లు విజ్ఞప్తి చేసిన తరువాత కూడా గౌరవ సభ్యురాలు ముందుకు వచ్చి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోడానికి గాని, తాను చేసిన తప్పిదాన్ని సరి చేసుకోడానికి గాని ముందుకు రావడం లేదు. సభ్యురాలు ఈరోజు క్షమాపణ చెప్పినంతమాత్రాన కీర్తిలేమీ పడిపోవు. క్షమాపణ చెప్పినందు వలన వారి హుందాతనం, గౌరవం పెరుగుతుంది. పదేపదే లీడర్ ఆఫ్ అపోజిషన్ గారు చెప్పిన తరువాత కూడా ముందుకు రాని పరిస్థితిలో ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టక తప్పడం లేదు.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, నేను ఇప్పుడు సభ్యురాలిని అడిగి తెలుసుకున్నాను. ఛైర్‌ను ఉద్దేశించి అనలేదని వారు నాకు చెప్పారు. కాబట్టి, ఇంతటితో . . .

మేడమ్ డిప్యూటి స్పీకర్ : జానా రెడ్డి గారూ ఎవరిని ఉద్దేశించి అయినా అన్నారు కదా. ఆ పదజాలం అయితే సభలో ఉపయోగించారు కదా.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, వారు అనలేదని చెప్తే నేను సభకు తెలియజేస్తున్నాను. ఇంతటితో . . .

మేడమ్ డిప్యూటి స్పీకర్ : సభ్యురాలు ఛైర్‌ని ఉద్దేశించి అనకపోతే ఎవరిని అన్నట్లు?

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, ఛైర్‌ని ఉద్దేశించి అనకపోతే ఎవరిని ఉద్దేశించి అన్నట్లు, వేరే వారిని ఉద్దేశించి అయినా అటువంటి పదజాలం ఉపయోగించవచ్చు. ఛైర్‌ని ఉద్దేశించి అనడంలో ఒకపరిమితి ఉంటుంది. According to Rule 319, 7 (A), Member while speaking shall not utter any defamatory words.. మరి ఆ విధంగా మాట్లాడినప్పుడు, మేము ఇన్ని సార్లు మాట్లాడడానికి మైక్ ఇస్తున్నాము, పదే పదే అప్పీల్ చేస్తున్నాము. మాకు మిమ్మల్ని సస్పెండ్ చేయడం ఇష్టం లేదు. అయినా సస్పెండ్ చేయండి అనే ధోరణితో, మొండితనంతో ఉన్నారు. సభ్యురాలికి మైక్ ఇచ్చినప్పుడు తన పదాలను వెనక్కు తీసుకుంటే తనకే హుందాతనం. అంతే గాని, మైక్ విరిచేస్తాం, సభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాము, సభ మేము చెప్పినట్లే నడవాలి, మేము మాట్లాడినంత సేపూ మైక్ ఇవ్వాలి, లేకపోతే మేము వినం, వాక్ అవుట్ చేస్తాం అంటే సభ మీ ఒక్కరిదే కాదు. ఈ సభ 120మంది సభ్యులది. ఈ రోజు మొత్తం రాష్ట్ర ప్రజలు మీ పద్ధతి, మీ సంస్కారం, మీ విధానం లైవ్‌లో చూస్తున్నారు. జానా రెడ్డి గారూ ఈ విధంగా ఉంటే ప్రజలు కూడా నవ్వరు. కాబట్టి, దయచేసి మీ సభ్యురాలు సభలో మాట్లాడిన పదాలను దయచేసి వెనక్కు తీసుకోవాలని మరొక్కసారి ఆఖరి సారిగా అప్పీల్ చేస్తున్నాము.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, తమరు తోటి మహిళ. డిప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. ఈ సభను ఉద్దేశించి నేను సంస్కారం లేదు అనే మాట అన్నానని ఒక అభియోగం లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు నామీద ఏదైతే మోపుతున్నారో అది అవాస్తవము. లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు అక్కడి నుండి నాకు సంస్కారం లేదు అన్న మాట అన్నారు. రికార్డు తీసి చూడండి. వారు నన్ను ఏమన్నారో.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అరుణ గారూ, మీరు అన్నారా లేదా? ముందు మీరు అన్న మాటను ఒప్పుకోండి. తరువాత మిగతా వారు ఏమన్నారో చూద్దాం. మీరు సభలో ఆ పదజాలం ఉపయోగించారా లేదా?

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, నేను ఆ పదజాలం ఉపయోగించలేదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : సరే మీరు కూర్చోండి.

(లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు క్షమాపణ చెప్పాల్సిందిగా పదే పదే కోరారు)

మంత్రిగారూ, వారి విజ్ఞతకు వారినే వదిలేద్దాం. పెద్దలు జానారెడ్డి గారు సభలో ఉన్నప్పుడు ఈ ఛైర్‌కు ఇంత అవమానం జరిగినప్పటికీ, వారు ఊరుకున్నారంటే ప్రతిపక్ష సభ్యుల విజ్ఞతకు వదిలేద్దాం.

(ట్రెజరీ బెంచ్‌లవారు అభ్యంతరం తెలిపారు.)

(అంతరాయం)

సభకు గౌరవ మర్యాదలు ఉన్నాయి. అధికార పక్షంగా మీరు కూడా మా ప్రతిపాదనను ఒప్పుకోండి.

శ్రీ రసమయి బాలకిషన్ : అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ దుఃఖంలో ఉన్న ప్రజలను అధికార పక్షంలో అమాత్యులుగా ఉన్న వారు పట్టించుకోని సందర్భంలో ఉద్యమకారుడుగా నాటి కేసీఆర్ గారు నేటి ముఖ్యమంత్రి గారు స్వయంగా పాద యాత్ర, బస్సు యాత్ర చేసి పల్లెపల్లెకు వెళ్లి బొక్కలొంకుపోయినట్టి దుఃఖాల మీద "సూడు సూడు నల్లగొండ గుండె నిండ ఫ్లోరైడు బండ" అని తను స్వయంగా చలించి పాటలు గట్టి ఓదార్పును ఇచ్చిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత, 0.5 ఫ్లోరైడ్ ఉంటేనే తట్టుకోలేరు. 14. పిపి ఫ్లోరైడ్‌తో బొక్కలు పంకర పోతున్నా నేటికీ పట్టించుకోని సందర్భంలో దిండి ఎత్తిపోతల పథకం ద్వారా నల్గొండ జిల్లా మంచినీళ్లతోబాటు కృష్ణా జలాలతో సాగు నీటిని అందించి వారికి ఒక భరోసాను ఇచ్చి మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి, రైతులకు

భరోసాను ఇవ్వాలనే ఉద్దేశంతో మా ముఖ్యమంత్రి గారు అనేక ప్రాజెక్టులను డిజైన్ చేసుకోవడం జరిగింది. చాలా మంది డిజైన్ మారిందని అంటున్నారు. నేను పుట్టినప్పుడు మీటరు బట్టతోనే అంగి కుట్టించుకున్నా. ఇప్పుడు రెండున్నర మీటర్లు కావాలి. మనిషిగా పుట్టినాక మీటరే కుట్టుకోవాలంటే నడుస్తుందా? అప్పుడు 23 జిల్లాలు ఉన్నాయి. ఇప్పుడు 10 జిల్లాలు ఉన్నాయి. మా 10 జిల్లాల అవసరాలు మాత్రమే మాకు ప్రాధాన్యము. ఇంతకు ముందు స్వార్థం, స్వార్థం అన్నారు. ఔను మాకు స్వార్థమే. మా 10 జిల్లాలకు సాగు నీరు, మంచి నీరు కావాలన్నదే మా స్వార్థం. మా స్వార్థమంతా ఈ 10 జిల్లాల చుట్టే. ఎందుకంటే ఈ 10 జిల్లాల చుట్టూ మేము తిరిగినవాళ్లము కాబట్టి, వారికి మంచి నీరు అందించాలనే సంకల్పంతో చేపట్టిన ప్రాజెక్టులకు మీరు సూచనలు ఇవ్వండి. ఆరోజు రాజోలి బండ నీళ్లను తీసుకుపోడానికి తలకాయలు బద్దలు గొట్టిన రోజున ఎవరూ మాట్లాడలేదు. మా నాయకుడు పాలమూరు వెళ్లి "రాజోలి బండ నీళ్లు పలికితే సోమశిల తూము బద్దలు కావాలని" హెచ్చరించి పాలమూరు జిల్లా ప్రజలకు భరోసాను ఇచ్చినటువంటి నేత మా నాయకుడు. ఇవన్నీ జరిగిన వాస్తవాలు. మేము కల్పించి చెప్పడం లేదు. అందుకే ఒకవైపు సాగు నీళ్లు, ఒకవైపు త్రాగునీళ్లు అందిస్తున్నాము. త్రాగు నీరు ఇచ్చి దుఃఖం తొలగించినందుకు కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మంచినీళ్లమీద నేనే చాలా పాటలు పాడుకున్నాను.

తాగబోతే నీళ్లు లేక తుమ్మెదాలో
తడిగొంపులారిపాయె తుమ్మెదాలో
రాక రాక నల్లలొచ్చె,
సుక్క నీళ్లు రాకపాయె
నీళ్లకోసపు జగడమాయె.

ఈరోజు నీళ్ల జగడాలు పోవాలి. ఇంటింటికీ మంచి నీళ్లు రావాలనే సంకల్పంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టాము. ఇటువంటి కార్యక్రమం మీద కూడా వాళ్లు దుమ్మెత్తి పోసుకున్న విధంగా మా మీద కూడా పోసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక మంచి సమాజాన్ని మనం అందిద్దాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నేతే మన ముఖ్యమంత్రి కావడం పట్ల తెలంగాణ ప్రజలు గొప్ప మార్పుగా ఆలోచిస్తున్నారు. వారి ఆలోచనకు మనం మద్దతునిద్దాం.

(సభ్యులు శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారు అభ్యంతరం తెలిపారు.)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రేవంత్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి.

శ్రీ రసమయి బాలకిషన్: అధ్యక్షా, చివరిగా ఒక్క మాట. మిషన్ కాకతీయ కార్యక్రమం చేపట్టినందుకు నేను తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంచిగా పోతున్న కార్యక్రమాన్ని, ప్రజలందరూ హర్షిస్తున్న మిషన్ కాకతీయ కార్యక్రమం మీద అభాండాలు వేసేసి ఇది ఇలానే నడవాలని అన్నప్పుడు నాకు బాధ అనిపించింది. నీళ్ల కోసం ఎన్ని తిప్పలు పడ్డామో మాకు తెలియదా. చెరువుల్లో నీళ్లు లేక తల్లడిల్లిన పల్లెలు మనం చూశాము. మాకు భూమి లేకపోయినా చెరువు నిండాలన్న నా తల్లి ఆరాటాన్ని కళ్లారా చూశాను.

"బురద పాలములోనకోటొక్క పాటెత్తి పూట కారెకురాలు నాటు పెట్టేదమ్మ" ఈరోజు పుట్ల కొద్దీ నాట్లు వేసుకుని, పంటలు పండించుకుని పిల్లా జల్లా సల్లగ బ్రతికిన తెలంగాణ పల్లెలు మళ్లీ రావాలి. కుమ్మరి, కుమ్మరి సబ్బండ సకల కులాలకు కూడు దొరకాలన్న ఉద్దేశంతో మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువులకు పూడిక తీత కార్యక్రమం చేపట్టి ముందుకు పోయే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక కళాకారునిగా ఒకటి కోరుకుంటున్నాను.

గోదావరి కృష్ణమ్మలు మన బీళ్లకు మళ్లాలి.
పచ్చని మాగాణాల్లో పసిడి సిరులు పండాలి.
సుఖ శాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి.
స్వరాష్ట్రంగా తెలంగాణ స్వర్ణ యుగం కావాలి.
జై తెలంగాణ జై జై తెలంగాణ.

4.30 సా. శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో విషయంపై ప్రధానమైన జిల్లానుంచి మూడు రోజుల తెలపాలని ఆయన ప్రయత్నం చేస్తున్నారు. రెండు విషయాలు పాలమూరు, రంగారెడ్డి గురించి మాట్లాడతారు. సమయం కేటాయించాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : 5నిమిషాలు సమయం కేటాయిస్తాను మాట్లాడండి.

శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి): అధ్యక్షా, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని మన మొట్టమొదటి దేశ ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ గారు చెప్పడం జరిగింది. "నీ కోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు, జనం కోసం జీవిస్తే, జనం గుండెల్లో జీవిస్తావని" చెప్పిన భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారిని మనందరం స్ఫూర్తిగా తీసుకుని పనిచేయవలసిన

అవసరం ఉంది. ప్రతి పొలానికి నీళ్లిస్తామని, ప్రతి రైతుకు నీళ్లిస్తామనే విధంగా మన పుస్తకాల్లో చెప్పడం జరిగింది. మా రంగారెడ్డి జిల్లాకు తీరని అన్యాయం జరుగుతోంది. ముఖ్యంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా ఈ జిల్లాకి 2 లక్షల 35వేల ఎకరాలకు నీళ్లు రావాలి. కాని కేవలం 60వేల ఎకరాలకి మాత్రమే నీరు అందించే విధంగా, అదీ కూడా మేడ్చల్ నియోజకవర్గానికి మాత్రం ఇచ్చే విధంగా రూపకల్పన చేశారనే విషయం తెలిసింది.

డా. మర్రి చెన్నారెడ్డి గారు మా రంగా రెడ్డి జిల్లా మర్పల్లి వికారాబాదు ప్రాంతానికి సంబంధించిన వారు. తను ఈ అసెంబ్లీ భవనానికి ఫౌండేషన్ స్టోన్ వేసినారు. ఈ రోజు రంగారెడ్డి జిల్లాలో పందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. (వార్తా పత్రికలను చూపుతూ) రెండు రోజుల క్రితం ముగ్గురు రైతులు, పరిగి నియోజక వర్గంలో ఇద్దరు, దారూర్‌లో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2లక్షల 70వేల ఎకరాలకు నీళ్లు రావాలి. గతంలో ఎన్నో సార్లు ఈ ప్రాజెక్ట నుంచి జూరాల ప్రాంతం నుంచి నీళ్లు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ తరువాత కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవర పల్లి, వద్ద ఈ ప్రాజెక్టుల నిర్మాణం పది టి.ఎమ్.సి.లు చేస్తామని చెప్పడం జరిగింది. ముఖ్య మంత్రి గారు కరివెన దగ్గర ఫౌండేషన్ వేసినప్పుడు నేను ఆ కార్యక్రమానికి వెళ్లినప్పుడు అక్కడ డ్రాయింగ్స్‌పై పెట్టడం జరిగింది. పది టి.ఎమ్.సిలు కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవర పల్లి, ఆ పక్క నియోజకవర్గం లొగ్రేవ్ దగ్గర ప్రాజెక్టు వస్తే, నా పక్క నియోజకవర్గం బాగుండేది. కానీ రెండు టి.ఎమ్.సిలకు తగ్గించి, అక్కడ పది టి.ఎమ్.సి.లు వచ్చే దానిని డిలీట్ చేసి నార్లాపూర్ నుంచి దిండి ప్రాజెక్టుకు, నల్గొండ ప్రాంతానికి నీళ్లు ఇచ్చే విధంగా ఆలోచన చేస్తున్నారనే విషయంపై రంగారెడ్డి జిల్లా రైతాంగమంతా ఈ రోజు బాధతో ఉంది. ముఖ్యంగా ఈ పది లక్షల ఎకరాలకి నీళ్లు వచ్చే కాలువలు ఉంటాయో, ఆ కాలువల నుంచే ఈ దిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇస్తే, అసలు నీళ్లంటూ పరిగి నియోజకవర్గానికి, రంగారెడ్డిజిల్లాకు వస్తాయా అని బాధపడుతున్నారు.

గతంలో ముఖ్య మంత్రి గారు ఇదే సభలో ప్రాజెక్టుల వారిగా, జిల్లాల వారిగా, ఎమ్.ఎల్.ఏలతో మీటింగ్స్ పెడతామన్న మాట చెప్పడం జరిగింది. కాని ఆ మీటింగులు ఇంత వరకూ పెట్టలేదు. వైట్ తగ్గించే విషయంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి అక్కడ ప్రయత్నం చేసి, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా మనం ఒప్పించే ప్రయత్నం చేస్తే, మనకు జాతీయ హోదా రావడానికి సులువుగా ఉండేది. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావాలంటే, 11 అనుమతులు రావాలి. గతంలో మనకు 6 అనుమతులు వచ్చాయి. ఒకవేళ మనం ప్రాజెక్టు కనుక రీడిజైన్ చేస్తే ఈ 6 అనుమతులు మరల మొదటికొస్తాయనే భావం మాలో ఉంది. ముఖ్యంగా మిమ్మల్ని కోరేదేమంటే, ఈ ప్రాజెక్టును గతంలో రంగారెడ్డి జిల్లా ఊరెల్ల దగ్గర మూడు టి.ఎమ్.సిల రిజర్వాయర్ రావడానికి రూపకల్పన చేయడం జరిగింది. యధాతధంగా అక్కడ ఒక ప్రాజెక్టు రావాలి. అదే విధంగా పాలమూరు, రంగారెడ్డి నుంచి 2 లక్షల70వేల ఎకరాలకు రావాలి. ఈ రెండు ప్రాజెక్టులు కనుక వస్తే, సుమారు 5లక్షల ఎకరాల ఆయకట్టు రంగారెడ్డిజిల్లాకు వచ్చే అవకాశం ఉంది. కనుక ఈ ప్రాజెక్టును ఇదే విధంగా కొనసాగించాలని, అవసరమైతే మిషన్ భగీరథలో భాగంగా శ్రీశైలం నుంచి నీళ్లు పరిగికి ఇస్తున్నారని అంటున్నారు. శ్రీశైలం నుంచి పరిగికి వచ్చే బదులు కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవర పల్లి దగ్గర రిజర్వాయర్ నిర్మాణం రెండు టి.ఎమ్.సిలది చేస్తున్నారు కనుక అక్కడ నుంచి నీళ్లు తీసుకుంటే, ఖర్చు 50శాతం తగ్గించే అవసరం ఉంటుందనే నా ఉద్దేశాన్ని మీకు తెలియచేస్తున్నాను. గతంలో రూ.150కోట్లతో పరిగి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు, త్రాగు నీరు ఇచ్చే విధంగా ఆల్‌రెడీ నా వద్ద శ్యాంక్షన్ ఉంది. ముఖ్యమంత్రి గారికి, నేను స్వయంగా కలసి రిక్వెస్టు చేయడం జరిగింది. మంత్రి కె.టి.ఆర్.గారిని, సురేందర్ రెడ్డి గారిని ఈ విషయమై పలు దఫాలు కలవడం జరిగింది. ఆ ప్రాజెక్టును కోసం ఇన్‌ట్రా విలేజ్‌లో రూ.75 కోట్లు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి గ్రాంట్ ఇచ్చింది. ఆ గ్రాంటు వాడుకుంటే, మన రాష్ట్రానికి మేలు జరుగుతుందనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిషన్ కాకతీయలో భాగంగా కొన్ని చెరువులకు పట్టా శిఖము భూములున్నాయి కోరుతున్నాను. తెలియక కొంత మంది పట్టా శిఖము భూములను కొన్నారు, కొంతమంది అమ్మారు. అమ్మిన వారిపైకేసు పెట్టండి, ప్లాట్లను పేదవారు కొన్నారు, వారికి నష్టపరిహారం ఇస్తే పనులు జరిగేందుకు బాగుంటుంది. వారికి నష్టపరిహారం ఇవ్వడానికి బడ్జెట్ పెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతిపక్షనేత జానారెడ్డి గారు గతంలో చెప్పారు. రిటైర్డ్ ఇంజనీర్స్ బృందంవారు ఒకసారి వచ్చి రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ కింద కాలువలు తీస్తే, హాఫ్ మీటరు డెప్త్ ఒక మీటరు లెంత్ లోపు 100 మీటర్స్ కాలువ తీస్తే వర్షం పడ్డప్పుడు నీళ్లు భూమిలోకి పోయి తక్కువ ఖర్చుతో కేవలం రూ.1200 కోట్లతో నియోజకవర్గాల్లో, ఈ సీజన్‌లోనే నీళ్లు భూమిలోకి వెళ్లే అవకాశం ఉంది, కనుక ఈ విధంగా చేపట్టాల్సిందిగా నేను మీ ద్వారా ఇరిగేషన్ శాఖా మంత్రిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

4.40 సా. శ్రీ కె.తారకరామారావు: అధ్యక్షా, ఈ చర్చలో గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారు, జాఫర్ హుస్సేన్‌గారు, చింతల రామచంద్రారెడ్డి గారు, రవీంద్రరెడ్డిగారు, విద్యాసాగర్ రావుగారు, బాలకిషన్‌గారు, పాయం వెంకటేశ్వరరావుగారు, సున్నం రాజయ్య గారు, రవీంద్రకుమార్ గారు, రేవంత్ రెడ్డిగారు, గంగుల కమలాకర్ గారు వీళ్లందరూ చర్చలో పాల్గొన్నారు. వాళ్లందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ముందుగా గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు బడ్జెట్‌పై ప్రసంగంలో భాగంగా వారు ఒక మాట మాట్లాడారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలో గతంలో 2004-2014 వరకు ఎన్ని కిలోమీటర్ల రహదార్లను వారి ప్రభుత్వంలో వారు చేయడం జరిగింది, ఏ రకంగా చేయడం జరిగిందీ. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్న దానికి పెద్ద వ్యత్యాసం లేదని వారు మాట్లాడడం జరిగింది. 2004-2014 వరకు ఆనాడు అప్పటి ప్రభుత్వం మొత్తంగా 12604కిలోమీటర్ల రోడ్లను ఆనాడు బి.టి. సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగింది. అయితే ఆనాడు ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా 821కిలోమీటర్లు అంటే దాదాపుగా 65శాతం రోడ్లను పిఎంజిఎస్‌వైలో కేంద్రప్రభుత్వ సహకారంతో చేయడం జరిగింది. నాబార్డ్ సహకారంతో 28శాతం రోడ్లను 3515కిలోమీటర్లు, రాష్ట్రప్రభుత్వ నిధులతో అప్పటి రాష్ట్రప్రభుత్వం 10సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ విభాగంలో కేవలం 887కిలోమీటర్లు అంటే 7శాతం మాత్రమే రాష్ట్రప్రభుత్వం నిధులతో రోడ్లను నిర్మాణం చేయడం జరిగింది. కానీ, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుంచి 2016 వరకు అంటే ఈ రెండు సంవత్సరాల్లోనే తెలంగాణ ప్రభుత్వం 4308కిలోమీటర్ల రోడ్డును బిటి, సిసిరోడ్లుగా మార్చడం జరిగింది. ఇందులో ముఖ్యమైన విషయం ఏమంటే 82శాతం రోడ్లు రాష్ట్రప్రభుత్వ నిధులతో అంటే 3528 కిలో మీటర్లు రహదార్లను రాష్ట్రప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మాణం చేయడం జరుగుతున్నదని గౌరవ పెద్దలు జానారెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ఈ మధ్య కాలంలో ముఖ్యంగా గత సంవత్సరం చేసిన ఒక చిన్న తప్పిదం వలన ఆనాడు మన రాష్ట్రంలోని రహదార్లలన్నింటిని కూడా ఆల్‌వెదర్ రోడ్స్ క్రింద చూపించడం వలన గడచిన నాలుగు సంవత్సరాల్లో మనకు పిఎంజిఎస్‌వై నుంచి నిధులు పెద్దగా రాలేదు. ఆ కేటాయింపులు తగ్గిపోవడం వలన మన రాష్ట్రప్రభుత్వం ఈ రోజు పెద్దమొత్తంలో ఈ రకమైన కార్యక్రమం తీసుకొని రూ.రోడ్లు ప్రగతికి సూచికలు కాబట్టి పెద్ద మొత్తంలో వీటి నిర్మాణం చేపడుతున్నాము. గౌరవ పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ, రోడ్ల నిర్మాణానికి సంబంధించిన వ్యయాన్ని మీరు పెంచాలని అన్నారు. అది వాస్తవం. గతంలో మన రాష్ట్రంలో చూసినట్లయితే రాష్ట్ర పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలో జరిగిన రోడ్ల వాటి నాణ్యతా ప్రమాణాలు చూస్తే, వాటిని పిఎంజిఎస్‌వై రోడ్ల నిర్మాణాలతో పోల్చి చూస్తే తక్కువగా ఉంటుంది. అందుకే రాష్ట్రప్రభుత్వ పక్షాన గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని రకాలుగా ఆలోచించి మన రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం తీసుకునే ప్రతి రోడ్డును కూడా రాష్ట్రప్రభుత్వం నిర్మాణం చేయబోయో ప్రతి కిలోమీటర్ రోడ్డు కూడా జాతీయ ప్రమాణాలతో నిర్మాణం ఉండాలనే ఉద్దేశ్యంతో గతంలో రూ. 35 లక్షలతో ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణం చేస్తే ఈ రోజు రాష్ట్రప్రభుత్వం రూ. 45 లక్షలతో అదే రోడ్డును పెంచుతూ 5సంవత్సరాల నిర్వహణను ఏరకంగా అయితే పి.ఎం.జి.ఎస్.వైలో ఉన్న నిబంధన ప్రకారం అదే పద్ధతిలో 5సంవత్సరాలు అదే కాంట్రాక్టర్ నిర్వహించే విధంగా చూడాలి. తద్వారా రహదార్లు పటిష్టంగా నిర్మాణం జరిగే విధంగా కాంట్రాక్టు దారుల యొక్క జవాబుదారితనం పెరిగే విధంగా మనం నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన పొరపాటును మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాము. అప్పటి ప్రభుత్వం అన్ని రూ.రోడ్లను కూడా అన్ని గ్రామాలకు కూడా ఆల్‌వెదర్ రోడ్లకు కనెక్టివిటీ ఉందని చూపించడం ద్వారా ఏ నిధులు మనకు రాకుండా ఆగిపోయాయో వాటిని ఆ తప్పిదాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి వారిని ఒప్పించాను. నేను ఈ మధ్యనే కేంద్ర గ్రామీణ శాఖ మంత్రిని కలిశాను. ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపుగా 464 గ్రామాలకు రూ. 900 కోట్ల వరకు ఈ సంవత్సరం పి.ఎం.జి.ఎస్.వై ద్వారా నిధులు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాము. గత సంవత్సరం, ఈ సంవత్సరం 402 బ్రిడ్జ్‌ల నిర్మాణానికి కూడా మన ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇప్పటికే నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు ఒకమాట చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో చాలా చోట్ల గోదావరి, కృష్ణా నదుల మీద బ్యారేజీలు కట్టారని చెప్పారు. ఎక్కడికక్కడ నీటిని చిన్నచిన్న స్టోరేజీ డ్యామ్‌లు, రిజర్వాయర్‌లు కట్టి నీటిని నిల్వ చేస్తున్నారని చెప్పారు. అదే రకంగా నాబార్డ్‌లో 402 పంచాయతీ రాజ్ బ్రిడ్జ్‌లను తీసుకుంటున్నామో వాటిల్లో సాంకేతికంగా మనకు అనువైన ప్రాంతాలను గుర్తించడం జరిగింది. దాదాపు132 బ్రిడ్జ్‌లను వాటిని బ్రిడ్జ్‌ల కమ్ రోడ్ డ్యామ్ క్రింద చెక్‌డ్యాంలుగా మారుస్తూ, వాటికి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగింది. వాటి విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా క్రొత్త రోడ్లు కాకుండా పాతరోడ్లు, గతంలో నిర్మాణం చేసిన రోడ్లు వాటి నిర్వహణకు సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందని ఒక్కసారి సభకు మీ ద్వారా తీసుకురావలసిన అవసరం ఉన్నది. 2014 నవంబర్‌లో రెండు సంవత్సరాల ప్రోగ్రామ్‌కి గానూ, దాదాపు11,868 కిలోమీటర్ల రోడ్డును ఎంఆర్‌ఆర్ క్రింద తీసుకోవడం జరిగింది. వీటికి కేటాయింపులు చేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వ బడ్జెట్‌లోనే దాదాపుగా 2015-2016లో రూ.770 కోట్లుతో 6630 కిలో మీటర్లకు పునరుద్ధరణ చేయడం జరిగింది. ఈ సంవత్సరం దాదాపు రూ. 339 కోట్లుతో 3762 కిలోమీటర్ల రోడ్ల పునరుద్ధరణకు ముందుకు పోతున్నాము. గతంలో ఎమ్.ఆర్.ఆర్‌కు ఒక ప్రాతిపదిక గానీ, ఒక సైకిల్ గానీ శాస్త్రీయంగా చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి 5సంత్సరాలకు ఖచ్చితంగా ఒక సైకిల్ క్రింద తీసుకొని అంటే 2009లో ఏ రోడ్లు అయితే నిర్మాణం పూర్తి చేసుకున్నాయో, ఆ రోడ్లను ఆటోమోటిక్‌గా 5సంవత్సరాల తర్వాత రెన్యూవల్ అయ్యే విధంగా ఒక ప్రొగ్రామ్ తీసుకున్నాము. ఈరోజు పెద్దమొత్తంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మొత్తంగా చేస్తున్నామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2004 నుంచి 2014 వరకు ఎమ్.ఆర్.ఆర్‌కు పెద్దగా నిధులు కేటాయించలేదు. ఆ విషయాలను కూడా వివరాలతో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఆ డిబెట్‌లోకి పోదలచుకోలేదు. ఈ రోజు పంచాయతీ రాజ్ విభాగం తరపున బిల్డింగ్స్ కూడా చాలా పెద్ద మొత్తంలో మండల ప్రజాపరిషత్ భవనాలుకానీ, జిల్లా పరిషత్ భవనాలుకానీ, ఏవైతే శిథిలావస్థలో ఉన్నాయో, స్వంత భవనాలు లేని మండల ప్రజాపరిషత్ బిల్డింగ్స్ ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి కూడా అక్టోబర్ 2015 నుండి రెండు సంవత్సరాల కార్యక్రమం తీసుకున్నాము. రూ. 71 కోట్లుతో 80 మండల ప్రజాపరిషత్ భవన నిర్మాణానికి రూ. 15 కోట్లుతో మూడు జిల్లాపరిషత్ కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాము.2016-2017 సంవత్సరంలో కూడా దాదాపు రూ. 50 కోట్లుతో క్రొత్తగా 50భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలియజేస్తున్నాను.

గ్రామీణాభివృద్ధి శాఖను తీసుకున్నట్లయితే గతంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైన నాటినుంచి నేటి వరకు ఏనాడు జరగనంత ఎక్కువగా గత సంవత్సరం, ఈ సంవత్సరం రూ.2245కోట్లు కేటాయించి పనిని చేయడం జరిగింది. ఏనాడు లేని విధంగా ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఈ సంవత్సరం రోజుకు సుమారు 12 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇప్పటికే 3.7 లక్షల కుటుంబాలు 100 రోజుల పనిని కూడా పూర్తి చేసుకున్నాయి. అదే విధంగా రైతాంగానికి ముఖ్యంగా గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడుతూ, వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. ఇప్పటికే పెద్దమొత్తంలో మిషన్ కాకతీయ లాంటి కార్యక్రమాలు నాబార్డ్ ద్వారా మార్కెటింగ్ శాఖ వారు పెద్దమొత్తంలో గిడ్డంగుల నిర్మాణం చేస్తున్నప్పటికి రైతాంగానికి అండగా ఉండాలనే ఉద్ధేశ్యంతో ఈ కార్యక్రమం ద్వారా 186 వ్యవసాయ స్టోరేజీ గోడౌన్లను మంజూరు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కొంత మంది మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదే పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం ఈ రోజు తెలంగాణలో 1064 కొత్త అంగన్‌వాడీ భవనాలకు, 1000 కొత్త గ్రామపంచాయతీ భవనాలకు కూడా ఈ పథకం ద్వారా శ్రీకారం చుడుతున్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం త్రాగునీటికి విపరీతమైన ఎద్దడిని ఎదుర్కొంటున్నామన్న మాట వాస్తవం. అందుకే ఈ రోజు త్రాగు నీటి విషయంలో పారిశుద్ధ్యం విషయంలో రాష్ట్రప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉంది కాబట్టి ఒకవైపు మరుగుదొడ్ల నిర్మాణానికి మరోవైపు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా పెద్దమొత్తంలో శ్రీకారం చుడుతున్నాము. గత సంవత్సరం దాదాపు 2.51 లక్షల మరుగుదొడ్లను ఈ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షల మరుగుదొడ్లను ఈ హామీ పథకం ద్వారా నిర్మించబోతున్నాము. గత సంవత్సరం 40వేల ఇంకుడు గుంతలు ఈ కార్యక్రమంలో తీసుకున్నాము. ఈ సంవత్సరం 2లక్షల ఇంకుడు గుంతలు తీయాలని చెప్పి నిర్ణయం తీసుకోవడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రంలో ఎంత గొప్పగా జరుగుతోందంటే మనకు కేంద్రప్రభుత్వం పారదర్శకత విషయంలో, జవాబుదారీతనం విషయంలో, సోషల్ అడిట్‌ను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నాము కాబట్టి సోషల్ ఇన్‌క్లూసివ్‌నెస్ విషయంలో దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక చేసి, జాతీయ ఉపాధి హామీ పథకం సమ్మేళనంలో అవార్డు కూడా తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. ఈ పథకం అమలులో మొత్తం భారతదేశంలోనే నిజామాబాద్ జిల్లాను ఉత్తమ జిల్లాగా గుర్తించి అవార్డు కూడా ఇచ్చారు. కొంసగ్ జిల్లాలోని చెందుర్తి గ్రామాన్ని ఉపాధి హామీ పథకం అమల్లో దేశం మొత్తంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తించి ఒక అవార్డును కేంద్రప్రభుత్వం ఇచ్చింది.

కొందరు సభ్యులు పెన్షన్ల గురించి మాట్లాడారు. గత ప్రభుత్వం 29,10,00మందికి సంవత్సరానికి రూ. 800 కోట్లు ఖర్చు చేసి తెలంగాణలో పెన్షన్స్ ఇస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రస్తుతం 3,61,867 మందికి అంటే దాదాపు 24 శాతం లబ్ధిదారులు పెరిగారని వారికి నేను తెలియజేస్తున్నాను.

4.50 సా. రూ. 800 కోట్లు వారు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 4,700 కోట్లు ప్రతి సంవత్సరం పెన్షన్ల కోసం ఖర్చు పెడుతున్నామని గౌరవ పెద్దలు గుర్తించాలని నేను కోరుతున్నాను. గణాంకాల రూపంలో చూస్తే గతంలో వారు పెట్టిన ఖర్చుకి ఈ రోజు పెన్షన్ల విషయంలో మనం పెడుతున్న ఖర్చుకి 445 శాతం పెరుగుదల ఉన్నదని నేను ఈ సభ ద్వారా పెద్దల దృష్టికి తీసుకు వస్తున్నాను. స్త్రీ నిధి ద్వారా గత ప్రభుత్వంలో 62,500 స్వయం సహాయక సంఘాలకు 417 కోట్ల రూపాయల రుణాలు ఇస్తే ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే ఇప్పటి వరకు 1,19,492 స్వయం సహాయకసంఘాలకు 1,060 కోట్లు మంజూరు చేయడం జరిగింది. 2016-17 సంవత్సరానికి గాను దాన్ని కూడా రెట్టింపు చేసి రెండు లక్షల మహిళా సంఘాలకు దాదాపు రూ. 1,500 కోట్లు మంజూరు చేయడానికి నిర్ణయం తీసుకున్నామని తమరి ద్వారా గౌరవ పెద్దలకు తెలియజేస్తున్నాను.

పంచాయతీ రాజ్ వ్యవస్థ విషయానికొస్తే చాలా మంది పెద్దలు మాట్లాడుతూ, మరింత సమర్థవంతంగా పంచాయతీ రాజ్ వ్యవస్థను వికేంద్రీకరించాలి, బలోపేతం చేయాలని కోరారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న ఒక నిర్ణయం వల్ల గ్రామ పంచాయతీలకు ఖచ్చితంగా మంచి రోజులు వస్తాయి. ఎందుకంటే గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నుండి విడుదల చేసే ప్రతి పైసాను కూడా నేరుగా గ్రామ పంచాయతీలకే విడుదల చేయాలని నిర్ణయం ఏదైతే తీసుకున్నారో దానిని డెఫినెట్‌గా స్వాగతిస్తూ at the same time మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, ఏవైతే నిర్వీర్యం అయిపోతున్నాయని వారు బాధను వ్యక్తం చేశారో వాటిని కూడా కాపాడే ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే పలు మార్లు నివేదించడం జరిగింది. ఎందుకంటే ఒకవైపు బిఆర్‌జిఎఫ్ పోయింది. ఇంకోవైపు గతంలో ఉండే ఈ నిష్పత్తి 70:20:10 గా ఉండేది అది కూడా పోయింది. RGPSA అనే కార్యక్రమం ఒకటి ఉండేది, రాజీవ్ గాంధీ పంచాయతి స్వశక్తి కిరణ్ అభియాన్ అని ఆ కార్యక్రమం కూడా పోయింది. అందుకే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. ఈ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు ఏవైతే ఉన్నాయో వాటిలో కొంత మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు కూడా ఇవ్వాలని కోరాము. ఒకవేళ కేంద్రం ముందుకు రాకపోయినా, వారు మాకు ముందే సూచించిందేమిటంటే మేము కూడా పునరాలోచనలో ఉన్నాము తప్పకుండా ఈ వ్యవస్థను కాపాడుకోవాలి. కాని ఇతర రాష్ట్రాలను కూడా మీరు కలుపుకొని వచ్చినట్లైతే మేము కొంత న్యాయం చేయగలమని కేంద్ర మంత్రి గారు చెప్పారు. ఆ ప్రయత్నం కూడా చేస్తున్నాము.

మార్చిలో ఢిల్లీలో అన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రులతో కూడా మనమే కొంత లీడ్ తీసుకొని ముందుకొచ్చి వారితో కూడా సమావేశం ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. ఈ వ్యవస్థల్ని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, కేంద్ర సహాయాన్ని పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. కాకపోతే కేంద్రం సహకరించినా సహకరించక పోయినా ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక సంఘం ఎస్.ఎఫ్.సి. ద్వారా వచ్చే నిధులలో 67.5 శాతం డైరెక్ట్‌గా గ్రామ పంచాయతీలకు ఇస్తున్నాము. మిగిలిన డబ్బుల్ని మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఇస్తున్నాము. దీన్ని కూడా రివైజ్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అవసరమైతే మండల పరిషత్తులను, జిల్లా పరిషత్తులను కాపాడుకోడానికి ఇందులో గ్రామాలకిచ్చే అమౌంట్‌ను మినిమైజ్ చేసి 50 శాతం మండలాలకి 40 జిల్లా పరిషత్తులకు ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాం. తద్వారా ఈ వ్యవస్థను కాపాడుకొని బలోపేతం చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ జ్యోతి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 2,581 గ్రామాలను వివిధ స్థాయిలలోని ప్రజాప్రతినిధులు అదేవిధంగా జిల్లా స్థాయి అధికారులు రాష్ట్రస్థాయి అధికారులు దత్తత తీసుకోవడం జరిగింది. వాటిని అభివృద్ధి చేసే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీ పాలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్నాం. ఈ రోజు గంగదేవిపల్లి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో 21 ఫంక్షనల్ కమిటీలు వేసుకొని అభివృద్ధి బాటలో పయనిస్తున్నది. ఆదర్శ గ్రామంగా దేశ వ్యాప్తంగా మన్ననలు పొందుతున్నది. అదేవిధంగా ప్రతి పల్లె కూడా గంగదేవపల్లి కావాలని కోరుకుంటున్నాము. ప్రతి గ్రామ పంచాయతీలో 7 ఫంక్షనల్ కమిటీలు మొత్తంగా 61,043 కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం.

ప్రతి పంచాయతి ద్వారా మేము చేసేది ఒకటే ప్రయారిటైజేషన్ అంటే ప్లానింగ్. మన ఊరు మన ప్రణాళికలు గురించి కూడా పెద్దలు

ప్రస్తావించారు. మన ఊరు మన ప్రణాళికలో ఎక్కడికక్కడ ప్లానింగ్ ఎక్సర్‌సైజ్ జరగడం, ప్రజలతో, ఒక పార్టిసిపేటరీ ప్లానింగ్ అప్రోచ్‌లో భాగంగా ప్లానింగ్ చేసుకోవడం, ఎందుకంటే ప్రతి గ్రామం ప్రాధాన్యతలు ఆ గ్రామ అవసరాలను బట్టి ఉంటాయి. వారికే ఆ ప్లానింగ్‌లో వెసులుబాటు కల్పిస్తూ వారికుండే వనరుల లభ్యతను కూడా వారి ముందే పెడుతూ రాష్ట్రప్రభుత్వం ఏ రకంగా ఇస్తోంది, కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా ఇస్తోంది ఇవన్నీ కూడా ఇంటర్‌నల్‌గా రిసోర్సెస్ పెంచుకుంటూ, వారి ముందే పారదర్శకంగా పెడుతూ రాబోయే 5 సంవత్సరాలలో వారికి ఎన్ని రకాల నిధులు రాబోతున్నాయో వారి ముందే పెట్టి ఈ కమిటీల ఆధ్వర్యంలో తద్వారా మనం ప్రజలందరి భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని ఒక మంచి ప్రయత్నం చేస్తున్నాము.

2015 గాంధి జయంతి నాడు రాష్ట్రప్రభుత్వం పల్లెల్లోని పల్లె ప్రజలకు సేవలు అందచేయాలనే ఉద్దేశ్యంతో పల్లె సమగ్ర సేవా కేంద్రాలను ప్రయోగాత్మకంగా ఒక 105 కేంద్రాలలో ప్రారంభించడం జరిగింది. త్వరలోనే మరొక 200 గ్రామాలలో వీటిని ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. అల్టిమేట్‌గా ఈ కార్యక్రమం ద్వారా మేము చేయదలచుకుంటున్నదేమంటే రెవిన్యూ సేవలు, అల్ట్రా బ్యాంకింగ్ కార్యక్రమాలు, మైక్రో ఇన్సూరెన్స్ కార్యక్రమాలు మీ సేవ ద్వారా పొందే కార్యక్రమాలు, ఈ-పంచాయతీ ద్వారా పొందే కార్యక్రమాలు. మొత్తం 5 డిపార్ట్‌మెంట్లకు సంబంధించి 16 సర్వీసులను ఈ పల్లె సమగ్ర సేవా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చాము. త్వరలో మరో 200 కేంద్రాలలో వీటిని ప్రారంభించాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఇ-గవర్నెన్స్ ఇనిషియేటివ్‌లో భాగంగా పంచాయతీలను కూడా ముందు ఉంచాలనే ఉద్దేశ్యంతో కంప్యూటరీకరణ చేస్తున్నాం. అందులో భాగంగా 5,032 గ్రామాలకు మనం ఈ రోజు కంప్యూటర్లను కూడా సమకూర్చుకున్నాం. బ్రాడ్‌బాండ్ కనెక్టివిటీ 789 గ్రామాలకు ఇప్పటికే అందచేశాము. తప్పకుండా మిగతా గ్రామాలన్నిటికి కూడా వీటిని తొందరలోనే అందించే ప్రయత్నాలు చేస్తున్నాం.

గౌరవ పెద్దలు ఏకగ్రీవ గ్రామ పంచాయతీల గురించి కూడా ప్రస్తావించారు. వారు చెప్పింది వాస్తవం. రాష్ట్రంలో 541 గ్రామాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. గతంలో మైనర్ గ్రామ పంచాయతీలకు అంటే 5,000 జనాభా కన్నా తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలకు అప్పటి ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.5,00,000 ఇచ్చేది. 5,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ. 10,00,000 ఇచ్చేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ప్రోత్సాహకాన్ని పెంచి 5,000 జనాభా లోపు ఉన్న గ్రామాలకు రూ. 10,00,000. 5,000 జనాభా కన్నా ఎక్కువ ఉన్న గ్రామాలకు రూ. 15,00,000 గా ఈ బడ్జెట్‌లో పెంచడం జరిగింది. ఈ బడ్జెట్‌లో 45 కోట్ల రూపాయలు గత బడ్జెట్‌లో 9 కోట్ల రూపాయలు మొత్తం కలిపి 54 కోట్ల రూపాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే వాటిని రిలీజ్ చేస్తామని నేను మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

గౌరవ ప్రజాప్రతినిధుల గురించి చెప్పాలంటే, ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నిజంగా వారికి గౌరవం ఉంది కాని దానికి తగ్గస్థాయిలో గౌరవ వేతనం లేదు. ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ రోజు మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో చాలా పెద్ద మొత్తంలో వారి గౌరవ వేతనాన్ని కూడా పెంచాము. గతంలో జిల్లా పరిషత్తు ఛైర్మన్‌కు నెలకు రూ.7,500 గౌరవ వేతనం ఉంటే ఈరోజు దాన్ని పెంచి లక్ష రూపాయలు చేసుకున్నాము. జిల్లా పరిషత్ సభ్యులకు, జడ్.పి.టి.సి.లకు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులకు గతంలో రూ. 2,250, రూ. 1,500 ఉంటే దాన్ని పెంచి నెలకు రూ. 10,000 చేశాము అధ్యక్ష. ఎం.పి.టి.సి.లకు రూ. 750 సర్పంచులకు రూ. 1,000 నుంచి 1,500 గౌరవ వేతనం ఉంటే ఈరోజు దాన్ని రూ. 5,000 చేశామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో వారికి కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి దాదాపుగా రూ. 130 కోట్లు కేటాయించడం మాత్రమే కాకుండా ఈ రోజు ఆ గ్రామ పంచాయతీ భవనాలను కూడా గ్రామ సచివాలయాలుగా అన్ని హంగులతో కూడిన ఒక నిర్మాణాన్ని చేయాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం రూ.10,00,000 కేటాయిస్తే ఈ రోజు ఆ మొత్తాన్ని రూ. 13,00,000 పెంచారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో ఆ గ్రామాలు కనుక కాంట్రిబ్యూట్ చేస్తే, వారు మేము కూడా ఒక పది లక్షల రూపాయలు ఇస్తామని ముందుకు వస్తే దానికి మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ముఖ్యంగా మండల కేంద్రాలలో కూడా ఈ కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఈ రోజు పంచాయతీ రాజ్‌వ్యవస్థను బలోపేతం చేసే క్రమంలో చాలా రకాల కార్యక్రమాలను తీసుకొని ముందుకు వెళుతున్నాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే గతంలో ఏనాడు లేని విధంగా

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ఒక పద్ధతి ప్రకారం రాష్ట్రంలోని 68 అర్బన్ లోకల్ బాడీస్ ఏవైతే ఉన్నాయో నగర పంచాయతీలు కానీ మున్సిపాలిటీలు కానీ అదే రకంగా హైదరాబాద్ నగరమున్సిపాలిటీగాని వీటన్నింటికి కూడా ఈరోజు ఒక ఆలోచనతో ఒక ప్రణాళికతో ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసి, ఆ సబ్ కమిటీ ద్వారా ఒక నివేదికను తెప్పించుకొని ఆ నివేదికను తు.చ. తప్పకుండా అమలు చేసే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాము అధ్యక్ష. అందులో భాగంగానే గౌరవముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా గతంలో ఏనాడు లేని విధంగా బడ్జెట్ లోనే నేరుగా కార్పొరేషన్‌లకు డబ్బులు కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని 6 కార్పొరేషన్‌లు ఏవైతే ఉన్నాయో అందులో హైదరాబాద్‌ను మినహాయిస్తే, వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ తరువాత అంతే ప్రాముఖ్యం గల పట్టణం కాబట్టి వరంగల్ కార్పొరేషన్‌కు రూ. 300 కోట్లు మిగతా 4 కార్పొరేషన్‌లు, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండాలకు కూడా రూ. 100 కోట్ల చొప్పున, మిగతా అన్ని మున్సిపాలిటీలకు కూడా కేంద్ర ప్రభుత్వం అమృత్ ద్వారా 12 పట్టణాలకు కొంత చేయూతను ఇస్తోంది. అదీకాక మిగతా నగర పంచాయతీలకు గాని మున్సిపాలిటీలకు గాని రూ. 500 కోట్లను ఈ బడ్జెట్ లో కేటాయించడం జరిగింది.

స్వచ్ఛ భారత్ గురించి, స్వచ్ఛ తెలంగాణ గురించి శ్యానిటేషన్ గురించి గౌరవ పెద్దలు మాట్లాడారు. ఈ రోజు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ అని కేవలం నినాదాలకే పరిమితం కాకుండా ఒక ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఏవిధంగా స్వచ్ఛ తెలంగాణను తీసుకున్నామో 600 చదరపు కిలో మీటర్లు గల గ్రేటర్ హైదరాబాద్‌ను 400 యూనిట్లుగా విభజించుకొని ఒక పద్ధతి ప్రకారం రూ. 200 కోట్లు పై చిలుకు కేటాయించుకొని ముందుకు వెళుతున్నాము. ఈ రోజు చెత్త సేకరణ విషయంలో ఏ నగరంలో కూడా చేయని విధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వమే పూనుకొని ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రతి కుటుంబానికి రెండు బిన్‌ల చొప్పున 21 లక్షల కుటుంబాలకు ఇంటింటికి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయడానికి బిన్స్ ఇవ్వడమే కాకుండా.....

5.00 సా. ప్రైమరీ ట్రాన్స్‌పోర్టేషన్ కోసం 2500 ఆధునికమైన ఆటో ట్రాలీలను కొనుగోలు చేయడం జరిగింది. వాటినికూడా డిప్లై చేస్తున్నాము. ఇంకా చాలామంది చాలా విషయాలు చెప్పారు. ఈ రోజు భారతదేశం మొత్తంలోనే హైదరాబాదును మోడల్ పట్టణంగా నిలిపే ప్రయత్నం చేయబోతున్నాము. స్వచ్ఛ భారత రాంకింగ్‌లో 979వ స్థానంలో ఆనాడు నిలిచిన హైదరాబాదు, ఈ ప్రభుత్వం చేసిన ప్రయత్నం వల్ల ఈ సంవత్సరం 19వ స్థానానికి వచ్చాము. కాని దానితో మేము సంతృప్తిగా లేము. తప్పకుండా టాప్1 , 2, 3లో ఉండాలని గట్టి ప్రయత్నం చేస్తున్నాము.

ఇంకా చాల మంది పెద్దలు మాట్లాడారు. ముఖ్యంగా జీవన్ రెడ్డిగారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ఖాళీలు చాలా ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1778 గ్రామ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం పంచాయతీ క్లస్టర్లు 5080 . ఇందులో 1778 ఖాళీలు మొన్ననే ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసి వాటన్నిటినీ పూర్తి చేయాలని మాకు ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా ఇంటర్నల్ ప్రమోషన్స్ ద్వారా కొంత, రిక్రూట్‌మెంట్ ద్వారా మిగతావి రాబోయే ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని తమరి ద్వారా తెలియ చేస్తున్నాను.

అదేరకంగా గ్రామాలలో గ్రామ జ్యోతి కార్యక్రమం ద్వారా, ఫంక్షనల్ కమిటీలు ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్రప్రభుత్వం తన నిధులతో ప్రతి పెయ్యి జనాభాకు ఒక సైకిల్ రిక్షాను అందచేసి, తద్వారా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెయింటెయిన్ చేసే విధంగా 25000 ట్రైసైకిల్ రిక్షాలను కొనుగోలు చేశాము. త్వరలోనే గ్రామాలకు డిస్ట్రిబ్యూట్ చేస్తామని తమరి ద్వారా తెలియ చేస్తున్నాను. జీవన్ రెడ్డిగారు ఒక సూచన చేశారు. శానిటేషన్‌లో గ్రామ పారిశుద్ధ్యం విషయంలో పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు లేవని, దానిని సరిగాతో అనుసంధానం చేస్తే , కొంత లాభం జరిగే అవకాశం ఉంటుందన్నారు. విలువైన సూచన. కేంద్ర ప్రభుత్వం చట్టం అది. ఏ మాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా చేస్తాము.

పార్ట్‌టైమ్ స్వీపర్లకు సంబంధించి ఇతరత్రా చెప్పారు. వాటన్నిటికీ సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మా ముఖ్య కార్యదర్శిగారి ఆధ్వర్యంలో కమిటీని వేశాము. అందులో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ గారు కూడా ఉన్నారు. వారు చర్చించిన పిదప దాని ఆధారంగా నివేదిక ఇవ్వబోతున్నారు. తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము. చాలా వరకు ఈ నోగాలో వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. వేతనాలు చెల్లించడం లేదనే మాట కరక్టు కాదు. కొన్ని చోట్ల కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం . తప్పకుండా ఎక్కడైనా స్పెసిఫిక్ కేసు ఉంటే, దానిని నా దృష్టికి తీసుకువస్తే సవరిస్తామని తెలియ చేస్తున్నాను.

"ఫినో" వ్యవస్థకు సంబంధించి , వారి మీద క్రిమినల్ కేసులు ఉన్నాయి. డబ్బులు కూడా రికవరీ చేసామని, ఆ వ్యవస్థను మీరు ఎందుకు తీసుకురాబోతున్నారని అడిగారు. ఆ వ్యవస్థ ఇప్పుడు అమలులో లేదు. నేరుగా మనం మూడు వ్యవస్థలలోకి వెళ్లాము. డైరెక్టుగా పోస్టు ఆఫీసుల ద్వారా, బ్యాంకుల ద్వారా, డబ్బులు జమ చేయడం, పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామ గ్రామాన మాన్యువల్‌గా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. ఫీనో వ్యవస్థ అనేది ప్రస్తుతం అమలులో లేదు. ఆ విషయం ద్వారా తమరి ద్వారా విజ్ఞప్తి చేయదలచుకున్నాను.

ప్రస్తుతం కరువుతో ఇబ్బంది పడుతున్నాము. కరువు గురించి, త్రాగునీటి ఎద్దడి గురించి మాట్లాడుతున్నాము. పది సంవత్సరాల లెక్కలు నా దగ్గర ఉన్నాయి. ఎండాకాలంలో సిఆర్ఎఫ్, నాన్ సిఆర్ఎఫ్ జోలికి పోను. గతంలో ఏనాడు లేనంతగా, పెద్ద మొత్తంలో దాదాపు 250 కోట్లు, ఈ సంవత్సరం దాదాపు రూ.329 కోట్లు ఇప్పటికే విడుదల చేశాము. ఇంకా అవసరం అయితే కూడా తప్పకుండా త్రాగునీటి కోసం విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియ చేస్తున్నాను.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే చాలా విషయాలు ఉన్నాయి. సమయం ఎక్కువ లేదు. చాలా మంది మంత్రులు మాట్లాడాలి. క్లారిఫికేషన్లకు సమయం ఇస్తారని అనుకుంటున్నాను. స్మార్ట్ సిటీ విషయంలో చిన్న వివరణ ఇవ్వాలి. హైదరాబాద్‌ను స్మార్ట్‌సిటీల నుండి ఎందుకు తొలగించారని అడిగారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న స్మార్ట్‌సిటీల విధానం వాస్తవానికి లోపభూయిష్టంగా ఉంది. స్మార్ట్‌సిటీ విధానంలో వారు ఎంచుకున్న ప్రాతిపదిక ఏమిటంటే 98 పట్టణాలను ఎంపిక చేశారు. అందులో ఢిల్లీ ఉంది, అక్కడ 5 కోట్ల జనాభా ఉంది. హైదరాబాదులో ఒక కోటి జనాభా ఉంది, కాకినాడ కూడా స్మార్ట్ సిటీ లిస్టులో ఉంది. అక్కడ 8 లక్షల జనాభా ఉంది . కేంద్ర ప్రభుత్వం పట్టణానికి రూ.100కోట్లు సంవత్సరానికి ఇస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో ఉత్తరం వ్రాశారు. మన పట్టణాభివృద్ధి శాఖామంత్రికి చెప్పింది ఏమిటంటే ఒకే పద్ధతిలో అన్ని పట్టణాలను చూడడం కరక్టు కాదు. కొన్ని సిటీలను మెట్రోలుగా గుర్తించి స్మార్ట్‌మెట్రోలని, కొన్ని కార్పోరేషన్లను స్మార్ట్‌కార్పోరేషన్స్, ఎ-1 సిటీలుగా కొన్నిటిని గుర్తించి స్మార్ట్ ఎ-1సిటీలుగా గుర్తించి , నిధులు కూడా అదే పద్ధతిలో ఇచ్చేలా చేయాలని కోరారు. ఎందుకంటే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ దాదాపు రూ.5వేల కోట్లు ఉన్నది. జిహెచ్ఎమ్‌సికి రూ.100కోట్లు ఏమూలకు సరిపోతాయి, కరీంనగర్‌లాంటి పట్టణానికి ఇస్తే బాగుంటుందన్నారు. వరంగల్‌కు, కరీంనగర్‌కు ఇస్తే ఆ పట్టణాలకు అయినా న్యాయం చేశామన్న ఉద్దేశ్యం తప్ప వేరే ఉద్దేశ్యము కాదు. కేంద్ర ప్రభుత్వాన్ని మొన్న మంత్రిగారిని కలిసినప్పుడు ఈ విషయం వారి దృష్టికి తీసుకువచ్చాను. హైదరాబాదు పట్టణానికి ఏమైనా చేయదలచుకుంటే సంవత్సరానికి రూ.1500కోట్ల నుండి రూ.2000కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాము. వారు ఇంకా స్పందించలేదు.

హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన గురించి అడిగారు. వారికి ఏ అనుమానం అవసరం లేదు. కూకట్‌పల్లి నాలా డైవర్షన్ పూర్తి అవడంతో హుస్సేన్ సాగర్‌లోకి మురుగు నీరు రాకుండా అడ్డుకట్ట వేయబోతున్నాము. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ చివరి నాటికి మురుగునీరు రాకుండా ముందుగా అడ్డుకట్ట వేయబోతున్నాము. దానిని ప్రక్షాళన చేసి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియ చేస్తున్నాను. గౌరవ సభ్యులు కొంతమంది కొన్ని సూచనలు చేశారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్‌లను రివైజ్ చేయాలని, రోడ్ల మీద ఉన్న ప్రార్ధనా మందిరాలను, మసీదుల విషయంలో అన్ని పార్టీలను, అన్ని మతాల మత పెద్దలను పిలిపించి మాట్లాడమన్నారు. తప్పకుండా మంచి ఆలోచనలు. స్ట్రీట్ వైడెనింగ్, హాకర్ జోన్ విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటాము. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండాలంటే ఆ విషయంలో నిర్ణయం తీసుకుంటాము. అదే రకంగా చాలా చోట్ల ముఖ్యంగా మున్సిపాలిటీలలో సమన్వయ లోపం వల్ల , అధికారుల మధ్యన కొంత ఇబ్బంది అవుతుందని కొంతమంది సభ్యులు చెప్పారు. జాయింట్ వర్కింగ్ గ్రూప్స్ ఏర్పాటు చేస్తాము. మున్సిపల్ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు, ఎనర్జీ అధికారులు రెవిన్యూ యంత్రాంగంతో జాయింట్ వర్కింగ్ మీటింగ్ ఏర్పాటు చేస్తా ఉన్నాము. తద్వారా ఈ సమన్వయం లోపం లేకుండా చేయాలని చూస్తున్నాము.

జాఫర్ హుస్సేన్‌గారు చాలా ప్రశ్నలు అడిగారు. ఈ సంవత్సరం హైదరాబాదు పట్టణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించి అడిగారు. దానికి సంబంధించి చాల పెద్ద మొత్తంలో హైదరాబాదు పట్టణంలో చాలా కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. వెయ్యి వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ఏర్పాటు చేయబోతున్నాము. కొత్త బోర్ వెల్స్ ఎక్కడ అవసరమైతే అక్కడ వేస్తాము, డంపర్స్ సరిపడా సంఖ్యలో లేవన్నారు, వాటికి సంబంధించి ట్రాన్స్‌పోర్టేషన్ పెరిగిన తరువాత ఆ సంఖ్య అంత అవసరం లేదని ఒక అభిప్రాయం ఉంది. అవసరమైతే వాటిని పెంచడానికి సిద్ధంగా ఉన్నాము. మోడ్రనైజేషన్ ఆఫ్ ఫ్లీట్ గురించి చెప్పారు. 30 సంవత్సరాల పైబడ్డ వాహనాలు, వాటి వల్ల ఈ రోజు వందల కోట్ల డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయో వాటిని

అరికట్టడానికి ఈ పాత వాహనాలను ఫేజవుట్ చేయబోతున్నాము. ఇది కేవలం హైదరాబాదులోనే కాక అన్ని మున్సిపల్ కార్పోరేషన్స్‌లో చేయాలని నిర్ణయం తీసుకున్నాము. వారొక మంచి సూచన చేశారు. అధికారులను ఎంపవర్ చేయండి, డీసెంట్రలైజ్ చేయండి, వారికి పవర్స్ పెంచమన్నారు. నిన్న తీసుకువచ్చిన మున్సిపల్ చట్టం ద్వారా స్టాండింగ్ కమిటీలకు, కమీషనర్‌గారికి, మరి కొంత మందికి అధికారులు పెంచాము. వారు చెప్పిన విధంగా జోనల్ కమీషనర్‌లకు రూ.20లక్షలు, డిప్యూటీ కమీషనర్లకు రూ. 10 లక్షలు లిమిట్ ఏదైతే ఉందన్నారో, తప్పకుండా పెంచుతామని తెలియ చేస్తున్నాను.

Slaughgter Houses کے بارے میں آپ نے کہا۔ اس کے لئے ہم لوگ already permission بھی دے دئے، ہی اوبھی نکل گیا، چاروں Slaughter Houses شروع ہو جائیں گے۔ اس کے علاوہ چکی چرلہ کے بارے میں آپ نے جو بات کی اس کی بھی ہم لوگ بہت جلد شروعات کریں گے، یہ آپ کو میں بھروسہ دیتا ہوں۔ آپ نے door اور street namings numbers کے بارے میں بات کی۔ اس کے بارے میں بھی ہم لوگ سوچ رہے ہیں، بہت ہی جلد اس کے لئے ہم کوشش کریں گے۔

హైదరాబాదులో ఎల్ఇడి లైట్ల విషయంలో హైదరాబాదులోని వీధి దీపాలు 3.5 లక్షలున్నాయి. త్వరలోనే హైదరాబాదులో ప్రతి వీధి దీపాన్ని ఎల్ఇడిగా మార్చబోతున్నామని తెలియ చేస్తున్నాము. స్లాటర్ హౌస్

5.10 సా. అదే విధంగా గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, శాశ్వత ఆస్తులు "నేగ" ద్వారా సృష్టించాలని అన్నారు, ఆ విషయమై నేను ఇప్పటికే చెప్పాను. బీడీ కార్మికులకు సంబంధించి చెప్పారు. బీడి కట్టల మీద పురై గుర్తును తొలగించడానికి ముందుకు రావాలని అన్నారు. ఇది మా పరిధిలో ఉన్న అంశం కాదు, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశం అధ్యక్షా. శాసనసభలో అన్ని పక్షాలు సమర్థిస్తే కనుక మనం ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. మిషన్ భగీరథ పథకానికి సంబంధించి పాత స్కీమ్స్ ఏమవుతాయని అడిగారు. మిషన్ భగీరథ అనేది ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమం అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి కాదు, పాలుమార్లు చెప్పారు. మా ప్రతిష్ట, పార్టీ ప్రతిష్ట, మనందరి భవితవ్యం దానితో ముడిపడింది అధ్యక్షా. చాలా ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఈ కార్యక్రమంలో, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, గతంలో వచ్చిన స్కీమ్స్ అన్నింటినీ ఇంటిగ్రేట్ చేసుకుంటూ, వాటిని అప్‌గ్రేడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాము. గతంలో 40 ఎల్‌పీసీడీలు, 30 ఎల్‌పీసీడీలు, 25 ఎల్‌పీసీడీలు ఇచ్చిన స్కీమ్స్ కూడా ఉన్నాయి. వాటిని ఇంటిగ్రేట్ చేసుకుంటూ, వాటి ఓ అండ్ ఎంను ఇందులో కలుపుతూ, అయిదు సంవత్సరాలు కాదు, పది సంవత్సరాలు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌ని పెట్టుకోవడం జరిగింది. ఓ అండ్ ఎంకు సంబంధించి ఏ నిర్మాణ సంస్థలు ముందుకు వస్తాయో, వాటికే బాధ్యతలు ఇవ్వబోతున్నాము. ఎందుకంటే ఒకసారి నిర్మాణం చేసి బయట పడిపోవాలని అనుకోకుండా, పది సంవత్సరాలు ఈ స్కీమ్‌ను మెయింటెయిన్ చేసే విధంగా ఉంటేనే జవాబుదారీతనం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఆ బాధ్యతను వారికిచ్చాము. పేక్‌సెట్‌లో ఏదో లేఅవుట్‌లో ఎవరో నా ఫోటో వాడుకున్నారని వారు చెప్పారు. రోజుకు చాలా మంది, చాలా మందితో ఫోటోలు దిగుతుంటారు. ఒక విషయాన్ని నేను వారికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను. స్పెసిఫిక్ ఇష్యూ ఏమైనా ఉంటే, అందులో ఎవరు ఉన్నా, ఎవరి ప్రమేయం ఉన్నా, వంద శాతం కఠినంగా శిక్షిస్తామని, కఠినంగా వ్యవహరిస్తామని వారికి ఈ సందర్భంగా ఆన్ రికార్డ్ చెబుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సభ్యుల ఆమోదంతో ఈ డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఓపిక నశించినట్టుంది. ఈ శాఖకు సంబంధించి ఎక్కువ మంది స్పందించలేదంటే ఈ శాఖా పరంగా కార్యక్రమాలు, ప్రజలకు అనుకూలంగా జరుగుతున్నాయని, మిగతా రాజకీయ పార్టీలు అనుకున్నట్లుగానే నా పర్‌ఫార్మెన్స్ ఉందని భావించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా పెద్దఎత్తున ప్లాన్ చేసుకున్నాము. కొత్త రాష్ట్రం కొత్త పుంతలు తొక్కాలని ఆలోచించాము. మొదట సంవత్సరం కొంత ఆలస్యం అయ్యింది. స్పెసిఫికేషన్స్, టెక్నాలజీ, ప్లాంట్స్, మెషినరీ అన్నీ మార్చాము. కొత్త రాష్ట్రంలో నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము కాబట్టి అర్థవంతంగా రహదారులుండాలని అనుకున్నాము. జిల్లా కేంద్రాలకు నాలుగు లైన్ల రోడ్లు వెయ్యాలని అనుకున్నాము. మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు డబుల్ లైన్ రోడ్లు వెయ్యాలని, టెంపుల్స్‌కి, టూరిస్ట్ ప్లేసెస్‌కి డబుల్ లైన్ రోడ్లు వెయ్యాలని అనుకున్నాము. అందుకు పెద్దఎత్తున నిధులు కేటాయించుకోవడం జరిగింది. పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. అన్ని నియోజకవర్గాలలో కూడా ప్రజలు చూస్తున్నారు. రూ.రోడ్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు అనేక దఫాలుగా కేంద్రప్రభుత్వంతో సంప్రదించారు. ఈ ఒక్క సంవత్సరంలోనే 1853 కి.మీ మేరకు రోడ్లను జాతీయ రూ.రోడ్లుగా చెయ్యడానికి సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది. ఈ నెలాఖరికి గెజిట్ పబ్లికేషన్ చేసే అవకాశం ఉంది. గెజిట్ రాగానే, డీపీఆర్ తయారుచేసి కేంద్రప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి ....

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సాయంత్రం 5.00 అయ్యింది. మంత్రులు చాలా విషయాలు చెప్పాలని అంటున్నారు. మాకు కూడా చాలా అడగాలని ఉంది. అందుకు నాలుగైదు గంటలు పడుతుంది. చాలా మంది వెళ్లిపోయారు. నెక్స్ట్ డే కి డిబేట్‌ను కంటిన్యూ చెస్తే బాగుంటుంది. ముఖ్యమైన పద్దులు కాబట్టి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంక ఓపిక లేదు. ఇది మా సభ్యుల అభిప్రాయం కూడా. ఊళ్లకు వెళ్లాలని అంటున్నారు.

శ్రీ టి. హరీష్ రావ్ : సార్, తొందరగా ముగిద్దాము. మనం ఒక మంచి సాంప్రదాయం పెట్టుకున్నాము. ఏ రోజు పద్దులు ఆ రోజు ముగించుకుందామనుకున్నాము. మొత్తం పద్దులపై సభలో చర్చ జరగాలని సభా నాయకుడి ఆలోచన. గిలిటన్ చేయకూడదని మా సాంప్రదాయం. మేము ఎక్కువ టైం తీసుకోము. క్లుప్తంగా మా సమాధానం చెబుతాము. ఆరు గంటలకల్లా ముగిద్దాము. దయచేసి సహకరించండి.

శ్రీ కె. జానారెడ్డి : వీలు కాదు మంత్రి గారు అర్థం చేసుకోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ప్రతిపక్ష సభ్యులను క్లారిఫికేషన్స్ అడగమనండి. మేము పుస్తకాలు వాళ్లకి సమర్పించాము. మేము కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. వాళ్లకు అనుమానాలుంటే అడగమనండి, పద్దులు పాస్ చేసుకొని వెళ్తే బాగుంటుంది.

శ్రీ టి. హరీష్ రావ్ : అధ్యక్షా, వాస్తవానికి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకి సంబంధించి చాలా విషయాలు చెప్పవలసి ఉన్నప్పటికీ సభ్యులందరి కోరిక మేరకు ప్రత్యేక చర్చకు సంబంధించి సభా నాయకుడు గారు ఒకటి, రెండు రోజుల్లో ప్రధానమైన చర్చను పెట్టబోతున్నారు. ఆ సందర్భంగా అన్ని విషయాలు మాట్లాడదాము. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే, తెలంగాణ ఉద్యమంలోని మొదటి ట్యాగ్‌లైన్‌లోని మొదటి పదం నీళ్ల అధ్యక్షా. నీళ్ల కోసమే తెలంగాణ రాష్ట్రం గురించి పోరాడాము. ఏ కలలైతే తెలంగాణ ప్రజలు కన్నారో, ఆ కలలను సాకారం చెయ్యడం కోసం, గోదావరి నీళ్లను, కృష్ణా నీళ్లను తెలంగాణ పంట పొలాలకు మళ్లించాలని, దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ రాష్ట్రం ప్రభుత్వం చేయని సాహసాన్ని మన ముఖ్యమంత్రి గారు చేశారు. ఇరిగేషన్ శాఖకు రూ. 25,000 కోట్లు కేటాయించారంటే, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో, కొత్త ప్రాజెక్టులను పూర్తి చేసే విషయంలో ప్రభుత్వానికి ఎంత కమిట్‌మెంట్ ఉందో గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. డీటెయిల్స్‌లోకి నేను వెళ్లడం లేదు. కొంత కాలం ప్రాబ్లమ్ వచ్చింది. యుపీఏ ప్రభుత్వం పోతూ పోతూ, కొత్త ల్యాండ్ అక్విజిషన్ చట్టం తెచ్చింది. ఆ చట్టంతో అన్ని శాఖలలో కూడా ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి స్తబ్ధత వచ్చింది. కొత్తగా వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం ఎలేవీ యాక్ట్‌లో ఆర్డినెన్స్ ఇవ్వడం, అది రాజ్యసభలో పాస్ కాకపోవడం, మళ్లీ ఆర్డినెన్స్ ఇవ్వడం వల్ల దాదాపు రెండు సంవత్సరాల విలువైన సమయం వృధా అయ్యింది. ఎల్.ఏ యాక్ట్‌లో స్పష్టత లేకపోవడం వల్ల అనుకున్నంత ప్రగతిని ఇరిగేషన్ ప్రాజెక్టులలో సాధించలేకపోయాము. నాలుగైదు మాసాల క్రితం ప్రభుత్వం స్పష్టత తెచ్చుకొని, భూసేకరణ కోసం, ఎలేవీ యాక్ట్ కంటే మెరుగైన కాంపెన్సేషన్ ఇవ్వడానికి ఎలేవీ యాక్ట్‌లో ఉన్న ప్రొవిజన్‌కి అనుగుణంగా జీఓ తెచ్చుకొని, ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్‌ను వేగవంతం చేసుకొని ముందుకెళ్తున్నాము. గత ప్రభుత్వం హయాంలో పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో జీఓ నెం. 13 తీసుకొచ్చి, దానిని అబయెన్స్‌లో పెట్టారు. అది ఇస్తే కాని మేము పనులు చెయ్యమని ఎక్కడికక్కడ కాంట్రాక్టర్లు ఆగిపోయిన సంగతి సభ్యులకు తెలుసు. దాని మీద కేబినెట్ సబ్ కమిటీ వేసి, చర్చించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. అందువల్ల ఇప్పుడు కొంతమంది పెండింగ్ ప్రాజెక్టులను కంప్లీట్ చేయడానికి ముందుకు వచ్చారు. జీఓ నెం.13 వచ్చిన తరువాత కూడా కొంత మంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ రావడం లేదు. వాళ్ల విషయంలో గట్టి ప్రయత్నం చేస్తున్నాము. ఇది వర్కింగ్ సీజన్ కదా, పనులను రెండు,మూడు నెలలో పూర్తి చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకవేళ వారు ముందుకు రాకపోతే, జూలై తరువాత, వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, టర్మినేట్ చేసి, ఫ్రెష్‌గా టెండర్లు పిలిచి ముందుకు వెళ్తాము. కొత్త టెండర్లు పిలిస్తే సమయం వృధా అవుతుంది, రేట్లు పెరుగుతాయి. సమయంతోబాటు లిటిగేషన్ కూడా వస్తుంది. వీలైనంతవరకూ, వారిని, ఒప్పించి, మెప్పించి, బెదిరించి వాళ్లతో పని చేయించే ప్రయత్నం చేస్తాము. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ మీరు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పెండింగ్ ప్రాజెక్టులను, సుమారు 23 ప్రాజెక్టులను పూర్తి చెయ్యడానికి దాదాపు రూ. 15,600 కోట్లు అవసరం అవుతాయి. తద్వారా 25 లక్షల ఎకరాల ఆయకట్టు సాధించడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. దానికి అవసరమైన బడ్జెట్‌ను మేము కేటాయించాము. మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల విషయమై స్వయంగా మా అడ్వైజర్ విద్యాసాగర్ రావు గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ జోషీ గారు ప్రతి వారం, ప్రతి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబ్ నగర్ కలెక్టరేట్‌లో మీటింగ్ పెట్టించి వీక్ టు వీక్ రెవ్యూ చేస్తున్నారు. ఎంత పని జరిగింది, ఎంత భూసేకరణ జరిగింది అని తెలుసుకుంటూ, ఇబ్బందులను పరిష్కరిస్తూ పూర్తి స్థాయిలో జూలైనాటికి ఎంతవీలైతే

అంత పూర్తి చేసి నీళ్లు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.

5.20 సా. నేను మీ సహకారం కూడా కోరుతున్నాను. అదే విధంగా గౌరవసభ్యులందరి సహకారం కూడా కావాలి. ప్రాజెక్టు పూర్తి కావాలంటే అనేక సమస్యలుంటాయి. ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల పూర్తి సహకారం ఉంటేనే అనుకొన్న విధంగా ప్రాజెక్టులు పూర్తిచేసుకొనే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఏ కార్యక్రమం చేపట్టినా, అధికారపక్ష సభ్యుల నియోజకవర్గాలకు ఇవ్వాలని, ప్రతిపక్ష పార్టీ సభ్యుల నియోజకవర్గాలకు ఇవ్వకూడదనే విధానం లేకుండా చేస్తున్నారు. చెరువుల పునరుద్ధరణ పథకం కింద ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలంలోని చెరువులను తీసుకొని బృహత్తరమైన కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది. ఈ పథకం గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి ప్రశంసలు వస్తున్నాయో మీ అందరికీ తెలియనిది కాదు. నేను ఆ విషయాలలోకి లోతుగా వెళ్లడంలేదు కానీ కొంతమంది సభ్యులు రీ-ఇంజనీరింగ్ విషయంలో మాట్లాడారు. వారు చెప్పినది కొంతవరకు తప్పని చెప్పక తప్పడంలేదు. ఎందుకంటే గతంలో వారు ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు కాబట్టి నేను అనక తప్పడం లేదు. మేం ఈ ప్రాజెక్టు కట్టామని, ఆ ప్రాజెక్టు కట్టామని భట్టి విక్రమార్కగారు చెప్పారు. ఎస్సారెస్పీ-2 గురించి చెప్పారు. దానిలో నీరు ఉందా? ఎస్సారెస్పీ-2లో నల్గొండ, ఖమ్మం, వరంగల్లు జిల్లాలకు ఒక్కరోజు కూడా నీరు వచ్చిన పరిస్థితి లేదు. వాటిలో నీరు పారించేందుకు మాత్రమే రీడిజైనింగ్ తప్ప దానిలో మరేమీ లేదు. మిడ్‌మానేరులో కూడా ఏడు సంవత్సరాల నుంచి ఇరికించి వేస్తే బయటికి పడలేక ప్రతి రోజూ నేను మానిటర్ చేస్తున్నాను. మిడ్‌మానేరులో ఎంతవరకు ఎత్తు పెరిగింది, ఎంత కాంక్రీట్ వేశారని ప్రతి రోజూ మానిటర్ చేస్తూ ప్రభుత్వం ఆసక్తి చూపించి ప్రాధాన్యతా క్రమంలో పెట్టి చేస్తున్నది. కాంతనపల్లి ప్రాజెక్టులో భాగంగా గిరిజనులకు చెందిన 11వేల ఎకరాల భూమి, 12 గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్న పరిస్థితి ఉంది. గ్రామాలు ముంపు కారాదని అనేక పోరాటాలు ఉద్యమాలు జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టును కొంత ముందుకు జరిపి, గ్రామాలు ముంపుకు గురికాకుండా, ఆర్ అండ్ ఆర్ వ్యయం, పునరావాసం కోసం ఎక్కువ వ్యయం లేకుండా అదే ఖర్చుతో బ్యారేజ్ నిర్మించడంకోసం రీడిజైన్, రీఇంజనీరింగ్ చేశాం తప్ప ఇందులో వేరే ఉద్దేశం ఎంత మాత్రం లేదని మనవి చేస్తున్నాను. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులలో ఒకవైపు అటవీ భూమి సమస్య ఉంది. ఇందాక భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసిలో మేం టన్నెల్ తెచ్చాం, వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ తెచ్చామని చెప్పారు. వారేమి క్లియరెన్స్ తెచ్చారు? క్లియరెన్స్ నిజంగా వచ్చి ఉంటే సమస్య ఉండకపోయేది. టిబిఎం పెడితే నెలకు కేవలం అర కి.మీ.వరకు మాత్రమే పని జరుగుతున్నది. ఇప్పటికి ఎన్ని సంవత్సరాలైనది, ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఆ సమస్యలు ఇక్కడ రాకూడదనే ఉద్దేశంతో వైల్డ్‌లైఫ్ నుంచి బయటకి తీసుకురావాలనే ఉద్దేశంతో కొంత, రుద్రంకోట వద్ద ఆరు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలపడంతో అటువైపు జరిగింది. కానీ హెడ్ పక్క రాష్ట్రంలో పెట్టి ఆ ప్రాజెక్టు నడపాలంటే కష్టమవుతుంది కనుక మన రాష్ట్రంలో నీటి లభ్యత పెట్టుకొని పక్క రాష్ట్రం మీద ఆధారపడకూడదనే ఉద్దేశంలో చేస్తున్నాం. నాలుగు లక్షల ఎకరాలకు నీరు పారాల్సిన ప్రాజెక్టులో అర టీఎంసీకి రిజర్వాయర్ పెట్టారు. ఆ విధంగా చేసే అర టీఎంసీ నీటితో నాలుగు లక్షల ఎకరాలకు నీరు పారుతుందా? ప్రాక్టికల్‌గా చాలా సమస్యలు వస్తాయి. దానిని 12.308 టీంసీలకు రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడంతోబాటు ఆయకట్టు కూడా 5 లక్షల ఎకరాలకు పెంచాం. ముందుగా నిర్దేశించిన నాలుగు లక్షల ఎకరాలు మన రాష్ట్రానికి మాత్రమే కాదు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఆరు మండలాలతోబాటు ఇతర ప్రాంతాలకు కూడా నీరు పారుతుంది. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు నీరందించడంకోసం, ఆ జిల్లాలో కరవును పారద్రోలడంకోసం రీఇంజనీరింగ్ తప్ప ఇందులో వేరే ఉద్దేశం లేదు.

ప్రాణహిత రీఇంజనీరింగ్‌లో కూడా చాలా మంది సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. అవన్నీ చెప్పాలంటే నాకు కొంత గంట పడుతుంది కానీ నేను డీటైల్స్‌లోకి వెళ్లడంలేదు. కానీ వాటిపై మరలా కూలంకషంగా చర్చిద్దాం కానీ ప్రస్తుతం క్లుప్తంగా చెబుతాను. ప్రాణహిత ప్రాజెక్టులో మేం చెప్పే విషయం మాత్రమే కాదు, కేంద్ర జలసంఘం మనకు లేఖ రాసి రెండు విషయాలు చెప్పింది. మీరు రిజర్వాయర్లు కట్టకుండా 16 లక్షల ఎకరాలకు నీరు రాదని చెప్పింది. ఆ ప్రాజెక్టును మనం ఉద్దేశించింది కేవలం 11టీంసీలకు. 16 లక్షల ఎకరాలకు నీరు పారుతుందా అని కేంద్ర జల సంఘం మా ప్రభుత్వానికి రాసినది కాదు, గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా రాసినది. తుమ్మిడిహట్టి దగ్గర నీటిలభ్యత తక్కువగా ఉంది, మీరు అంచనా వేసినవిధంగా 120 టీంసీలు తరలించలేరని సీడబ్ల్యుసి లేఖ రాసింది. మనం 16లక్షల ఎకరాలకు అంచనా వేసిన విధంగా 120 టీంసీలు తుమ్మిడిహట్టి దగ్గర లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో మనం ప్రత్యామ్నాయం వెదుక్కోక తప్పదు. అందుకే మేడిగడ్డ దగ్గర నిర్మించాలని అనుకున్నాం. అదే రీఇంజనీరింగ్ తప్ప వేరు కాదు, మాకు వేరే ఉద్దేశం లేదు. ఆ రోజు మీరు కేవలం 11టీంసీలకు రిజర్వాయర్

పెడితే ముఖ్యమంత్రిగారు ఆలోచించినది ఏమంటే, మేడిగడ్డ దగ్గర నీటి లభ్యత దాదాపు 300 రోజులుంటుంది, ఇంద్రావతి నది నుంచి నీరు క్యాచ్ చేసుకొనే అవకాశం ఉంది కనుక ఆఫ్ సీజన్‌లో కూడా రిజర్వాయర్‌లో నీరుంటే ఒక పంటే కాకుండా రెండు పంటలు పండించుకోవడానికి వీలుంటుందనే ఉద్దేశంతో మార్చాం. హైదరాబాద్ నగరానికి తాగునీటికోసం 20టీఎంసీలు కేటాయించుకున్నాం. కాబట్టి దానిని 185టీఎంసీల సామర్థ్యానికి పెంచుకోబోతున్నాం. 11టీఎంసీల నుంచి 185టీఎంసీలకు మనం పెంచుకున్నాం. కానీ ఇది రీఇంజనీరింగ్ తప్ప మాకు మరో ఉద్దేశ్యంలేదు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రతి రోజూ 1.8 టీఎంసీల పంపింగ్ అవకాశముంటే దానిని ఈరోజు రెండు టీఎంసీలకు పెంచుకున్నాం, కానీ మూడు టీఎంసీలకు వీలుగా గ్రావిటీ కెనాల్‌ను, పంపింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. అక్కడ నీరు లభ్యత ఉంది కాబట్టి మరలా ప్రొవిజన్ చేయలేమనే ఉద్దేశ్యంతో పంపులు, మోటార్లు పెట్టకపోయినా, రెండో టన్నెల్ తవ్వకపోయినా గ్రావిటీ కెనాల్‌కు మరలా భూసేకరణ సాధ్యం కాదు కనుక దానిని మనం మూడు టీఎంసీలకు ప్లాన్ చేసుకోవడం జరిగింది. అందుకోసమే రీఇంజనీరింగ్ తప్ప మాకు మరో ఉద్దేశ్యంలేదు. విమర్శ చేయదలచుకుంటే నేను చాలా విమర్శలుచేయవచ్చు. సమయం, సందర్భం కాదని నేను విమర్శలకు వెళ్లడంలేదు.

గతంలో పోతిరెడ్డిపాడు విషయంలో, వరదజలాల పేరుతో ఏమి జరిగిందో అందరికీ తెలుసు. కృష్ణానదిపైమేం ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని సభ్యులు అన్నారు. కానీ తెలంగాణలో వాస్తవంగా 77 టీఎంసీల వరదజలాలకోసం రూపకల్పన చేస్తే 150 టీఎంసీల వరదజలాలు సీమాంధ్రకు రూపకల్పన చేశారు. అలాగే శ్రీశైలం జలాశయంలో కనీస నీటిమట్టాన్ని 834 నుంచి 854 అడుగులకు పెంచడం ద్వారా ఆరోజు తెలంగాణకు అన్యాయం జరిగింది. హంద్రీ-నీవా లాంటి నీటికేటాయింపులు లేని ప్రాజెక్టులు కడితే మన ప్రాంత సభ్యులే పోయి హారతులు పట్టిన విషయం మీకు తెలుసు. ఇలా చెప్తూ పోతే చాలా ఉన్నాయి కాబట్టి నేను అందులోకి పోదలచుకోలేదు కానీ జరిగిన తప్పులను, పొరపాట్లను సరిదిద్దుకొని తెలంగాణ కళ్లతో, తెలంగాణ సోయితో, తెలంగాణ ప్రజల భవిష్యత్తు, ప్రజల అవసరాలను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం రీఇంజనీరింగ్ తప్ప మాకు మరో ఉద్దేశ్యంలేదు.

మిషన్ కాకతీయలో ఎంత మంచి కార్యక్రమాలు చేస్తున్నామో గౌరవనీయులు రేవంత్‌రెడ్డిగారు కూడా అడిగారు. ఎక్కువ ఖర్చు కాలేదు కదా, తక్కువే ఖర్చు అవుతుంది కదా అని నిన్న కూడా ఎవరో గౌరవసభ్యులు మాట్లాడడం గమనించాను. అది ప్రభుత్వ పారదర్శకతకు, ప్రభుత్వ చిత్తశుద్ధికి ఒక నిదర్శనం. మిషన్ కాకతీయ మొదటి దశలో దీనికి ప్రభుత్వం రూ.2600 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.1600కోట్లకే ఒప్పందాలు జరిగాయి. మేం టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఆన్‌లైన్‌లో పిలవడంవల్ల యావరేజ్ లెస్ టెండరు మిషన్ కాకతీయలో 24 శాతం ఉంది. కొన్నింటిలో 30, 35 శాతం వరకు తక్కువ కోట్ చేశారు. గతంలో బాక్స్ టెండరు లేదా నామినేషన్ మీద పనులు అప్పగించేవారు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఆన్‌లైన్‌లో పిలవడంవల్ల యావరేజ్ లెస్ టెండరు మిషన్ కాకతీయలో సగటున 24 శాతం తక్కువ కోట్ చేయడంద్వారా రూ.1000కోట్లు ఆదా అయింది. రైతులను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేయడం ద్వారా, వారు పూడికమట్టిని పంటపొలాలకు తరలించడంద్వారా మరో రూ.250కోట్ల రూపాయల ఆదా జరిగింది. తద్వారా ఖర్చు తగ్గింది తప్ప దానిలో కూడా వేరే ఉద్దేశ్యం లేదు. అదే విధంగా మిషన్ కాకతీయలో అనుకున్న విధంగా ముందుకు పోతున్నాం. ఇవాళ గ్రీన్ ట్రైబ్యునల్‌కు కూడా మన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ ఆకర్షించింది. భారతదేశం నుంచి గ్రీన్ ట్రైబ్యునల్‌కు నాలుగు ప్రాజెక్టులు పంపిస్తే వాటిలో తెలంగాణ ప్రభుత్వం పంపించి మిషన్ కాకతీయ ప్రాజెక్టుకు రూ. 2000 కోట్లకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది అంటే ఈ ప్రభుత్వ పనితీరును గమనించినని ఒకసారి కోరుతున్నాను. గౌరవ సభ్యులు భట్టివిక్రమార్కగారు ఉదయసముద్రం గురించి మాట్లాడారు, గత సమావేశంలో కూడా కొంత మంది సభ్యులు మాట్లాడారు. దానిలో ఇసుక సమస్య, భూసమస్య, కాంట్రాక్టర్ల సమస్యలు ఉంటే పరిష్కరించాం. ఇప్పుడు ఉదయసముద్రం పనిని వేగవంతం చేశామని చెబుతున్నాను. పెద్దలు రాంచంద్రారెడ్డి గారు బ్యారేజెస్‌కు సంబంధించి పాత కాంట్రాక్టర్లకే ఇవ్వబోతున్నారా అని అడిగారు. మేం దాని విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

5.30 సా. క్యాబినెట్ సబ్ కమిటి రిపోర్ట్స్ ఆధారంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంటుందని వారికి తెలియజేస్తున్నాను. AMRP టన్నెల్ గురించి రేవంత్ రెడ్డి గారు, చింతల రాంచంద్రా రెడ్డి గారు మాట్లాడటం జరిగింది. వైల్డ్ లైఫ్ సాంక్చురీలో పెట్టిన టి-భీమ్ అటు, ఇటు బయటకు వెళ్లదు. ఓపన్ టన్నెల్స్‌లో మధ్యలో ఓపెనింగ్స్‌ని పెట్టుకొని కావాల్సిన వేగంతో పని చేయవచ్చు. అది ఇరుక్కుపోయిన పరిస్థితి, 21 కిలోమీటర్లు జరిగి మధ్యలో ఉన్నది. తప్పనిసరి పరిస్థితుల్లో ముందుకు పోయే పరిస్థితి ఉన్నది. ఎంత ప్రెజర్ చేసినా అది అరకిలోమీటరు కంటే ముందుకు జరిగే పరిస్థితి లేదు. దాంట్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కారం చేశాము. గత నెల నుంచే

పనులు కొంత వేగం పుంజుకున్నాయి. మేము చేపట్టినప్పుడు మిషన్‌కు బెల్ట్‌లు లేక ఆగిపోయే పరిస్థితిలో ఉంది. దానిని మరల పూర్వస్థాయికి తీసుకువచ్చి ఆ టన్నెల్ పనులను చేపట్టడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని వారికి తెలియజేస్తున్నాను.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ కె. జానారెడ్డి గారు టైమ్, టైమ్ అనడం జరిగింది)

పెద్దలు జానారెడ్డి గారు టైమ్, టైమ్ అంటున్నందున నేను ముగిస్తున్నాను. ప్రభుత్వం ఇంత చక్కగా ప్రయత్నం చేసి ఈ శాఖను ముందుకు తీసుకుపోతున్నందన మీరందరూ ప్రతిపాదించిన కట్‌మోషన్స్‌ని విత్ డ్రా చేసుకొని ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరిస్తారని ఆశిస్తూ ధన్యవాదములు.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, పేర్లు చెప్పడానికి సమయం లేనందున చర్చలో పాల్గొన్న .....

(మైక్ కట్ చేయడం జరిగింది)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: జానారెడ్డి గారు,

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ సబ్జెక్టుల గురించి క్లారిఫికేషన్స్‌ని అడుగుతాము. ఎనర్జీ గురించి మరల ఉపోద్ఘాతం లేకుండా అడిగిన క్లారిఫికేషన్స్‌కి సమాధానం ఇవ్వగల్గితే సరిపోతుంది. ఈ సబ్జెక్టు చాలా సుదీర్ఘమైనది, రాష్ట్రానికి చాలా అత్యవసరమైనది. మేము అడుగుతుపోతుంటే, మీరు చెబుతుపోతుంటే ఇది కంటిన్యూ అవుతూనే ఉంటుంది. వెంటనే ఇప్పడు సమాధానం రాకపోయినా, ప్రజలకి అర్థం కావడానికి, ప్రభుత్వానికి అర్థం కావడానికి, నేను ఈ ఇరిగేషన్ విషయంలో మీరు చెప్పిన విషయాలన్నింటికి సారాంశంగా మూడు విషయాలను చెబుతాను. రీ-ఇంజనీరింగ్‌తో అభ్యంతరం లేదు. రీ-ఇంజనీరింగ్, రీ-డిజైనింగ్ విషయంలో, మారిన పరిస్థితుల్లో ఏర్పాటు చేసుకోవడంలో ముఖ్యమైనది మిమ్ములని అడుగుతున్నాను. గతంలో జరిగినటువంటిది కొన్ని పరిస్థితుల మూలానో, కొంత ఆలస్యం జరిగిన మూలాన్నో, వివిధ కారణాలు, ఇప్పుడు మేము విమర్శిస్తున్న విషయాలు, గతంలో మీరు విమర్శించిన విషయాలు, ఇప్పుడు మీరు చెబుతున్న సమాధానాలు, గతంలో మేము చెప్పిన సమాధానాలు వీటన్నింటిని కలుపుకుంటే అందులోనే అన్ని ఉన్నాయి. అందుచే గతంలో ఉన్న పరిస్థితులును మార్చుచేసుకొని మొత్తం పాలాలకు నీళ్లు ఇవ్వాలనే సదుద్దేశం. అప్పుడు అదే సదుద్దేశం, ఇప్పడూ అదే సదుద్దేశం. కానీ, అప్పుడు జరిగిన పరిణామాలు ఉన్నాయి, అప్పటి పరిణామాలు ఈ ప్రభుత్వంలో ఇప్పుడు జరగబోవా అనేదే నా ప్రధాన విషయం, మళ్లీ రి-ఇంజనీరింగ్, రి- అధ్యయనం, లేదా మధ్యలో ఆగిపోవడం అనేది చాలా ప్రధాన విషయం. రెండే విషయాలు చెబుతాను. ఈ రోజు మీరు చేపట్టబోయే ప్రాజెక్టులకు టూకీగా, డిపిఆర్‌లు పూర్తి కాలేదు, నిర్ణయాలు కాలేదు, మా ముందరవాటిని ప్రవేశ పెట్టలేదు, వాటన్నింటిని మేము అధ్యయనం చేయలేదు, మీరెంత వరకు అధ్యయనం చేశారనేది మాకింకా పూర్తిగా తెలియదు. టూకీగా మీరు రి-ఇంజనీరింగ్‌లో పెట్టిన వాటికి, ప్రాసెస్‌లో ఉన్న వాటికి, సుమారుగా అటు ఇటుగా రెండు లక్షల కోట్ల రూపాయలకైగా కావాలి. రెండు,మూడు విషయాలను చెబుతాను అవి కరెక్టా కాదా అని చూసుకుంటే సరిపోతుంది. మీరు చెప్పినవే చెబుతాను. రివైజ్డ్ అంటే కొద్దిగా ఎక్కువ వస్తుంది. అధ్యక్షా, ఇవ్వన్ని నిర్ధారణ కానందున నేను అథారిటేటివ్‌గా చెప్పడం లేదు. మీరు అథారిటేటివ్‌గా చెప్పినా పెంటనే చర్చించడానికి మేము లేము. ప్రస్తుతం అనుకోవడానికి చెబుతాను. మరల రాబోయే రోజుల్లో కూడా అటువంటి పరిస్థితులు ఏర్పాటు కాకుండా, మళ్లీ ఆ ప్రభుత్వాలను అటువంటి ప్రశ్నలు సంధించకుండా లేదా మన తెలుగు రాష్ట్ర ప్రజలు తిరిగి ఆందోళనకుగురి కాకుండా ఉండటానికే నేను గుర్తుచేస్తున్నాను. ప్రాణహిత- చేవేళ్లకు సుమారు రూ.83,000 కోట్లు ఖర్చౌతుందని రోజూ అనుకుంటున్నాము. ఒకటెక్కువ, తక్కువగానో కావచ్చు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టునుటెండర్లు పిలిచాము కదా. ఇప్పడు మిగిలిపోయిన రంగారెడ్డికి రూ.7,000 నుండి 8,000 కోట్ల వసులకు పిలవాలి, డిండికి మరో 7 వేల కోట్ల రూపాయల నుండి పదివేల కోట్లకు పిలవాలి. సపరేట్ చేస్తే రూ.12,000-15,000 కోట్లు ఖర్చౌతుంది. సపరేట్ చేయకపోతే రూ.7000-10000 కోట్లౌతుంది. పాలమూరు-రంగారెడ్డికి రూ.7000-10000 కోట్లౌతుంది. సుమారుగా రూ.53,000 కోట్ల వరకు ఖర్చౌతుంది. ఈ రూ.83,000 కోట్లు, రూ.55,000 కోట్లు కలుపుకుంటే ఎంతౌతుందో చూడండి. దేవాదుల ప్రాజెక్టును కంతానపల్లిలో లేదా తుపాకుల గూడెంలో కట్టాలి. ఎక్కడ కట్టినా మూడు వేల కోట్ల నుండి నాలుగు వేల కోట్లు ఖర్చౌతుంది. కానీ, ఇప్పడున్న దేవాదులకు ఉన్న మార్పులుచేర్పులు చేస్తే మినిమంగా ఇంకో రూ.5,000-6,000 కోట్లు కావాలి. అదీ ఇదీ కలిపితే మొత్తంగా రూ.10,000 కోట్లైనా కావాలి. ఇంకో రెండు తగ్గితే తగ్గవచ్చు. మరో నాలుగు రోజులు లేటైతే ఎస్కలేషన్ కూడా కావచ్చు. సీతారామా ప్రాజెక్టుకి రూ.8,000-9,000 కోట్లు ఖర్చును మీరే వేశారు. ఖమ్మంలో దానికి ఒక చిన్న లిఫ్ట్ కోసం రూ.900 కోట్లను పెట్టారు. మొత్తంగా రూ.9000 నుండి 10000 కోట్లు ఖర్చౌతుంది. ఆదిలాబాద్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను మీరు ఒప్పుకొన్నారు. దీనికి రూ. 3,000

కోట్లు కావాలి. తుమ్మిడిహట్టి నుంచి నీళ్లు తెస్తామంటున్నారు. కల్వకుర్తి-నెట్టంపాడు, బీమా పనులన్నింటిని పూర్తి చేస్తే రూ.5,000-6,000 కోట్లు ఖర్చౌతాయి. పేపర్‌లో రూ.2,000కోట్లు గానే ఉంది. కానీ, మా అనుభవం ప్రకారం రూ.4,000-5,000 కోట్లు కావాలి. మీకు ఉన్నది రెండు సంవత్సరాల అనుభవమే. మా అనుభవం పై పైకి పోతోంది. మీరు చెప్పిన ల్యాండ్ అక్విజిషన్, కంపెన్సేషన్, మార్పులు, కల్వకుర్తి నుంచి వస్తున్నచోట్ల బ్రిడ్జెస్ మొదలైనవన్ని కలిపిరూ.4,000-5,000 కోట్లైనా కావాలి.

5.40 సా. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్‌కెనాల్ టన్నెల్‌మరియు ఇతరవిషయాల్లో కనీసం రూ.3వేల కోట్లైనా కావాలి. అంటే ఇవన్నీ all the other medium, minor and other things. రూ.16వేలకోట్లకు ఆ ప్రాజెక్లులు పూర్తి చేస్తామని ఇప్పుడే చెప్పారు. రూ.16వేల కోట్లకు బదులు మరొక రూ.4వేల కోట్లు కలుపుకుంటే రూ.20వేల కోట్లు అవుతుంది. మీడియం అండ్‌మైనర్ ఇరిగేషన్లను కలుపుకుని 10సంవత్సరాలు ముందుకు వెళితే ఎక్కలేషన్ 2½ లక్షల వరకు అవుతుందని అంచనా. పైగా 2 లేక 3సంవత్సరాలకే ప్రాజెక్టులు కడతామని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరల ప్రమాదంలో పడకుండా ఉండడానికి నేను చెప్పేది ఏమంటే, రూ.25వేల కోట్లు ఖర్చు పెడదామని అనుకున్నా, ఇంత డబ్బు మన రెవెన్యూ బడ్జెట్ నుండి వస్తుందా లేదా, ఈ విషయాన్ని అధ్యయనం చేశారా లేదా. రెవెన్యూ నుండి రాకపోతే మిషన్ భగీరథ ప్రాజెక్టుకు అప్పు తీసుకున్నట్లుగానే ఏమైనా అప్పు దొరుకుతుందా? ఒకవేళ అప్పు దొరుకుతుంది అంటే ఏ విధంగా దొరుకుతుందో చెప్పండి. దీనికి సంబంధించి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కాస్ట్ ఎంత అవుతుంది. ప్రాణహిత చేవెళ్లకు ఎకరాకు సుమారు రూ.35 వేల కోట్లు, రంగారెడ్డికి రూ.22వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు.

కృష్ణానది సర్‌ప్లస్ నీటిలభ్యత 16 సంవత్సరాల లెక్క తీసుకుంటే యావరేజ్‌గా 47రోజులు మాత్రమే సర్‌ప్లస్ వాటర్ ఉంటుంది. కానీ, బ్రిజేష్ కమిటీ ఎఫెక్ట్ వస్తే 30రోజులకే పూర్తి అవ్వాలి. పాలమూరు, రంగారెడ్డిల్లో 60రోజులకు లిఫ్ట్ చేస్తామని అన్నారు. అంటే రోజుకు 4టిఎమ్‌సిల నీటిని ఉత్పత్తి చేయాలి. అంతకెపాసిటి ఉన్న ప్రాజెక్టును మనం మొదలు పెడుతున్నామా లేదా, ఒకవేళ ఆ విధంగా చేయకపోతే ఆ ప్రాజెక్టులు ఏమి కావాలి. మీరు చెప్పిన దాన్ని బట్టి 30రోజులకే సర్‌ప్లస్ వాటర్ ఉంటుందని లెక్కల ప్రకారం తేలుతున్నందున ఆ 30 రోజుల్లోనే సర్‌ప్లస్ వాటర్ కొట్టుకోవాలి. లేదా మీరు చెప్పిన 47రోజులు, 60రోజుల్లో సర్‌ప్లస్ వాటర్ కొట్టుకోవాలి. అంటే రోజుకు 4టిఎమ్‌సీల నీళ్లు కొట్టాలి. అంత తక్కువ డిపిఆర్ కెపాసిటి లేకపోతే ప్రాజెక్టులు ఏ విధంగా చేపడతారు. ఇంకొక ప్రధానమైన విషయం ఏమనగా టిఎమ్‌సికి 10వేల ఎకరాలు పారడమే కష్టమంటున్నప్పుడు 15ఎకరాలు టిఎమ్‌సీకి రూ.15వేల చొప్పున తీసుకున్నారు. ఆ 15టిఎమ్‌సీలకు నీరు రాదు. బలిగుడుకి సంబంధించి కాలువలు త్రవ్వినారు, చెట్లు మొలిచాయి, కబడ్డీ ఆడుతున్నారు, క్రికెట్ ఆడుతున్నారు అని ఇప్పటివరకు మీరు విమర్శిస్తున్నారు. అటువంటి పరిస్థితులు రాకుండా తెలంగాణ రాష్ట్రం ఉండాలంటే గతంలో ఉన్న పరిస్థితులకు భిన్నంగా తెలంగాణ ఉండాలి. ప్రజలు ఆశించినవిధంగా ఫలితాలు దక్కాలనేదే మా అశయం, ఆలోచన, అభ్యర్థన, విజ్ఞప్తి. మీరు ఏ విధంగా నిరంతరం తెలంగాణ కోసం పోరాటం చేశారో అదేవిధంగా ఈ ప్రాజెక్టుల విషయంలో పొరపాట్లు జరగకూడదు, అది సాధించే వరకు చేధించాలన్నదే మా అభిప్రాయం. తెలంగాణ అభివృద్ధి కొరకు నిరంతరం పోరాటం చేయడం ఇప్పుడు మా వంతు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి సూచన చేయడం, అందులో భాగస్వాములం అవడంతోబాటు, లోపాలు వస్తే వాటిని అధిగమించే విధంగా అన్ని రకాలుగా పోరాటం చేయాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఉందని మనవి చేస్తున్నాను. కాబట్టి, ఈ విషయమై సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని మీకు గుర్తు చేస్తున్నాను. నా ప్రధానమైన సూచన ఏమిటంటే ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఆవురావురంటున్న ఆకలి కేకలు, నీటి కేకల్లో ఉన్న పరిస్థితుల్లో మనం తలపెట్టిన, 80 లేక 90శాతం పూర్తి అయిన ప్రాజెక్టులను రూ.20వేల నుండి 25వేల కోట్లతో సుమారు 25లక్షల ఎకరాలకు ఒకటిన్నర సంవత్సరాల్లో నీళ్లు ఇచ్చి ప్రారంభోత్సవం చేయండి. ప్రారంభోత్సవంలో ప్రతిపక్షాలన్నీ భాగస్వాములై తెలంగాణ రాష్ట్రానికి 25లక్షల ఎకరాలకు నీటిని ఇచ్చిన ఘనత అందరం కలిసి సాధిద్దామని పదే పదే తెలియజేస్తున్నాను. దీనితోబాటు తుమ్మిడిహట్టి విషయంలో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ విషయమై నేను ఇంక చర్చించను. కానీ, 152 హెడ్ మీద తీసుకు వస్తే గ్రావిటీలో కొంత తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని ఆనాటి ప్రభుత్వం ఆశించిన మాట వాస్తవమే. కానీ, నాడు ఉన్న ప్రభుత్వాలు త్వర త్వరగా అంగీకారం చేసుకునే విషయంలో కొంత ఆలస్యం జరిగిన మాట కూడా వాస్తవము. ఆ అంగీకారం ఆలస్యం జరిగినందువల్ల ఇప్పుడు అది సాధించడానికి వీలు లేదని మీరు అంటున్న మాట వాస్తవము. మేము సాధించింది వాస్తవము. మీరు వీలు లేదంటున్నది వాస్తవము. కానీ, ఈ సంధిగ్ధంలో ఈ ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే ప్రజల మీద పెను భారం పడకుండా ఉండడానికి, కనీసం వేలాది లక్షల డబ్బు తగ్గించుకోడానికి ఒక 6నెలలు ఆలస్యమైనా 25లక్షల ఎకరాలకు నీరు

తెచ్చుకునేందుకు మహారాష్ట్రప్రభుత్వాన్ని వేడుకునే, ప్రయత్నం చేద్దాం. కేంద్ర ప్రభుత్వాన్ని, మోదీ గారిని పలుమార్లు అడగండి. శాసన సభ మొత్తం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, రాష్ట్రప్రభుత్వానికి వీలుగా, నష్ట పరిహారం చెల్లిండానికి షేరింగ్ చేయడానికి వీలుగా, అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకుపోయి ప్రయత్నం చేసిన తరువాత, ఒకవేళ అది మీ ఆధ్వర్యంలో పూర్తి అయితే ఈ తెలంగాణ ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. సాధించకపోతే మీరు చెప్పిన ప్రత్యామ్నాయ విధానాలను పాటించడానికి మనందరం కూర్చుని ఆలోచించడానికి అవకాశం ఉంటుంది. అందుచేత ఇది పూర్తి చేయమని నా విజ్ఞప్తి. ఈ విధంగా నా సూచనలు ఇస్తూ, మీ సాధ్యాసాధ్యాలను గుర్తు చేసుకోకుంటే జరిగిన పొరపాట్లకు ఏమి అవుతుందో ఆలోచించండి. బలిగుడులో క్రికెట్ ఆడుతున్నారని అంటున్నారు. మరి రేపు దానిపైన ఏ ఆటలు ఆడతారో, ఏ పాటలు పాడతారో. కాబట్టి, చాలా జాగ్రత్తగా ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయమై క్లారిఫికేషన్ ఇప్పుడే ఇద్దామన్నా, క్లారిఫికేషన్ ఇవ్వడానికి మీకు వీలు లేదు. నేను అడిగిన ప్రశ్న ఆలోచించదగ్గ ప్రశ్న. కాబట్టి ఈ విషయమై చాలా ధీర్ఘంగా ఆలోచించడానికి ప్రయత్నం చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎనర్జీ విషయంలో సరిపోని ప్రణాళిక, రాబోయే ఉత్పత్తి కేంద్రాలు అనే రెండు విషయాలు ఉన్నాయి. భద్రాద్రి మణుగూరు గురించి పదే పదే అడుగుతున్నాను. దీనిని ఇప్పుడు ఎందుకు గుర్తు చేస్తున్నానంటే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ముందుకు పోయిన తరువాత మేము చేసేది ఏమీ లేదు. దీనిని సబ్ క్రిటిక్ ఉత్పత్తి కేంద్రంగా తీసుకుంటే సుమారు రూ.300కోట్లు ప్రతి సంవత్సరం నష్టం ఏర్పడే అవకాశం ఉంది. ఈ నష్టం 25 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ సబ్ క్రిటిక్‌లో మీ అధికారులు ఉండి ఉంటారు. బొగ్గు మరియు నీటి వినియోగం ఎక్కువ అవుతుంది. కష్టంప్షన్ మరియు ఓ అండ్ ఎమ్ ఎక్కువ అవుతాయి. ఇవన్నీ కలిపితే సుమారు రూ.300కోట్లు అదనంగా మనకు ఖర్చు అవుతుంది. ఈ విధంగా 25సంవత్సరాలు కొనసాగుతుంది. సూపర్ క్రిటికల్‌కే పోతే 6నెలలు ఆలస్యమవుతుంది. కానీ, 6నెలల ఆలస్యానికి మనం ఇది భరించాలా ?

5.50 సా. భారాన్ని తగ్గించేటటువంటి ప్రయత్నాన్ని నేను చెబుతున్నాను. రెండవ విషయం జెన్‌కో అంత బ్యాక్‌డౌన్ చేసుకుంటుందా లేదా నిజమా, కాదా, ఎనర్జీ మినిష్టర్ గారు ప్రశ్నను వ్రాసుకోండి. .జెన్‌కో బ్యాక్‌డౌన్ చేసిన ఉత్పత్తి ఎంత అనే విషయం ఒకటి, జెన్‌కో బ్యాక్‌డౌన్ చేసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది. తప్పకుండా వస్తుంది ఎందుకంటే, చేసుకున్నదేమంటే, పీక్ సీజన్‌లో కావలసినంత ఉత్పత్తి లేదు కనుక మనం అగ్రిమెంటు చేసుకున్నాము. చేసుకున్న అగ్రిమెంట్‌తో కొనాలి. కనుక దీనిని బ్యాక్‌డౌన్ చేసుకుంటున్నాము. దీనిని బ్యాక్‌డౌన్ చేసుకుంటే, మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఏదైనా మనం అగ్రిమెంటు చేసుకుని కొనుగోలుచేయకపోతే 20శాతం పెనాల్టీ కట్టాలి. ఆ పెనాల్టీ కట్టి జెన్‌కో ద్వారా ఉత్పత్తి చేస్తే, మనకి లాభమని చెబుతున్నాము. ఇటువంటి పని చేశారా లేదా, పెనాల్టీ ఏమంటే జెన్‌కో నుంచి తక్కువ ధరకు లేదా ఎక్కువ ధరకు వచ్చినా కొనాలి. అదీ, ఇది కలిపితే ఎక్కువవుతుంది. రెండు నుంచి మూడు రూపాయలు ఆదా అవుతుంది. గత సంవత్సరంలో సుమారు 1100 మిలియన్ యూనిట్స్ బ్యాక్‌డౌన్ చేశారు. ఈ పెనాల్టీ కట్టివారి దగ్గర కొని, మనం ఉత్పత్తి చేసుకుంటే రూ.330కోట్లు మిగులుతుందనేది మేము అధ్యయనం చేసిన విషయం. ఇది వాస్తవమా, కాదా. వాస్తవమైతే మీరు సమాధానం చెప్పగలిగితే ఇప్పుడే చెప్పండి, చెప్పలేకపోతే ఈ రెండు విషయాలపై నిపుణుల కమిటీని వేసి వాస్తవాస్తవాలను దృష్టిలో పెట్టుకుని, జెన్‌కోకు భారం కాకుండా, మరల కొత్త అప్పు చేయకుండా చూడవలసిన అవసరాన్ని ఈ శాఖకు గుర్తుచేస్తున్నాను.

మీరు చత్తీస్‌ఘడ్ నుంచి కరెంటు ఎంత కొంటున్నది చెప్పలేదు. మాకున్న సమాచారం, మీరు తెలిసిన సమాచారం ప్రకారం, రూ.5-50పైసల కంటే తక్కువ లేదనే పరిస్థితి ఉంది. కారిడార్ పూర్తవడానికి సంవత్సరం పడుతుంది. సంవత్సరం సంవత్సరమన్నరకి కారిడార్ పూర్తైతే, ఉత్తర తెలంగాణ ప్రాంతంలో బొగ్గు తక్కువైంది కనుక ఉత్పత్తిలోకి వచ్చాయి. ఇది నాలుగురూపాయల నుండినాలుగు రూపాయల ఏభైపైసలకు దొరికే అవకాశం ఉంది. నిరంతరం కారిడార్ పూర్తైతే ఈ అగ్రిమెంట్ కొనుక్కునేందుకు రూ.5 నుండి 5.50 అయితే, 12 సంవత్సరాలు ఎంత నష్టం వస్తుంది. ఎందుకు ఈ విషయాన్ని ఆలోచించకూడదు.

కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను రూ.4-25పైసలకు సప్లై చేస్తామని తెలిపినట్టుగా మాకు సమాచారం. రూ.4-90కి కొని తగ్గించుకోండి, లేదా తీసివేయండి, రూ.4-25కి కేంద్ర ప్రభుత్వం ఇస్తామంటే ఒప్పందం చేసుకుంటే ప్రభుత్వానికి మిగులుతుంది. రూ.ఐదు రుపాయల నుండి ఐదు రూపాయల యాభై పైసలకు ఎందుకు కొనాలనే విషయం, పెనాల్టీ విషయాలు మొన్ననే తెలిపాను, అర్థం చేసుకుంటారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్పత్తి ఎక్కువైందని మాకు వద్దని, కొన్ని అగ్రిమెంట్లు చేసుకుని క్యాన్సిల్‌చేసుకున్నారు. ఆ యూనిట్స్ నుంచి మనం కొనుగోలు చేశాము. మరల మనం అగ్రిమెంటు చేసుకున్నాము. వారు క్యాన్సిల్ చేసుకున్న ధర కంటే,

ఎక్కువా, లేక తక్కువా, లేక అదే ధరకా అన్నది ఒక విషయం. విభజన చట్టంలో ఉన్న ఒప్పందం ఏమంటే, ఈ రెండు రాష్ట్రాల మధ్య ఉత్పత్తి ఎక్కువైనా, తక్కువైనా రాష్ట్రం వారికివ్వాలి, వారికి ఎక్కువైతే మనం వారికి ఆఫర్ చేయాలి. ఆ రాష్ట్రంలో 500 నుండి 600 ఎక్కువ వున్నది వారు ఆఫర్ చేస్తామంటే మన అగ్రిమెంటు ధర కంటే, తక్కువైనా ఎందుకు తీసుకోకూడదు. లేదా వారు ఆఫర్ చేస్తామన్నారా? లేదా, ఎక్కువ ధరైతే అవసరం లేదు. ఇప్పుడు మీరు తొమ్మిది నుండి10వేల కోట్లు అగ్రిమెంటు ఉన్నారు. బడ్జెట్‌లో రూ.2500 కోట్లు పెట్టారు. పెట్టినంతా ఖర్చు పెట్టలేమని రుజువు

Madam Deputy Speaker, I want clarification :(Janab Jaffar Hussain) جناب جعفر حسین from the Minister for Municipal Administration & Urban Development. جناب سے کلیرٹی clear اور کافی demands کو ڈیل کیا میں ان کا شکریہ ادا کرتا ہوں خاص طور سے Zonal Commissioner کے جو powers بڑھائے گئے، ڈی ای ایز کے لئے 10 لاکھ کر کے گئے، اس کا شکریہ۔ مگر میرا clarification یہ ہے میڈم کہ Quli Qutub Shah Urban Development Authority کے لئے 100 crores کی جو request کئے تھے اس کے بارے میں میں نے کہا تھا اور ایک بات یہ تھی کہ property tax کے لئے Standing Committee اور General Body نے ایک resolution پاس کر کے حکومت کو بھیجا تھا کہ 4,000 جس کی property tax ہے اس کو معاف کرنا اس کے لئے کوئی clarity نہیں آئی۔ اور ایک سوال یہ تھا کہ Two Bedroom houses کے لئے جو foundation stones لگائے گئے ہیں وہ کب شروع ہوں گے اور کب مکمل ہوں گے؟ ایک اور سوال یہ تھا کہ Musi River Project کے اندر کا جو proposal تھا وہ کب مکمل ہوگا؟ آخر میں جو میں نے نہیں کہا تھا اب کہنا چاہتا ہوں کہ جو Corporators منتخب ہو کر آئے ہیں میڈم ان کو last year کا budget نہیں ملا، وہ کام نہیں کر سک رہے ہیں، اگر منسٹر صاحب Corporators' Budget کے اندر کچھ رقم release کریں گے تو وہ لوگ بھی اس کام کو آگے بڑھا سکیں گے جس کے اندر پوری پارٹیوں کے Corporators ہیں۔ یہ میری خواہش ہے کہ ان لوگوں کے لئے بھی کچھ بجٹ الاٹ کریں۔ Thank you.

6.00 సా. శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: పంచాయతీ రాజ్ శాఖా మాత్యులను ఇదివరకే ఒక ముఖ్యమైన ప్రశ్నను అడిగాను, రాష్ట్రంలో ఎన్ని మండలాలు ఉన్నాయి, ఎన్ని గ్రామపంచాయతీలు ఉన్నాయో స్పష్టత ఇవ్వమని వారిని అడగడం జరిగింది. వారు ఎక్కడా కూడా ఆ వివరాలను వివరించలేదు. దయచేసి ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం మన దగ్గర ఉన్న మండలాలు, గ్రామపంచాయతీల సంఖ్యను స్పష్టం చేయవలసినదిగా కోరుకుంటున్నాను. రెండవది సాగునీటిపారుదల శాఖ గురించి 15-11-2005లో మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మూడు లక్షల ఆరవై వేల ఎకరాలకి రు.2090కోట్లుతో టెండర్లు పిలువడం జరిగింది. ఈ రోజు 2016వ సంవత్సరం నడుస్తోంది. దాదాపుగా 11 సంవత్సరాలు అయ్యింది. రు.2090కోట్లుతో నిర్మించవలసిన ప్రాజెక్టు ను 2017కు పూర్తి చేస్తామని చెప్పారు. అంటే గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలు, ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అయినా రు.2090కోట్లు ప్రాజెక్టును పూర్తిచేయలేకపోయారు. కానీ ఈరోజు రూ.35200కోట్లు పరిపాలన అనుమతి తీసుకొని టెండర్లు పిలిచినా, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ 30నెలల్లో పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. 90శాతం పనులలో మీరు మూడు సంవత్సరాల్లో.10శాతం అయినా పూర్తి చేయలేదు. రూ.3000వేల కోట్లు పనులు పూర్తి చేయనప్పుడు రూ.35,200కోట్లు టెండర్లు పిలచి 30నెలల్లో పూర్తి చేస్తామని మనం బడ్జెట్ ప్రతిపాదనల్లో అడిగితే, ఈ విధానం సభను అయినా తప్పుదోవను పట్టిస్తుండాలి, లేదా అధికారులు అయినా మంత్రివర్యులను తప్పుదోవ పట్టిస్తుండాలి. ఈ ప్రాజెక్టు 30 నెలల్లో పూర్తి అవుతుందని మంత్రి గారు స్పష్టంగా సభకు హామీ ఇవ్వగలుగుతారా? ఈ ప్రాజెక్టులు పూర్తి అయితేనే రేపు ఎన్నికల్లో ఓట్లు అడుగుతాము. లేకపోతే ఓట్లు అడగమని మంత్రిగారు సభకు ఏమైనా చెప్పగల్గుతారా? 120టిఎమ్‌సిల ప్రాజెక్టు అని చెప్పారు. 15లక్షల ఎకరాల ఆయకట్టుకు 120 టిఎంసిలు అంటే 10వేల ఎకరాలు ఒక టిఎంసికి తీసుకున్నా కూడా 150 టిఎంసిలు అందుకు కావాలి. ఎన్‌ఆర్‌టిపిపికు, జిహెచ్‌ఎంసికి, ఇండస్ట్రీయల్ సెక్టార్‌కు డ్రింకింగ్ వాటర్ అందివ్వాలంటే 30టిఎంసిల నీరు కావాలి. ఈ రోజు 120టిఎంసిలకు అనుమతులు తీసుకుంటే పాలమూరు రంగారెడ్డికి 10లక్షల ఎకరాలు ఇవ్వలేరు. దిండి ద్వారా 341వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వలేరు. ఇందులో అదనంగా లక్ష ఎకరాలు కలుపుతామంటున్నారు కాబట్టి ప్రభుత్వాన్ని మేము అడిగేదేమంటే రాష్ట్రప్రభుత్వం ఒక్క టిఎంసికి ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తుందని ప్రభుత్వం ప్రాతిపదిక తీసుకుందో దాని మీద స్పష్టత ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

గతంలో కృష్ణపట్నం హిందూజా పవర్‌కు సంబంధించి మన రాష్ట్రానికి వాటా ఉన్నది. వాటా తప్పనిసరిగా కావాలని చెప్పి శాసనసభలో మనం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు కృష్ణపట్నం హిందూజా విద్యుత్‌ను ఇస్తామన్నా, మన రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం లేదనే విషయం మా దృష్టికి వచ్చింది. అదే విధంగా పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లు 2014 రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో

అదనపు విద్యుత్ ఉత్పత్తి అయితే మొట్టమొదట మనకే అమ్మాలి. అది మనకు విభజన చట్టంలో ఇచ్చిన హక్కు. కానీ, ఈ రోజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అదనపు విద్యుత్ ఉన్నా కొనుగోలు చేయడం లేదు అన్న మాట వాస్తవమా? ఈ రోజు ఛత్తీస్‌ఘడ్ ఒప్పందం 3సంతవ్సరాలల్లో మిగులు రాష్ట్రంగా విద్యుత్ ప్రాజెక్టులను నిర్మిస్తామని రాష్ట్రప్రభుత్వం చెబుతున్నది కదా! అలాంటప్పుడు 12సంవత్సరాలు దీర్ఘకాలికమైన ఒప్పందం ఛత్తీస్‌గడ్‌తో మనం చేసుకోవలసిన అవసరం ఉన్నదా? తద్వారా రూ.13500 కోట్లు అదనపు భారం మన మీద పడుతుందని విద్యుత్ రంగ నిపుణుడు రఘుగారు ఈఆర్‌సికి ఫిర్యాదు చేస్తే వారిని వరంగల్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డిః అధ్యక్షా, గౌరవ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి గారు రూ.3.59వేల ఎల్ఇడి లైట్లు గురించి గత సంవత్సర కాలంపైచిలుకు నుంచి కూడా ప్రభుత్వం దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉన్నది. అది ఎప్పటి వరకు క్లియర్ చేస్తారు. ఎందుకంటే ఇది సెంట్రల్ పవర్ గ్రిడ్ నుంచి 5పవర్‌గ్రిడ్స్ వాళ్లు కలసి చేస్తున్నటువంటిది. 8సంవత్సరాలు వాళ్లే నిర్వహణ చేస్తూ దానికి అయ్యేటువంటి ఖర్చు అంతా కూడా వాళ్లే పెట్టుకొని 8 సంవత్సరాలు వాయిదా పద్ధతి ద్వారా తీసుకున్నటువంటి సిస్టమ్‌మని మాకు తెలిసింది. సంవత్సరం కాలం నుంచి ముఖ్యమంత్రి గారి దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉందని మాకు తెలిసింది. రెండవది లక్ష డబల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం ఏదైతే చేస్తున్నారో మున్సిపల్ కార్పోరేషన్ నుంచి డబ్బులు ఐడిహెచ్ పేరుపైన కడతారా, లేకపోతే రాష్ట్రప్రభుత్వమే దీనికి అయ్యేటువంటి ఖర్చు అంతా కూడా భరించి జిహెచ్‌ఎంసికి భారం పడకుండా చేస్తారా? ఏదైతే గౌరవ మంత్రి గారు చెప్పినట్లు రూ.8వేల కోట్లు ఆదాయం ఉన్నా కూడా జిహెచ్‌ఎంసికి రాష్ట్రప్రభుత్వం నుంచి ఎందుకు డబ్బులు విడుదల చేయలేదు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే అమృత్ పథకం క్రింద ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, క్రింద పనులు పూర్తయ్యాయి. మూడవ, నాలుగవ, ఫేజ్‌ల పనుల మొదలు పెట్టడానికి రాష్ట్రప్రభుత్వం ఏమైన ప్రయత్నం చేస్తుందా? 13,500కోట్లకి సంబంధించిన వర్క్స్ ఏవైతే ఉన్నాయో ముఖ్యమంత్రిగారు ఉపసంఘం వేసి మంత్రులందరూ కలసి నిర్ణయం తీసుకుంటామంటున్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని టెండర్లు లేకుండా డైరెక్టుగా ప్రభుత్వం ఏమైనా ఇదే నిర్ణయం తీసుకుంటుందా అనే విషయానికి మంత్రి గారు సమాధానం చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్ యీంద్రమూర్తిః దిండి లిఫ్ట్ స్కీమ్ గురించి ఈ బడ్జెట్‌లో రూ.6190కోట్లు కేటాయిస్తున్నట్లుగా పుస్తకంలో ఉన్నది. అయితే పాలమూరు రంగారెడ్డికి లింక్ చేసి ఏదుల రిజర్వాయర్ నుంచి మాకు నీటిని ఇస్తామని చెప్పారు. మళ్లీ అక్కడ కొంత ఇబ్బంది ఉందని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లాకు దిండి లిఫ్ట్ స్కీమ్‌కు ప్రొండేషన్ వేసి 9మాసాలు పూర్తయిపోతుంది. కానీ, ఇప్పటి వరకు మాకు ఏమి ఇవ్వలేదు. పాలమూరు రంగారెడ్డి నుంచి ఇస్తారా? సపరేట్ లిఫ్ట్ పెట్టి ఇస్తారా, ఏ పద్ధతిలో ఇస్తారో ఆ డిజైన్‌ను స్పష్టంగా చెప్పాలి. టెండర్లను ఎప్పుడు పిలుస్తారో కూడా చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి (విద్యుత్ శాఖమంత్రి)ః అధ్యక్షా, ఇక్కడ పవర్ ఫీవర్ కొంతమందికి పట్టుకుంది. ఎవరూ ఏమి విమర్శలు చేసినా, ఎవరూ ఏమి అనుమానాలు రేకెత్తించాలని ప్రయత్నం చేసినా పవర్ విషయంలో ఏమి జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలుసు. బయట కొంత మంది వ్యక్తులు అనేక అనుమానాలు రేకెత్తించారు. ఈ సభలోని కొంత మంది సభ్యులు తెలియక విమర్శలు చేస్తున్నారు. కొంత మంది తెలిసి చేస్తున్నారు. గౌరవ ఎల్ఓపి గారు కూడా కొన్ని అనుమానాలు రెక్కెత్తించారు. వాటికి తప్పకుండా పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వవలసినదిగా భావిస్తున్నాము. ఇందులో ప్రధానంగా మూడు విషయాలు ఉన్నాయి. ఒకటి పవర్ హర్చేజ్‌కు సంబంధించిన విషయం. రెండవది ఛత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంట్‌కు సంబంధించిన విషయం. మూడవది భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన విషయం.

6.10 సా. ఈ మూడు విషయాలలో సభ్యులకు ఉన్న అనుమానాలు పూర్తిగా నిరాధారమైనవి. లేని అనుమానాలను కలిగించడానికి చేసే ప్రయత్నమే ఇది. విద్యుచ్ఛక్తి కొనుగోలుకు సబంధించి గౌరవ పెద్దలు రాంచంద్రారెడ్డి గారు అలాగే ఇతర ఒకరు ఇద్దరు పెద్దలు కూడా అడిగారు. గతంలో విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ధర రూ.5 రూపాయల 99 పైసలు వరకు ఫ్లక్చుయేషన్‌లో ఉండేది. అది లాంగ్ టర్మ్‌కు షార్ట్ టర్మ్‌కు టెంపరరీగా ఏరోజుకు ఆ రోజు కొనాల్సిన సందర్భంలో ఆ విధంగా ఉండేది. ఎన్.టి.పి.సి. విద్యుత్‌కు ఇప్పటి వరకు మనం కొన్న విద్యుత్‌లో అత్యధిక ధర చెల్లించాము. గౌరవ పెద్దలు రాంచంద్రారెడ్డి గారు పొద్దున మాట్లాడుతూ ఏమన్నారంటే, ధర ఎక్కువ పెట్టి బయట కొంటున్నారు. ఎన్.టి.పి.సి. నుంచి తక్కువ ధరకి వచ్చే అవకాశం వుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా తక్కువకు వచ్చే అవకాశం ఉంది, తీసుకోవచ్చు కదా అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మనం ఉత్తరం వ్రాశాము, ఒక 500 మెగావాట్లు మాకివ్వండని. కాని వారు మేము ఇవ్వలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు.

ఎన్.టి.పి.సి. నుంచి మనం తీసుకుంటున్న దాంట్లో తప్పకుండా, ఆ రోజుకు మనం ప్రజలకు అందించాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొంచెం ఇబ్బంది అయినా కూడా అది ప్రభుత్వ రంగసంస్థే కాబట్టి అక్కడినుంచి మనం 6 రూపాయల 80 పైసలకు తీసుకుంటున్నాము. అయితే ఇందులో ప్రతిది కూడా టెండరు ద్వారానే తీసుకుంటున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభ్యులకు, ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను. ఎన్.టి.పి.సి. అనగానే ప్రభుత్వ రంగసంస్థే అనుకుంటున్నాం వాస్తవమే. మనకు ఈ మధ్య కాలంలో అత్యవసరమై కోడెంకల్ నుంచి అడిగినప్పుడు, అక్కడ కూడా ఎన్.టి.పి.సి. సంస్థ ఉంది. వారి దగ్గర ఉంది, మనకు అందుబాటులో ఉంది కదా తీసుకుందామని అడిగితే వారు మనకు కోట్ చేసింది రూ.10. రూ. 10 కోట్ చేయడమే కాకుండా 3 నెలల అడ్వాన్స్ ఇవ్వమన్నారు. కాని మనం అది తీసుకోలేదు.

ప్రభుత్వం మరియు మన విద్యుత్ సంస్థలు ఎంత వీలైతే అంత తక్కువలో ఒక్క పైసాకు తక్కువ వచ్చే అవకాశం ఉన్నా, మన ట్రాన్స్‌కో ఛైర్మన్ గారు ఈ ప్రపంచంలో ఎవ్వరూ చేయలేనంతగా బేరం చేసి మనకు ఒక పైసా అయినా మిగిలించే ప్రయత్నం చేస్తారు.

హిందూజ నుంచి కృష్ణపట్నం నుంచి కూడా వాళ్లు ఇస్తామంటున్నారు కదా అని గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు అడిగారు. ఈ సభ నుంచి డిమాండ్ చేసిన మాట వాస్తవం ఆ తరువాత మనం వాళ్లకు పదే పదే ఉత్తరాలు వ్రాసింది వాస్తవం. మనకు అవసరమైనప్పుడు ఇవ్వడానికి వాళ్లు నిరాకరించారు. ఆ సందర్భంలోనే మనం జడ్జర నుంచి రూ.6.80 పైసలకు తీసుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇప్పుడు మనం ఓపెన్ మార్కెట్లోకి వెళ్లిన తరువాత మనకు రూ. 4.63 పైసలు అదే తక్కువ రేటు, అక్కడ కొంత తీసుకున్నాము.

ఎన్.సి.సి. నుంచి లేదా ఆ విద్యుత్ సంస్థల నుంచి కొనుగోలు చేసుకున్న మాట వాస్తవమేనా ఏ ధరకు తీసుకున్నారని పొద్దున జానారెడ్డి గారు అడిగారు. థర్మల్ పవర్ టెక్ నుంచి 8 సంవత్సరాలకు రూ. 4.15 పైసలు చొప్పున మనం తీసుకున్నది. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 4.21 పైసకు తీసుకుంది అది కూడా 25 సంవత్సరాల అగ్రిమెంట్ చేసుకొంది. ఇక్కడ ఉన్న సభ్యులందరికి తెలియాల్సిన విషయం ఏమిటంటే, ఎక్కడకు వెళ్లినా మన ప్రభుత్వం మన ట్రాన్స్‌కో గానీ మన డిస్కమ్స్ గాని ఈ దేశం మొత్తంలోనే అత్యంత పారదర్శకంగా ఎంత వీలైతే అంత ఒక్క పైసా తక్కువకు ఎక్కడ దొరికితే అక్కడ తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికి కూడా మనం టెండర్ సిస్టమ్ లోనే వెళుతున్నాము.

చత్తీస్‌ఘడ్ ఒప్పందానికి సంబంధించి బయట ఉన్న కొంత మంది వ్యక్తులు, సభ్యులు కాదు, అహగాహనా రాహిత్యంతో సభ్యులను, పార్టీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం పదే పదే చేస్తున్నారు. జానారెడ్డిగారు చెప్పిన మాట వాస్తవం. దేశ అవసరాలకు సరిపోయేంత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఈ దేశం కలిగి ఉంది. కాని ఒక చోట నుంచి మరొక చోటకు పంపించడానికి లైన్లు లేవు. అది మన దురదృష్టం. ఆ విషయం గురించి ఈ సభలో చాలా మంది మంత్రులుగా పని చేసినటువంటి పెద్దలకు కూడా తెలుసు. మరి నార్త్ సౌత్ బీట్ కోసం పి.జి.సి.ఎల్. నుంచి లైన్ కావాలి, ఆ లైన్ ఇప్పుడు వస్తుంది. దాంట్లో మనం భాగస్వామ్యం తీసుకొంటే ఉత్తర రాష్ట్రాల నుంచి విద్యుత్ తెచ్చుకునే అవకాశం ఉంది. దాంట్లో భాగస్వామ్యం తీసుకోవాలని మన వాళ్లు ఎంత కోరినా అప్పటి ప్రభుత్వం లెక్కచేయలేదు. మన శాసనసభ్యులు రాజేందర్ గారు, హరీష్ గారు, రామారావు గారు ఇతర సభ్యులందరూ కలిసి కిరణ్ కుమార్ రెడ్డి గారి దగ్గరకు వెళ్లి అడిగితే తెలంగాణకు అవసరం కాని మాకేమి అవసరం అనుకుంటూ తొక్కుకుంటూ వెళ్లిపోయారు. మీలో పెద్దలు చాలా మంది సాక్ష్యం. కేవలం ఆ పి.జి.సి.ఎల్. లైన్ కోసం మాత్రం మనం వెంటనే చత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంట్ చేసుకోవాల్సి వచ్చింది. లాంగ్ టర్మ్ అగ్రిమెంట్ ఉంటేనే ఈ రోజు పి.జి.సి.ఎల్. లైన్‌లో మనకు షేర్ ఇస్తారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఎన్నో సందర్భాల్లో పదే పదే స్పష్టం చేశారు. ఆ అగ్రిమెంట్ చూపించే ఇప్పుడు మనం ఆ కారిడార్ లో షేర్ బుక్ చేసుకున్నాం. ధరకు సంబంధించి కూడా ఇంకా నిర్ణయం కాలేదు. అది వి.ఆర్.సి. నిర్ణయిస్తుంది. పెద్దలు ఏమైనా పొరపాటు జరిగిందని అనుకోవచ్చు. కాని అక్కడ కూడా చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతోనే మనం ఒప్పందం చేసుకున్నామన్న విషయాన్ని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

1,000 మెగా వాట్ల విద్యుత్ ఒప్పందం చేసుకోవడం ద్వారా ఆ రోజుకి మన రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అంతకంటే తక్కువలో బహుశా రూ.3 నుండి 4 రూపాయలకి ఉత్తరాది రాష్ట్రాల నుంచి మనం విద్యుచ్ఛక్తిని తెచ్చుకొనే అవకాశం దొరుకుతుంది. ముందుగా మనం అందులో భాగస్వాములు కావాలి. ఆ కారిడార్ లో మనకు హక్కులు రావాలనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

270 మెగావాట్ల నిర్మాణానికి సంబంధించి కూడా కొన్ని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. సూపర్ క్రిటికల్ 800 మెగావాట్లని మనం అనుకుంటున్నామో ఒక మెగావాట్ కు దాని కాస్ట్ రూ. 6.91 కోట్లు అవుతుంది. కాని ఈ విధంగా జరిగిన ఆదా వల్ల మనకు రూ.6.25 కోట్ల ఖర్చుతోనే ఇది పూర్తవుతుంది. ఇమ్మీడియట్‌గా

మనకు రూ. 700 కోట్లు సేవ్ అవుతుంది. దాని నిర్మాణం తక్కువలో తక్కువ అంటే 4 సంవత్సరాలలో పూర్తవుతుంది.

6.20 సా. కాని మనం రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయాలని బిహెచ్ఇఎల్‌తో ఒప్పందం చేసుకున్నాము. దాని గురించి మనవారికి కూడా తెలుసు. రాష్ట్రప్రజలకు కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాడు విద్యుచ్ఛక్తి విషయంలో రాష్ట్రం ఏ పరిస్థితిలో ఉందో, విద్యుచ్ఛక్తి చుట్టూ రాష్ట్రఏర్పాటు అంశాన్ని తిప్పి ఆనాటి పాలకులు ఏ రకంగా చేశారో, రాష్ట్రం వచ్చిన తరువాత కూడా మరల ఈ రాష్ట్రాన్ని కబళించాలనే కుట్ర ఏవిధంగా చేశారో అందరికీ తెలుసు. దానికి కూడా ఈ రాష్ట్రంలోని వారు కొంతమంది ఏ విధంగా వారికి సహాయం చేశారో , అది కూడా విద్యుచ్ఛక్తి ఆధారం చేసుకుని ఏ విధంగా చేశారో తెలుసు.

అందుకే ఆ రోజున్న పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ప్రతి క్షణం విద్యుచ్ఛక్తి గురించి ఆలోచన చేసి , ఎంత వీలైతే అంత త్వరగా ఈ రాష్ట్రప్రజలకు విద్యుచ్ఛక్తి విషయంలో ఒక భరోసా ఇవ్వాలని, ఈ రాష్ట్ర అభివృద్ధి మొత్తం కూడా విద్యుచ్ఛక్తి మీదనే ఆధారపడి ఉందని, ఆనాటి పాలకులు మొత్తం పారిశ్రామికరంగాన్ని తెలంగాణలో నాశనం చేయాలని కుట్రచేస్తున్నారని, పరిశ్రమలకు రోజుల కొద్దీ విద్యుత్ హాలిడేస్ ప్రకటించి, ఈ రాష్ట్రం నుండి పరిశ్రమలు తరలించే కుట్ర చేస్తున్నారని, ఆ తరువాత ఈ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి లేదని ప్రచారం చేసి, తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి చెందకుండా ఉండేలా ప్రయత్నం చేస్తున్నారని, ఈ రాష్ట్రంలో రైతాంగాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అందరికీ తెలుసు. నేను ఉపన్యాసం ఇవ్వడం కోసం మాట్లాడుతున్న మాట కాదు. ఇదే సభలో మేము ప్రమాణ స్వీకారం చేసినమొదటి రోజు నుండివిద్యుచ్ఛక్తి ఇవ్వలేని ప్రభుత్వం అని బదనాం చేసి, తెల్లవారే రైతుల వద్దకు వెళ్లి ఈ ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఇవ్వడం లేదు, అందుకే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రచారాలు చేశారు.

(శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నుండి అంతరాయం)

చాలు మీరు ఇచ్చే ఉపన్యాసాలు ఆపండి. నువ్వు నేర్చుకో. నీ దగ్గర నేర్చుకోవడానికి సిద్ధంగా లేము. నేను ఏది మాట్లాడినా ప్రజలలోకి వెళుతుంది, మీ పని అయిపోతుందని మీరు మధ్యలో అడ్డం వస్తున్నారని మాకు తెలుసు. ప్రభుత్వం మీద అనుమానాలు రేకెత్తించి, ప్రభుత్వం మీద అభాండాలు వేయడమే మీ పని మాకు తెలుసు. మేము అసత్యాలు మాట్లాడడం లేదు. జరిగిన విషయాలు మాత్రమే చెబుతున్నాము.

(శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నుండి అంతరాయం)

వీరు చేసిన ఘనకార్యాలన్నీ శాసనసభ చూసింది, ప్రజలు చూశారు. అవతల రాష్ట్రం పరిపాలకులు ఇచ్చిన ఎజెండాను ఈ అసెంబ్లీలో అమలు చేసే వారిని ప్రజలు చూస్తున్నారు. మేము మర్యాదగల వాళ్లం కాబట్టి మీలాగకాదు. మీలాగతిన్న ఇంటివాసాలు లెక్క పెట్టే వాళ్లం కాదు.

ఈ రాష్ట్రప్రజలకు భరోసా ఇవ్వడమే కాకుండా, దేశ విదేశాలలో ఉన్న పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చేలా పని చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రానికి వెళితే మాకు విద్యుచ్ఛక్తి విషయంలో ఎటువంటి డోకా లేదు. మా పరిశ్రమలకు 24 గంటలు విద్యుచ్ఛక్తి అక్కడి ప్రభుత్వం ఇవ్వగలుగుతుందన్న విశ్వాసాన్ని పెలకొల్పి ఈ రాష్ట్రం దేశంలోనెంబర్-1 రాష్ట్రం కావాలని, బంగారు తెలంగాణ నిర్మాణానికి విద్యుచ్ఛక్తి ప్రధానమైనదని ముఖ్యమంత్రిగారు ఆరోజే ఆలోచన చేసి, తక్కువ కాలంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నారు. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎన్ని సంవత్సరాల కాలం తీసుకుంటారు, గతంలో ప్రారంభించబడి, నిర్మాణం పూర్తి చేసుకోబడ్డ ప్రాజెక్టులను ఎన్ని సంవత్సరాల కాలంలో పూర్తి చేయబడాతాయనే ఆలోచన చేశారు. అదే సందర్భంలో మనం ఎంత కాలం విద్యుత్‌ను కొని ఇతరుల మీద ఆధారపడి ఉండడం సరైంది కాదని, వీలైనంత త్వరగా మన జెన్‌కో ఆధ్వర్యంలోనే ఉత్పత్తిని పూర్తి చేయాలని, స్వావలంబన సాధించాలని, 24 గంటలు విద్యుత్ ఈ రాష్ట్రంలోని అన్ని రంగాలకు అందించాలని, పారిశ్రామికంగా, వ్యవసాయికంగా ఇబ్బంది రాకుండా, అందరికీ అందుబాటులోకి తేవాలని ఉద్దేశ్యముతో ప్రయత్నం చేస్తున్న క్రమంలో బిహెచ్ఇఎల్ భారత ప్రభుత్వ రంగ సంస్థ వారు ముందుకు వచ్చి తాము తెలంగాణ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ప్లాంట్ త్వరగా నిర్మించాలని ప్రయత్నం చేస్తుందని, స్వయంగా వారే వచ్చి మా దగ్గర 270 మెగావాట్లు నిర్మాణానికి కావలసిన బాయిలర్స్ సిద్ధంగా ఉన్నాయి, మాకు అవకాశమిస్తే మేము రెండు సంవత్సరాల కాలంలోనే తాము పూర్తి చేసి అందిస్తామని ముందుకు వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రిగారు వెంటనే అది కేంద్ర ప్రభుత్వ సంస్థనే కాబట్టి వేరే అనుమానాలకు, అపోహలకు అవకాశం లేదని బిహెచ్ఇఎల్‌తో ఒప్పందం చేసుకొని ఆ పనిని వెంటనే ప్రారంభం చేసి దాని నిర్మాణాన్ని పూర్తి చేయించే పనిలో ఉన్నారు.

దానికి సంబంధించి జానారెడ్డిగారు అడిగిన ప్రశ్న వాస్తవం . అందులో తప్పు జరిగిందని అనడం లేదు, కొంతమంది వ్యక్తులు అంటున్నారు, ఈ విషయంలో ఆ సందేహాలను నివృత్తి చేయవలసిన అవసరం మన మీద ఉందని వారడిగినట్టుగా భావిస్తున్నాను. కాబట్టి మనకు నష్టం అనేది పెద్దగా ఏమీ లేదు. ఎందుకంటే 800

మెగావాట్సుకు సంబంధించి సూపర్ క్రిటికల్ ప్రాజెక్టుకు హయ్యర్ గ్రేడ్ కోల్ కావాలి. అది తప్పకుండా మనం ఇంపోర్టు మీద ఆధారపడవలసి ఉంటుంది. మన సింగరేణిలో దొరికే బొగ్గు, జెన్‌కో ఆధ్వర్యంలో తీసుకోబోతున్న తాడిచర్ల బొగ్గు, ఇవే మనకు ప్యూయల్‌గా ఉపయోగపడతాయి. ఇది రెండు సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసుకుంటాము. సూపర్ క్రిటికల్ వెళితే నాలుగు సంవత్సరాలు పడుతుంది. రెండు సంవత్సరాల కాలం ఏదైతే ఉందో ఆ రెండు సంవత్సరాల కాలంలో మనం బయట కొనుక్కొని రైతులకు సప్లై చేసే కరంటు ఏదైతే ఉందో, ఆ కాస్ట్, మనకు ప్రారంభంలోనే విద్యుచ్ఛక్తి ప్లాంట్ నిర్మాణంలో మిగులుతున్న రూ.700 కోట్లు ఖర్చు కలుపుకున్నప్పుడు, కొంత ప్యూయల్‌మీద ఎక్కువ ఖర్చు అవుతుందని భావిస్తున్నామో ఆ ఖర్చు పెద్ద లెక్క కాదు. ఇవి, అవి అన్నీ కలిపి లెక్క వేస్తే, మనకు ఆర్థికంగా ఎటువంటి నష్టం కలుగదని గౌరవ పెద్దలకు తెలియ చేస్తున్నాను. ఈ రోజు విద్యుచ్ఛక్తి విషయంలో రాష్ట్రంలో ఏమి జరిగిందో పెద్దలందరికీ కూడా తెలుసు.

6.30 సా. చిన్న, చిన్న అనుమానాలు నివృత్తయ్యాయని నేను భావిస్తూ, కట్‌మోషన్స్ ఉపసంహరించుకోవాలని, ఈ పద్దులను ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మా అనుమానాలను నివృత్తి చెయ్యమన్నాము. ఈ రాష్ట్రం మీద భారం పడుతుందంటే. వారు కాదని చెబుతున్నారు, మేము అవునని చెబుతున్నాము. ప్రజలు వినాలని, సభ అర్థం చేసుకోవాలని చెబుతున్నాము. ప్రాజెక్టుకు సంబంధించి దాంట్లో ఏడు వందల కోట్ల రూపాయలు సేవ్ అవుతుందని చెప్పారు. ఇప్పటివరకూ ఇంకా ప్రాజెక్ట్ మొదలు కాలేదు. ఇప్పుడు మొదలు పెట్టినా ఇంకొక రెండు సంవత్సరాలలో పూర్తవుతుందా లేదా అనే అనుమానం ఉంది. గత అసెంబ్లీ సమావేశాలలో 26 నెలల నుండి 33 నెలల లోపు భద్రాద్రి ప్రాజెక్టు వస్తుందని చెప్పారు. సంవత్సరం గడచిపోయింది, దానికి ఇంకా పర్యావరణ అనుమతులు రాలేదు. అది వచ్చిన తరువాత మొదలైనా ఇంకా రెండున్నర సంవత్సరాలు పడుతుంది. ఏడు వందల కోట్లు రూపాయలు సేవ్ అవుతుందన్నారు. నిపుణుల కమిటీ వేసి నివేదికను అందించమని అన్నారు. రాష్ట్రం మీద భారం పడుతుందని నేను చెబుతున్నాను. మీరు కమిటీ వేసి, విచారణ చేయించండి ఆ విధంగా ఒక నివేదికను ఈ సభకు సమర్పించండి, ప్రజలు అభినందిస్తారు. అదే విధంగా పవర్ విషయమై జెన్‌కో బ్యాక్ డౌన్ చేసుకున్న విషయంలో మనకు నష్టం జరిగిందా లేదా అని చాలా క్లియర్‌గా ఒక పాయింట్ అడుగుతున్నాను. ఒక యూనిట్ పవర్‌కి సుమారు ఆరు రూపాయలతో ప్రైవేట్ వారితో అగ్రిమెంట్ అవుతున్నారు. ఒక యూనిట్‌పవర్‌కి సంబంధించి జెన్‌కో బ్యాక్ డౌన్ అయితే, ఆ యూనిట్ బ్యాక్ డౌన్ అయిన దానికి స్థిర ఛార్జ్ రెండు రూపాయలు, బ్యాక్ డౌన్ చేసుకున్న జెన్‌కోకి కట్టాలి. అది ఆరు రూపాయలు అగ్రిమెంట్ చేసుకున్న వారి నుండి కట్టించాలి. ఈ విధంగా మొత్తం యూనిట్‌కు ఎనిమిది రూపాయలు అవుతుంది. ఒక వేళ పెనాల్టీ క్లాజ్‌ని వర్తింప చేసుకుంటే మూడు రూపాయల లాభం మిగులుతుంది. వినియోగదారులపై భారం తక్కువ పడుతుంది. పెనాల్టీ క్లాజ్‌ను వర్తింపచేశారా లేదా? వర్తింపచెయ్యకపోతే ఎందుకు చెయ్యలేదు. ఈ విషయమై సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించమని కోరుతున్నాను. ఆంధ్రా ప్రభుత్వం మిగులు కరెంట్ ఇస్తామన్నారు. నాకున్న సమాచారం ప్రకారం వాళ్లు కూడా టెండర్స్‌లో పార్టిసిపేట్ చేశారు. నాలుగు రూపాయల అరవై ఆరు పైసలకి లేదంటే అయిదు రూపాయల అరవై ఆరు పైసలకి మొత్తానికి టెండర్స్‌ని యాక్సెప్ట్ చేశారు. ఆ విధంగా టెండర్స్ ఒప్పుకున్నారు. మాకు మిగిలిన విద్యుత్‌ను 3-4 పైసలు తక్కువకి ఈ రాష్ట్రానికి ఇస్తామని అపతల గవర్నమెంట్ మీకు చెప్పిందా? ఆ విధంగా చెబితే, తక్కువకు ఇస్తామన్నప్పుడు ఎందుకు తీసుకోవడం లేదు. అలా చెప్పి ఉండకపోతే, చెప్పలేదు అని చెప్పండి, ఆంధ్రా గవర్నమెంట్‌సంగతి తేల్చుకోడానికి మీకు సహకరిస్తాము.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు నాలుగు విషయాలు అడిగారు.

جناب جعفر حسین نے چار مسائل کو اٹھایا، پہلی بات آپ نے Quli Qutub Shah Urban Development Authority کا مسئلہ اٹھایا۔ آپ نے 100 کروڑ روپے دیئے، لیکن اس سال بجٹ میں اس کے لئے 10 کروڑ رکھے گئے۔ آگے چل کر ہم اس میں اضافہ کی کوشش کریں گے لیکن آج پرانے شہر اور نئے شہر، ہم ہر جگہ حکومت کی طرف سے بہت بڑے پیمانہ پر پروگرام بھی لے رہے ہیں۔ تو اس کے تحت پرانے شہر کی بھی ترقی ہوگی مگر Quli Qutub Shah Urban Development Authority کے ذریعہ اس سال 10 کروڑ خرچ کئے جائیں گے۔ Two Bedroom houses کے بارے میں بھی آپ نے بات کی۔ اس اسکیم کے بارے میں جہاں تک مجھے خبر ہے، ہمارے منسٹر صاحب نے کل بتایا کہ HUDCO کے ساتھ اس ماہ کے آخر تک ایک arrangement ہو رہا ہے، جیسے ہی وہ MoU ہو جاتا ہے فوری ٹینڈر بھی بلائیں گے اور فوری ان گھروں کا پروگرام شروع کریں گے۔ موسی ندی کے بارے میں آپ نے بات کی، Musi rejuvenation and Musi beautification کے بارے میں حکومت پوری طرح سے سنجیدہ ہے، میں خود ہمارے آفیسرس کو لے کر دو، تین بار گیا ہوں، میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ نہ صرف موسی ندی کا rejuvenation بلکہ اس کا beautification بھی ہماری ذمہ داری ہے۔ اور اس میں ہم لوگ ایک کلومیٹر کی stretch کو موڈر ہے ہیں ایک pilot project کے طور پر کرنے کیلئے، چاہے وہ اپل گھاٹ سے ایک کلومیٹر یا اس سے اوپر ہم لوگ لینے کی کوشش کر رہے ہیں، تین وقت پر اس کو شروع بھی کیا جائے گا اور ختم بھی بہت جلد کرنے کی کوشش کریں گے اور آپ نے Corporators کی بھی بات کی، ان کے بجٹ کا جہاں تک مسئلہ ہے وہ طے کرنے والا ادارہ GHMC ہے، حکومت اس میں دخل اندازی نہیں کرے گی، لیکن جہاں تک مجھے خبر ہے، فی الحال اس سے پہلے جو قواعد و ضوابط جاری رکھا جائے گا، کوئی تبدیلی ہوگی تو GHMC اس کا فیصلہ لے گی۔

రేవంత్ రెడ్డి గారు మండల విషయాలు, గ్రామాల విషయాలు అడిగారు. అప్పుడు సమయాభావం వల్ల చెప్పలేకపోయాను. అందులో ఏ విధమైన కన్‌ఫ్యూజన్ లేదు. మనకు మొత్తం 438 మండలాలున్నాయి. అందులో గ్రామ పంచాయతీల సంఖ్య 8695. మీరు కోట్ చేసిన నంబరు ఏదైతే ఉందో, అది "నరేగ" ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించినది. 436 మండలాలలో, 8517 గ్రామ పంచాయతీలలో "నరేగ" ఇంప్లిమెంటేషన్ జరుగుతుందని చూపించడం జరిగింది. అందులో వ్యత్యాసం లేదు, కన్‌ఫ్యూజన్ లేదు. మొన్న కొన్ని మున్సిపాలిటీలలో కొన్ని గ్రామాలు విలీనమయ్యాయి. అవి కూడా తీసివేసిన తరువాత ఈ నంబర్ వచ్చింది. 8695 అనేది ఖరారు చేసిన నంబర్ అని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

6.40 సా. శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా విషయాలు అడిగారు. కానీ నేను ఎక్కువ లోతుకు వెళ్లను. ఎందుకంటే జీవన్‌రెడ్డి గారు పక్కనుంచి తల ఊపేస్తున్నారు. రీ-ఇంజనీరింగ్‌కు సంబంధించి అలాంటి పరిణామాలు మళ్లీ జరగకూడదనే ధోరణిలో చెప్పారు. అటువంటివి జరగొద్దనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ నిర్ణయం తీసుకున్నా ఆచితూచి నాలుగు రోజులు ఆలస్యమైనా పరవాలేదు. అందుకనే అనుభవజ్ఞులను, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనలను పరిగణనలోనికి తీసుకొని ప్రభుత్వం పక్కాగా ముందుకు పోతున్నది. జానారెడ్డి గారు దాదాపు 2లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని చెప్పారు. కానీ ప్రభుత్వం తీసుకున్న లెక్కల ప్రకారం ప్రాణహిత-కాళేశ్వరంలో ఇప్పటికే కొంత ఖర్చు చేయడం జరిగింది. కాబట్టి సుమారు లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయి. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.25 కోట్లు కేటాయించుకుంటున్నాం. వచ్చే సంవత్సరం మీ అందరి సహకారంతో మరింత బడ్జెట్‌ను పెంచుకొని అంటే అవసరమనుకుంటే రూ.35 కోట్లు కేటాయించుకొని ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది.

నీటి లభ్యత గురించి జానారెడ్డి గారితోబాటు రేవంత్ రెడ్డి గారు కూడా అడిగారు. పాలమూరు-రంగారెడ్డి వరద జలాల మీద ఆధారపడిన మాట వాస్తవమే. అయితే ఈ ప్రాజెక్టుకు నికర జలాలను కూడా సాధించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం అటు సుప్రీం కోర్టులో, కృష్ణా ట్రైబ్యునల్ దగ్గర గట్టి వాదనలను వినిపిస్తున్నది. నేను కొన్ని విషయాలను ఈ హౌస్ ద్వారా చెప్పడం మూలంగా ప్రత్యర్థులకు మనమే అనుసరంగా ఆయుధాలను సమకూర్చినట్లవుతుంది. కాబట్టి గౌరవ సభ్యులకు సదరు విషయంలో ఎలాంటి క్లారిఫికేషన్‌లు కావాలన్నా మా అడ్వొకేట్ జనరల్ గారు, చీఫ్ ఇంజనీర్ గారు, ఇఎన్‌సి గారు క్లారిఫై చేస్తారు. ప్రభుత్వం నికర జలాలను సాధించే విషయంలో పూర్తి అవగాహనతోనే ముందుకు పోతున్నది. ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఏం చేయాలనే ఆలోచనతో కృష్ణా నదిలో 299 టి.ఎం.సిల నికర జలాలు గానీ వరద జలాలు గానీ సమర్థవంతంగా మహబూబ్‌నగర్ జిల్లా ద్వారా నల్గొండ, రంగారెడ్డిజిల్లాకు ఎలా వాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పూర్తి అవగాహనతో ముందుకు పోతున్నది. ఎందుకంటే మనం ఒకవైపు సుప్రీం కోర్టులో మరోవైపు కృష్ణా ట్రైబ్యునల్‌లో పోరాటం చేస్తున్నాం. కాబట్టి కొన్ని అంశాలను నేను చెప్పలేకపోవచ్చు గానీ సభ్యులకు చెప్పడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. సంబంధిత అధికారులొచ్చి మీకు వివరిస్తారు. మీకు ఎలాంటి సందేహాలున్నా అధికారులను అడిగి తెలుసుకోవచ్చు.

పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లుగా రోజూ రెండు టి.ఎం.సిల వరద జలాలు అంటే 40 రోజులే ఉంటాయని చెప్పారు. అవసరమనుకుంటే నికర జలాలను కేటాయించుకుందాం. దీనికొక స్ట్రాటజీ ఉన్నది. 299 టి.ఎం.సిల నికర జలాలతోబాటు మరికొన్ని టి.ఎం.సిల నీటిని కూడా మనం సాధించుకుంటాం. ఆ విధంగా సాధించుకోవడం కోసం ప్రభుత్వం ఇంకొకవైపు ప్రయత్నం చేస్తున్నది. మొత్తానికి నీటి కేటాయింపులు సాధించుకొని పూర్తి స్థాయిలో వారు చెప్పిన ఆయకట్టుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని అందిస్తాం.

పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల తరపున నిరంతర పోరాటం చేస్తామని చెప్పారు. పోరాటం చేయడం ప్రతిపక్షాల బాధ్యత కానీ ఆ అవకాశం మీకు రాదు. మేం గతంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తామని చెప్పాం, సాధించాం. అట్లాగే సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా వీలైనంత త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. ప్రతిపక్షాలకు పోరాటం చేసే అవకాశం రాకుండా మేం చూసుకుంటాం. ప్రాణహిత ప్రాజెక్టు ఎత్తు 148-152 మీటర్ల గురించి మాట్లాడారు. ప్రాజెక్టు ఎత్తుకంటే నీటి లభ్యత ముఖ్యమైనది. మనం అనుకున్నట్లుగా 150 టి.ఎం.సిల నీళ్లు అక్కడ లేవని నేను చెప్పడం, మీరు చెప్పడం కాదు. అక్కడ నీళ్లు లేవని సిడబ్ల్యుసి కూడా ఒక లేఖ రాసింది. గతంలో బ్యారేజీలు కట్టకుండా కొనాకు వచ్చి కాలువలు తవ్వారు. కాబట్టి నేను విమర్శలు చేయదల్చుకోలేదు. ప్రాణహిత ప్రాజెక్టు ఎత్తు గురించి పక్క రాష్ట్రంతో మాట్లాడకుండా, ఎలాంటి ఒప్పందం లేకుండా, ఎత్తుమీద నిర్ణయం తీసుకోకుండా, అగ్రిమెంట్లు లేకుండా గత ప్రభుత్వం కాలువలు తవ్వేసింది. జరిగిందేదో జరిగింది. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. వాటిమీద పెట్టిన ఖర్చు వృథా కావద్దని,

అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే రీ-ఇంజనీరింగ్. గోదావరి నదిమీద మహారాష్ట్ర ప్రభుత్వం చాలా బ్యారేజీలు కట్టేసింది. మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఎస్సారెస్పీ ఈ సంవత్సరం పూర్తిగా ఎండిపోయింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉత్తర తెలంగాణ జిల్లాలన్నింటిని సస్యశ్యామలం చేయాలనే ఉద్ధేశంతో 16 లక్షల ఎకరాలకు ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు ఇవ్వడమే కాకుండా ఇప్పటికే పూర్తిస్థాయిలో నిర్మించబడిన ఎస్సారెస్పీ స్టేజ్-I, స్టేజ్-II, వరద కాలువ, నిజాంసాగర్, సింగూర్‌ల కింద ఉన్న 17 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం కోసం కూడా రీ-ఇంజనీరింగ్ ఆలోచన చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు రాంమోహన్‌రెడ్డి గారు ప్రాణహితలో రంగారెడ్డి జిల్లాకు 2 లక్షల 50వేల ఎకరాలకు ఆలోచనచేస్తే ఇప్పుడు పాలమూరు ఎత్తిపోతల పథకం కింద 2 లక్షల 70వేల ఎకరాలకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. పరిగి నియోజకవర్గానికి ప్రాణహిత-చేవెళ్లలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 31వేల ఎకరాలకు ప్రణాళిక చేస్తే ఇప్పుడు పాలమూరు ఎత్తిపోతల పథకం కింద 78వేల ఎకరాలకు మా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. అంటే డబుల్‌కంటే ఎక్కువ నీళ్లు పరిగి నియోజకవర్గానికి వస్తున్నాయి. కాబట్టి సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

రంగారెడ్డి జిల్లాకు సంబంధించి మూడు ప్రణాళికలతో ముందుకు పోతున్నాం. ఒకవైపు పాలమూరు ఎత్తిపోతల పథకం. ముఖ్యంగా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు డిండి ఎత్తిపోతల పథకం ద్వారా వారికి నీళ్లు అందే అవకాశముంటుంది. మనం కొండపోచమ్మ సాగర్ నుంచి రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంలోని 4 మండలాలకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. మా ప్రభుత్వం ప్రాణహిత – కాళేశ్వరం, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు ఎత్తిపోతల పథకాలను రూపకల్పన చేసింది. అంటే ఈ మూడింటి ద్వారా రంగారెడ్డి జిల్లాలో మీరు గతంలో ఆలోచించిన దానికంటే రెట్టింపు ఆయకట్టును ఈ ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి గౌరవ సభ్యులు అడిగారు. ఇందులో వాస్తవానికి 3లక్షల ఎకరాలకు ఆయకట్టు రావాలి. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు నడిపిస్తున్నది. ఈ ఖరీఫ్ సీజన్‌కే 2లక్షల 50వేల ఎకరాలకు కల్వకుర్తికి నీళ్లు అందించడం కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నది. ఇకపోతే పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని 30 మాసాలలో పూర్తి చేస్తారా అని అడిగారు. తప్పకుండా పూర్తి చేస్తాం. మీ నాయకుడు చంద్రబాబునాయుడు గారు ఇబ్బందులు పెట్టకపోతే తప్పనిసరిగా 30 మాసాలలో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. ఒకవేళ ఇబ్బందులు పెట్టినప్పటికీ అయిదారు నెలలు అటు, ఇటుగా పూర్తి చేస్తాం.

అదే విధంగా పెండింగు ప్రాజెక్టుల విషయంలో వ్యయం ఇంకా ఎక్కువ అవుతుందని పెద్దలు జానారెడ్డిగారు చెప్పారు. రూ.15,700 కోట్లుగా మేం అంచనా వేశాం. That includes land procurement, escalation and works value అన్ని కలిపితేనే రూ.15,700 కోట్లుగా మేం అంచనా వేశాం. ఈ ప్రభుత్వం ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేసుకుంటూ సాగునీటిని అందిస్తూ ముందుకెళ్లి రైతుల కన్నీళ్లు తుడవాలని ముఖ్యమంత్రిగారు పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు మేం ప్రణాళిక చేస్తున్న రీ ఇంజనీరింగ్ కావచ్చు, గత ప్రాజెక్టులు కావచ్చు, ముందు కొంత ఆయకట్టు వచ్చే విధంగా ముందుకెళ్లాలనుకుంటున్నాం తప్ప మొత్తం పూర్తయ్యే వరకు ఆగాలనో లేదంటే గతంలో మాదిరిగా పెద్దఎత్తున ప్రాజెక్టు పనులను మొదలుపెట్టి ఎక్కడా నీళ్లు రాని పరిస్థితిని మా ప్రభుత్వం తీసుకురాదు. మాకు అటువంటి సంకుచిత స్వభావం అసలే లేదు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతులు ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి ముఖ్యం. పెండింగు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో ప్రాధాన్యతనిస్తూ ఎంత బడ్జెట్ అవసరమైనా వాటిని తిరిగి రీ అప్రాప్రియేషన్ చేసుకోనైనా సరే వాటిని పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది.

పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ క్రికెట్ ఆడుతున్నారు, కబడ్డీ ఆడుతున్నారు, ఇప్పుడేం ఆడుతారో అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ఆటలు ఆడదు. తాగునీటి బాటలు వేస్తారు. రైతాంగాన్ని సాగునీటి బాట పట్టిస్తాం. మేం చెప్పిన విధంగా ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతిపక్షాలు ఆశించిన విధంగా ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలు ఆశించిన విధంగా, మరీ ముఖ్యంగా ఈ రాష్ట్ర రైతాంగం ఆశించిన విధంగా రాష్ట్రప్రజలకు మాట ఇచ్చిన ప్రకారంగా యుద్ధప్రాతిపదికన ఈ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేస్తుంది. దానికి మీ అందరి సహాయ సహకారాలు కూడా ఉండాలని కోరుకుంటూ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవంగా ఇరిగేషన్‌కు సంబంధించిన డిమాండ్లను ఆమోదించి మన సభ హుందాతనాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా సహకరించాలి. ఎందుకంటే నార్మల్‌గా ప్రతిపక్షమంటే వాకౌట్ చేయాలి, వాకౌట్ చేయకపోతే ప్రతిపక్షం కాదు, వాకౌట్‌చేస్తేనే ప్రతిపక్షం అనేటటువంటి మూస పద్ధతి నుంచి దయచేసి బయటకు రావాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇప్పటికే వాకౌట్‌లు రెగ్యులర్‌గా చేశారు. వాకౌట్, వాకౌట్ చేసుకుంటూ పోతే చివరికి నాకౌటో, డకౌటో అయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే దయచేసి ఇంకా

ఏమైనా మంచి సూచనలుంటే ఇవ్వండి. మేం వాటిని తప్పనిసరిగా స్వీకరిస్తాం తప్ప వాకౌట్‌లు, నాకౌట్‌లు, డకౌట్‌లు లేకుండా చూసుకుంటే మంచిది.

6.50 సా. శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీ విజ్ఞప్తి మేరకు వాకౌట్ ముఖ్యమా, ఇప్పుడు మనం చేసిన టాకౌట్ ముఖ్యమా, వారు కోరినట్లుగా వాకౌట్ అనేదే విధానం కాదని, నేను ఇంతసేపు మాట్లాడింది, కేవలం మాట్లాడుకున్న అంశాలు, సాధ్యాసాధ్యాలు, వాస్తవరూపాలు దాల్చడానికి, నిజమైన ఫలితాలు ఇవ్వడానికి కేవలం మేమేదో మాట్లాడి టెక్నికల్‌గా మేము వ్యవహరిస్తున్నామని, ప్రభుత్వానికి మేము చెప్పాల్సిందేదో చెప్పాము ఆ తరువాత ఏమైనా కానీ అనే ధోరణి కాకుండా ఉండటానికే ఇంత సేపు మేము వాదన చేశాము. రాష్ట్ర ప్రజలందరూ మేము మాట్లాడిన విషయాలను గమనించి తగిన విధంగా ప్రజలు చెప్పేదానికి తగిన సమయం తీసుకుంటాము. ప్రజలు వ్యవహరించే దానికి సమయం తీసుకుంటాము. ప్రజలు గమనించవల్సిందిగా ఈ సభా పక్షాన నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారికి హృదయ పూర్వక ధన్యవాదములు. ప్రజలు అన్ని విషయాలను కూడా గమనిస్తారు. గత 22 మాసాలుగా అన్ని విషయాలను గమనిస్తున్నారు. హైదరాబాద్, వరంగల్, నారాయణఖేడ్‌లో గమనించారు. చివరికి అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే. ప్రజాస్వామ్యంలో మాకు ప్రజల మీద సంపూర్ణ, అపార విశ్వాసం ఉన్నది. మా వాదన, మీవాదన విన్నారు. మీ 10 సంవత్సరాల పనితీరుని గమనించారు. వరుసగా తీర్పులు ఇస్తూనే ఉన్నారు. తప్పకుండా ప్రజలకే వదులుతున్నాము. ప్రజలపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Cut Motions from 75-192 are before the House."

(PAUSE)

Motion was negatived and the Cut Motions were lost. **(అనుబంధం-3)**

DEMAND No. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAND DEVELOPMENT

MADAM DEPUTY SPEAKER: The question is:

Sri T. Jeevan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding failure of the Government in converting the Charminar Into Pedestrain Zone.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding failure of the Department in cleaning the Hussain Sagar lake as assured by the 'Chief Minister.

Sri T. Ram Mohan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding intentional re-alignment in Metro Rail Project which passing in front of Assembly Buildings.

Sri T. Jeevan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding not taking any action on the person's who have encroached the lake's place and constructed huge structures in Hyderabad.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

For not taking any proper measures by the Municipal authorities on the property Tax defaulters in the State specially in Hyderabad.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

For not taking proper measures for laying of Roads in Hyderabad, Where the roads are in most dilapidated condition.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding failure of the GHMC in implementing the G.O.III,

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

The authorities of GHMC have failed in identifying the eligible beneficiary for allotment of Double Bed Room House, at IDH Colony, Hyderabad.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Due to delay in completion of Metro Rail Works the cost escalation has gone over Rs. 2000 crores.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

For not taking any measures to complete the Metro Rail by the year 2017, and authorities estimated that there is at least 1 1/2 years delay.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

Regarding not taking suitable measures in clearning the Nalas and Drains in Hyderabad, which are over flowing in Several localities in Hyderabad.

Dr. K. Laxman: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

వరంగల్‌పట్టణం – ఎన్. జి. ఓస్. కాలని బాగు చేయనందుకు.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urban Development 100/-

కాకతీయ యూనివర్సిటి – ములుగు రోడ్డు (వరంగల్ జిల్లా) పెద్దమ్మ గడ్డ రోడ్డు బాగు చేయనందుకు.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

వరంగల్ పట్టణం (హన్మకొండ) లోని రీన్‌రమాల్‌నగర్‌లో రోడ్డు పూర్తిగా బాగు చేయనందుకు.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

వరంగల్ పట్టణంలోని (మున్సిపల్ ఆఫీసు వెనుక) మ్యూజికల్ గార్డెన్ పని ప్రారంభించనందుకు.

Sri R. ravindra Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

నగరశివారు ప్రాంతమైన ఉప్పల్‌లో అవసర నిమిత్తమై మంచినీరు దొరకక ట్యాంకర్ల వారు కలుషితమైన నీరు సరఫరా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

హైదరబాద్ నగరశివారు ప్రాంతాలకు మంచినీటి విడుదలలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Madam, I beg to Move:

To reduce the allomentof Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచనందుకు, ప్రస్తుతం పెంచిన వేతనాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెంచనందుకు పి. ఎఫ్.ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రైవేటు ఎజెన్సీలు సక్రమంగా వేతనాలు యివ్వకుండా, వారంతపు సెలవులు యివ్వకుండా, పనిభద్రత, సామాజిక భద్రత లేకుండా యిబ్బందులకు గురిచేస్తున్న తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4815,53,91,000/- for Municipal Administration & Urband Development 100/-

మున్సిపాలీటీ సీవరేజ్ బోర్డుల్లో పారిశుద్ధ్య (మ్యాన్‌హోల్స్) కార్మికులు మురుగు నీటిలో మునిగి పనిచేసే విధానాన్ని రద్దు పర్చనందుకు, ఆధునిక పరికరాలను ఉపయోగించనందుకు, ప్రమాదాల్లో మరణించినా ఎక్స్‌గ్రేషియా యివ్వనందుకు నిరసనగా.

DEMAND No. XI - ROADS & BUILDINGS

Dr. T. Ram Mohan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

Regarding failure of the Government in Getting the National High Ways from Central Government.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

Regarding laying of Road (BT) from Yellampeta Stage to Rice Mill, in Warangal District, in favour of a MLA for his Son's Rice Mill, by the R & B by spending Rs. 4. crores.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

Regarding failure of the Government in taking action on the Contractors of Rajiv Rahadari ile., Hyderabad - Karimnagar National Highway.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

Regarding failure of the Government in getting repaired of several State High Ways which are in most dilapidated condition.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

Regarding failure of the Government in errecting the Sign Boards in several National High Way Roads and also State High Way Roads, causing huge number of accidents there by loosing several lives.

Dr. K. Laxman: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

రాజంపేట మండల కేంద్రం – నల్లగొండ జిల్లా యాదగిరిగుట్ట – చెర్యాల రోడ్డు వెడల్పులో రైతులకు పరిహారం ఇవ్వనందుకు.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

నల్లగొండ జిల్లా, చింతమండలంలో ఎమ్. మల్లెపల్లి – మర్రిగూడ, మండలం మెరగండపల్లి రోడ్డు నిర్మాణం చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

వరంగల్ జిల్లా, చిల్కాల మండలం – ద్వారల్‌పేట, టేకుమట్ల – గర్వీలపల్లి రోడ్డు నిర్మాణం చేయనందుకు.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహింపట్నం మండలం, ఉప్పరి గూడెం – మంగల్ పల్లి గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేయనందుకు.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని – భద్రచలం పట్టణంలోని భువన్ దాస కాలనీ ఆర్.అండ్.బి చర్ల రోడ్ నుండి వయా గ్యాస్ గొడన్ నుండి

వెంకటేశ్వర టెంపుల్ వరకు రహదారి సి.సి. రోడ్ నిర్మించాలి. పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్ అధికార్లకు అనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – వాజేడు మండలం – ధర్మారం గ్రామం నుండి గోదావరి ఒడ్డు వరకు రహదారి నిర్మాణం – మధ్యలో వున్న వాగుకు బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులకు పలు పర్యాయములు కోరినప్పటికి నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా. (I.T.D.A.) వారు

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – దుమ్ముగూడెం మండలం, పైట్ నాగారం గ్రామం ప్రక్కనగల వాగుపై బ్రిడ్జిలేని కారణంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణంకు అవసరమైన చర్యలు చేపట్టాలని అనేకపర్యాయాలు పంచాయతీ రాజ్ డిపార్టుమెంటకు విజ్ఞప్తి చేసినా, పరిశీలించి నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – చర్ల మండలం సత్యనారాయణపురం ఆర్.అండ్.బి. రోడ్ నుండి పెద్దపల్లిమీదుగా 8 కి.మీ. దూరం ఉన్నటువంటి రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. నిధులు మంజూరి చేసి రహదారిని పునరుద్ధరించాలని అధికారులకు అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని – దుమ్ముగూడెం మండలం మారుచిక, ఆర్.అండ్.బి. రోడ్ నుండి బొల్ల – నాగేశ్వరరావు గారు ఇంటి వరకు ఉన్న రహదారి అధ్వాన్నంగా ఉన్న దానిని సి.సి. రోడ్లు చెయ్యమని ఆర్.అండ్.బి. అధికార్లు అనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికి – నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

రోడ్లు వేయటం, త్రవ్వటం, మ్యాన్ హోల్స్ మరమ్మత్తులు చేయకుండా వాహనదారులు ప్రమాదాలకు కారణమౌతున్న తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

జాతీయ రహదారుల్లో మధ్య డివైడర్లలో మొక్కలు పెంచి రాత్రి వేళలో ఎదురెదురు వాహనాల ఫోకస్‌ను నివారించాలనే నిబంధనను పాటించకుండా ప్రమాదాలకు కారణమౌతున్న తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

జాతీయ రాహదారులపై స్పీడు నియంత్రణ పర్యవేక్షణ సక్రమంగా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4481,91,95,000/- for Roads and Buildings 100/-

పట్టణాల్లో ఫుట్‌పాత్‌లు మాయమౌతున్న, ప్రజలకు నడవడానికి యిబ్బందులు కలుగుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXXI - PANCHAYAT RAJ

Sri T. Jeevan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం గ్రామ పంచాయితీలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులను బదిలి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీ కార్యాలయాల్లో కంప్యూటీకరణ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయితీలలో స్వచ్ఛమైన త్రాగు నీటిని సప్లయ్ చేయలేనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీ కార్యాలయాలకు స్వంత భవనాలను సమకూర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రంలోని పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని పలు రోడ్లు అస్థవ్యస్తంగా మారినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

తుర్కపల్లి మండలం (నల్లగొండ జిల్లా) ముల్కల పల్లి గ్రామం – రాంపూర్ తండాలో మంచినీటిని కల్పించనందుకు.

Dr. K. Laxman: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాయకల్ మండలం - కరీంనగర్ జిల్లా - భూపతి పూర్ గ్రామంలో మంచి నీటి సౌకర్యం కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

జవహర్ నగర్ గ్రామం - శామీర్ పేట మండలం - రంగారెడ్డి జిల్లాలో అంధులకాలనీలో మంచినీరు రోడ్డు సౌకర్యం కల్పించనందుకు.

Sri R. Ravindra Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

గ్రామానికి, మరో గ్రామానికి అనుసంధానంగా వున్న రోడ్డు పూర్తిగా పాడైపోయినా ప్రభుత్వం వారు వాటిపై ప్రత్యేక దృష్టి సాగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీలలో, ముఖ్యంగా ఫ్లోరిసిస్ ప్రాంతాలు మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

పూర్తి స్థాయిలో ఎండాకాలం ప్రారంభంకానప్పటికీ, ఇప్పటికే ప్రారంభమైన తీవ్రమైన త్రాగునీటి సమస్య పరిష్కారానికై చర్యలు చేపట్టని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

రాష్ట్రవ్యాపితంగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు పరచి, పని గంటలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని - భద్రాచలం పట్టణంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది - ప్రక్కనే గొదావరి ఉన్నప్పటికి - ఇది దేశంలోని పుణ్యక్షేత్రం - అనేక మంది వేలాదిగా భక్తులు వస్తుంటారు వారికి నీళ్లులేక యిబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను ఆర్.డబ్లు.ఎస్ అధికార్లకు విజ్ఞప్తి చేస్తునప్పటికి పట్టించుకొనలేదు. అందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని - భద్రాచలం పట్టణంలోని అంతర్గత రోడ్డు, రహదారులు లేక ప్రజలు అనేక యిబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు కూడా లేవు నీటి పరిష్కారం కోసం 50 కోట్లు నిధులు మంజూరు చేయాలని పంచాయిత్ రాజ్ డిపార్టుమెంట్ అధికార్లకు విజ్ఞప్తి చేసినప్పటికీ - పట్టించుకొనలేదు అందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో వెంకటాపురం మండలం రామచంద్రాపురం గ్రామంలోని కుంజా వారి గిరిజన గుంపుకు మంచినీళ్ల సదుపాయం లేదు. బోరు లేదా పైపులైను వేయాలని కోరినప్పటి ఆర్.డబ్లు.ఎస్. అధికార్లు పట్టించుకోలేదు, నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో - వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా నుండి రంగరాజు గారి ఇంటివరకు సిసి రోడ్ వేయమని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులను కోరినప్పటికీ నిధులు మంజూరు చేసి, రోడ్డు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో - వెంకటాపురం మండల కేంద్రంలో ఎస్.సి., ఎస్.టి., బిసి., లు ఉండబడిన అంబేద్కర్‌నగర్ నుండి ఎస్.టి. గుంపు వరకు, బిసి మరిగూడ ఎస్.సి.లు ఉన్న వెంగళరావు పేట నుండి అంబేద్కర్ నగర్ వరకు రోడ్ల నిర్మాణం గురించి పంచాయితీ రాజ్ అధికార్లకు అనేక పర్యాయాలు చెప్పినప్పటికి పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో - భద్రాచలం పట్టణంలోని సుందరయ్యనగర్‌లోని కాలనీలకు అంతర్గత రోడ్ల (సిసి) రోడ్ల నిర్మాణం చేపట్టాలని పంచాయితీరాజ్ అధికార్లకు అనేక మార్లు విజ్ఞప్తి చేసినప్పటికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గం - చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మాణం చేపట్టాలని అనేక సార్లు

– ప్రభుత్వ అధికార్లకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు అందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గం – దుమ్ముగూడెంలో ఎస్.సి కాలనీ మరియు వివిధ కాలనీలకు అంతర్గతంగా సిసి రోడ్లనిర్మాణం చేపట్టాలని అధికారులకు అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసినా పరిశీలించి నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గం – వెంకటాపురం మండలం, ఏదిర గ్రామానికి మంచి నీటి సౌకర్యం ఆ గ్రామంలో వున్న అన్ని గిరిజన కాలనీలకు పరిశుభ్రమైన నీరు, గోదావరి నది నుండి నీళ్లు అందించుటకు నిధులు మంజూరి చేయమని కోరినప్పటికి నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గం – వాజేడు మండలంలో గల క్రిష్ణాపురం – టేకుల గూడెం కాలు – గిరిజన గ్రామాలకు త్రాగు నీరు అందించుటకు అక్కడ రిపేర్లకు గ్రామాలకు నిధులు మంజూరి చేయనందుకు, ఎమ్. ఆర్. డబ్ల్యు. ఎస్. అధికార్లు అనేకపర్యాయాలు కోరినప్పటికి నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

గ్రామ పంచాయితీ కార్మికులు కనీస వేతనం యివ్వాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

స్థానికసంస్థలకు 73, 74 రాజ్యాంగ నిబంధన ప్రకారం నిధులు, విధులు కల్పించి అభివృద్ధి చేయాలనే రాజ్యాంగ సూత్రాన్ని అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లు బకాయిలను ప్రభుత్వమే భరించాలని, ఇంటర్నల్ డ్రైన్‌లు, రోడ్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – వెంకటాపురం మండల కేంద్రంకు దగ్గరగా ఉన్న చొక్కుల గ్రామంలో అంతర్గత రోడ్లు సి.సి. రోడ్లు నిర్మాణం చేపట్టాలని పంచాయితీ రాజ్‌శాఖను కోరినా నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – వెంటాపురం మండలం ఆలుబాక గ్రామం నుండి గోదావరం గ్రామం వరకు సిసి రోడ్ వేయాలని పంచాయితీ రాజ్‌శాఖ అధికారులను కోరినప్పటికీ నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the alloement of Rs. 4686,16,21,000/- for Panchayat Raj 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – చర్లమండలం C కత్తిగూడెం గ్రామం నుండి G.P. వెళ్లేవరకు సిసి రోడ్డు వెయ్యమని పంచాయతీరాజ్ అధికారులను అనేక సార్లు దరఖాస్తులు పెటినా నిధులు మంజూరి చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND No. XXXII - RURAL DEVELOPMENT

Smt. D.K. Aruna: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

రాష్ట్రంలోని గ్రామాలలో ఉచితవైఫై సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotement of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

రాష్ట్రంలో అనేక గ్రామాలలో స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

రాష్ట్రంలో అనేక గ్రామాలలో రూరాల్ సౌకర్యాలను మెరుగు పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో మరుగుదొడ్డి సౌకర్యాలను కల్పించలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotement of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో వీధిలైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కరువు మండలాల్లో 200 రోజులకు పెంచాలని, కూలి 300 రూపాయలకు పెంచాలని, వలసలు నివారించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మిషన్ కాకతీయ పనుల్లో మెత్తని స్వభావం కలిగిన భూముల్లో పనులు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాలలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించనందుకు, కూలీ సకాలంలో యివ్వనందుకు, మేట్లకు వేతనాలు పెంచి, ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో సక్రమంగా అమలు జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

భద్రాచలం నియోజకవర్గం - దుమ్ముగూడెం మండలం, పెద్దలవెల్లి గ్రామంలో అంతర్గత రోడ్డు, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్ శాఖ వారిని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

భద్రాచలం నియోజకవర్గం - చర్ల మండలం, లింగాపురం నుండి తాలిపేరు దగ్గర గల కొత్త దండు పేటవరకు బిటిరోడ్డు వేయాలని అనేకపర్యాయాలు పంచాయతీరాజ్ శాఖకు ధరఖాస్తులు పెట్టినప్పటికీ నిధులు మంజూరి చేసి రోడ్డు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6344,54,04,000/- for Rural Development 100/-

భద్రాచలం నియోజకవర్గం - చర్ల మండల కేంద్రంలో అంతర్గత రోడ్లు వివిధ కాలనీలకు అంబేద్కర్‌నగర్, విజయపురి కాలనీ, లెనిన్ నగర్ తదితర కాలనీలకు నిధుల మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తులు చేసినా నిధులు మంజూరు చేయక పోవడం పట్ల నిరసనగా.

DEMAND No. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

dr. T. Ram Mohan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

Regarding failure of the Government allocating a Major amount of Rs. 1000 crores for completion of Nettampally, Kalwakurthy, Bhima and Lendi Projects, causing severe drought in the Mahaboobnagar District.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

Regarding the Government in contemplating to Re-engineering 25 Irrigation Projects as such an additional burden of Rs. 2700 crores is causing to the ex-chequer.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

Regarding Government indulged in the thousands of crores of scam in the Water Grid Pipe Line Procurement.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

Regarding Governments measures taken with regard to re-design of Pranahita - Chevella Project in the State.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

Regarding in protest of changing of the design of Pranahita - Chevella Project.

Sri R. Ravindra Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

నల్లగొండ జిల్లాలోని దిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పలుమార్లు డిజైన్ మార్పు చేసినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

అసంపూర్తిగా నున్న పెండింగ్ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయడానికై అవసరమైన చెక్ మొత్తాన్ని మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Sunnam RajaiahT. Jeevan Reddy: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

ప్రాజెక్టుల డిజైన్లు మార్పు చేసి, ప్రాజెక్టుల నిర్మాణాలను ఆలస్యం చేస్తున్నందుకు నిర్మాణ వ్యయం పెరుగుటకు కారణమౌతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

ఇప్పటికి 80 శాతం పూర్తి అయిన ప్రాజెక్టులకు ప్రాధాన్యత నిచ్చి, వాటిని పూర్తి చేసేందకు ప్రభుత్వం పూనుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – వాజేడు మండలం మోడికుండి ప్రాజెక్టు మంజూరి అయినప్పటికీ అటవీ అనుమతులుగానీ, జల వనరుల అనుమతి లేనందుకున మంజూరి అయిన ప్రాజెక్టు పనులలో ఎలాంటి ప్రగతి లేదు. ఈ విషయమై ప్రభుత్వానికి ఇరిగేషన్ అధికారులకు అనేక పర్యాయాలు కోరినప్పటికీ ఈ విషయాన్ని పరిశీలించక పోవటానికి గాను నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Majorand Medium Irrigation 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – చర్ల మండలం బద్దిపేట వద్ద చెక్ డ్యాం నిర్మాణం చేపడితే 22 గిరిజన గ్రామాలకు సాగునీటి సౌకర్యం ఏర్పడి పంటలు పండే అవకాశం ఉంది ఈ విషయం ఇరిగేషన్ అధికారులకు అనేక పర్యాయాలు కోరినప్పటికీ, పట్టించుకోకపోవటం, నిధులు కేటాయించకపోవడం వట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

భద్రాచలం నియోజకవర్గంలో వాజేడు మండలం, పూనూరు గుమ్మడి దొడ్డి, క్రిష్ణాపురం, టేరుతగూడెం, గ్రామాలోని లిప్టు ఇరిగేషన్లు మరమ్మత్తులు లేకపని చేయడం లేదు.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and MediumIrrigation 100/-

భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గోదావరి నది పై గల లిప్టు ఇరిగేషన్ మరమ్మత్తులో వుండి పనిచేయడం లేదు. మరమ్మతు కోసం అనేకపర్యాయాలు కోరినా, పట్టించు కోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and MediumIrrigation 100/-

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం మండలం, గోదావరి నది పైగల నూరూడు ఇరిగేషన్ కూలిపోయింది వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం మండలం ప్రగళ్లపల్లి వద్ద గోదావరి పై ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టలేదు. 20 గ్రామాల గిరిజనులకు సాగునీటి సౌకర్యం కల్పించబడుతుంది. ఈ అంశం పై ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసినా పరిశీలించి నిధులు మంజూరి చేయనందుక నిరసనగా.

To reduce the allotment of Rs. 24131,52,45,000/- for Major and Medium Irrigation 100/-

భద్రాచలం నియోజకవర్గంలో – చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం ప్రక్కన ఉన్న వాగుపై చెక్ డ్యాం నిర్మించారు. అది దెబ్బతిని నీళ్లు రావటంలేదు ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు అనేకవిజ్ఞప్తులు చేసినప్పటికీ నిధులు మంజూరి చేసి చెక్ డ్యాంను పునరుద్ధరించకపోవడం వట్ల నిరసనగా.

DEMAND No. XXXIV - MINOR IRRIGATION

Sri Puvvada Ajay Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో చిన్న చిన్న చెరువుల అనుసంధాన్ని చేయుటకు చర్యలను తీసుకోనందుకు నిసనగా.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో పలు చిన్న చెరువులలో పూడికలను తీయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో పలు చెక్ డ్యామ్‌లను ఆధునీకరించనందుకు నిరసనగా.

To reduce the allotement of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో చిన్న నీటి కుంటల పరిరక్షణలకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో సూక్ష్మ బిందు సేద్య పరికరాలను విరివిగా సరఫరా చేయనందుకు నిసనగా.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో చిన్ననీటిపనుల సంరక్షణ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాష్ట్రంలో పలు చెరువులకు లైనింగ్‌ను పటిష్టం చేయనందుకు నిరసనగా.

Dr. K. Laxman: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

గంధమల్ల చెరువు తుర్కపల్లి మండలం, నల్లగొండ జిల్లా పని ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

నల్లగొండ జిల్లా, రాజంపేట మండలానికి తపాలిపల్లి రిజర్వాయర్ నుండి కాలువ పని పూర్తి చేయనందుకు

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

పిళ్ళాయపల్లి, చిట్ మండలం, నల్లగండి జిల్లా కాలువ ముంపు రైతులకు - పరిహారం ఇవ్వనందుకు.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

కాలువ ఆత్మకూరు మండలం, నల్లగొండ జిల్లా, ఎక్స్‌టెన్షన్ పని పూర్తి కానందుకు.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

పిళ్ళాయపల్లి కాలువ చిట్పాల మండలం - పెరకు వర్తి గ్రామానికి సాగునీళ్ల రానందుకు.

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

నల్లగొండ జిల్లా - మర్రిగూడెం మండలం, లక్షణాపురం గ్రామస్తులకు ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టు ముంపు రైతులకు పూర్తి స్థాయి నష్టపరిహారం ఇవ్వనందుకు.

Sri R. Ravindra Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

రాజోలిబండకు సరైన నీరు విడుదల చేయనందున ఎండిపోయిన భూములకు నిరసనగా.

Dr. K. Laxman: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 2450,02,00,000/- for Minor Irrigation 100/-

ప్రాజెక్టులు, చెరువుల క్రింద వున్న కాలువల యాజమాన్యం సక్రమంగా లేక, ఇంజనీరింగ్ సిబ్బంది నియామకం లేక వ్యవస్థ అంతా అస్థవ్యస్థంగా వున్నా ప్రభుత్వం పట్టించుకొనందుకు నిరసనగా.

DEMAND No. XXXV - ENERGY

Sri Bhatti Vikramarka Mallu: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపుకు డిస్కంలు ప్రతిపాదిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

రాష్ట్రంలోని పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరాను అమలు చేయనందుకు నిసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

రాష్ట్రంలోని గ్రామాలకు సోలార్ పద్ధతిలో విద్యుత్‌ను అందించ సందుకు నిరసనగా.

Sri Puvvada Ajay Kumar: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

రాష్ట్రంలోని గృహ వినియోగదారులకు అప్రకటిత విద్యుత్ కోతలను అమలు పరుస్తున్నందుకు నిరసనగా.

Sunnam Rajaiah: Madam, I beg to Move:

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

భద్రాచలం నియోజకవర్గం - దుమ్ముగూడెం మండలం పైవిగూడెం, సింతగుప్పం - సైడాకులు మడుగు గ్రామాల గిరిజన రైతులకు 3 phase line విద్యుత్ యివ్వాలని కోరినా యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

భద్రాచలం నియోజకవర్గం – వెంకటాపురం మండలంలో 132 కె.వి. సబ్ స్టేషన్‌కు అక్కడ 5 ఎకరముల స్థలం యిచ్చి యున్నారు. 132 సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయితే వెంకటాపురం మండలం వాజేడు మండలం 3 చర్ల మండలాల ప్రజలకు నిరంతరం విద్యుత్ సౌకర్యం 20 వేల మంది వినియోగదారులకు 3 వేల మంది వ్యవసాయ వినియోగం ద్వారా (Ag 2) 132 కె. వి సబ్ స్టేషన్ నిర్మాణం చేయమని రాష్ట్ర అధికారులను కోరినప్పటికీ నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

విద్యుత్ స్టోర్‌లలో పనిచేస్తున్న లోడింగ్ – అన్‌లోడింగ్ కార్మికులు 20-30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నందుకు వీరి సర్వీసులను రెగ్యులర్ చేయాలని, గుర్తింపు కార్డులు యివ్వాలని, పి.ఎఫ్,ఇఎస్.ఐ. సౌకర్యం కల్పించాలని కోరినా నేటికి పరిష్కారం కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5341,45,87,000/- for Energy 100/-

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, ప్రమాదంలో గాయపడిన, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా సకాలంలో యివ్వనందుకు నిరసనగా.

(PAUSE)

The motion was negatived and the cut motions were lost.

MADAM DEPUTY SPEAKER: I shall now put the demands for grants for voting. The question is :

"That the Government be granted a sum not exceeding Rs.4815,43,91,000/- under Demand No.17 - Municipal Administration and Urban Development"

"That the Government be granted a sum not exceeding Rs.4686,16,21,000/- under Demand No.31 - Panchayat Raj Development"

"That the Government be granted a sum not exceeding Rs.6344,54,04,000/- under Demand No.32, - Rural Development"

"That the Government be granted a sum not exceeding Rs.4481,91,95,000/- under Demand No.11, for Roads and Buildings"

"That the Government be granted a sum not exceeding Rs.24131,52,45,000/- under Demand No.33, for Major and Medium Irrigation"

"That the Government be granted a sum not exceeding Rs.2450,02,00,000/- under Demand No.34, for Minor Irrigation"

"That the Government be granted a sum not exceeding Rs.5341,45,87,000/- under Demand No.35, for Energy"

(PAUSE)

The motions were carried and the Demands were granted.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10.00 AM on Saturday, the 26th March, 2016.

(The House then adjourned at 6.53 PM., to meet again on Saturday, the 26th day of March, 2016)

* * * * *

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."